# ప్రైమరీ 4

మోర్మన్ యొక్క గ్రంథము

వయస్సులు 8–11

# ప్రైమరీ 4

## మోర్మన్ యొక్క గ్రంథము

ఎనిమిది నుండి పదకొండు సంవత్సరముల
వయస్సు కలిగిన పిల్లలకు బోధించుటకు

యేసు క్రీస్తు యొక్క కడవరి దిన
పరిశుద్ధుల సంఘము, సాల్ట్ లేక్ సిటి,
యూటా వారిచే ముద్రించబడినది.

ప్రచురణ హక్కులు
© Intellectual Reserve, Inc
అన్ని హక్కులు కలిగి యున్నది.
భారత దేశము నందు ముద్రించబడినది.
ఆంగ్ల ఆమోదము: 9/ 96
అనువాద ఆమోదము 9/96
Primary 4: Book of Mormon యొక్క అనువాదము

# విషయ సూచికలు


| పాఠము సంఖ్య మరియు శీర్షిక | పేజీ |
|---|---|
| బోధకునికి సహాయములు | |
| 1. మోర్మన్ యొక్క గ్రంథము, ప్రియమైన పరలోకపు తండ్రి యొక్క ఒక బహుమానము | 1 |
| 2. నీఫై ప్రవక్తయైన తన తండ్రిని అనుసరించును | 6 |
| 3. కంచు రేకులను పొందుట | 10 |
| 4. జీవ వృక్షము | 15 |
| 5. లీహై మరియు అతని కుటుంబము అరణ్యము గుండా నడిపింపబడిరి. | 20 |
| 6. ఒక ఓడను నిర్మించమని పరలోకపు తండ్రి నీఫైని ఆజ్ఞాపించును. | 23 |
| 7. సముద్రమును దాటుట | 26 |
| 8. ప్రవక్తయైన జేకబ్ షేర్రమ్ చే ఎదుర్కొనబడుట | 29 |
| 9. ఈనస్ ప్రార్థించును | 32 |
| 10. రాజైన బెంజిమెన్ తన ప్రజలకు బోధించును | 36 |
| 11. అబినడై మరియు రాజైన నోవాహ్ | 40 |
| 12. మోర్మన్ యొక్క జలములలో ఆల్మా బాప్తీస్మ మిచ్చును | 45 |
| 13. రాజైన లింహై యొక్క ప్రజలు మరియు ఆల్మా యొక్క ప్రజలు | 51 |
| 14. చిన్న వాడైన ఆల్మా మరియు మోషైయా యొక్క కుమారులు పశ్చాత్తాపపడుదురు | 55 |
| 15. అమ్మోనైహా ఆల్మా మరియు అమ్యులెక్ ల మిషను | 59 |
| 16. ఖైదు నందు ఆల్మా మరియు అమ్యులెక్ | 63 |
| 17. అమ్మోన్ ఒక గొప్ప సేవకుడు | 68 |
| 18. రాజైన లమోనై యొక్క తండ్రి పరివర్తన చెందును | 71 |
| 19. ఆంటై నీఫై లీహైయులు | 77 |
| 20. కోరిహోర్, క్రీస్తు విరోధి | 81 |
| 21. జోరమీయులు మరియు రామ్యంప్టమ్ | 86 |
| 22. ఆల్మా విశ్వాసమును గూర్చి బోధించును | 89 |

| | |
|---|---|
| 23. ఆల్మా అతని కుమారులైన షిబ్లోన్ మరియు హీలమన్ లకు సలహా ఇచ్చును | 95 |
| 24. ఆల్మా అతని కుమారుడు కొరియాంటన్‌కు సలహానిచ్చును | 101 |
| 25. కెప్టెన్ మొరోనై జారహెమ్న ఓడించును | 106 |
| 26. కెప్టెన్ మొరోనై మరియు స్వేచ్ఛ యొక్క ధ్వజము | 112 |
| 27. హీలమన్ మరియు రెండు వేల యుద్ధ వీరులు | 117 |
| 28. ఖైదులో నీఫై మరియు లీహై | 122 |
| 29. నీఫై ప్రవచించును | 126 |
| 30. నీఫై గొప్ప శక్తిని పొందును | 130 |
| 31. లేమనీయుడైన సమూయేలు | 135 |
| 32. యేసు క్రీస్తు యొక్క పుట్టుక గురుతులు అమెరికాలో | 139 |
| 33. రక్షకుడు నీఫైయులకు దర్శనమిచ్చును | 143 |
| 34. నీఫైయులకు యేసు క్రీస్తు ధన్యతలను బోధించును | 147 |
| 35. యేసు క్రీస్తు రోగులను స్వస్థపరుచును మరియు పిల్లలను దీవించును | 154 |
| 36. యేసు క్రీస్తు నీఫైయులకు సంస్కారమిచ్చును | 158 |
| 37.యేసు క్రీస్తు నీఫైయులకు ప్రార్థించుటను నేర్పును | 162 |
| 38. నీఫైయుల మధ్య శాంతి | 166 |
| 39. నీఫైయుల యొక్క నాశనమును మోర్మన్ చూచును | 170 |
| 40. జెరెడీయులు వాగ్దాన దేశమునకు నడిపించబడిరి | 174 |
| 41. జెరెడీయులు ప్రవక్తలను తిరస్కరించెదరు | 178 |
| 42. మొరోనై మరియు ఆయన లిఖితములు | 183 |
| 43. మొరోనై యేసు క్రీస్తు నందు విశ్వాసమును బోధించును | 189 |
| 44. మొరోనై మరియు మోర్మన్ యొక్క గ్రంథము వాగ్దానము | 195 |
| 45. మోర్మన్ యొక్క గ్రంథము, యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము (ఈస్టరు) యొక్క సాక్ష్యము | 200 |
| 46. మోర్మన్ యొక్క గ్రంథము: యేసు క్రీస్తు యొక్క మరియొక సాక్ష్యము (క్రిస్టమస్) | 204 |
| 47. యాజకత్వము మన జీవితములను దీవించగలదు ( యాజకత్వ సిద్ధపాటు) | 209 |

# బోధకునికి సహాయకములు

అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడనబడును (మత్తయి 5:19) అని చెప్పినపుడు రక్షకుడు ఆజ్ఞలకు విధేయత చూపి వాటిని బోధించుట యొక్క ప్రాముఖ్యతను బోధించెను. సేవ చేయుట మరియు వారి బాప్తీస్మపు నిబంధనలను వారు ఏ విధముగా పాటించగలరో నేర్చుకొనుటకు సహాయము చేయు పవిత్ర బాధ్యత మీకు ఇవ్వబడినది. ప్రతి బాలిక యౌవనస్తురాలగుటకు మరియు ప్రతి బాలుడు యౌవనస్థుడు అగుటకు మరియు యాజకత్వము పొందుటకు సిద్ధపడు చుండగా నీవు వారి జీవితములలో ఒక ముఖ్య ప్రభావము కాగలవు.

1831 లో సంఘము నిర్వహించబడిన కొద్ది కాలము తరువాత, బోధకులు అప్పుడు నియమితముగా లభ్యముగా నున్న లేఖనములైనటువంటి “బైబిలు మరియు మోర్మన్ యొక్క గ్రంథముల నుండి ఆయన యొక్క సువార్త నియమములను బోధించవలెనని” (సి & ని 42:12) రక్షకుడు బోధించెను. అయితే నేటి బోధకులు, పిల్లలకు దేవుని యందు మరియు ఆయన కుమారుడైన యేసు క్రీస్తు నందు విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు సహాయము చేయు సిద్ధాంతములు మరియు నిబంధనలు మరియు గొప్ప వెలగల ముత్యముతో కూడిన అన్ని లేఖనముల నుండి పవిత్ర సత్యములను బోధించవలసిన పవిత్ర బాధ్యతను కలిగియున్నారు.

**అధ్యయనము యొక్క పాఠ్యాంశములు రీతి**

జనవరి 1 నాటికి 8 నుండి 11 సంవత్సరముల వయస్సు కలిగిన పిల్లలు అందరూ ప్రైమరీ యొక్క 4,5,6, మరియు 7 పుస్తకములలో ఒక దాని నుండి బోధింపబడవలెను. ఈ వయస్సు కలిగిన సమూహపు బిడ్డలకు అందరికి ఒకొక్క సంవత్సరము ఈ అధ్యయనపు రీతిలో ఒకటి ఉపయోగించబడును. ప్రతి అధ్యయన రీతి ఒక ప్రత్యేక లేఖనపు గ్రంథముపై ఆధారపడి ఉండును. ప్రైమరీ 4 మోర్మన్ యొక్క గ్రంథముపై, ప్రైమరీ సిద్దాంతము మరియు నిబంధనలపై, ప్రైమరీ 6 పాతనిబంధనపై, మరియు ప్రైమరీ 7 క్రొత్త నిబంధన మీద, నాలుగు సంవత్సరముల సమయములో పిల్లలు లేఖనములలో ప్రతి దానిని చదివియుందురు.

స్థానిక అవసరములు, ఎనిమిది నుండి పదకొండు సంవత్సరములు వయస్సు కలిగిన పిల్లల సంఖ్యపై అధారపడి విడి విడిగా వయో సమూహముల ప్రకారము వయో సమూహములను కలిపి, లేదా బాలురకు మరియు బాలికలకు విడిగా తరగతులు నిర్వహించబడవచ్చును. మీ తరగతి ఏ విధముగా నిర్వహించబడినప్పటికి ప్రతి బిడ్డ సరిపడునంత శ్రద్ధను పొందునట్లు మీరు తప్పక చూడవలెను.

పిల్లలు పండ్రెండు సంవత్సరములు నిండినప్పుడు వారు యౌవన స్త్రీల లేదా అహరోను యాజకత్వ తరగతులకు హాజరగుట ప్రారంభింతురు. జనవరిలో మొదటి వారము నందు సబ్బాతు బడికి హాజరగుట ప్రారంభించు వరకు వారు సబ్బాతు బడి సమ యములో వారి ప్రైమరీకి హాజరగుదురు.

ఈ పుస్తకములో “యాజకత్వము మన జీవితములను ఆశీర్వదించ గలదు” అను ఒక ప్రత్యేక పాఠము చేర్చబడినది. బాలురు శిష్యులు అగుటకు మరియు బాలికలు యౌవన స్త్రీలుగా ముందుకు పోవుటకు సిద్ధపడుచుండగా పదకొండు సంవత్సరములు నిండిన పిల్లల యొక్క బోధకుల చేత ఈ పాఠము ఉపయోగించబడవలెను. మీ తరగతి లో మొదటి బిడ్డ పండ్రెండు సంవత్సరములకు తిరుగక ముందు ఈ పాఠమును బోధించుము. మీరు ఈ పాఠము కొరకు సిద్ధపడుచున్నప్పుడు మరియు చెప్పుచున్నప్పుడు యాజకత్వము అనగా ఏమిటి? మరియు అది వారి జీవితములను ఏ విధముగా ఆశీర్వదించగలదు? యాజకత్వమును గౌరవించుటకు వారు ఏ విధముగా తమ బాధ్యతలను సంపూర్తి చేయగలరో పిల్లలు అర్థము చేసుకొనునట్లు ప్రభువు యొక్క నడిపింపు కొరకు ప్రార్థించుము.

---

**ఈ పుస్తకముతో బోధించుట**

ఈ అధ్యయనపు కోర్సు మోర్మన్ యొక్క గ్రంథము నుండి బోధించుటపై కేంద్రీకరించును. ఈ బోధనలను మీరు పంచి, మరియు చర్చించు చుండగా పిల్లలు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తమును మరియు మిషనును మెల్లగా అర్థము చేసికొనవలెను మరియు ఆయన యందు గొప్పదైన విశ్వాసమును మరియు సాక్ష్యమును వృద్ధిచేసికొనవలెను. యేసు క్రీస్తు యొక్క బోధనలను వారి స్వంత జీవితములకు ఏ విధముగా అన్వయించుకొనవలెనో నేర్చుకొనవలెను, మరియు ఆయన ఆజ్ఞలను పాటించుటకు బలమైన కోరికను పొందవలెను.

నీఫైయుల మధ్య రక్షకుని యొక్క పరిచర్య మరియు అమెరికాలో బోధించిన ప్రవక్తలను గూర్చి నేర్చుకొనుటకు మోర్మన్ యొక్క గ్రంథము నుండి గృహము వద్ద చదవమని పిల్లలను ప్రోత్సహించుము. పిల్లలు ఈ ప్రవక్తలు మరియు రక్షకుని గూర్చి నేర్చుకొనగా వారు, వారి యొక్క ప్రేరేపించు బోధనలను మరియు ఉదాహరణలను అనుసరించగోరుదురు, మరియు మరి ఎక్కువగా వారి వలె తయారుఅగుటకు కోరుదురు. రక్షకుని యొక్క ఆయన ప్రవక్తల యొక్క బోధల నుండి వీరు నేర్చుకొనిన ముఖ్యమైన సత్యములు వారి నిబంధనలను పాటించుటకు మరియు వారి జీవితము అంతయు సంఘములో పరిచర్య చేయుటకు సిద్ధపడుటకు సహాయము చేయును. నేటి ప్రపంచములో శోధనలను నిరోధించుటకు ఈ సత్యములు వారికి శక్తిని ఇచ్చును.

బోధించుటకు మిమ్మును మీరు సిద్దపరుచుకొనుట

పిల్లలకు బోధించుటకు మీ పవిత్ర పిలుపును సంపూర్ణము చేయుటకు మీరు ఆత్మీయముగా మరియు మానసికముగా రెండు విధములుగా సిద్ధపడవలెను. ఈ సిద్ధపాటులో మీరు బోధించు సూత్రములను అర్థము చేసుకొనుట మరియు ఆ సూత్రముల గూర్చి సాక్ష్యము కలిగియుండుట ఒక భాగము. ఆయన సువార్తను ఇతరులకు బోధించుటకు మనము సిద్ధపడుచుండగా మన ము ఉపయోగించకలిగినది చాలా అందరికంటే గొప్ప బోధకుడైన మన రక్షకుడు మనకు ఇచ్చెను.

- ప్రార్థన ద్వారా విధేయతతో ఆత్మను వెదకుడి. ప్రభువు చెప్పెను “మీరు విధేయత కలిగి యుండుడి; మరియు నీ దేవుడైన ప్రభువు తన హస్తముతో నడిపించును మరియు మీ ప్రార్థనలకు మీకు జవాబునిచ్చును (సి & ని 12:10). మనము విధేయులమై యున్నయెడల ప్రభువు తన పిల్లలకు ఏ విధముగా బోధించగోరుచున్నాడో తెలుసుకొను హక్కును మనము కలిగియున్నాము.
- లేఖనములను మరియు జీవించియున్న ప్రవక్తల యొక్క మాటలను అధ్యయనము చేయుము. ప్రభువు యొక్క మాటలను నేర్చుకొనుట మరియు తలపోయుట యందు

గొప్పదైన శక్తి కలదు. "మొదట నా మాటను గైకొనుటకు వెదకుడి, అప్పుడు మీ నాలుక వదులు చేయబడును, అప్పుడు మీరు కోరిన యెడల, నా ఆత్మను మరియు నా వాక్యమును మీరు కలిగియుందురు, అవును మనుష్యులను ఒప్పింపచేయుటకు దేవుని యొక్క శక్తి (సి & ని 11:21)

అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్, ఒక కడవరి దిన ప్రవక్త, మనము ప్రభువు యొక్క మాటలను నేర్చుకొనుట యొక్క అవసరము ను మరలా నొక్కి చెప్పెను; "లేఖనముల యొక్క పఠనమునకు మిమ్మును మీరు మరలా సమర్పించుకొనవలెనని నేను మిమ్మును వేడుకొనుచున్నాను. మీ పిలుపుల యందు ఆత్మ యొక్క ప్రత్యక్షతను మీరు పొందులాగున అనుదినము వాటి యందు మి మ్ములను ముంచుకొనుడి" (ఎన్‌సైన్ మే, 1986, 82 పేజి)

- మీ నిబంధనలను పాటించుము. మీ పరలోకపు తండ్రితో మీరు చేసిన నిబంధనలను పాటించుట యందు మీ విశ్వాస్యతపై ఆత్మ చేత నడిపింపబడు శక్యత ఆధారపడియుండును. "మీరు నిబంధనలను పాటించినప్పుడు....వాటిని చేయుటకు" మీరు ఒక మంచి ఉదాహరణను ఉంచు చున్నారు (సి & ని 42:13) రక్షకుని యెడల మీ ప్రేమను మరియు సువార్తను జీవించుట యందు మీ సమర్పణను పిల్లలు చూసినప్పుడు ఆయనను అనుసరించుటకు వారు ఎక్కువగా ప్రేరేపింపబడుదురు.
- రక్షకుని యొక్క ప్రేమను పిల్లలు అనుభూతి చెందుటకు సహాయము చేయు మార్గముల కొరకు వెదకుడి. మీరు వారిని ఎంతగా ప్రేమించు చున్నారో వారికి తరచుగా చెప్పుడి మరియు వారి యొక్క విలువను, శక్యతను గూర్చి తెలియచేయుడి. మీ ప్రేమ మరియు దయ, పిల్లలకు పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు వారి కొరకు కలిగియున్న ప్రేమను అర్థము చేసికొనుటకు సహాయము చేయును. ఇతరులను ప్రేమించుటకు కూడా అది వారికి సహాయము చేయును.

**మీ పాఠములను సిద్ధపరచుట**

లేఖనములపై కేంద్రీకరించు పాఠములను నిర్వహించుకొనుటకు ఈ అధ్యయన గ్రంథము మీకు సహాయము చేయును. పిల్లల కు సువార్త సూత్రములను అర్థము చేసుకొనుటకు సహాయము చేయుటకు మోర్మన్ యొక్క గ్రంథము నుండి వృత్తాంతములను మరియు ఉదాహరణలను ఈ పాఠములు ఉపయోగించును. లేఖన వృత్తాంతములు, ఏ విధముగా బోధించబడవలెనో ఈ పాఠ ములు ఖచ్చితముగా తెలియచేయవు. మీరు సిద్ధపడి మరియు ఆత్మతో బోధించు చుండగా పిల్లలు మేలుగా లేఖన వృత్తాంతములను అర్థము చేసుకొనుటకు, అవి కలిగియుండిన సూత్రములను మరియు పిల్లలు ఏ విధముగా ఈ సూత్రములను వారి జీవితములలో అధ్యయనము చేసుకొనగలరో మేలుగా అర్థము చేసుకొనుటకు పిల్లలకు సహాయము చేయుదురు. మీ పాఠములు బాగుగా సిద్ధపరచబడి మరియు ఆసక్తికరముగా ఉన్నప్పుడు, వినుటకు మరియు నేర్చుకొనుటకు పిల్లలు మరింతగా ప్రోత్సహింప బడుదురు.

ఈ క్రింది మార్గములు ప్రభావ వంతముగా మీ తరగతిలోని పిల్లలకు బోధించుటకు మీరు మేలుగా సిద్ధపడుటకు మీకు సహాయము చేయును.

1. పాఠము బోధించబడుటకు ఒకటి లేక రెండు వారముల ముందు సిద్ధపాటు విభాగములో జాబితా చేయబడిన లేఖనపు భాగ ములకు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ప్రార్థనా పూర్వకముగా అధ్యయనము చేయుము. పాఠము యొక్క ఉద్దేశ్యమును మరియు లేఖనపు భాగములను మరలా చదివి అవి తరగతిలోని పిల్లలకు ఏ విధముగా అన్వయించునో పరిగణనలోనికి తీసుకొనుము. "ఈ పాఠము

యొక్క ఫలితముగా పరలోకపు తండ్రి ప్రతి బిడ్డను ఏమి నేర్చుకొన మరియు ఏమి చేయగోరుచున్నాడో మిమ్మును మీరు ప్రశ్నించుకొనుడి. యేసు క్రీస్తునందు విశ్వాసమును అభివృద్ధి చేసుకొనుటకు, వారి సాక్ష్యములను బలపరచు కొనుటకు, వారు ఎదుర్కొను దుష్ట శోధనలను నిరోధించకలుగుటకు ఈ పాఠము పిల్లలకు ఏ విధముగా సహాయపడగలదు?" మీకు వచ్చు ఆలోచనలను వ్రాయుము.

సువార్త సూత్రములు పుస్తకము (31110) ప్రాథమిక సువార్త సూత్రములు మరియు సిద్ధాంతములపై వ్యక్తిగత అధ్యయన మార్గదర్శిగా నుండుటకు సిద్ధము చేయబడినది. కొన్ని పాఠములు సిద్ధపాటు విభాగములో ప్రత్యేక అధ్యాయములు సువార్త సూత్రముల నుండి జాబితా చేయబడినవి. ఈ అధ్యాయములు ముఖ్య సూత్రములు లేదా పాఠములో చేర్చబడిన సిద్ధాంతములు బోధించుటకు సిద్దపడుటకు మీకు సహాయము చేయగలవు. ఈ పుస్తకము యొక్క ఒక ప్రతి మీ సమావేశ మందిరపు గ్రంథాలయములో లభ్యముగా ఉండవచ్చును లేదా మీ స్థానిక డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కొనుగోలు చేయవచ్చును.

2. పాఠమును పరిచయము చేయుటకు సూచించబడిన ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమములు ఉపయోగించుటకు లేదా ఒకటి మీకు మీరు సిద్దపరచుకొనుటకు, అది లేఖన వృత్తాంతమును బోధించుటకు సరియైనది మరియు సంబంధితముగా నుండునట్లు చూచి నిర్ణయించుకొనుడి.

3. లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెనో ఈ పాఠములు మీకు తెలియచేయవు. ఏ విధము మరియు ఏమి బోధించ వలెనో నిర్ణయించుకొనుటకు మీరు ఆత్మ యొక్క సహాయము వెదకవలెను. వారము వారము విభిన్న రకముల బోధనా పద్దతులను ఉపయోగించుడి. (ఈ పేజీలోని "లేఖనముల నుండి బోధించుట "చూడుడి) నేర్చుకొను ప్రోత్సాహక కార్యక్రమములలో తరగతి సభ్యులు పాల్గొనునట్లు ప్రణాళిక చేయుడి మరియు పిల్లలు లేఖన వృత్తాంతమును ఇతరులకు తిరిగి చెప్పకలుగునట్లు మీ పాఠమును బోధించుము.

4. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు వాటిని వారి జీవితములలో అన్వయము చేసికొనుటకు ఉత్తమముగా సహాయము చేయు చర్చ మరియు అన్వయపు ప్రశ్న లను ఎంచుకొనుడి. పాఠము సమయములో మీరు ఎప్పుడైనా ఈ ప్రశ్నలను ఉపయోగించవచ్చును. మీరు వాటినన్నింటినీ ఉపయోగించనవసరము లేదు.

5. వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమమును చదివి, మీ తరగతి లోని పిల్లలకు లేఖనములను మరియు ఈ పాఠము యొక్క ఉద్దేశ్యమును అర్థము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయము చేయు వాటిని ఎప్పుడు మరియు ఏ విధముగా ఉప యోగించవచ్చునో ప్రణాళిక చేయుము. ప్రతీ తరగతి భిన్నముగా నుండును. మరియు ఒక సమూహములో మంచిగా పనిచేసిన ప్రోత్సాహక కార్యక్రమము మరియొక సమూహములో మంచిగా పనిచేయదు.

6. పాఠము యొక్క ఉద్దేశ్యమునకు మద్దత్తునిచ్చుటకు, సరియైన వ్యక్తిగత అనుభవములను పంచుటకు ప్రణాళిక చేయుము. మీరు తరగతితో అనుభవములను పంచు చున్నప్పుడు మరియు తరగతిలో సభ్యులు మీతో లేదా ఒకరితో నొకరు అనుభవముల ను పంచు చున్నప్పుడు ఆత్మ, మిమ్ములను నడిపించనీయుడి. కొన్ని

కుటుంబ మరియు వ్యక్తిగత అనుభవములు పవిత్రమైన లేదా చాలా వ్యక్తిగతమైన అనుభవములను బహిరంగముగా చర్చించరాదు.

**లేఖనముల నుండి బోధించుట**

మీ పాఠముల కొరకు మీరు సిద్ధపడు, మరియు బోధించుచూ ఉండగా మీరు ఎల్లప్పుడూ ఆత్మను వెదకవలెను. (ఆల్మా 17:2...4; సి & ని 42:12...14; 50:17....22 చూడుడి) పిల్లలకు మీరు పాఠములను ఏ విధముగా ఆసక్తి కరముగా మరియు అర్థవంతముగా చేయవచ్చునో తెలుసుకొనుటకు ఆత్మ మీకు సహాయము చేయును.

మీ తరగతి లోని కొందరు పిల్లలు లేఖనములలో అంతగా పరిచయము కలిగియుండకపోవచ్చును. మీరు కలిసి చదువుచుండగా, లేఖనములను ఏ విధముగా చూడవలెనో తెలియని వారికి నేర్చుకొనుటకు సహాయము అవసరమైన వారి పట్ల శ్రద్ధ కలిగియుం డుడి. ప్రత్యేకముగా మీరు చిన్న పిల్లలకు బోధించు చున్నట్లయితే పిల్లలకు లేఖనపు ఉదాహరణ ఏ విధముగా కనుగొనవలెనో చూపుటకు సంవత్సరము యొక్క ప్రారంభము నందు మీరు కొంత సమయము తీసుకొనవలసియుండును.

పిల్లలను ఆసక్తికరముగా నుంచుటకు, సామాగ్రి చూపుటకు వివిధములైన మార్గములు కలవు. నీవు లేఖనముల నుండి నీవు ఏ విధంగా బోధించెదవో, దానికి వేరుగా ఉండుటకు ఈ క్రింది సూచనలు సహాయము చేయును.

1. లేఖన వృత్తాంతమును మీ స్వంత మాటలలో చెప్పుము. సంఘటనలు మరియు వాటిలోని ప్రజలను పిల్లలు ఊహించుకొనుటకు ప్రయత్నము చేయుటకు సహాయము చేయుము. ఏ ప్రజలను గూర్చి మీరు మాట్లాడుచున్నారో వారు నిజముగా జీవించిరి మరియు ఆ సంఘటనలు నిజముగా జరిగినవి అని అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.

2. వృత్తాంతమును లేక ఎంపిక చేసిన భాగములను లేఖనముల నుండి పిల్లలను చదవనీయుము. పిల్లలు అందరూ మంచిగా చదవలేకపోవచ్చును అని మరియు వయస్సును బట్టి చదవగల సామర్థ్యము నిర్ణయించబడదని మనస్సున పెట్టుకొనుము. అందరు పిల్లలు చదవకలిగియుండిన యెడల నిశ్శబ్దముగా చదువుటకు వారికి కొన్ని నిమిషములు ఇయ్యవచ్చును. ఆ తరువాత వారు చదివిన దానిని మీరు చర్చించవచ్చును. పిల్లలు చదువుట ముగించిన తరువాత చర్చా సమయమును కష్టమైన పదములను మరి యు భాగములను అర్థము చేసుకొనుటకు సహాయము చేయుటకు ఉపయోగించుము.

3. ఏమి జరిగినదో ఊహించుకొనుటకు పిల్లలకు సహాయము చేయుటకు లేఖన వృత్తాంతముల యొక్క సూచించబడిన పటములను ఉపయోగించుము. అవసరమగు సామాగ్రి విభాగము చాలా వరకు పాఠములలో సూచించబడిన పటములను కలిగియున్నది. పటముల సంఖ్యలు ఇయ్యబడినవి మరియు అధ్యయన గ్రంథములో జతచేయబడినవి. పటములలో కొన్ని సువార్త చిత్ర పట ముల లో కూడా ఉన్నవి. సముదాయము మరియు సమావేశ మందిరపు గ్రంథాలయములో ఉండవచ్చును. (అవసరమగు సామా గ్రి విభాగములో వస్తువు యొక్క సంఖ్య జాబితా చేయబడినది). ఈ పటముల వెనుక వృత్తాంతము యొక్క సంక్షేపమును కలిగియున్నవి. ఇతర పటములను కూడా సరియైన విధముగా మీరు ఉపయోగించవచ్చును.

4. లేఖన వృత్తాంతమును పిల్లలచే అభినయింపనీయుడి. (అభినయము లేఖనముల యొక్క పవిత్రత నుండి తప్పిపోకుండా చూడుము) అంగీ, ఉత్తరీయము, స్కార్ఫ్

మొదలగు సాధారణముగా అవసరమగు వస్తువులను తీసికొని రావచ్చును. మరియు వృత్తాంతములో అన్ని భాగములనూ పిల్లలనూ అభినయింపనీయుడి, మరియు ప్రాతినిధ్యము వహించు వ్యక్తి వారెఅయినట్లయితే వారు ఏ విధముగా అనుభూతి చెందెదరో అడుగుము.

5. చాక్ బోర్డుపై సాధారణ బొమ్మలు లేదా దృశ్య వివరణలు గీయుము. లేక బొమ్మలు లేదా కటౌట్‌లు మీరు లేఖన వృత్తాంతమును చదువుచుండగా లేదా చెప్పుచుండగా ఉపయోగించుము.

6. అనేక మంది పిల్లలు వృత్తాంతములోని జనుల పాత్రలను తీసుకొనునట్లు పాఠకుల నాటక మందిరమును నిర్మహించుము. సరియైన చోట సంభాషణను లేఖనముల నుండి నేరుగా పిల్లలను చదువనీయుము.

7. కథను చెప్పుటకు జన్మనిచ్చిన వారిని, వార్డు లేక బ్రాంచి సభ్యుడిని లేదా తరగతి సభ్యునిని ఆహ్వానించుము. సిద్ధపడుటకు ఒకటి లేదా రెండు వారములు ఆ వ్యక్తిని అనుమతించుడి. సమర్పించుటకు అతనికి లేక ఆమెకు సమయమును నిర్ణీతముగా ఇచ్చునట్లు చూడుడి.

8. లేఖన వృత్తాంతమును బోధించుటకు మునుపు తప్పు - ఒప్పు లేదా చిన్న సమాధానముల క్విజ్ వంటి ఒక సాధారణ పరీక్షను పిల్లల కీయుము. వృత్తాంతమును గూర్చి వారికి ఎంత తెలుసునో మీరు కనుగొనగోరుచున్నారని తరగతికి వివరించుము. అదే పరీక్షను వారు ఏమి నేర్చుకొనిరో తెలుసుకొనునట్లు లేఖన వృత్తాంతము నేర్పబడిన తరువాత వారికియ్యుము.

9. లేఖన వృత్తాంతము నుండి ముఖ్యమైన, జనుల యొక్క పేర్లను మరియు పదములను బోర్డుపై జాబితా చేయుము. మీరు వృత్తాంతములను చెప్పుచండగా ఈ పదముల కొరకు లేదా పేర్ల కొరకు పిల్లలు వినునట్లు చేయుము. వారు లేఖనములను మే లుగా అర్థము చేసుకొనునట్లు మరియు వాటిని గృహము వద్ద చదువుటకు అనువదించునట్లుగా పిల్లలకు వారి పదములు జ్ఞానములను వృద్ధి చేయునట్లు సహాయము చేయుము.

10. పాఠము చెప్పక మునుపు, వృత్తాంతమును గూర్చి బోర్డుపై ప్రశ్నలను వ్రాయుము. వృత్తాంతము సమయములో పిల్లలు జవాబులు వినుచుండగా వాటిని చర్చించుటకు నిలిపివేయుము.

11. వృత్తాంతమును చెప్పుము, మరియు వారి అభిమాన భాగములను స్వచ్ఛందముగా పిల్లలను మరలా చెప్పనీయుము. తరగతిలో ఒక సభ్యుని వృత్తాంతమును ప్రారంభించుటకు అడిగి తరువాత దానిని కొనసాగించుటకు ఇతర బిడ్డలను పిలువుము.

12. లేఖనముల నుండి ఎంచుకోబడిన వచనములను టేప్‌లో రికార్డింగు చేసి వినిపించుము.

13. జతపరుచు ఆటను ఆడుము. 3 × 5 ఆకారము కలిగిన జతయగు కార్డులను నాలుగు నుండి ఎనిమిది జతలను తయారు చేయుము. ఈ క్రింది ఉదాహరణలో లీహై యొక్క దర్శనములో ఒక భాగమును ఒక కార్డుపై వ్రాసి దాని యొక్క వివరణను కట్టలో మరియొక కార్డుపై వ్రాయుము. ఒక బల్లపై లేక నేలపై భూముఖముగా కార్డులను లేక కాగితములను కలిపి పెట్టుము. పిల్లలను ఒకొక్కరినిగా వచ్చి ఒకేసారి

రెండు కార్డులను త్రిప్పమని చెప్పుము. ఒకొక్క కార్డు ఏమి చెప్పుచున్నదో గట్టిగా చదువుము. కార్డులు జతపడినచో, అవి ఊర్ధ్వ ముఖముగా వదిలివేయుము. కార్డులు జతపడనిచో మరలా భూ ముఖముగా త్రిప్పి వేయవలెను మరియు మరియొక బిడ్డ వంతును తీసుకొనును. కార్డులు అన్నియూ సరిగా జతపడునంతవరకూ ఆటను కొనసాగించుము.

ఉదాహరణకు లీహై యొక్క కలపై ఆధారపడి మీరు ఐదు జతలను తయారు చేయవచ్చును (1నీఫై 8:11). పిల్లలకు శ్రద్ధను కలుగచేయుటకు మూడు ఇతర జతలను ఉపయోగించుడి.

1వ జత..... వృక్షము.....దేవుని యొక్క ప్రేమ
2వ జత..... ఇనుపదండము..... దేవుని యొక్క వాక్యము
3వ జత..... ఫలము........... నిత్యజీవము
4వ జత....... అంధకారము యొక్క పొగ మంచు.... శోధనలు
5వ జత..... గొప్పదైన మరియు విశాలమైన భవనము..... లోకము యొక్క గర్వము
6వ జత...... నక్షత్రము........ నక్షత్రము
7వ జత.... చంద్రుడు....చంద్రుడు
8వ జత... సూర్యుడు.... సూర్యుడు

14. ప్రశ్నలు అడుగుచు ఒక ఆటను ఆడుము. ఒక కుప్పె లేదా పెట్టెలో అనేక ప్రశ్నలు వేయుము, మరియు తరగతి సభ్యులు వంతులు తీసుకొని ఈ ప్రశ్నలలో ఒక దానిని తీసుకొని దానికి జవాబియ్యనీయుము.

**తరగతి చర్చను నిర్వహించుట**

చర్చలలో పాల్గొనుట మరియు ఇతర నేర్చుకొను ప్రోత్సాహక కార్యక్రమములలో పాల్గొనుట పిల్లలకు సువార్త సూత్రములను నేర్చుకొనుటకు ఉపయోగపడును. ఈ క్రింది మార్గదర్శకములు అర్థవంతమైన ప్రశ్నలు అడుగుటకు మరియు తరగతి చర్చను ప్రోత్సహించుటకు మీకు సహాయము చేయును.

1. ప్రశ్నలు అడుగుడి మరియు తరగతి సభ్యులు జవాబులను లేఖనముల యందు కనుగొనునట్లు లేఖనపు రెఫరెన్సులను ఇయ్యుము.
2. "అవును" లేక "కాదు" తో జవాబు ఇవ్వబడక ఆలోచన మరియు చర్చ అవసరమైన ప్రశ్నలను అడుగుము. ఎందుకు, ఎలా, ఎప్పుడు, ఎవరు, ఏమిటి మరియు ఎక్కడ లతో ప్రారంభమగు ప్రశ్నలు సాధారణముగా ఎక్కువ ప్రభావవంతముగా నుం డును.
3. తరగతిలో సాధారణముగా పాల్గొనని సభ్యులను పేరుతో పిలిచి వారు జవాబు ఇవ్వగలరని మీరు భావించే ఒక ప్రశ్నను అడుగుట ద్వారా వారిని పాల్గొన చేయుడి. జవాబిచ్చుటకు వారికి సమయమునియ్యుము, వారికి అవసరమైనచో సహాయము చేయు ము, కాని వారు ఆలోచించుటకు మరియు జవాబిచ్చుటకు సమయమును కలిగియున్న తరువాత మాత్రమే.
4. లేఖనముల నుండి వారు నేర్చుకొనిన వాటిని గూర్చి పిల్లలకు వారి భావములు పంచుటకు ప్రోత్సహించుము.
5. వారు ప్రశ్నలకు జవాబులు ఇచ్చిన యథార్థతతో అభినందించుము. వారి ఆలోచనలు మరియు భావములు ముఖ్యమైనవని వారు గుర్తించుటకు సహాయము చేయుము. పాల్గొనుటకు సముఖముగా లేని బిడ్డల పట్ల సున్నితముగా మరియు సహా యకరముగా నుండుము.

**లేఖనములను అన్వయము చేయుటకు పిల్లలకు సహాయము చేయుట**

వారు నేర్చుకొనిన దానిని, పిల్లలు వారి జీవితములకు అన్వయించుటకు సహాయము చేయుము. "మాకు ప్రయోజన కరముగాను మరియు నేర్చుకొనుటకు ఉండునట్లు లేఖనములన్నింటినీ మాతో పోల్చుకొనవలెను" అని నీఫై సలహా ఇచ్చెను. (1నీఫై 19:23). క్రింది సూచనలు ఈ పనిని సాధించుటకు మీకు సహాయము చేయవచ్చును:

1. మీరు ఆత్మ చేత ప్రేరేపించబడినప్పుడు మీరు బోధించు చున్న సత్యములను గూర్చి సాక్ష్యము నీయుము. మీరు యధార్థతతో మరియు నిశ్చయతతో బోధించినప్పుడు మీ పాఠములు మరింత శక్తివంతముగా నుండును.

2. గృహము వద్ద వారు స్వయముగా మరియు కుటుంబములతో లేఖనములను చదువుటకు పిల్లలను ప్రోత్సహించుము. తరగతికి వారి లేఖనముల స్వంత ప్రతులను తీసుకొని రమ్మని పిల్లలకు ప్రోత్సహించుము. పిల్లలు లేఖనముల యొక్క వ్యక్తిగత ప్రతులు కలిగి యుండకుండిన లేదా వాటిని తీసుకువచ్చుటకు మరచినా, పిల్లలు తరగతిలో ఉపయోగించుటకు అదనపు ప్రతులు కలిగియుండుము. వార్డు లేక శాఖ గ్రంథాలయము ఉన్న యెడల అక్కడ మీరు లేఖనముల యొక్క ప్రతులను పొందవచ్చును.

3. వారు నేర్చుకొనిన దానిని పంచుటకు పిల్లలను అడుగుము. పాఠములో బోధించబడిన సువార్త సూత్రములను వారి జీవితములకు ఏ విధముగా అన్వయించుకొనగలరో పిల్లలను అడుగుము.

4. ఒక విలేఖరిగా నటించి మనము లేఖనములలో చదువు వ్యక్తులు వారే అయినట్లు వారిని మౌఖిక పరీక్ష చేయుము. లేఖన వృత్తాంతము యొక్క వివరములు చెప్పమని మరియు జరిగిన దానిని గూర్చి వారు ఎట్లు భావించు చున్నారో వారిని అడుగుము.

5. తరగతిని రెండు లేక ఎక్కువ సమూహములుగా విభజించుము. లేఖన వృత్తాంతమును పంచిన తరువాత ముఖ్యమైన సూత్రములను ఒకొక్క సమూహము చేత వ్రాయించుము. అప్పుడు సమూహములను తమ వంతు సమయమును తీసుకొని ఈ సూత్రములు వారి జీవితములలో ఏ విధముగా అన్వయమగునో చర్చించనీయుము.

6. లేఖన పరిశోధన చేయుము. సంవత్సరమంతయూ అర్థవంతముగా వారి జీవితములకు అన్వయమగు లేఖనముల యొక్క కొన్ని ప్రత్యేక వచనములను గుర్తించుటకు పిల్లలను ప్రోత్సహించుము. ఉదాహరణకు 1నీఫై 2:16; 1నీఫై 3:7 లేదా 1నీఫై 4:6 అను వారు గుర్తించవచ్చును. ఒక సంఘటన, సందర్భము లేదా సమస్య వంటి ఒక మర్మము నీయుము. అప్పుడు దానికి సరి యగు ఒక లేఖనమును కనుగొనమని వారికి సవాలు చేయుము.లేఖనమును మొదట కనుగొనిన పిల్లలను తరగతిలోని మిగిలిన పిల్లలకు దానిని కనుగొనుటకు సహాయము చేయనీయుము. ఈ లేఖనమును మీరు ఇచ్చిన మర్మము ఎందుకు సరిపడునో వారిని చెప్పనీయుము.

7. చర్చించబడుచున్న సూత్రమునకు పిల్లలు విధేయత చూపుచున్నప్పుడు మీరు చూచిన ప్రత్యేక సందర్భములను పిల్లలతో పంచుము. ఉదాహరణకు దయ కలిగియుండుటను గూర్చి మీరు పాఠమును బోధించు చున్నట్లయిన పిల్లలు ఇతరుల పట్ల దయ కలిగి యున్న సందర్భమును మీరు చూచిన దానిని చెప్పవచ్చును.

8. అభ్యాసములను గూర్చి తిరిగి అడుగుము. ఒక అభ్యాసములను లేక సవాలును ఇచ్చినప్పుడు తరువాత ఆదివారము తరగతి ప్రారంభమునకు మునుపు వారి అనుభవములను గూర్చి పిల్లలను తప్పక అడుగుము.

**లేఖనములను కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము**

లేఖనములను కంఠస్తము చేయించుట, సువార్త సత్యములను బోధించుటకు ఒక ప్రభావ వంతమైన మార్గము. హాస్యాత్మక మరియు సృజనాత్మక మార్గములను మీరు ఉపయోగించినపుడు పిల్లలు కంఠస్తము చేయుట యందు సంతోషించెదరు.

పిల్లలు కంఠస్తము చేయుట యందు సంతోషించునట్లు చేయుటకు ఈ క్రింది మార్గములు సహాయకములు. కంఠస్తము చేయవలసిన ప్రతి పదము యొక్క మొదటి అక్షరమును చాక్ బోర్డుపై వ్రాయుము లేదా పటము తయారు చేయుము. ఉదాహరణకు మొదటి విశ్వాస ప్రమాణము పదములకు ఈ క్రింది పటమును తయారు చేయవచ్చును.

1. నీవు సంబంధించిన పదమును చెప్పినప్పుడు దాని అక్షరమును చూపుము. మరలా చేయుము, దానిని పిల్లలు చేయకలుగునపుడు వారిని మరలా చేయనీయుము. ఆ తరువాత వారికి పటము యొక్క అవసరము ఉండదు.

2. లేఖనమును, వాక్య భాగములుగా విడదీయుము. ఒకొక్క భాగమును అంతము వద్ద ప్రారంభించి వెనుకకు వచ్చునట్లు, దాని ద్వారా పిల్లల యెదుట తక్కువ పరిచయము గల భాగమును మొదట చెప్పునట్లు చేయుము. ఉదాహరణకు ఆల్మా 37:35 లో పిల్లలు “అవును దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు” ను అనేక మార్లు చెప్పవచ్చును. ఆ తరువాత “నీ యౌవనమునందే నేర్చుకొనుము” అను తరువాతి వాక్య భాగమును చేర్చవచ్చును, తరువాత అనేక మార్లు మొత్తము వచనమును పునరావృతము చేయవచ్చును.

3. పిల్లలు మంచిగా చదవకలిగిన యెడల, ప్రతి బిడ్డ కొరకు లేఖనము యొక్క ఒక వ్రాత ప్రతిని తయారు చేయుము. ప్రతి కాపీని పదములు లేక వాక్య భాగములుగా కత్తిరించుము. కొన్ని సార్లు వచనమును కలిపి చదివిన తరువాత కలిపి వేయబడిన పద భాగముల సముదాయము ఇచ్చి, వ్యక్తులుగా, లేక తరగతిగా వారి పద భాగములను సరియైన క్రమములో అమర్చనీయుము.

4. తరువాతి పదము లేక వాక్య భాగమును ఒక బిడ్డ చెప్పుటకు ఆగుచూ లేఖనమును అనేకమార్లు పునరావృతము చేయుము. అప్పుడు మరియొక బిడ్డను మరికొన్ని పదములు చేర్చనీయుము. పిల్లలు అందరూ కనీసం ఒక అవకాశమును పొందు వరకు కొనసాగించుము.

5. పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుటకు సంగీతమును ఉపయోగించుము. ఉదాహరణకు పిల్లల పాటల పుస్తకము (పేజీ 122...32) నుండి విశ్వాస ప్రమాణములను మీరు బోధించవచ్చును.

6. పిల్లలను రెండు సమూహములుగా విభజించుము. పదములు లేక వాక్య భాగములను క్రమములో మరలా చెప్పుచూ ప్రతి సమూహమును ఒక వంతు తీసుకొననీయుము. ఒక సమూహమును మొదటి పదమును చెప్పనీయుము. మరో సమూహమును రెండవది, ఆ విధముగా వచనము అంతయూ చెప్పనీయుము.

7. నీవు పిల్లలను కంఠస్తము చేయగోరు లేఖనపు భాగమును ఒక పటము లేక చాక్ బోర్డుపై వ్రాయుము భాగమును అనేక మార్లు చెప్పుము క్రమముగా మరిన్ని పదములను చెరిపి వేయుచూ పిల్లలు లేఖనము మొత్తమును కంఠస్తము చేయువరకు అనేక మార్లు పునశ్చరణ చేయించుము.

**అదనపు సమయమును తెలివిగా ఉపయోగించుట**

మీరు సిద్ధపడిన పాఠమును తరగతి సమయమునకు ముందుగా ముగించినట్లయిన మిగిలిన సమయమును నింపుటకు ఒక ప్రోత్సాహక కార్యక్రమమును అభివృద్ధి చేయవచ్చును. ఈ సమయమును ప్రభావవంతముగా ఉపయోగించుటకు ఈ క్రింది సూచనలు సహాయము చేయగలవు.

1. కొందరు పిల్లలను వారి అభిమాన లేఖనమును గూర్చి మాట్లాడనీయుము.
2. వారు అప్పటికే గుర్తు పెట్టిన కొన్ని ముఖ్యమైన లేఖనపు రెఫరెన్సులను కనుగొనుటకు మర్మములను ఇచ్చుట ద్వారా లేఖనపు వెదకు లాటను నిర్వహించుము. సరియైన లేఖన భాగమును కనుగొనుటకు వారిని వ్యక్తిగతముగా లేదా చిన్న సమూహములుగా పనిచేయనీయుము.
3. పాఠము నుండి సూత్రములను వారు గృహము వద్ద, పాఠశాలలో, మరియు ఇతర స్నేహితులతో ఏ విధముగా ఉపయోగించగలరో ఆ ఉపాయములను పిల్లలను పంచనీయుము.
4. పాఠము నుండి సూత్రములను వారు గృహము వద్ద, పాఠశాలలో, మరియు ఇతర స్నేహితులతో ఏ విధముగా ఉపయోగించగలరో ఆ ఉపాయములను పిల్లలను పంచనీయుము.
5. తరగతిని సమూహములుగా విభజించుము అప్పుడు పిల్లలను వంతులు తీసుకొని పాఠమును గూర్చి ఒకరినొకరు ప్రశ్నించుకొననీయుము.
6. పాఠమునకు సంబంధించి ప్రతి బిడ్డను ఒక చిత్రమును గీయనీయుము. లేదా పాఠము యొక్క ఉద్దేశ్యమునకు గుర్తుగా ఒక సూక్తిని వ్రాసి గృహమునకు తీసుకువెళ్ళి మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును గుర్తు చేయునట్లుగా, ప్రదర్శించునట్లు చేయుము.
7. భవిష్యత్తు పఠనము కొరకు లేఖనపు రెఫరెన్సులను గుర్తు పెట్టమని పిల్లలను ఆహ్వానించుము. పిల్లలను పాఠము నుండి వారు ప్రత్యేకముగా ఇష్టపడిన వచనములను గుర్తించుటకు అడుగవచ్చును లేదా పాఠము యొక్క ఉద్దేశ్యమును పిల్లలకు గుర్తు చేయునని మీరు భావించే వచనములను మీరు సూచించవచ్చును.
8. లేఖనములలోని గ్రంథముల యొక్క క్రమమును కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము. లేఖనములలోని గ్రంథములను సంగీతీకరించినట్లు పిల్లల యొక్క పాటల పుస్తకములో (114, 116, 119 పేజీలు) కనుగొనవచ్చును.
9. పాత పాఠముల నుండి లేఖనపు కథలను లేదా సూత్రములను సమీక్షించుము.

---

**తరగతిలో సంగీతము**

సువార్తను నేర్చుకొనుట సంగీతము ద్వారా శక్తివంతముగా చేయవచ్చును మరియు సమృద్ధిగా చేయవచ్చును. పిల్లలు తరచుగా సంగీతము ద్వారా మేలుగా నేర్చుకొని మరియు గుర్తుంచుకొనకలుగుదురు.

పిల్లలు ఆత్మను అనుభూతి చెందుటకు మరియు సువార్తను నేర్చుకొనుటకు సహాయము చేయుటకు మీరు సంగీత కారులు కానవసరము లేదు, తరగతిలోని సంగీతము, ఆడియో కాసెట్‌లు లేదా ఒక పాఠము యొక్క ప్రారంభము లేదా అంతము వద్ద ఒక సూత్రమును నొక్కి చెప్పుట కొరకు ఒక సంగీతకారుల సమూహములను కూడా

కలిగియుండవచ్చును. పిల్లలను మీ పాఠములో పాల్గొనచేయుటకు పాట యొక్క పదములను మీరు చదవవచ్చును లేక పాడవచ్చునుకూడా;

---

**పంచుకొను సమయము**

సందర్భానుసారముగా ప్రైమరీ పంచుకొను సమయమునందు చిన్న సాధారణమైన సమర్పణను ఇచ్చుటకు తరగతి అడుగబడును. ఈ సమర్పణలు పాఠముల నుండి రావచ్చును, కొంచెము ప్రదర్శనకు ముందు ప్రయత్నించుట అవసరమగును మరియు మీరు బోధించు చున్న సూత్రమును బలపరుచుటకు సహాయము చేయును. పంచుకొను సమయము కొరకు ఈ క్రింది సూచనలను ఉపయోగించవచ్చును.

1. లేఖనపు కథనమును అభినయించుట
2. కంఠస్తము చేసిన లేఖనమును కలిసి వర్ణించుట
3. ఒక విశ్వాస ప్రమాణమును మరలా చెప్పి దాని అర్థమును వివరించుము.
4. ఒక సువార్త సూత్రము యొక్క ఆధునిక అన్వయమును ప్రదర్శించుము.

---

**విశ్వాస ప్రమాణము**

మీ పాఠములలో విశ్వాస ప్రమాణమును చేర్చవలెను మరియు ప్రతి బిడ్డనూ ప్రైమరీలోనుండి ముందుకు వెళ్ళుటకు ముందువిశ్వాస ప్రమాణములను కంఠస్తము చేయునట్లు ప్రోత్సహించుము, విశ్వాస ప్రమాణములను పిల్లలు కంఠస్తము చేయుటకు మరియు అర్థము చేసుకొన సహాయము చేయుటకు ప్రతి అవకాశమును ఉపయోగించుకొనుము.

---

**ఎనిమిది నుండి పదకొండు సంవత్సరముల మధ్య వయస్సుగల పిల్లలను అర్థము చేసుకొనుట**

పిల్లలు ఆత్మ విశ్వాసమును పొందుటకు మరియు నేర్చుకొనుటకు సహాయము చేయుటకు మీరు వారి అవసరములను మరియు లక్షణములను అర్థము చేసుకొనవలెను మరియు సముచితమైన ప్రోత్సాహక కార్యక్రమములను మరియు తరగతులను ప్రణాళిక చేయవలెను. ఈ వయస్సు బిడ్డల యొక్క లక్షణములను గూర్చి మరింత సమాచారము కొరకు బోధించుట.... గొప్ప పిలుపు
కాదు (33043), పేజీలు 37...38 చూడుము.

లక్షణములు

శారీరకమైనవి:

త్వరితగతిన మరియు నెమ్మదియైన ఎదుగుదల కాలమును కలిగియుందురు.
సుందరముగా లేకపోవచ్చును
సమూహములుగా ఆడుట యందు ఆనందింతురు

మానసికమైనవి:

నేర్చుకొనుటకు శ్రద్ధ కలిగి

గత అనుభవములను గూర్చి ఆలోచించుదురు
నిర్ణయములకు తర్కము....ను ఆధారము చేయుదురు
ఎందుకో తెలుసుకొనగోరుదురు
నిర్ణయాత్మకముగా నుందురు
నాయకులను ఆరాధింతురు
మరింత జవాబు దారీ అగుదురు
జ్ఞాపక శక్తిని ఉపయోగించు పనులను ఇష్టపడుదురు

సామాజికమైనవి:

లింగ భేదములపై అయిష్టత నుండి బాలురు మరియు బాలికల మధ్య ఒకరిపై ఒకరు ఎక్కువగా పనిచేయుటకు కోరిక వైపు
వెళ్ళుటకు ప్రారంభింతురు.
వ్యక్తిగత మరియు సమూహములుగా సమయమును సంతోషించెదరు
స్వంతంత్రత యొక్క గొప్ప అవసరమును భావించెదరు
విస్తృత చమత్కార శక్తిని వృద్ధి చేసుకొనెదరు
ఇతరుల యందు శ్రద్ధ పెంచుకొందురు

భావాత్మకమైనవి:

విమర్శను ఇష్టపడరు
స్నేహితులతో సమస్యలు ఉన్న యెడల అసమ్మతమైన ప్రవర్తన చూపుదురు
మరింత ఆధారపడదగిన మరియు నమ్మదగిన వారుగా అగుదురు.
తెల్లగాయుండుటను గూర్చి శ్రద్ధ కలిగియుందురు
అతని లేక ఆమె యొక్క స్వంత విలువను గూర్చి అనుమానములు కలిగియుండుటను ప్రారంభింతురు.
అతని లేక ఆమె యొక్క స్వంత మార్గములలో పనులు చేయుటకు తక్కువ ఆధిపత్యము మరియు తక్కువ నిశ్చయము గల
వారిగా తయారగుదురు.

ఆత్మీయమైనవి:

సువార్త సూత్రములను నేర్చుకొనుట మరియు పాటించుటను ఆస్వాదించెదరు
ఇతరుల యొక్క సాక్ష్యములతో ప్రభావితమగుదురు.
సువార్త సూత్రములను అర్థము చేసుకొను సంసిద్దతతో పెరుగుదురు
మంచి మరియు చెడుల యొక్క బలమైన అభిప్రాయమును కలిగియుందురు.

---

**అశక్తత గల వారిని చేర్చుకొనుటకు ప్రత్యేక సూచనలు**

అశక్తతలను కలిగియున్న వారి పట్ల కనికరము చెందుటకు మరియు చూపుట యందు రక్షకుడు ఉదాహరణనుంచెను. ఆయన పునరుత్థానము తరువాత నీఫైయులను దర్శించినపుడు ఈ విధముగా చెప్పెను;

"మీ మధ్య రోగముగొనిన వారినెవరినైన మీరు కలిగియున్నారా? వారిని ఇక్కడకు తెండి, కుంటి లేక గుడ్డి లేక కదలలేని వాడు లేక వికలాంగుడు లేక కుష్టు లేక వాడిపోయిన వాడిని లేక చెవిటి వాడు లేక ఏ విధముగానైన బాధింపబడిన వారిని మీరు

కలిగియున్నారా? వారిని ఇక్కడకు తెండి, మరియు వారిని నేను స్వస్థపరిచెదను. ఏలయనగా నేను మీ పైన జాలి కలిగియున్నాను" (3నీఫై 17:7)

ప్రాథమిక బోధకులుగా కనికరము చూపుటకు మీరు ఒక గొప్ప స్థానములో నున్నారు. వృత్తి సంబంధమైన సహాయమును ఇచ్చుటకు నీకు తర్ఫీదు ఇవ్వబడకపోయినప్పటికీ, అశక్తత ఉన్న బిడ్డలను నీవు అర్థము చేసుకొని వారికి పోషణ కలుగచేయుము. నేర్చుకొను ప్రోత్సాహక కార్యక్రమము లలో ప్రతి తరగతి సభ్యుడిని పాల్గొన చేయుటకు కోరిక, అర్థము చేసుకొనుట మరియు చింత అవసరము.

అశక్తత గల పిల్లలు వారి అర్థము చేసుకొన గల సామర్థ్యముతో నిమిత్తము లేకుండా ఆత్మ చేత ముట్టబడగలరు. కొంత మంది పిల్లలు ప్రాథమిక సమయము అంతయూ హాజరు కాలేకపోయినప్పటికీ, ఆత్మను అనుభూతి చెందుటకు వారు కొద్ది సమయము హాజరగు అవకాశము పొందుట అవసరము. ప్రాథమిక సమయములో మొత్తము సమూహము నుండి ఆ బిడ్డ దూరముగా నుండవలసిన అవసరమున్నచో ఆ బిడ్డ యొక్క అవసరములను ఎరిగి సున్నితముగా నుండు ఒక సహవాసిని కలిగియుండుట తప్పని సరి కావచ్చును.

కొంత మంది తరగతి సభ్యులు నేర్చుకొనుట యందు వైకల్యములు, మేధాపరమైన అశక్తతలు, భాష లేక వాక్కు సంబంధ సమస్యలు, చూపు లేదా వినికిడి లోపము, ప్రవర్తనా సంబంధమైన మరియు సామాజిక పరమైన సమస్యలు, మానసిక రుగ్మతలు, కదలిక మరియు చలనమునకు సంబంధించిన సమస్యలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు చేత సవాలు చేయబడుచుండవచ్చును. కొంత మంది భాష, లేక సాంస్కృతిక పరిసరముల తో అపరిచయముగా మరియు కష్టతరముగా కనుగొనబడవచ్చును. వ్యక్తిగత పరిస్థితులలో సంబంధము లేకుండా ప్రతి బిడ్డ సువార్తను నేర్చుకొనుటకు, ఆత్మను అనుభూతి చెందుటకు, విజయవంతముగా పాల్గొనుటకు, ఇతరులకు పరిచర్య చేయుటకు అంగీకరించబడి మరియు ప్రేమించబడవలసిన ఒకే రకమైన అవసరములను కలిగియుందురు.

ఈ మార్గదర్శకములు, అశక్తతతో నున్న ఒక బిడ్డకు బోధించుటకు నీకు సహాయము చేయగలవు.

అశక్తతలకు అతీతముగా బిడ్డను చూడుడి, బిడ్డను తెలుసుకొనుడి సహజముగా, స్నేహ పూర్వకముగా మరియు ఆర్ద్రతతో నుం డుడి.

బిడ్డ యొక్క ప్రత్యేక బలములు మరియు సవాళ్లను గూర్చి నేర్చుకొనుము.

బోధించుటకు, మరియు ప్రతీ తరగతి సభ్యుడిని గౌరవించుటకు వారి యొక్క బాధ్యతను గుర్తు చేయుటకు ప్రతి ప్రయత్నము ను చేయుము. అశక్తతతో నున్న ఒక తరగతి సభ్యునికి సహాయము చేయుట మొత్తము తరగతికి క్రీస్తును పోలిన నేర్చుకొను అనుభవముగా నుండగలదు.

తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను, మరియు సముచితము అయినప్పుడు బిడ్డతో సంప్రదించి బిడ్డకు బోధించుటకు ఉత్తమ పద్దతులను కనుగొనుము.

అశక్తతలతో నున్న ఒక బిడ్డను, చదువుటకు, ప్రార్థన చేయుటకు లేదా పాల్గొనుటకు పిలచుటకు మునుపు తరగతిలో పాల్గొనుట గూర్చి అతడు లేక ఆమె ఏ విధముగా భావించు చున్నదో కనుగొనుము. ప్రతి బిడ్డ యొక్క సామర్థ్యములను మరియు తలాంతులను నొక్కి చెప్పుచూ ప్రతి బిడ్డ సౌకర్యముగా మరియు విజయవంతముగా పాల్గొనుటకు పద్దతులను గూర్చి వెదకుము.

పాఠ్య అంశములను మరియు భౌతిక పరిసరములను అశక్తతలతో నున్న బిడ్డల వ్యక్తిగత అవసరములను తీర్చునట్లు మార్పు చేసుకొనుము.

---

**చెడ్డ మాటల యొక్క సమస్యలతో వ్యవహరించుట**

మీ తరగతిలో భావోద్వేగ, లేదా శారీరక సమస్యలతో బాధపడుచున్న పిల్లలను గూర్చి ఒక బోధకునిగా తెలుసుకొనుడి. మీ తరగతిలో ఉన్న బిడ్డల గూర్చి మీరు చింతపడిన యెడల బిషప్పుతో సలహా తీసుకొనుడి. మీరు పాఠమునకు సిద్ధపడుచు మరియు సమ ర్పించు చుండగా ప్రభువు యొక్క నడిపింపు మరియు దర్శకత్వము కొరకు ప్రార్థించుము. అతడు లేక ఆమె పరలోకపు తండ్రి యొక్క ఒక ప్రశస్తమైన బిడ్డ అనీ, పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు మనలో ప్రతి ఒక్కరినీ ప్రేమించు చున్నారనీ మనము సంతోషముగా మరియు సురక్షితముగా నుండవలెననీ కోరుచున్నారనీ భావించుటకు మీ తరగతిలో ప్రతి బిడ్డకు సహాయము చే యుము.

# మోర్మన్ యొక్క గ్రంథము, ప్రియమైన పరలోకపు తండ్రి నుండి ఒక బహుమానము

పాఠము
**1**

**ఉద్దేశ్యము** మోర్మన్ యొక్క గ్రంథమును ప్రేమించి, విలువనిచ్చుటకు పిల్లలకు సహాయము చేయుట.

**సిద్ధపాటు**

1. మోర్మన్ యొక్క గ్రంథము ముందు భాగములో ఉన్నటువంటి పీఠికను మరియు ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యమును ప్రార్థనా పూర్వకముగా చదువుము. (లేదా జోసఫ్ స్మిత్ చరిత్ర 1:29...35, 42...54, 59...60) అప్పుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" పేజీ మరియు లేఖనముల నుండి బోధించుట పేజీ చూడుము).
2. అదనపు పఠనము: మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ముఖ పత్రము, ముగ్గురు సాక్షుల యొక్క ప్రమాణము మరియు ఎనిమిది సాక్షుల యొక్క ప్రమాణము, మోర్మన్ 6...7.
3. ఈ పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు బాగుగా సహాయము చేయు మరియు పిల్లలను పాల్గొనచేయు మరియు వృద్ధి పరుచు ప్రోత్సాహ కార్యక్రమములను, చర్చించు ప్రశ్నలను ఎంపిక చేయుము.
4. అవసరమగు సామాగ్రి
   a. ప్రతి బిడ్డకు ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   b. బహుమతి వలె ప్యాక్ చేయబడిన ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   c. వీలైనచో ప్రతి బిడ్డ కూ ఒక బుక్ మార్కు (పాఠము చివర గల నమూనాను చూడుము)
   d. పటములు 4....1 రేకులను సంక్షేపము చేయుచున్న మోర్మన్. (సువార్త చిత్ర పటము సముదాయము 306, 625 20) 4...2 కుమోరా కొండ నందు మొరొనై పలకలను దాచుట (సువార్త చిత్ర పటము సముదాయము 320, 62462) మరియు 4...3 జోసఫ్ స్మిత్ బంగారు పలకలను పొందుట (సువార్త చిత్ర పటము సముదాయము 406, 62012)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను అహ్వానించుము.

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహకార్యక్రమము బహుమతిగా తయారు చేయబడిన మోర్మన్ యొక్క గ్రంథమును పిల్లలకు చూపుము.

- మనము బహుమతులను ఎందుకు ఇచ్చెదము?

- మీరు ఇచ్చిన బహుమానము నందు ఎవరైనా ఆనందించినపుడు మీరు ఏ విధముగా భావించెదరు?

మనము నిత్యజీవమును సాధించుకొనుటకు సహాయము చేయుటకు మన పరలోకపు తండ్రి ఆయన ప్రేమ కారణముగా మన కొరకు ఒక బహుమానమును ఇచ్చెనని వివరించుము. మనలో ప్రతి ఒక్కరి కొరకు ఈ బహుమానము ఒక వర్తమానమును కలిగియున్నది. అది మన రక్షకుడైన యేసు క్రీస్తును గూర్చి మరియు మన పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు ఏ విధముగా జీవించవలెనో మనకు బోధించు చున్నది. సంఘము యొక్క 13వ అధ్యక్షుడైన ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ చెప్పెను; ఆధునిక వైద్యశాస్త్రములో మనము చూపిన అద్భుతమైన పురోగమనముల కంటే మానవ జాతికి ఎక్కువ విలువ గల బహుమానము ఇది. అది విమానము లేక అంతరిక్ష యానము యొక్క అభివృద్ధి కంటే మానవ జాతికి ఎక్కువ విలువైనది".

- ఈ బహుమానము ఏమై యున్నదని మీరనుకొనుచున్నారు?

బహుమానమును విప్పుమని పిల్లలను అడుగుము మోర్మన్ యొక్క గ్రంథము చదువుట ఏ విధముగా మీ జీవితమును ఆశీర్వదించినదో మరియు రక్షకుని వలె మరింతగా అగుటకు ఏ విధముగా సహాయపడినదో సాక్ష్యము నీయుము.

**లేఖన వృత్తాంతము**

మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకడ వృత్తాంతము ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము నుండి బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన విధానముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" చూడుము) ఈ లేఖన గ్రంథము నేడు మనకు కలిగియున్న ప్రాముఖ్యతను బోధించుటకు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క పీఠికను ఉపయోగించుము. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయమునకు ప్రశ్నలు**

మీరు పాఠమునకు సిద్ధపడుచుండగా దిగువ ప్రశ్నలను మరియు లేఖన భాగములను చేయుము. లేఖనములను అర్థం చేసుకొనుటకు మరియు సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు పిల్లలకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిగి లేఖనములను చదువుట పిల్లలకు లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- మోర్మన్ యొక్క గ్రంథము ఏమిటి? దానిని ఎవరు వ్రాసిరి? (పీఠిక 1...2 వాక్యభాగములు అమెరికాలోని పురాతన ప్రవక్తలు)
- ఇది జోసఫ్ స్మిత్ యొక్క గ్రంథము, మొరొనై యొక్క గ్రంథము అని కాక మోర్మన్ యొక్క గ్రంథము అని ఎందుకు పిలువబడుచున్నది? (పీఠిక 2వ వాక్య భాగము, బంగారు రేకులలో ఉన్న దానిలో ఎక్కువ భాగము, ఇతర ప్రవక్తలు వ్రాసిన వాటిని సూక్ష్మీకరించుచూ, మరియు సంక్షిప్తపరచుచు, మోర్మన్ వ్రాసెను)
- మోర్మన్ యొక్క గ్రంథములో అతి ముఖ్యమైన సంఘటన ఏది? ఎందులకు? (పీఠిక 3వ వాక్య భాగము, నీఫైయులకు యేసు క్రీస్తు యొక్క దర్శనము)
- మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చి జోసఫ్ స్మిత్ ఏమని చెప్పెను? (పీఠిక 6వ వాక్యభాగము) వృద్ధిని కలుగచేయు ఉత్సాహ కార్యక్రమము 3ను చూడుము మోర్మన్ యొక్క గ్రంథమును చదువుట మరియు అధ్యాయనం చేయుట నీకు ఏ విధముగా సహాయము చేయునని భావించు చున్నావు?

- మనము మోర్మన్ యొక్క గ్రంథమును కలిగియుండుటకు అనేకమంది ప్రవక్తలు (నీఫై, మోర్మన్, మొరొనై, జోసఫ్ స్మిత్) గొప్ప బాధ మరియు శ్రమలను అనుభవించిరి. మోర్మన్ యొక్క గ్రంథము సత్యము అని తెలుసుకొనుటకు నీవు చేయవలసిన మూడు ముఖ్యమైన పనులు ఏవి? (పీఠిక 8వ వాక్యభాగము చదువుము, దాని సందేశమును ధ్యానించుము, అది సత్యమా అని దేవుని అడుగుము)
- మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చి సాక్ష్యమును పొందినపుడు మనము ఇంకా అదనముగా ఏమి తెలుసుకొందుము? (పీఠిక 9వ పేరా, యేసు క్రీస్తే రక్షకుడని, జోసఫ్ స్మిత్ ఒక ప్రవక్త మరియు సంఘము సత్యము అనియు)
- దేవదూత మొరొనై మొదటి సారిగా అతనికి కనబడినప్పుడు జోసఫ్ స్మిత్ ఏమి చేయుచుండెను? ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము 2...3 వాక్య భాగములు; జోసఫ్ స్మిత్ చరిత్ర 1:29...30)
- దేవదూత మొరొనై జోసఫ్ స్మిత్‌కు ఏమి చెప్పెను? (ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము 6...9 వాక్య భాగములు జోసఫ్ స్మిత్ చరిత్ర 1:34...35, 42)
- మరుసటి దినమున అతడు తన తండ్రితో పనిచేయుచుండగా జోసఫ్‌కు ఏమి జరిగెను? (ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము 15...16 వాక్య భాగము, జోసఫ్ స్మిత్ చరిత్ర 1:48...49)
- ఆయనను దర్శించినపుడు దూత మొరొనై జోసఫ్ స్మిత్‌ను పేరుతో పిలిచెను. పరలోకపు తండ్రి నీ పేరు ఎరుగునని తెలుసుకొనుటకు నీవు ఏ విధముగా భావించు చున్నావు?
- దేవదూత మొరొనై జోసఫ్‌ను అతని దర్శనమును గూర్చి అతని తండ్రికి చెప్పమని ఆజ్ఞాపించెను. జోసఫ్‌కు కలిగిన అనుభవము వంటిది మీకు కలిగిన యెడల ఆ అనుభవమును మీరు ఎవరితో చెప్పుదురు? ఎందుకు?
- అతని తండ్రికి చెప్పిన తరువాత జోసఫ్ ఏమి చేసెను? (ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము, 17...19 వాక్య భాగములు, జోసఫ్ స్మిత్ చరిత్ర 1:50...52)
- జోసఫ్ ఆ పలకలను పొందకలుగుటకు ముందు నాలుగు సంవత్సరముల సమయం ఎందుకు పట్టింది? (ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము 20వ వాక్య భాగము, జోసఫ్ స్మిత్ చరిత్ర 1:54)
- బంగారు పలకలు ఇవ్వబడిన తరువాత జోసఫ్ పొందిన హెచ్చరిక ఏమిటి? (ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము, వాక్య భాగము 22; జోసఫ్ స్మిత్... చరిత్ర 1:59)

---

## వృద్ధి కలుగచేయు ప్రోత్సాహ కార్యక్రమము

ఈ క్రింది వాటిలో ఒకటి లేక ఎక్కువ ఉత్సాహ కార్యక్రమములను పాఠము లేదా పునఃశ్చరణ, సంక్షిప్తపరచినపుడు లేక సవాలు సమయంలో మీరు ఉపయోగించవచ్చు.

1. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క శీర్షిక పుటను చదవమని పిల్లలను ఆహ్వానించుము? ఆ శీర్షిక పుటలను మరియు పీఠికలోను చెప్పబడిన గ్రంథము యొక్క ఉద్దేశ్యములను వారి స్వంత మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ప్రతులలో గుర్తించమని సూచించుము.

2. మొరోనై 10:4 ను కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము.
3. ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క ఈ క్రింది వ్యాఖ్యానమును చర్చించి, పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.

   మోర్మన్ యొక్క గ్రంథము భూమిపై నున్న మరి ఏ ఇతర గ్రంథము కన్ననూ మిక్కిలి ఖచ్చితమైనదని, మరియు మన మతము యొక్క ప్రధానమైన రాయి అని, మరియు ఒక మనుష్యుడు ఏ ఇతర గ్రంథము కంటెను, దీని యొక్క సూక్తులను అనుసరించిన యెడల దేవునికి చేరువగునని నేను సహోదరులకు చెప్పియున్నాను (పీఠిక 6వ వాక్య భాగము)
4. ఎనిమిదవ విశ్వాస ప్రమాణమును పిల్లలు అర్థము చేసుకొని కంఠస్తం చేయుటకు పిల్లలకు సహాయము చేయుము.
5. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకడకు దారి తీసిన కొన్ని సంఘటనలను పిల్లల చేత నటింపచేయుము.

---

**ముగింపు**
సాక్ష్యము

జోసఫ్ స్మిత్ ఒక నిజమైన ప్రవక్త అనీ మరియు మోర్మన్ యొక్క గ్రంథము సత్యమనీ సాక్ష్యమీయుము.

(ఎంపికకు) వీలైనట్లయిన ప్రతి బిడ్డకు, అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క సాక్ష్యము ముద్రించబడియున్న ఒక బుక్ మార్కునునీయుము (పాఠము యొక్క అంతములో నమూనాను చూడుము)

సూచించబడిన గృహ పఠనము

ఈ పాఠము యొక్క పునఃశ్చరణ ఇంటి వద్ద ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యమును చదవమని పిల్లలకు సూచించుము. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ఆరంభములో లేక జోసఫ్ స్మిత్ చరిత్ర 1:29...35, 42...54, 59...60 లలో ఈ వృత్తాంతమును ఎక్కడ కనుగొనవచ్చునో వారికి చూపించుము.

ప్రతి ఆదివారము మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ప్రతిని తీసుకొని వచ్చుటకు ప్రతి బిడ్డను ప్రోత్సహించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

పరలోకపు తండ్రి, నీవు
ప్రతి దినము మోర్మన్
యొక్క గ్రంథము
నుండి నేర్చుకొను
కొనసాగించాలని
కోరుచున్నాడు. నీకు
అది పరలోకపు తండ్రి
యొక్క ప్రత్యేక
బహుమానము. దాని
బోధనలను
అనుసరించుట ద్వారా
నీవు మన పరలోకపు
తండ్రి యొక్క
చిత్తమును
చేయుటకు
నేర్చుకొందువు. -ఎజ్రా
టాఫ్ట్ బెన్సన్

పరలోకపు తండ్రి, నీవు
ప్రతి దినము మోర్మన్
యొక్క గ్రంథము
నుండి నేర్చుకొను
కొనసాగించాలని
కోరుచున్నాడు. నీకు
అది పరలోకపు తండ్రి
యొక్క ప్రత్యేక
బహుమానము. దాని
బోధనలను
అనుసరించుట ద్వారా
నీవు మన పరలోకపు
తండ్రి యొక్క
చిత్తమును
చేయుటకు
నేర్చుకొందువు. -ఎజ్రా
టాఫ్ట్ బెన్సన్

పరలోకపు తండ్రి, నీవు
ప్రతి దినము మోర్మన్
యొక్క గ్రంథము
నుండి నేర్చుకొను
కొనసాగించాలని
కోరుచున్నాడు. నీకు
అది పరలోకపు తండ్రి
యొక్క ప్రత్యేక
బహుమానము. దాని
బోధనలను
అనుసరించుట ద్వారా
నీవు మన పరలోకపు
తండ్రి యొక్క
చిత్తమును
చేయుటకు
నేర్చుకొందువు. -ఎజ్రా
టాఫ్ట్ బెన్సన్

పరలోకపు తండ్రి, నీవు
ప్రతి దినము మోర్మన్
యొక్క గ్రంథము
నుండి నేర్చుకొను
కొనసాగించాలని
కోరుచున్నాడు. నీకు
అది పరలోకపు తండ్రి
యొక్క ప్రత్యేక
బహుమానము. దాని
బోధనలను
అనుసరించుట ద్వారా
నీవు మన పరలోకపు
తండ్రి యొక్క
చిత్తమును
చేయుటకు
నేర్చుకొందువు. -ఎజ్రా
టాఫ్ట్ బెన్సన్

పాఠవ
# 2

# నీఫై ప్రవక్తయైన తన తండ్రిని అనుసరించును

**ఉద్దేశ్యము** జీవించియున్న ప్రవక్తను అనుసరించుటకు ప్రతి బిడ్డ యొక్క కోరికను బలపరచుట

**సిద్ధపాటు**

1. 1నీఫై 1...2 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అపుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెనని, మీరనుకొనుచున్నారో నిర్ణయించుకొనుడి. (మీ పాఠములను సిద్ధపరచుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ VII చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్ధేశ్యమును నెరవేర్చుటకు బాగుగా సహాయము చేయు వృద్ధిపరుచు ప్రోత్సాహ కార్యక్రమములను, చర్చకు ప్రశ్నలను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి
   a. ప్రతి బిడ్డకు ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   b. ఆరవ విశ్వాస ప్రమాణము యొక్క పటము (65006). మడిచిన కాగితములో ప్రవక్తలు అను పదమును మూసివేయుము. ఆ కాగితము లోపల "ప్రవక్త, ఆయన కొరకు మాట్లాడుటకు దేవుని చేత పిలువబడిన మనిషి. ప్రవక్త దేవుని కొరకు మాట్లాడినపుడు అది దేవుడు మాట్లాడినట్లే" అని వ్రాయుము. ఆరవ విశ్వాస ప్రమాణము యొక్క పటము లభ్యముగా లేనిచో మీరు స్వయంగా తయారు చేయుడి లేక దానిని చాక్ బోర్డుపై వ్రాయుము.
   c. పటము 4...4 లీహై యెరుషలేము యొక్క ప్రజలకు ప్రవచించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 300: 625 17) మరియు 4...5 లీహై కుటుంబము యెరుషలేమును విడిచి వెళ్ళుట (సువార్త చిత్ర పటముల సముదాయము 301; 62238) మరియు జీవించియున్న ప్రవక్త యొక్క చిత్ర పటము ఒకటి లేక ప్రవక్త జోసఫ్ స్మిత్ యొక్క ఒక చిత్ర పటము (సువార్త చిత్ర పటముల సముదాయము 401; 62002).

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ఒక బిడ్డను ప్రారంభపు ప్రార్థన చేయుటకై ఆహ్వానించుము.

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహ కార్యక్రమము**

ప్రవక్త అనుపదము మూసివేయబడి ఉన్న ఆరవ విశ్వాస ప్రమాణము యొక్క పటమును ప్రదర్శించుము. మూసివేయబడి ఉన్న పదము పిల్లలకు తెలిసియున్న యెడల చేయి ఎత్తమని పిల్లలను ఆహ్వానించుము. ఆ కాగితమును తొలగించి మీకు అందచే యమని ఒక బిడ్డను ఆహ్వానించుము. ఆరవ విశ్వాస ప్రమాణమును కలిగి మరియొకసారి చెప్పమని బిడ్డలను అడుగుము.

జీవించియున్న ప్రవక్త యొక్క చిత్ర పటమును గానీ ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ యొక్క చిత్రపటమును గానీ ప్రదర్శించుము మరియు ఆ వ్యక్తి ఎవరు అని పిల్లలను అడుగుము.

- ప్రవక్త అనగా నేమి?

చర్చించిన తరువాత ఆ మడిచిన కాగితములో ఏమి వ్రాసియున్నదో చదువుమని పిల్లలలో ఒకరిని అడుగుము. (“సిద్ధపాటు” చూడుము)

పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు వారిని ఏమి చేయవలెనని కోరుచున్నాడో దానిని ప్రజలకు ప్రవక్తలు ఎల్లవేళలా చెప్పియున్నారు అని సాక్ష్యము నీయుము. ప్రవక్తను అనుసరించిన యెడల మనము ఆశీర్వదింపబడుదుము అని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

1నీఫై 1…2 నుండి ప్రవక్త లీహై మరియు అతని కుటుంబము యెరుషలేమును వదిలి వెళ్ళే వృతాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము). సరైయైన సమయముల యందు పటములను ఉపయోగించుము. మనమందరమూ నీఫై వలె ఉండుటకు ప్రయత్నించి మరియు జీవించియున్న ప్రవక్తను అనుసరించవలెనని నొక్కి చెప్పుము.

**చర్చించుటకు మరియు వర్తింపచేయుటకు ప్రశ్నలు**

మీ పాఠములను సిద్ధపరచు చుండగా క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థచేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- అతని ప్రజల కొరకు లీహై ఏమి చేసెను? (1నీఫై 1:5) దర్శనము లో లీహైకు ప్రభువు ఏమి చూపెను? (1నీఫై 6…13)
- దర్శనము పొందిన తరువాత లీహై ఏమి చేసెను?
- లీహై ఎవరిని గురించి ప్రవచించెను? (1నీఫై 1:9, 19) యేసు క్రీస్తే మెస్సియా అని వివరించుము). ప్రవక్తలు ఎల్లప్పుడు యేసు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చిరని పిల్లలు అర్థం చేసుకొనుటకు సహాయము చేయుము. నీవు యేసు క్రీస్తును గూర్చిన సాక్ష్యమును ఏ విధముగా పొందగలవు? ప్రార్థనా పూర్వకముగా మోర్మన్ యొక్క గ్రంథమును అధ్యయనం చేయుట ద్వారా మరియు ఆజ్ఞలకు విధేయత చూపుట ద్వారా ప్రతి బిడ్డా యేసే రక్షకుడని తెలుసుకొనగలరని సాక్ష్యమియ్యుము.
- ప్రవక్త లీహై మాటలను వినినప్పుడు ప్రజలు ఏమి చేసిరి? (1నీఫై 1:19…20) యేసు క్రీస్తు యందు మరియు ఆయన సంఘము నందు నమ్మిక యుంచు చున్న కారణముగా నీవు ఎగతాళి లేదా అపహాస్యము చేయబడినచో నీవేమి చేయుదువు?
- ప్రజలు లీహైను చంపుటకు ప్రయత్నించిన తరువాత, ఏమి చేయవలెనని అతనికి ప్రభువు ఆజ్ఞాపించెను? (1నీఫై 2:1…3)
- లీహై కుటుంబము యెరుషలేమును విడిచి వెళ్ళునప్పుడు వారితో ఏమి తీసుకు వెళ్ళిరి? (1నీఫై 2:4). నిత్యవసర సరుకులు అనగా నేమి? (ఆహారము, వస్త్రము, గుడారము, పనిముట్లు, మొదలగునవి) లీహై యొక్క కుటుంబము ఏమి విడిచిపెట్టి వెళ్ళెను?
- వారి గృహమును, వెండి బంగారములను, విడిచి వెళ్ళవలసి వచ్చినపుడు లేమాన్ మరియు లెముయేల్ ఏమి చేసిరి? (1నీఫై 2:11…13) సణుగుట అనగా నేమి? (ఫిర్యాదు చేయుట). మెడ బిరుసు తనము అనగా నేమి? (మొండి తనము, గర్వము).

నీ గృహముమను మరియు సంపదలను వదిలి వెళ్ళవలెనని అడుగబడినపుడు నీవు ఏమనుకొందువు?

- నీఫై తన తండ్రికి వ్యతిరేకముగా ఎందుకు ఫిర్యాదు చేయలేదు? (1నీఫై 2:16) దేవునికి మొరపెట్టుట అనగా యథార్థతతో ప్రార్థన చేయుట మరియు మీ హృదయములను మృదువు పరుచుకొనుట అనగా వినుట మరియు విధేయులగుట అని వివరించుము. మీరు ప్రవక్తను అనుసరించుటకు సహాయపడుటకు ప్రార్థన ఏ విధముగా మీ హృదయమును మృదువుపరచగలదు?
- లేమాన్ మరియు లెముయేల్‌లు అతనిని నమ్మకుండినపుడు నీఫై వారికి ఏ విధముగా ప్రేమ ను చూపెను? (1నీఫై 2:18) ఆజ్ఞలు పాటించకుండిన వారినెవరిని గూర్చి అయినా నీవు ఎపుడైనా ప్రార్థించితివా?
- అతని విశ్వాసము కారణముగా ప్రభువు నీఫైకు ఏమి వాగ్దానము చేసెను? (1నీఫై 2:19…22) విశ్వాసమనగా నీకు తెలిసిన అర్థమేమి?
- లీహై కుటుంబము విడిచి వెళ్ళిన తరువాత యెరుషలేముకు ఏమి జరిగెను? (2 నీఫై 1:4) ప్రవక్తలు ప్రవచించినవి అన్నియూ ఎల్లప్పుడు సంభవించునా? (సి & ని 1:37…38)
- లీహై యొక్క కుటుంబము ఎప్పుడు యెరుషలేమును వదిలివెళ్లెను? (సంఘటనలు ఎప్పుడు జరిగెనో మోర్మన్ యొక్క గ్రంథములో అధ్యాయముల యొక్క శీర్షికల చివర ఉన్న తేదీల వివరాలు తెలియచేయును? క్రీ. పూ అనగానేమి? (క్రీస్తుకు పూర్వము)
- నేడు ప్రవక్త ఎవరు? (ఆయన పటము లభ్యముగా నున్నచో చూపుము) ఆయన మనలను ఏమి చేయమని కోరెను? ఇటీవలి సందేశములలోని కొన్ని భాగములను మీరు పిల్లలతో పంచుకొనవచ్చును. మనము జీవించియున్న ప్రవక్తను అనుసరించిన యెడల ఏ విధముగా దీవించబడుదుము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహ కార్యక్రమము

పఠన సమయములో ఎప్పుడైనా పునఃశ్చరణ లేదా సంక్షిప్తపరచినపుడు లేదా సవాలు చేయునపుడు ఈ క్రింది వాటిలో ఒకటి లేక ఎక్కువ ప్రోత్సాహ కార్యక్రమములను మీరు ఉపయోగించవచ్చు.

1. లీహై యొక్క కుటుంబము అరణ్యము లోనికి తీసికొని వెళ్ళియుండే అవకాశమున్న గుడారము, రగ్గులు, కుండలు, పిల్లలు, బాణములు, తాళ్ళు, విత్తనముల వంటి కొన్ని వస్తువులు లేదా వాటి చిత్రపటములు తీసుకొని రండి. లీహై యొక్క కుటుంబము తీసుకొని వెళ్ళి యుండిన కొన్ని ఇతర వస్తువుల పేర్లను ఊహించి చెప్పమని పిల్లలను ప్రోత్సహించుము.
   - లీహై కుటుంబమునకు ఈ వస్తువులు అవసరమగునని నీవు ఎందుకు అనుకొనుచున్నావు? లీహై వలె నీవునూ ప్రయాణమునకు పోవుచున్నట్లయిన నీవు ఇంకను ఏమి తీసుకొని వెళ్ళవలసియుండును?
   - నీవు ఏ వస్తువులను వదిలివేసి వెళ్ళుటకు కష్టతరమగును?

2. సంఘ అధ్యక్షుల యొక్క చిత్ర పటమును చూపుము (సువార్త చిత్ర పటముల సముదాయము 506; 62575) మరియు పిల్లల చేత వారి పేర్లను మరియు వారు సేవ చేసిన క్రమమును కంఠస్తం చేయించుము.

3. సంఘము యొక్క 13వ అధ్యక్షుడైన ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ గారి యొక్క దిగువ వ్యాఖ్యానమును పంచుకొనుము.

   నేను ఇప్పుడు సంఘము యొక్క పిల్లలతో మాట్లాడగోరుచున్నాను.....

   నేను మిమ్మును ఎంతగా ప్రేమించు చున్నాను! మన పరలోకపు తండ్రి మిమ్మును ఎంతగానో ప్రేమించు చున్నాడు.

   ఆయన చిత్తమును జరిగించుటను మీరు నేర్చుకొనుటకు మరియు నిజమైన సంతోషమును అనుభవించుటకు మన పరలోకపు తండ్రి మిమ్మును ఏమి తెలుసుకొనగోరుచున్నాడో దానిని సంతోషమును అనుభవించుటకు నేను నేడు మీకు బోధించగోరుచున్నాను. ఇది మీకు ఇప్పుడు మరియు మీ జీవితాంతము సహాయము చేయును....

   "మోర్మన్ యొక్క గ్రంథము నందు మీ ప్రేమను గూర్చి విని నేను ఎంతగానో ఆనందించియున్నాను. దానిని నేనునూ ప్రేమించు చున్నాను, మరియు పరలోకపు తండ్రి ప్రతి దినము మీరు మోర్మన్ యొక్క గ్రంథము నుండి నేర్చుకొనుట కొనసాగించాలని మిమ్మును కోరుచున్నాడు. మీకు అది పరలోకపు తండ్రి యొక్క ప్రత్యేక బహుమానము, దాని బోధలను అనుసరించుట ద్వారా మీరు పరలోకమందున్న మన తండ్రి యొక్క చిత్తమును చేయుట నేర్చుకొందురు. సమావేశము రిపోర్టులో ఏప్రిల్ 1989, 102 పేజీ లేదా ఎన్‌సైన్, మే 1989. 81...82)

4. ఇటీవలి సమావేశము నుండి ప్రధాన అధ్యక్షత్వము యొక్క సందేశముల నుండి ఎంపిక చేయబడిన చిన్న భాగములను విడి కాగితములపై వ్రాయుము. (సంఘ పత్రికలలోని సమావేశపు ప్రతులను చూడుము) వ్యాఖ్యానములను ఒక పెట్టెలో లేక ఒక కాగితపు సంచిలో వేసి వ్యాఖ్యానములను ఒకరి తరువాత ఒకరు వంతుల వారిగా బయటకు తీయమని పిల్లలను ఆహ్వానించుము. ప్రతి బిడ్డ వ్యాఖ్యానమును చదివిన తరువాత ప్రవక్త యొక్క సలహాను ఏ విధముగా పాటించగలమో ఆమెను లేక అతనిని చెప్పనీయుము.

5. ఆరవ విశ్వాస ప్రమాణమును చర్చించి కంఠస్తం చేయుటకు పిల్లలకు సహాయము చేయుము.

6. "ప్రవక్తకై ఓ దేవా నీకు వందనము" 19వ గీతము చదువుము లేక పాడుము

---

## ముగింపు

**సాక్ష్యము**

పరలోకపు తండ్రి మనలను ప్రేమించు చున్నాడు కావున మనకు జీవించియున్న ఒక ప్రవక్తను ఇచ్చియున్నాడు అని సాక్ష్యము నీయుము. జీవించియున్న ప్రవక్తను అనుసరించిన యెడల పిల్లలు దీవింపబడుదురని సాక్షమీయుము.

**సూచింపబడిన గృహ పఠనము**

పాఠము యొక్క పునఃశ్చరణ 1నీఫై 2 ను గృహము వద్ద చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

# కంచు పలకలను పొందుట

పాఠవ
3

**ఉద్దేశ్యము** ఆయన యందు నమ్మికయుంచి ఆయన ఆజ్ఞలకు విధేయులగు వారికి పరలోకపు తండ్రి సహాయము చేయునని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుట.

**సిద్ధపాటు**

1. 1నీఫై 3...5 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదువుము మరియు పిల్లలకు లేఖిన వృత్తాంతమునుమీరు ఏ విధముగా బోధించవలెననుకున్నారో నిర్ణయించుకొనుడి. (మీ పాఠములను సిద్ధపరుచుకొనుట "పేజీ, మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు బాగుగా సహాయపడు మరియు పిల్లలను పాల్గొనునట్లు చేయు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహ కార్యక్రమములను మరియు చర్చ కొరకై ప్రశ్నలను ఎంపిక చేసుకొనుము.
3. "నేను వెళ్ళి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన కార్యములను చేయుదును" అను వ్యాఖ్యానము యొక్క ప్రతిని వీలైనట్లయిన ప్రతి బిడ్డకూ అతని లేక ఆమె పేరుతో ఒకొక్క ప్రతిని తయారు చేయుము. (పాఠము యొక్క అంతము నందు నమూనాను చూడుము)
4. అవసరమగు సామాగ్రి
   a. ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   b. ఈ పాఠము యొక్క అంతములో కోడ్‌లో నున్న సందేశ పత్రము (కోడ్ మూసి యంచి). దీనిని ఒక కాగితంపై లేదా బోర్డుపై వ్రాయవచ్చు.
   c. పటములు 4...6 లీహై యొక్క కుమారులు తమ సంపదలను లేబన్‌కు ఇవ్వ జూపుట; 4...7 లేమాన్ మరియు లెమూయెల్ లను దూత అడ్డగించుట; మరియు కంచు పలకలతో నీఫై తిరిగి లీహై వద్దకు చేరుట.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహ కార్యక్రమము

(కోడ్‌ను మూసివేసి) రహస్య సందేశమును ప్రదర్శించుము మరియు ఎవరైనా చదవగలరేమో అడుగుము. ఈ సందేశము చదువుటకు కష్టతరముగా నున్నట్లే పరలోకపు తండ్రి యొక్క కొన్ని ఆజ్ఞలు విధేయత చూపుటకు కష్టతరముగా కనిపించవచ్చును. సహాయముతో ఆ సందేశమును మనము చదవవచ్చును. అదే విధముగా పరలోకపు తండ్రి యొక్క సహాయము చేత మనము అన్ని ఆజ్ఞలకు విధేయులము కావచ్చును.

- మనలను చేయమని పరలోకపు తండ్రి ఆజ్ఞాపించిన కొన్ని పనులు ఏవి?
- ఆయన ఆజ్ఞలను పాటించుటకు పరలోకపు తండ్రి ఏ విధముగా మనకు సహాయపడవచ్చునని భావించు చున్నావు?

మనము ఆయన యందు విశ్వాసము కలిగి ఆయనను నమ్మిన యెడల పరలోకపు తండ్రి మనకు సహాయపడునని వివరించుము. లీహై యొక్క కుమారులు వారు నెరవేర్చుటకు మొదట అసాధ్యముగా కనిపించిన ఒక ఆజ్ఞకు విధేయులగుటకు పరలోకపు తండ్రి ఏ విధముగా సహాయము చేసెనో ఈ పాఠము లో పిల్లలు నేర్చుకొందురని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

సూచించబడిన పటములు ఉపయోగించి నీఫై మరియు అతని సహోదరులు కంచు పలకలు పొందుటకు యెరుషలేమునకు తిరిగి వెళ్ళు వృత్తాంతమును 1నీఫై 3...5 నుండి బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము. నీఫై వలె వారు విశ్వాసము కలిగి యుండిన యెడల వారు ఆజ్ఞలను పాటించుటకు సహాయము పొందగలరని గ్రహించుటకు పిల్లలకు సహాయము చేయుము.

**చర్చ మరియు వర్తింపచేయుటకు ప్రశ్నలు**

మీ పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖన రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనం చేయుము. పిల్లలు లేఖనములను అర్థం చేసుకొని ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. లేఖనముల రెఫరెన్సులను తరగతిలో పిల్లలతో కలిసి చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- కలలో పరలోకపు తండ్రి లీహైకు ఏమని ఆజ్ఞాపించెను? (1నీఫై 3:2...4) లీహై యొక్క కుటుంబమునకు కంచు పలకలు ఎందుకు అవసరము? (1నీఫై 3:19...21), లీహై యొక్క సంతానమునకు కంచు పలకలు ఏ విధముగా ఆశీర్వాదకరము గా నుండును? (1నీఫై 5:21...22)
- కంచు పలకలను తెచ్చుటకు తిరిగి యెరుషలేమునకు వెళ్ళుటకు ఆజ్ఞాపించబడినపుడు లేమాన్ మరియు లెముయేల్ ఏమి చేసిరి? (1నీఫై 3:5, 28, 31)
- పలకలు తెమ్మని ఆజ్ఞాపించబడినపుడు నీఫై ఏమి చేసెను? (1నీఫై 3:5...7, 15, 21). ప్రభువు ఏమి అడిగినప్పటికిని చేయుటకు ఎందు నీఫై సిద్దముగా నుండెను? పలకలు తెచ్చుటకు ప్రభువు తనకు సహాయము చేయునని అతనికి ఏ విధముగా తెలియును?
- కోడ్‌ను ప్రస్తావించి, ఆ సమాచారమును అందరూ కలిసి డీ కోడ్ చేయుటకు తరగతికి అవకాశమియ్యుము 1నీఫై 3:7 యొక్క అర్థమును చర్చించుము.
- కంచు పలకలు పొందుటకు నీఫైకు ఎవరు సహాయము చేసెను? (1నీఫై 4:6) పరిశుద్దాత్మ యొక్క నడిపింపును మరియు సహాయమును పొందుటకు మనము ఏ విధముగా అర్హులుగా నుండగలము?
- ఆజ్ఞలకు విధేయులగుట కొన్ని సార్లు ఎందుకు కష్టతరము? ఆజ్ఞలు పాటించుటకు నీఫై యొక్క ఉదాహరణ మనకు ఏ విధముగా సహాయపడును?
- (1నీఫై 7:12) నీఫై చేసిన విధముగా క్రీస్తునను సరించి నడుచుకొనుట మనము ఏ విధముగా నేర్చుకొనగలము?

## వృద్ధి కలుగచేయు ప్రోత్సాహకార్య-క్రమములు

పాఠము సమయములో పునఃశ్చరణలో, సంక్షిప్తపరచినపుడు గాని లేక సవాలు చేసినపుడు కాని ఈ క్రింది వానిలో ఒకటి లేక ఎక్కువ ప్రోత్సాహ కార్యక్రమములను మీరు ఉపయోగించవచ్చు.

1. 1నీఫై 3:7 పిల్లలు కంఠస్తం చేయుటకు సహాయము చేయుము. ఈ వచనమును పిల్లలు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క వారి స్వంత ప్రతిలో గుర్తు పెట్టుటకు సూచించుము.

2. 3వ విశ్వాస ప్రమాణములను తరగతితో చర్చించి కంఠస్తం చేయించుము. మనము ఎల్లప్పుడు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయులము గా ఉండవలెనని మనము ఆ విధముగా చేసిన యెడల ఆశీర్వదింపబడుదుము అని నొక్కి చెప్పుము.

3. "_________ ఎప్పుడైతే నేను పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తు యందు విశ్వాసమును చూపుదునో" ఈ వివరణను పూర్తి చేయుటకు ఎక్కువ మంది పిల్లలను ఆహ్వానించుము.

4.

5. మన పరలోకపు తండ్రి మనలను చేయుమని కోరిన కొన్ని పనులను మనకు గుర్తు చేయు వస్తువులను లేక చిత్ర పటములవంటి వాటిని ప్రదర్శించుము. (పటముల యొక్క సంఖ్యలు సమావేశ మందిరము యొక్క గ్రంథాలయము నుండి బ్రాకెట్లలో ఇయ్యబడినవి). ఆజ్ఞలను మరియు అనుబంధముగా నున్న దీవెనలను చర్చించుము.

   ప్రార్థించుము (62217)
   మిషనరీగా పరిచర్య చేయుము (62611)
   ప్రతి ఒక్కరిని దయతో మరియు గౌరవముతో ఆదరించుడి (62316)
   దేవాలయమునకు హాజరగుము (62559)
   సంస్కారములో పాల్గొనుము (62021)
   దశమ భాగమును చెల్లించుము (దశమ భాగము కవరును చూపుము)
   లేఖనములు చదువుము (62373)
   బుద్ధి వాక్యమును జీవించుడి (సరియైన ఆహారము మరియు వ్యాయామము చూపుము)
   కుటుంబ సాయంకాలపు కూడికను జరిగించుము (62521)

## ముగింపు

**సాక్ష్యము**

ఆయన ఆజ్ఞలను పాటించుటకు పరలోకపు తండ్రి మనకు సహాయము చేయునని సాక్ష్యమియ్యుము. సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుటలో లేక ఇతరుల యెడల దయ చూపుట వంటి ఏదైనా ఒక ఆజ్ఞను పాటించుటకు మీ విశ్వాసమును కనపరచవలసిన సందర్బమును మరియు దాని ద్వారా మీరు ఏ విధముగా ఆశీర్వదింపబడితిరో ఆ అనుభవమును మీరు పంచుకొనుటకు కోరవచ్చును.

"నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన కార్యములను చేయుదును" (1నీఫై 3:17) అను సందేశము వ్రాయబడి ఉన్న ప్రతులను వీలైతే పిల్లలకు ఇయ్యుము. ప్రతులపై పిల్లల

యొక్క పేర్లను వ్రాసి దానిని వారి వాగ్దానముగా కూడా చేసుకొనమని వారిని సవాలు చేయుము.

| | |
|---|---|
| సూచించబడిన గృహ పఠనము | ఈ పాఠము యొక్క పునశ్చరణగా పిల్లలను 1నీఫై 3:1....8, 4 ను గృహము వద్ద చదవమని పిల్లలకు సూచన చేయుము. |

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

__    __ __ __ __    __ __    __ __ __
11    10 20 21 15    17 16    13 14 19

__ __ __    __ __    __ __    __ __ __ __ __
25 12 1    3 8    18 6    9 4 16 7 10

కోడ్; 1= 0 2=ఆ 3=బి 4= చే 5=జా 6=టి 7=దు 8=న 9=ని 10= ను
11= నే 12= పి 13=ప్ర 14=భు 15=మ 16= యు 17= లి 18=వా
19=వు 20=వె 21=ళ్ళి

నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన వాటిని చేయుదును

1నీఫై 3:7

నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన వాటిని చేయుదును

1నీఫై 3:7

నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన వాటిని చేయుదును

1నీఫై 3:7

నేను వెళ్లి మరియు ప్రభువు ఆజ్ఞాపించిన వాటిని చేయుదును

1నీఫై 3:7

# జీవ వృక్షము

పాఠవ
# 4

**ఉద్దేశ్యము** దేవుని వాక్యమునకు విధేయత చూపి, నిత్య జీవమునకు అర్హత కలిగియుండుటకు పిల్లల కోరికలను బలపరచుట.

**సిద్ధపాటు**

1. 1నీఫై 8, 11 మరియు 15:21...36 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుము. (“మీ పాఠములను సిద్ధపరుచు కొనుట” పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుడి)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును బాగుగా నెరవేర్చు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిపరుచు ప్రోత్సాహ కార్యక్రమములను ఎంచుకొనుడి.
3. వీలైనట్లయిన పేరు వ్రాయబడిన జీవ వృక్షము యొక్క పటమును ప్రతి బిడ్డకూ ఒక ప్రతిని తయారు చేయుము. (పాఠము చివర నున్న నమూనాను చూడుము)
4. అవసరమగు సామాగ్రి:
   a. ప్రతి బిడ్డకూ మోర్మన్ గ్రంథము యొక్క ప్రతి.
   b. త్రాడు, దారము, లేదా 15 అడుగుల పొడవు గల దారము (5మీటర్లు), కళ్లను కట్టివేయుటకు ఒక వస్త్రము, పదములు వ్రాయబడిన ఒక దానిపై జననము మరియు మరియొక దానిపై నిత్యజీవము అను రెండు కార్డులు.
   c. జీవ వృక్షము లోన గల చిహ్నములను మరియు వాటి అర్థములు యొక్క పటములో అర్థములను కాగితము ముక్కలతో మూసివేయవలెను.
   d. పటములు 4...9 క్రీస్తు యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572) 4...10 యేసు యొక్క జననము (సువార్త చిత్ర పటముల సముదాయము 200; 62116); 4...11 సిలువ ధారణ (సువార్త చిత్ర పటముల సముదాయము 230; 62505); 4...12 జీవ వృక్షము గూర్చి లీహై యొక్క దర్శనము (62620); 4..13 జీవ వృక్షము మరియు ఇనుప దండము; మరియు 4...14 లీహై ఫలము కొరకు ప్రయత్నించుట.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహ కార్యక్రమము

తరగతి ముందు ఒకరిని ఒక చివరన, వేరొకరిని ఇంకొక చివరన ఇద్దరు పిల్లలను నిలబడచేయుము. మొదటి బిడ్డను జననము అని వ్రాయబడిన కార్డును మరియు రెండవ బిడ్డను నిత్యజీవము అని వ్రాయబడియున్న కార్డును చేతబట్టుమనుము. మూడవ బిడ్డ కండ్లను కప్పివేసి ఆ బిడ్డను కొద్ది సార్లు గుండ్రముగా త్రిప్పిన తరువాత అతడు లేక ఆమె సహాయము లేకుండా మొదటి బిడ్డ నుండి రెండవ బిడ్డ వద్దకు వెళ్ళగలరేమో చూడుము.

ఆ ఇద్దరు బిడ్డలకూ త్రాడును కానీ దారమును కానీ ఇచ్చి వారి మధ్య పట్టుకొనుమని చెప్పుడి. ఈ సారి ఆ కళ్ళు కట్టివేయబడిన బిడ్డను ఆ త్రాడు పట్టుకొని మొదటి బిడ్డ నుండి రెండవ బిడ్డ వద్దకు చేరుకొనుటకు మరలా ప్రయత్నించమని చెప్పుము. రెండవ సారి మొదటి సారి కంటే ఎందుకు మరింత సులభతరమగునో చర్చించుము. మనము అందరమూ భూమిపై జీవించు చుండగా పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు ప్రయత్నించు చున్నాము అని వివరించుము. మనము తిరిగి వెళ్ళుటకు దారిని కనుగొనులాగున మనము పట్టుకొనుటకు ఆయన మనకొకటి ఇచ్చెను.

- ఆయన సమక్షమునకు తిరిగి మనలను నడిపించుటకు పరలోకపు తండ్రి మనకేమి ఇచ్చెను? (లేఖనములు, ప్రవక్తలు, పరిశుద్ధాత్మ).

యేసు క్రీస్తు యొక్క చిత్రపటమును చూపించి, యేసు క్రీస్తు యొక్క బోధనలను అనుసరించుట ఏ విధముగా పరలోకపు తండ్రి యొక్క సమక్షమునకు చేరుటకు సహాయము చేయునో ఈ పాఠము వివరించునని చెప్పుము.

**లేఖన వృత్తాంతము**

మోర్మన్ యొక్క గ్రంథమును మరియు సూచించబడిన పటములను ఉపయోగించి 1నీఫై 8 నుండి లీహై యొక్క కల వృత్తాంతమును మరియు 1నీఫై 11 మరియు 15:21...36 నుండి ఆ కల యొక్క వివరణను బోధించుడి. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము). లేఖనములు తరచుగా చిహ్నములను ఉపయోగించునని వివరించుడి. చిహ్నము అనగా ఒక బోధకుడు లేదా ఒక సూత్రమునకు ప్రాతి నిధ్యము వహించు బాగా తెలిసిన ఒక వస్తువు. ఉదాహరణకు ఒక గొఱ్ఱెపిల్ల పవిత్రతకు గురుతు కావున యేసు క్రీస్తు దేవుని గొఱ్ఱె పిల్ల అని పిలువబడెను. ఈ పాఠములో పిల్లలు లీహై కలలో చూసిన చిహ్నములను మరియు వాటి అర్థములను నేర్చుకొందురని వివరించుము.

**చర్చ మరియు అన్వయమునకు ప్రశ్నలు**

మీరు పాఠమునకు సిద్ధపడుచుండగా ఈ క్రింది రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనం చేయుము. లేఖనములను అర్థం చేసుకొనుటకు మరియు వారి జీవితములలో నియమములను అన్వయం చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి రెఫరెన్సులను తరగతిలో చదువుట వారికి లేఖనములలో అంతర్దృష్టిని పొందుటకు సహాయపడును.

- లీహై అతని కుటుంబము జీవ వృక్షము యొక్క ఫలమును తినవలెనని ఎందు కోరుకొనెను? (1నీఫై 8:10...12). మన పరలోకపు తండ్రి మన అందరి కొరకు ఏమి కోరుచుండెను?
- లీహై యొక్క కుమారులలో కొందరు ఫలమును తినకలిగి ఇతరులు ఎందుకు తినలేక పోయిరి అని నీవనుకొనుచున్నావు? (1నీఫై 8:13...17) పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు మనం ఎల్లప్పుడు విధేయులము కాకపోవుటకు గల కొన్ని కారణములు ఏమిటి?
- లీహై యొక్క కలలోని చిహ్నములకు అర్థ ఏమిటి? జీవ వృక్షము యొక్క చిహ్నములు మరియు అర్థముల పటమును చూపి ప్రతి అర్థమును తెరచి చూపుచూ చర్చించుము.

| చిహ్నములు | అర్థములు |
| --- | --- |
| 1. వృక్షము (1నీఫై 8:10) | 1. అతని ఏకైక కుమారుని ఈ లోకమునకు ఇచ్చుటలో దేవుని యొక్క ప్రేమ (1నీఫై 11:21…22; యోహాను 3:16) |
| 2. ఫలము (1నీఫై 8:11) | 2. నిత్య జీవము (1నీఫై 15:36; సి & ని 14:7) |
| 3. ఇనుప దండము (1నీఫై 8:19) | 3. దేవుని యొక్క వాక్యము (1నీఫై 15:23…24) |
| 4. అంధకారము యొక్క పొగమంచు (1నీఫై 8:23) | 4. అపవాది యొక్క శోధనలు (1నీఫై 12:17) |
| 5. గొప్ప మరియు విశాలమైన భవనము (1నీఫై 8:26…27) | 5. లోకము యొక్క గర్వము (1నీఫై 11:36) |

- నీఫై దూతను ఆ వృక్షము యొక్క అర్థమును చూపమని అడిగినప్పుడు, రక్షకుని యొక్క జననము మరియు పరిచర్యను గూర్చి ఒక దర్శనమును అతడు చూచెను. యేసు క్రీస్తు యొక్క జననము మరియు పరిచర్య మన కొరకు దేవుని యొక్క గొప్ప ప్రేమను ఏ విధముగా చూపును?
- వృక్షము యొక్క ఫలము దేనిని సూచించును? (నిత్య జీవము యొక్క బహుమానము). యేసు క్రీస్తు మన యెడల ఆయన యొక్క ప్రేమ కారణముగా మన పాపముల కొరకు, మనమందరమూ పశ్చాత్తాపపడి నిత్య జీవము పొందుట  కొరకు సిలువ వేయబడునని నీఫై చూచెను. నిత్య జీవము అనగా పరలోకపు తండ్రితో కలిసి కుటుంబములుగా అత్యున్నత రాజ్యములో జీవించుట. నిత్య జీవము పొందుటకు మనము ఏమి చేయవలెను?
- ఇనుప దండము దేనిని సూచించును? (దేవుని యొక్క వాక్యము). మోర్మన్ యొక్క గ్రంథము చదువుట, మనము తిరిగి పరలోకపు తండ్రి యొద్దకు చేరు మార్గములో నిలచుటకు మనకు ఏ విధముగా సహాయము చేయును? (1నీఫై 15:24) మోర్మన్ యొక్క గ్రంథమును చదువుట నిన్ను ఏ విధముగా దీవించెను?
- అంధకారము యొక్క పొగమంచు దేనిని సూచించుచున్నది? మనలను తికమకపరచి నాశనమునకు నడుపగల అపవాది యొక్క శోధనలు. తిన్నని మరియు ఇరుకైన మార్గము విడిచిపెట్టులాగున సాతాను మనలను ఏ విధముగా శోధించును? అతని శోధనలను ఎదుర్కొనుటకు మనము ఏమి చేయగలము? తిన్నని మరియు ఇరుకైన మార్గములందు మనము కొనసాగిన యెడల మనము ఎందుకు సంతోషముగా ఉందుము?
- గొప్ప మరియు విశాలమైన భవనము దేనిని సూచించును? (లోకము యొక్క గర్వము) మీరు సరియైనది చేయుటకు ప్రయత్నము చేయుచున్నందు వలన ఏ విధముగా అపహాస్యము చేయబడిరి మిమ్ములను అపహాస్యము చేయు ప్రజలను ఎవరు ప్రభావితము చేయుదురు?

వీలైతే ఇంటికి తీసుకొని వెళ్ళుటకు పిల్లలకు లీహై యొక్క కల అని పేరుగల చిత్రమును ప్రతి బిడ్డకూ ఒక ప్రతిని ఇయ్యుము. రాబోవు వారములో వారు ఇనుపదండమును పట్టుకొనుటకు సహాయము చేయునట్లు వారు చేయబోవు ఎంపికలను పిల్లల చేత సూచింపచేయుము (జవాబులలో ప్రతి దినము మోర్మన్ యొక్క గ్రంధము చదువుట, తల్లిదండ్రులకు విధేయత చూపుట, ప్రార్థించుట, నిజాయితీ కలిగి యుండుట, మంచి స్నేహితులను ఎంచుకొనుట, మంచి వినోదమును ఎంచుకొనుట, మొదలగునవి చేర్చబడియుండవచ్చును.

---

**వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహ కార్యక్రమము**

పాఠములో సమీక్ష నందు, సంక్షేప సమయములోను లేక సవాలు సమయములో ఈ క్రింది వాటిలో ఒకటి లేక మరి ఎక్కువ ప్రోత్సాహ కార్యక్రమములను మీరు ఉపయోగించవచ్చును.

1. జత పరిచే ఒక ఆటను ఆడుడి. జీవ వృక్షము చిహ్నములను మరియు అర్థముల పటము నుంచి సమాచారమును ఉపయోగించి లీహై కల నుండి ఒకొక్క చిహ్నమును మరియు ప్రతి చిహ్నము యొక్క అర్థమును విడిగా 3×5 కార్డుపై వ్రాయుము. 3×5 సైజు గల మరో ఆరు కార్డులను ఉపయోగించి నవ్వు ముఖములు, నక్షత్రములు, హృదయములు వంటి జత చేయగల చిత్రములలేక చిహ్నముల 3 జతలను తయారు చేయుము. ఆ కార్డులను కలిపి, వాటిని తిరుగవేసి నేలపై లేక బల్లపై 4 నిలువు గళ్ళుగా పెట్టుము. పిల్లలు ఒకొక్కరుగా ముందుకు వచ్చి రెండు కార్డులను త్రిప్పమని అడుగుము. ప్రతి ఒక్కటి ఏమి చెప్పు చున్నవో గట్టిగా చదువుము. కార్డులు జతఅయినచో వాటిని పైకి వదిలి వేయుడి కార్డులు అన్నియు పైకి తిరుగునపుడు ఆట ముగించుము.
2. 2నీఫై 15:23...24 ను కంఠస్తం చేయుటకు పిల్లలకు సహాయం చేయుడి. ముగింపు

---


**సాక్ష్యము**

ఆజ్ఞలకు విధేయులగుట ద్వారా పరలోకపు తండ్రి యొద్దకు మనము తిరిగి చేరగలమని సాక్ష్యమియ్యుము.

సూచించబడిన గృహ పఠనము

గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ 1నీఫై 8:5...34 ను అధ్యయనం చేయుమని సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము




**1** 1.వృక్షము

లోకమునకు తన అద్వితీయ కుమారుని ఇచ్చుటలో దేవుని యొక్క ప్రేమ (1నీఫై 11:21…22, యోహాను 3:16)

**2** 2. ఫలము (1నీఫై 8:11)

నిత్య జీవము (1నీఫై 15:36, సి& ని 14:7)

**3** 3. ఇనుపదండము (1నీఫై 8:19)

దేవుని యొక్క వాక్యము (1నీఫై 15:23…24)

**4** 4. అంధకారము యొక్క పొగమంచు

దెయ్యం యొక్క శోధనలు (1నీఫై 12:17)

**5** 5. గొప్ప మరియు విశాలమైన భవనము (1నీఫై 8:26…27)

లోకము యొక్క గర్వము (1నీఫై 11:36)

పాఠవ
# 5

# లీహై మరియు అతని కుటుంబము అరణ్యము గుండా నడిపింపబడెను

**ఉద్దేశ్యము**

పరలోకపు తండ్రి యందు నమ్మిక యంచిన యెడల మరియు వారు చేయకలిగినదంతయూ చేసిన యెడల ఆయన వారిని నడిపించును అని అర్థం చేసుకొనుటకు పిల్లలకు సహాయపడుట.

**సిద్దపాటు**

1. నీఫై 16, ఆల్మా 37:38...46 మరియు సామెతలు 3:5...6 ను ప్రార్థనా పూర్వకముగా అధ్యయనం చేయుము. అప్పుడు పాఠము చదివి లేఖిన వృత్తాంతమును పిల్లలకు మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠమును సిద్దపరుచుకొనుట" పేజీ, మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. పాఠము యొక్క ఉద్దేశ్యమును బాగుగా నెరవేర్చుటకు ఉపయోగపడు మరియు పిల్లలను పాల్గొనునట్లు చేయు ప్రశ్నలను మరియు వృద్ధికర ప్రోత్సాహ కార్యక్రమములను ఎంచుకొనుము.
3. ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహ కార్యక్రమమును ఏ విధముగా చేయవలెనో తెలుసుకొనుటకు పాఠమును బోధించక మునుపు ఒక సారి ప్రయత్నించుము.
4. అవసరమగు సామాగ్రి:
   a. ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంధము
   b. ప్రతి బిడ్డకూ ఒక బైబిలు
   c. ప్రతి బిడ్డకూ ఒక 20 అంగుళాల (50 సెం. మీ) దారము
   d. చిత్ర పటము 4...15, లియహోన (సువార్త చిత్ర పటముల సముదాయము 302; 62041) మరియు 4...16 నీఫై మరియు అతని విరిగిన విల్లు.

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహ కార్యక్రమము**

ప్రతి బిడ్డకు దారమును 20 అంగుళాల భాగం ఇయ్యుము. దారం యొక్క ఒక చివరను కుడి చేతిలో మరియు మరియొక చివరను ఎడమ చేతిలో పట్టుకొననీయుడి. చివరలు వదల కుండా దారమును ముడి వేయమని అడుగుము. సరిపడు దారము లేకుండిన యెడల ఒక బిడ్డను తరగతి ఎదుట ఈ కార్యక్రమమును చేయునట్లు చేయుము.

- ఇది చాలా కష్టము గాను అసాధ్యము గాను అగుపించు చున్నదా?

ముడి వేయుటకు పిల్లల చేత మరలా ప్రయత్నింపచేయుము. కానీ ఈ సారి వారిని మొదట చేతులు కట్టుకొనమని, ఆ కట్టిన చేతుల తోనే వారి కుడి చేతితో దారం యొక్క

ఒక చివరను మరియు ఎడమ చేతితో దారం యొక్క మరియొక చివరను, చేతిలోనికి తీసికొననీయుము. చివరలను పట్టుకొని వారి చేతులు విప్పమని అడుగుము. విప్పుచుండగా వారి దారము ముడి పడును. పిల్లల యొద్ద నుండి దారములను సేకరించుము. ఏ విధముగా చేయవలెనో నీవు వారికి చూపినపుడు వారు దారము ముడి వేయకలిగిరని సూచించుము. అదే విధముగా మన అందరి జీవితముల లోను పరిష్కరించుటకు అసాధ్యముగా అగుపించునటువంటి సవాళ్లను కలిగియున్నామని చెప్పుము. మనము చేయకలిగినదంతయు చేసి, పరలోకపు తండ్రి యందు నమ్మికయుంచిన యెడల, ఆయన మనము సమాధానములు కనుగొనునట్లు సహాయము చేయును.

లేఖన వృత్తాంతము

సరియగు చోట్ల పటములు ఉపయోగించుచూ 1నీఫై 16:17…32 నుండి లీహై యొక్క కుటుంబము లియహోనా చే నడుపబడుట, మరియు నీఫై యొక్క విరిగిన విల్లు వంటి వృత్తాంతములను బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము) ఏమి జరిగినప్పటికిని వారు చేయకలిగినంతటిలో ఉత్తమమైన దానిని చేసి రక్షకుని యందు నమ్మికయుంచుటకు పిల్లలను ప్రోత్సహించుము.

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమునకు సిద్ధపడుచుండగా ఈ క్రింది ప్రశ్నలను, లేఖన రెఫరెన్సులను అధ్యయనం చేయుము. లేఖనములను మరియు సూత్రములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో లేఖనములను చదువుము వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- అరణ్యంలో ప్రయాణం చేయుచుండగా లీహై అతని విశ్వాసము మరియు విధేయత మూలముగా ఏ విధముగా దీవింపబడెను? (1నీఫై 16:10)
- నీఫై తన ఉక్కు బాణమును విరుగగొట్టుకొనినప్పుడు నీఫై యొక్క సహోదరులు మరియు తండ్రి ఏమి చేసిరి? (1నీఫై 16:17…21) నీకు కావలసిన విధముగా పనులు జరుగనప్పుడు ఫిర్యాదు చేయుట ఎందుకు సులభము?
- నీఫై అలసి మరియు ఆకలిగా ఉన్నప్పటికినీ అతడు ఫిర్యాదు చేయలేదు. సమస్యను పరిష్కరించేందుకు సహాయము కొరకు అతడు ఏమి చేసెను? (1నీఫై 16:22…32)
- తన తండ్రిని సహాయము చేయమని నీఫై ఎందుకు అడిగెను? (1నీఫై 16:23…24). నీకు సమస్యలు ఉన్నప్పుడు మీ తల్లిదండ్రులు నీకు ఏ విధముగా సహాయము చేసిరి?
- నీ తల్లిదండ్రులకు మరియు సహోదరీ, సహోదరులకు నీవు నీఫై వలె ఏ విధముగా మంచి ఉదాహరణగా ఉండగలవు?
- లియహోనా కంచుగోళము ఏ విధముగా పనిచేసెను? (1నీఫై 16:26…30)
- ఆయన యొద్దకు తిరిగి చేరుటకు, మార్గము చూపుటకు పరలోకపు తండ్రి మనకు ఏమి ఇచ్చెను? (ఆల్మా 37:44…45). క్రీస్తు యొక్క మాటలను మనము ఎక్కడ కనుగొనగలము? (లేఖనములు), క్రీస్తు యొక్క మాటలు మనలను నడిపించకలుగునట్లు ఉండుటకు మనము ఏమి చేయవలెను? (ఆల్మా 37:46)
- పరలోకపు తండ్రి యొద్ద నుండి సహాయము కావలసిన యెడల మనము ఏమి చేయవలెను?

• మనం ఆయన యందు నమ్మకము, విశ్వాసము కలిగియున్నట్లయిన పరలోకపు తండ్రి ఏమి చేయును? (సామెతలు 3:5–6) పరలోకపు తండ్రి యందు నమ్మకమును నీవు ఏ విధముగా చూపగలవు? మనము ఆయన యందు నమ్మికయుంచవలెనని మరియు మనము చేయకలుగునదంతయు చేయవలెనని పరలోకపు తండ్రి కోరునని నీవు అనుకొనుచున్నావు?

---

## వృద్ధి కలుగచేయు ప్రోత్సాహ కార్యక్రమము

పాఠము సందర్భంగా పునఃశ్చరణ, సంక్షేపము లేదా సవాలు సమయములలో ఈ క్రింది ప్రోత్సాహ కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. నీఫై యొక్క విరిగిన విల్లు కథను పిల్లల చేత చెప్పించుము. వారు సమస్యలు ఎదుర్కొనినప్పుడు లీహై యొక్క కుటుంబ సభ్యులలో ఎవరి వలె ఉండగోరుదురో వారి చేత చర్చింపచేయుము.
2. విరిగిన విల్లు యొక్క కథను పిల్లల చేత నటింపచేయుము. అప్పుడు లేమాన్ మరియు లెముయెల్ దేవుని యందు నమ్మిక యుంచిన యెడల ఏమి జరిగి యుండెడిదో వారు అభినయించునట్లు చేయుము.
3. సువార్త యొక్క మొదటి సూత్రము ఏమిటి అని పిల్లలను అడుగుము, వారు యేసు క్రీస్తు యందు తప్పక విశ్వాసము కలిగియుండవలెనని వక్కాణించుము. నాల్గవ విశ్వాస ప్రమాణము కంఠస్తం చేయుటకు వారికి సహాయం చేయుము.
4. 1నీఫై 3–5 లో ఉన్న విధముగా నీఫై కంచు పలకలను పొందు కథను సమీక్షించుము. అప్పుడు నీఫై చేసిన దానిని, అతని విల్లు విరుగగొట్టుకొనినప్పుడు చేసిన దానితో పోల్చుము. రెండు సార్లు అతడు చేయకలిగినదంతయూ చేసి పరలోకపు తండ్రి తనకు సహాయము చేయునని నమ్మెను అని పిల్లలు అర్థం చేసుకొనుటకు సహాయము చేయుము.

---

## ముగింపు

**సాక్ష్యము మరియు సవాలు**

ఏదైనా కష్టతరమైన దానిని నెరవేర్చుటకు పరలోకపు తండ్రి యందు మీరు నమ్మికయుంచినప్పటి సందర్భమును పిల్లలతో పంచుకొనుము. మనము చేయకలిగినదంతయూ చేసిన తరువాత పరలోకపు తండ్రియందు మన నమ్మకమును ఉంచవలసిన ప్రాముఖ్యతను గూర్చి సాక్ష్యమియ్యుము. సమస్యలు తల్లెత్తునప్పుడు నీఫైను గూర్చి ఆలోచించి, వచ్చే వారంలో మరింతగా అతని వలె అగుటకు ప్రయత్నించుమని పిల్లలకు సవాలు చేయుము.

**సూచింపబడిన గృహ పఠనము**

ఈ పాఠము యొక్క సమీక్షగా 1నీఫై 16:18–32 ను గృహము వద్ద చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

# ఓడను నిర్మించుమని నీఫైను పరలోకపు తండ్రి ఆజ్ఞాపించెను

పాఠవ
# 6

**ఉద్దేశ్యము** పరలోకపు తండ్రి ఆజ్ఞలకు విధేయత చూపించుట ద్వారా వారి కుటుంబములపై ఆత్మీయ ప్రభావముతో మంచి ఉదాహరణగా ఉండగోరుటకు పిల్లలకు సహాయము చేయుట

**సిద్ధపాటు**

1. 1నీఫై 17ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠము చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు ఏ విధముగా బోధించవలెనని కోరుదురో నిర్ణయించుకొనుము. "మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేసి పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చునని మీరు భావించే ప్రశ్నలను మరియు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   a. ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   b. ప్రతి బిడ్డకూ ఒక పెన్సిలు మరియు కాగితము
   c. పటములు 4..17 నీఫై ముడి ఖనిజములు కరిగించి పనిముట్లను చేయును, మరియు 4...18 నీఫై తిరుగుబాటు తత్వము గల తన సోదరులను లొంగదీయును (సువార్త చిత్ర పటముల సముదాయము 303, 62044)

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి** ఒక బిడ్డను ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

గత వారపు పాఠము నుంచి నీఫై యొక్క విరిగిన విల్లును గూర్చిన కథ మరియు నీఫై అతని కుటుంబము కొరకు ఏ విధముగా ఆహారమును సంపాదించెనో సమీక్షించమని ఒక తరగతి సభ్యుని ఆహ్వానించుము.

ఒక ఓడ యొక్క చిత్రమును చూపించుము లేక ప్రతి బిడ్డకూ ఒక కాగితము మరియు పెన్సిలు ఇచ్చి త్వరగా ఒక ఓడను చిత్రీకరించమని అడుగుము. అప్పుడు ఈ క్రింది ప్రశ్నలలో కొన్నింటిని వారిని అడుగుము.

- నిన్ను మరియు నీ కుటుంబమును సముద్రము మీదుగా దాటించుటకు సరిపడు పెద్ద మరియు బలమైన ఓడను నిర్మించుటకు ఏ సామాగ్రి నీకు అవసరమగునని నీవనుకొనుచున్నావు?
- నీకు ఎటువంటి సహాయము అవసరము?
- ఓడను ఏ విధముగా నిర్మించవలెనో నేర్చుకొనుటకు నీవు ఎక్కడికి వెళ్ళుదువు?

పరలోకపు తండ్రి నీఫైకు ఓడను నిర్మించుటలో ఏ విధముగా సహాయము చేసెనో ఈ రోజు నేర్చుకొందురని పిల్లలకు వివరించుము.

లేఖన వృత్తాంతము

1నీఫై 17 నుండి నీఫై మరియు అతని సహోదరులు ఓడను నిర్మించుటకు సిద్దపడుచున్న వృత్తాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము. సరైన సమయములలో పటములు ఉపయోగించుము. ప్రతి పటములోను ఉన్న మనుష్యులను గుర్తించమని మరియు వారేమి చేయుచున్నారో చెప్పమని పిల్లలను అడుగవచ్చును.

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. లేఖనములను అర్ధం చేసుకొనుటకు మరియు వారి జీవితములలో అన్వయించుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు ఉపయోగపడును.

- ఆయన ఆజ్ఞలకు మనము విధేయత చూపినట్లయిన ప్రభువు ఏమి వాగ్దానము చేయుచున్నాడు? (1నీఫై 17:3) మీ విధేయత కారణముగా మీరు మరియు మీ కుటుంబము ఏ విధముగా దీవించబడిరి?
- నీఫైను ఓడను నిర్మించమని దేవుడు ఎందుకు ఆజ్ఞాపించెను? (1నీఫై 17:80), ఈ ఆజ్ఞ కు నీఫై ఏ విధముగా స్పందించెను? (1నీఫై 17:9) అంత గొప్ప భరోసా నీఫైకు ఏది ఇచ్చెను? (1నీఫై 17:14...15)
- ప్రభువు వారికి ఓడను ఎందుకు ఇవ్వలేదని నీవనుకొనుచున్నావు?
- నీఫైకు ఓడను నిర్మించుటలో సహాయము చేయుటకు లేమన్ మరియు లెముయెల్ ఎందుకు సమ్మతించలేదు? (1నీఫై 17:17...19, 45...46)కలిసి పనిచేయుట ఓడను నిర్మించుటకు ఏ విధముగా సులభతరము చేయును?
- పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలు పాటించు చున్న కారణముగా మీ సహోదరులు నిన్ను ఎగతాళి చేసినచో నీవు ఎట్లు స్పందించెను? నీ కుటుంబమునకు నీవు ఏ విధముగా సహాయము చేయకలుగుచున్నావు? నీవు నీ కుటుబంమునకు సహాయము చేసినపుడు మరియు చేయనపుడు నీవు ఏ విధమైన అనుభూతి చెందితివి?
- అతని సోదరులు నీఫైను చంపుటకు ప్రయత్నించినపుడు పరలోకపు తండ్రి అతనికి ఏ శక్తిని ఇచ్చెను? (1నీఫై 17:48, 54)
- నీఫై యేసు క్రీస్తు నందు అతని విశ్వాసమును ఏ విధముగా చూపెను? (1నీఫై 17:50...51). యేసు క్రీస్తు నందు విశ్వాసమును మరియు ధైర్యమును చూపి నీఫై వలె నీవు ఏ విధముగా ఉండగలవు?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము సమయములో ఎప్పుడైనా సమీక్షగా, సంక్షేపము లేక సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. తరగతిని రెండు సమూహములుగా విభజించుము ఒక సమూహము 1నీఫై 17:3 ను ఏక కంఠంతో చదువుచూ ఉండగా మనము విధేయత కలిగియున్నప్పుడు ప్రభువు ఏమి వాగ్దానము చేయుచున్నాడో వినమని వారిని అడుగుము, అపుడు మరొక

సమూహము 1నీఫై 3:7 ను ఏక కంఠంతో చదువును. వారు ఆజ్ఞలను పాటించుచూ పరలోకపు తండ్రిని నడిపింపు కొరకు అడిగినట్లయితే వారు ఆశీర్వదింపబడుదురని పిల్లలు అర్థము చేసుకొనునట్లు సహాయము చేయుము.

2. 1నీఫై 17:3 “నరుల యొక్క పిల్లలు” తో మొదలు పెట్టి “సాధనమును దయ చేయును” తో ముగియు వరకు పిల్లలు కంఠస్తం చేయునట్లు పిల్లలకు సహాయము చేయుము. 1నీఫై 17:50 “దేవుడు నన్ను అన్ని కార్యములు చేయమని ఆజ్ఞాపించిన యెడల నేను వాటిని చేయగలను” ను కూడా వారు కంఠస్తం చేయవచ్చును.

3. ఒక జాడీని దాని మూతతో కలిపి బల్లపై పెట్టుడి. కేవలం ఒక చేతిని ఉపయోగించి జాడీని తెరచుటకు ప్రయత్నించమని ఒక బిడ్డను అడుగుము. (ఆ బిడ్డను మరొక చేతిని వెనుకకు పెట్టుకొనమనుము) కొన్ని సార్లు ప్రయత్నించిన తరువాత, మరొక బిడ్డను ఒకే చేతిని ఉపయోగించి సహాయము చేయమని అడుగుము. మనం కలిసి పనిచేసినపుడు సాధారణంగా కష్టమైన పనులను సులభముగా చేయ వీలగునని వివరించుడి. క్రమముగా కుటుంబ సాయంకాలపు కూడికను కలిగియుండుట, కుటుంబ ప్రార్థన, కుటుంబ లేఖన పఠనము, వంటి కుటుంబ లక్ష్యములను చర్చించి, ఈ లక్ష్యములు సాధించుటకు కుటుంబమునకు వారే విధముగా సహకరించగలరో పిల్లలను అడుగుము.

4. కాగితము, పెన్సిలును, అందచేయుము మరియు తమ కుటుంబములు సువార్తను నేర్చుకొనుటకు మరియు, అనుదిన లేఖన పఠనంను ప్రోత్సహించుటకు, మరియు కుటుంబ ప్రార్థనలో చిత్తాను సారము పాల్గొనుటకు, కుటుంబ సాయంకాలపు కూడిక ను నిర్వహించుటలో సహాయము చేయుట మరియు పాల్గొనుట, వారి తల్లిదండ్రులకు విధేయత చూపుట, వారి గృహములను శుభ్రముగా, శుచిగా ఉంచుటకు సహాయం చేయుట, కుటుంబ సభ్యుల కొరకు ప్రార్థన చేయుట, ఒకరికొకరు ప్రేమను, దయను చూపుట, ప్రాథమికలో నేర్చుకొనునవి పంచుకొనుట, వంటి ఆజ్ఞలు పాటించుటకు వారి కుటుంబమునకు వారు చేయకలిగిన పనులను జాబితా చేయమని తరగతి సభ్యులను అడుగుము. రాబోవు వారములో వీటిలో ఒక దానిని వారు ఎంచుకొని దానిలో పురోగతి సాధించునట్లు చేయుము.

5. లీహై మరియు అతని కుటుంబము యొక్క ప్రయాణము మరియు ఇశ్రాయేలీయుల ప్రజల యొక్క అరణ్య ప్రయాణము మధ్య గల పోలికలను (1నీఫై 17:22...46చూడుము) బోర్డుపై జాబితా చేయుడి. ఈ అనుభవము ల నుండి మనం ఏమి నేర్చుకొనగలమో పిల్లలను అడుగుము.

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | ప్రతి బిడ్డా, ఆమె లేక అతని కుటుంబము మంచి ఉదాహరణగా ఉండవచ్చును, అని సాక్ష్యమిమ్ము. మనము ఆజ్ఞలను పాటించిన యెడల మనము మరియు మన కుటుంబములు దీవింపబడును, అని చెప్పుము. |
| సూచింపబడిన గృహ పఠనము | ఈ పాఠము యొక్క సమీక్షగా గృహము వద్ద 1నీఫై 17:3...22, 45...55 ను చదవమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము. |

పాఠవ
7

# సముద్రమును దాటుట

**ఉద్దేశ్యము**

పరిశుద్ధాత్మ యొక్క నిత్య సహవాసమునకు అర్హులుగా నుండ గోరుటకు పిల్లలకు సహాయము చేయుము.

**సిద్దపాటు**

1. 1నీఫై 18ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అపుడు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్దపరుచుకొనుట” పేజీ, “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము)
2. అదనపు పఠనము: సువార్త సూత్రములు 7వ అధ్యాయము
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చు చర్చా ప్రశ్నలు మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి
   a. ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   b. కళ్లను కప్పుటకు ఒక వస్త్రము
   c. పటములు 14...15 లియహోనా (సువార్త చిత్ర పటముల సముదాయము 302; 62041) 4...19 బంధింపబడిన నీఫై; మరియు 4...20, లీహై మరియు అతని జనులు వాగ్దాన ప్రదేశమును చేరుకొనుట (సువార్త చిత్ర పటముల సముదాయము 304, 62045).

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

*ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము*

తరగతి ముందు చిన్న అడ్డంకులతో కూడినటువంటి మార్గమును తయారు చేయుటకు కుర్చీలవంటి చిన్న వస్తువులను అమర్చుము. కళ్లను కప్పివేసుకొనుటకు స్వచ్ఛందంగా రమ్మని ఒకరి కొరకు అడుగుము. ఆ బిడ్డను అనేక సార్లు చుట్టూ త్రిప్పుము; అప్పుడు కళ్ళు కట్టి వేయబడిన బిడ్డను వేరొక బిడ్డ, అడ్డంకులు అమర్చబడిన మార్గములో చెవిలో చెప్పుట ద్వారా కానీ, మెల్లగా మాట్లాడుట ద్వారా కానీ లేక మార్గదర్శక సూత్రముల ద్వారా నడిపించునని వివరించుము. ఈ ప్రోత్సాహక కార్యక్రమమును మరలా చేయుము, ఈ సారి ఇతర పిల్లల చేత తప్పుడు మార్గదర్శక సూత్రములను పెద్ద స్వరముతో చెప్పించి కళ్ళు కప్పబడిన బిడ్డ మెల్లని స్వరముపై ఏకాగ్రతను పెట్టవలసిన అవసరమును కలుగునట్లు చేయుము.

ఈ రెండు అనుభవముల లోను భేదములను చెప్పమని కళ్ళు కప్పబడిన బిడ్డను అడుగుము.

- పరిశుద్ధాత్మ ఎవరు? అతను మనకే విధముగా సహాయము చేయును? (సువార్త సూత్రములు 7వ అధ్యాయము చూడుము)

- అడ్డంకుల మార్గము గుండా నడిపింపబడు అనుభవము ఏ విధముగా పరిశుద్ధాత్మను వినుటను పోలియున్నది?
- మనలను అయోమయ పరుచుటకు లేక చెడు మార్గములకు నడిపించుటకు ఏ చెడు ప్రభావములు లేక పెద్ద స్వరములు ప్రయత్నము చేయును?

లేఖన వృత్తాంతము

1నీఫై 18 నుండి లీహై యొక్క కుటుంబము సముద్రమును దాటు కథను బోధించుము. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము. (లేఖన వృత్తాంతమును బోధించు పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమునకు సిద్ధపడు చుండగా ఈ క్రింది ప్రశ్నలు మరియు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. పిల్లలు లేఖన వృత్తాంతమును అర్థం చేసుకొని వారి జీవితములో అన్వయించుకొనుటకు బాగుగా సహాయము చేయునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- అతని కుటుంబమును సురక్షితముగా సముద్రము మీదుగా తీసుకుపోగల ఓడను నీఫై ఏ విధముగా నిర్మించకలిగెను? (1నీఫై 18:1...3)
- లియహోనా పనిచేయుటకు నిలిచిపోవునటుల లేమన్, లెముయేల్, ఇష్మాయెల్ యొక్క కుమారులు మరియు వారి భార్యలు ఏమి చేసిరి? (1నీఫై 18:9...12) పరలోకపు తండ్రి మనలను నడిపించుటకు లియహోనాను పోలినది మనకేమి ఇచ్చెను? (పరిశుద్ధాత్మ), మనము మరియు మన కుటుంబము పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును కోల్పోవునట్లు చేయుటకు కారణము కాగల కొన్ని పనులు ఏవి?
- లేమన్ మరియు లెముయేల్ ల అవిధేయత వారి తల్లిదండ్రులను, మిగిలిన ఇతర కుటుంబ సభ్యులను ఏ విధముగా ప్రభావితము చేసినది? (1నీఫై 18:12...19) మన విధేయత లేక అవిధేయత మన తల్లిదండ్రులను మరియు ఇతర కుటుంబ సభ్యులను ఏ విధముగా ప్రభావితము చేయును?
- అతని సహోదరుల చేత బాధించబడినప్పుడు నీఫై ఏ విధముగా స్పందించెను? (1నీఫై 18:16), అతడు శ్రమపడుచున్నప్పుడు నీఫై దేవునిపై ఫిర్యాదు చేయకుండా ఎందుకు స్పదించెనని నీవనుకొనుచున్నావు?
- నీవు ఏ విధముగా మరింతగా నీఫై వలె ఉండగోరుచున్నావు?
- పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణ మనకు ఏ విధముగా వచ్చును? సమాధానముగాను, లేక ఓదార్పు యొక్క భావము గాను, మంచిని ఎంపిక చేయుటకు ప్రేరేపించు ఆలోచన గాను, సూచనలను ఇచ్చు మెల్లని స్వరము గాను, ప్రమాదమును గూర్చి హెచ్చరించు ఒక భావముగాను మొదలగునవి.
- పరిశుద్ధాత్మ యొక్క ప్రభావమును పొందిన అనుభవములను పంచుటకు తరగతి సభ్యులను ఆహ్వానించుము. పరిశుద్ధాత్మ యొక్క పభావమును గుర్తించుటకు మనలను సిద్దపరుచుకొనుటకు మనము ఏమి చేయగలము?
- పరిశుద్ధాత్మ యొక్క సహవాసము పొందుటకు యోగ్యత కలిగియుండునట్లు నీఫై ఎటువంటి ఎంపికలను చేసెను? (1నీఫై 18:3, 10, 16). పరిశుద్ధాత్మ సహవాసమునకు యోగ్యత కలిగియుండుటకు ప్రతి దినమూ నీవెటువంటి ఎంపికలు చేసెదవు?

### వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము లేదా పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు సమయములో ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక అంతకంటే ఎక్కు వాటిని మీరు ఉపయోగించవచ్చు.

1. ప్రార్థన, స్నేహితుల ఎంపిక, మనం ఉపయోగించు మాటలు, టెలివిజన్ కార్యక్రమాలు, వీడియో కార్యక్రమాలు, సంగీతము, సినిమాలు, తల్లిదండ్రులకు విధేయత, ఆజ్ఞలు పాటించుట, సహోదరి సహోదరుల యెడల దయ,ఇతరుల పట్ల గౌరవం, సేవ, లేక ఇతర సరియైన కార్యక్రమములను గూర్చిన వాక్యములను లేక పదములను కాగితపు చీటీలపై వ్రాయుము. ఆ చీటీలను చిన్న పాత్రలో వేయుము. ప్రతి బిడ్డ ఒక చీటీని తీసుకొనగా, అతనిని లేక ఆమెను తరగతి కొరకు దానిని చదవమని మరియు వ్రాయబడియున్నది మన జీవితములలో పరిశుద్ధాత్మను కలిగియుండుటకు మన శక్యతను ఏ విధముగా, ప్రభావితము చేయునో వివరించనీయుము.
2. మొదటి మరియు నాల్గవ విశ్వాస ప్రమాణముల ను పునశ్చరణ చేయుము.
3. యేసు క్రీస్తు యొక్క బోధనలను అనుసరించుట మన జీవితములలో పరిశుద్ధాత్మ ప్రభావమును కలిగియుండుటకు ఏ విధముగా సహాయము చేయునో పిల్లలతో చర్చించుము. రాబోవు వారములో మరింత పరిపూర్ణముగా జీవించుటకు యేసు యొక్క బోధలలో ఒక దానిని పిల్లలను ఎంచుకొననీయుము మరియు గుర్తుగా ఇంటికి తీసుకొని వెళ్ళుటకు ఒక కాగితముపై వ్రాయించుము.

### ముగింపు

**సాక్ష్యము**

పరిశుద్ధాత్మ చేత మీరు ప్రభావితము చేయబడినపుడు మీకు కలిగిన అనుభవమును ఒక దానిని పంచుకొనవచ్చును. నీ జీవితములో పరిశుద్ధాత్మ యొక్క ప్రభావము యొక్క ప్రాముఖ్యతను మరియు అతని యొక్క నిత్య సహవాసమును కలిగియుండవలసిన అవసరము యొక్క నీ సాక్ష్యమును చెప్పుము.

**సూచించబడిన గృహపఠనము**

ఈ పాఠము యొక్క సమీక్షగా 1నీఫై 18:5...25 ను గృహము వద్ద చదువమని పిల్లలను సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బ్డిను ఆహ్వానించుము

# ప్రవక్త జేకబ్, షేరమ్ చే ఎదుర్కొనబడుట

పాఠము
**8**

---

**ఉద్దేశ్యము** చెడు ప్రభావములను ఎదిరించుటకు శక్తి కలిగియుండులాగున యేసుక్రీస్తును గూర్చి పిల్లల యొక్క సాక్ష్యమును బలపరుచుట.

---

**సిద్ధపాటు**

1. జేకబ్ 7:1...23 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు మీరు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. "మీ పాఠముల కొరకు సిద్ధపర్చుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. అదనపు పఠనము: 1నీఫై 18:7, 2నీఫై 2:1...4, 11:2...3 జేకబ్ 1:17...19 మరియు మోర్మన్ యొక్క గ్రంథమునకు ప్రత్యాకారాల నిర్దేశము నందు జేకబ్.... లీహై యొక్క కుమారుడు
3. పిల్లలను పాల్గొను నట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును బాగుగా నెరవేర్చు వృద్ధి కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను మరియు చర్చా ప్రశ్నలను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి;
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   రెండు అడుగుల (60 సెం. మీ) పొడవు గల తెంచడానికి వీలగు దారము మరియు
   రెండు అడుగుల పొడవు గల గట్టి త్రాడు.
   ప్రతి బిడ్డకూ ఒక కాగితము మరియు ఒక పెన్సిలు
   పటము 4..., క్రీస్తు యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572)

---

**సూచింపబడిన పాఠ్యాశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

రెండు అడుగుల దారంను ఒక బిడ్డకు ఇయ్యుము. అతనిని లేక ఆమెను దానిని తెంచమని అడుగుము. అపుడు త్రాడును తెంచుటకు పిల్లలను ప్రయత్నించనీయుడి. త్రాడును తెంచుటకు ఇతర పిల్లలను అనుమతించుము. మన సాక్ష్యములు ఒక దారము వలె మొదలగునవి, కాని అవి త్రెంచిన సాధ్యము అగునంతగా బలపరచబడవచ్చునని వివరించుము. ఇతరులు మనలను మోసగించ ప్రయత్నించినపుడు లేక మనలను మరియు మన నమ్మకములను సవాలు చేయ ప్రయత్నించినపుడు మనకు సహాయపడు బలమైన సాక్ష్యములను మనమందరము పెంపొందించుకొనవచ్చును. ఈ పాఠము అభేధమైన సాక్ష్యము కలిగియున్న జేకబ్‌ను గూర్చి అని పిల్లలకు చెప్పుము.

లేఖన వృత్తాంతము

జేకబ్ 7:1...23 నుండి జేకబ్ మరియు షేరమ్ ల యొక్క కథను చెప్పుము. సరియైన సమయముల యందు చిత్ర పటములను ఉపయోగించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠములను సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖన రెఫరెన్సులను అధ్యయనం చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొని ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి రెఫరెన్సులను తరగతిలో చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయము చేయును.

- జేకబ్ ఎవరు? (నీఫై యొక్క తమ్ముళ్లలో ఒకరు) జేకబ్ మరియు షేర్రమ్ క్రీస్తు పుట్టుకకు ఎన్ని సంవత్సరముల ముందు జీవించియుండిరి? (జేకబ్ 7వ అధ్యాయము యొక్క శీర్షిక చూడుము)
- అప్పటికి ఇంకా జన్మించియుండని యేసు క్రీస్తును గూర్చి జేకబ్ ఏ విధముగా ఎరుగును? (జేకబ్ 7:5, 10...12)
- యేసుక్రీస్తు రాడని ప్రజలను ఒప్పించుటకు షేర్రమ్ ఏ విధముగా ప్రయత్నించెను? (జేకబ్ 7:2...4) పొగడ్తలను ఉపయోగించుట అనగా నేమి? (యధార్థత లేని అధిక స్తుతి, ఒక రకమైన నిజాయితీ లేమి)
- షేర్రమ్ ఎవరు ప్రభావితము చేసిరి? (జేకబ్ 1:4, 18) సాతాను మనలను ప్రభావితము చేయుటకు ఎట్లు ప్రయత్నించును?
- షేర్రమ్ యొక్క కొన్ని అబద్దములు ఏవి? (జేకబ్ 7:7, 9...10, 19)
- షేర్రమ్ యొక్క దుష్ట ప్రభావమును జేకబ్ ఎందువలన నిలువరించకలిగియుండెను? (జేకబ్ 7:5, 8, 10...12). మనము దేవుని స్వరము వినియుండకపోయినప్పటికిని లేక దూతను చూసియుండకపోయినప్పటికిని మనలను మనుష్యులు తప్పు చేయుటకు శోధించినప్పుడు బలము కలిగియుండుటకు మనము ఏమి చేయగలము? అతను లేక ఆమె ఎవరైనా ఇతరుల యొక్క దుష్ట ప్రభావమును నిలువరించి ఎదుర్కొనినప్పటి అనుభవమును పంచుకొనమని ఒక బిడ్డను ఆహ్వానించుము లేక మీరు పంచుకొనుము.
- షేర్రమ్ ఒక సూచన చూపుటకు జేకబ్ ఎందుకు సమ్మతించలేదు? (జేకబ్ 7:13...14). క్రీస్తు నందు సాక్ష్యమును పొందుటకు సూచనలను కోరుట ఎందుకు మంచి మార్గము కాదు? (సి & ని 63:7...12) మనము విశ్వాసమును మరియు విధేయతను చూపినపుడు సూచనలు జరుగవచ్చును కాని మనము సూచనలను కోరరాదు అని వివరించుము. వారు సూచనలు చూచినప్పటికినీ లేమన్ మరియు లెముయేల్ అవిశ్వాసమును పాత పాఠముల నుండి పునఃశ్చరణ చేయుము (బోధకుని పునశ్చరణ; 1నీఫై 3:29...31; 16:39; 17:45; మరియు 18:20)
- పునఃశ్చరణ యొక్క అంగీకారము మరియు మరణము ప్రజలపైన ఎట్టి ప్రభావమును కలిగియుండెను? (జేకబ్ 7:21...23)
- యేసు క్రీస్తు నందు బలమైన సాక్ష్యమును మనము ఎందుకు కలిగియుండవలెను? రక్షకుని గూర్చి మన సాక్ష్యమును మనము ఏ విధముగా పొందగలము మరియు బలపరుచుకొనగలము? (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 2 ను చూడుము). ఇతరులతో మన సాక్ష్యమును మనము ఏ విధముగా పంచుకొనగలము? మన సాక్ష్యమును ఇతరులతో పంచుకొనినప్పుడు అవి ఎందుకు బలపడును?

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు సమయములో క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక అంతకంటే ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఎవరైనా ఒక బిడ్డను ఏదైనా తప్పు పని చేయమని ప్రయత్నించు సందర్భమును మరియు లేఖనముల నుండి ఆ ఆజ్ఞకు సంబంధించిన రెఫరెన్సులను చీటీలపై వ్రాయుము. ఉదాహరణకు,నీ స్నేహితుడు నీతో పాటుగా ఒక దుకాణము లోనికి వెళ్లి ఒక చాక్లెటును నీచే దొంగిలింపచేయుటకు ప్రయత్నించుచూ ఉండెను (నిర్గమ కాండము 20:15) లేదా మోషైయ 13:22) మత్తు పానీయమును రుచి చూడమని ఎవరైనా నీకు ఇవ్వజూచినపుడు (సి & ని 89:7) లేక నీవు సంఘమునకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండుటకు శోధింపబడినపుడు (సి & ని 59:9), పిల్లలు ప్రతి లేఖనమును కనుగొని చదువునట్లు చేయుము. లేఖనములు ఏమి బోధించుచున్నవో తెలుసుకొనుట యేసు క్రీస్తును గూర్చి మన సాక్ష్యమును బలపరుచును మరియు చెడును నిలువరించుటకు మనకు సహాయపడునో చర్చించుడి.

   మీరు పిల్లల చేత ఈ సందర్భములను మూకాభినయము చేయించి, ఏమి అభినయము చేయబడుచున్నదో ఊహించి చెప్పమని ఇతర పిల్లలను అడుగవచ్చును.

2. తరగతిని రెండు సమూహములుగా విభజించుము ఆల్మా 5:46 ను ఒక సమూహమునకు మరియు ఆల్మా 37:35 ను ఒక సమూహమునకు అప్పగించుము. పిల్లలు యేసు క్రీస్తు యందు వారి సాక్ష్యమును బలపరచుకొనగలుగుటకు మార్గములను ఈ లేఖనములలో నుండి కనుగొనునట్లు చేయుము. వారి స్పందనలను బోర్డుపై సంక్షిప్తము చేయుము.

## ముగింపు

**సాక్ష్యము**

మన చుట్టూ ఉన్న దుష్ట ప్రభావములను ఎదుర్కొనుటకు యేసు క్రీస్తు నందు మన సాక్ష్యమును పొందుట మరియు బలపరుచుకొనుట ఎంత ముఖ్యమో పిల్లలకు తెలియచేయుము. రక్షకుని యొక్క దైవత్వమును గూర్చి మీ సాక్ష్యమునీయుము. వారి సాక్ష్యములను బలపరుచుటకు ఒక మంచి మార్గమును ఎంచుకొని దానిని గుర్తుగా ఒక కాగితంపై వ్రాసుకొని ఇంటికి తీసుకు వెళ్లి వారము అంతయూ దానిని చేయమని సవాలు చేయుము.

**సూచించబడిన గృహ పఠనము**

ఇంటి వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ జేకబ్ 7:1…23 ను చదువమని పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

పాఠవ
9

# ఈనస్ ప్రార్థన చేయును

**ఉద్దేశ్యము**

పరలోకపు తండ్రికి యథార్థత గల ప్రార్థన చేయుట ద్వారా వచ్చు దీవెనలు వెదకుట కు పిల్లలను ప్రోత్సహించుట

సిద్దపాటు

1. ఈనస్ గ్రంథమును ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠము చదివి లేఖన వృత్తాంతమును ఏ విధముగా పిల్లలకు బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుట" పేజీ మరియు "లేఖనముల నుండిబోధించుట" పేజీ చూడుము)
2. అదనపు పఠనము: సువార్త సూత్రములు 8వ అధ్యాయము
3. పిల్లలు పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును బాగుగా నెరవేర్చు ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను మరియు చర్చా ప్రశ్నలను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి: ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ఈ కింది పొడుపు కథను చెప్పుము మరియు పిల్లలకు జవాబు తెలిసినప్పుడు చేయి ఎత్తమని అడుగుము

నేను వ్యక్తిని, స్థలమును లేక వస్తువును కాదు

ఎవరు వినలేనంత నెమ్మదిగా నేను ఉండగలను లేక గదిలో అందరికి వినబడేంత గట్టిగా ఉండగలను.

మీరు ఒంటరిగా నున్నప్పుడు లేక సమూహంలో నున్నప్పుడు కూడా నేను ఉపయోగించబడగలను

నేను ఏ సమయములోనైన, ఏ స్థలములోనైన, ఏ పరిస్థితులోనైన ఉపయోగించబడుదును

నేను కృతజ్ఞత కొరకు, నడిపింపు కొరకు, ఓదార్పు కొరకు, క్షమాపణ కొరకు, రక్షణ కొరకు, సహాయము, మంచి ఆరోగ్యము, లేక నీకవసరమైన ఇతర ఏ దీవెనకైనా నీ కొరకు లేక మరియొకరికి ఉపయోగించబడుదును.

నన్ను నీవు పరలోకపు తండ్రితో మాట్లాడుటకు ఉపయోగించుదువు

నేను ఏమిటి?

పిల్లల స్పందనలను బోర్డుపై వ్రాయుము. సరియైన సమాధానము ప్రార్థన అని వారు గుర్తించినపుడు ప్రార్థనను గూర్చి వారికిఏమైనా ప్రశ్నలున్నవేమో అడుగుము. వారి ప్రశ్నలు సంక్షిప్తముగా బోర్డుపై వ్రాయుము. మీరు ఈనస్ యొక్క కథను చెప్పుచుండ

గా సమాధానముల కొరకై వినమని పిల్లలను అడుగుము. కథ యొక్క ముగింపులో ప్రశ్నలను తిరిగి జ్ఞాపకము చేసి వాటిని చర్చించుము.

లేఖన వృత్తాంతము

ఈనస్ గ్రంథములోని వృత్తాంతమును బోధించుము. ఈనస్ మీరు 8వ పాఠములో నేర్చుకొనిన జేకబ్ యొక్క కుమారుడు అని వివరించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగాదిగువ ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. లేఖనములను అర్థం చేసుకొని సూత్రములను వారి జీవితములలో అన్వయం చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు ఉపయోగపడును.

- ఈనస్ ప్రార్థించుటకు ఎందుకు వెళ్లెను? (ఈనస్ 1:1…4) అతనికి యేసు క్రీస్తును గూర్చి ఎవరు బోధించిరి? పరలోకపుతండ్రిని మరియు యేసు క్రీస్తును గూర్చి తెలుసుకొనుటలో మీ తల్లిదండ్రులు మీకు ఏ విధంగా సహాయపడిరి?
- మహిమకరమైన ప్రార్థన మరియు తగ్గింపు అనగా ఏమిటి? ఈ విధమైన ప్రార్థన ఇతర ప్రార్థనల నుండి ఏ విధముగా వేరుగా ఉండునని నీవు భావించు చున్నావు? ఈనస్ యొక్క ప్రార్థనకు పరలోకపు తండ్రి ఏ విధముగా జవాబునిచ్చెను? (ఈనస్ 1:5)
- అతని పాపములు క్షమింపబడినవని ఈనస్ ఏ విధముగా తెలుసుకొనెను? (ఈనస్ 1:5…6)
- ఈనస్ అతని పాపముల విషయమై క్షమించబడెనని పరలోకపు తండ్రి ఎందుకు చెప్పెను? (ఈనస్ 1:8) యేసు క్రీస్తు మన పాపముల కొరకు శ్రమ నొందెను గనుక మనము పశ్చాత్తాపపడిన యెడల మనము క్షమించబడవచ్చునని వివరించుము.
- అతని పాపములు క్షమించబడిన తరువాత ఈనస్ ఎవరి కొరకు ప్రార్థించెను? (ఈనస్ 1:9) నీఫైయుల గూర్చి ప్రభువు ఈనస్‌కు ఏమని జవాబిచ్చెను? (ఈనస్ 1:10)
- వారు నీఫైయులకు శత్రువులైనప్పటికిని ఈనస్ లేమానీయులను గూర్చి ఎందుకు ప్రార్థించెనని నీవనుకొనుచున్నావు? (ఈనస్ 1:11), నీ యెడల నిర్ధయగా ఉన్న ఒక వ్యక్తి కొరకు పరలోకపు తండ్రిని నీవు ఏ దీవెనలు అడుగుదువు?
- ఈనస్ లేమానీయుల కొరకు ఏమి కోరుకొనెను? (ఈనస్ 1:13) ఈనస్ అతని ప్రజల యొక్క వృత్తాంతముల యొక్క సంరక్షణను గూర్చి ప్రార్థన చేసెను. ఈ వృత్తాంతములు ఎందుకు అంత ముఖ్యమైనవి? (ఈనస్ 1:13) ప్రభువు ఈనస్‌కు ఏమి వాగ్దానము చేసెను? (ఈనస్ 1:15..18) విశ్వాసముతో అడుగుట అనగా నేమి?
- ఈనస్‌కు ఏ వాగ్దానములు ఇవ్వబడెను? (ఈనస్ 1:8, 12, 15) అవే వాగ్దానములు మనము ఏ ఏ విధంగా పొందగలము?
- నీఫైయుల యొక్క బోధనలు మరియు ప్రయత్నములు లేమానీయులపై ఎటువంటి ప్రభావమును కలిగియుండెను? (ఈనస్ 1:20)
- ఈనస్ యొక్క వృత్తాంతము నుండి ప్రార్థనను గూర్చి మీరు ఏమి నేర్చుకొనిరి?
- మీరు ప్రార్థించినపుడు మీరు పరలోకపు తండ్రితో ఏ విధముగా మాట్లాడుదురు? మన ప్రార్థనలను మనము మరింత యధార్థవంతముగా ఎలా చేయగలము?

- ఈనస్ అతని ప్రార్థనకు జవాబుగా అతని మనస్సులో ప్రభువు యొక్క స్వరమును వినెను. మన ప్రార్థనలకు మనము జవాబు పొందగలుగు కొన్ని ఇతర మార్గములు ఏవి? (సమాధానకరమగు భావము; ఏదియో సరియైనది కాదని ఒక భావము; మన మనస్సులోనికి వచ్చు ఆలోచనలు, ఒక ప్రత్యేక సందర్భమునకు సంబంధించిన అవగాహనను తెచ్చు లేఖనములు; సంఘ నాయకుల నుండి, తల్లిదండ్రులు మరియు ప్రభువు చే పంపబడిన ఇతరుల నుండి సలహాలు; కలలు లేక దర్శనములు) ప్రార్థనలకు జవాబులు పొందుట యందు కలిగిన అనుభవములను గూర్చి పంచుకొనుటకు తరగతి సభ్యులను ఆహ్వానించుము.
- మన ప్రార్థనలకు "వద్దు" అని జవాబును పరోకపు తండ్రి ఎందుకు ఇవ్వవచ్చును? పరలోకపు తండ్రి యొక్క జవాబు "వద్దు" అయినచో మనము ఏ విధంగా చెప్పగలము?
- ఈనస్ చేసిన విధముగా మనము ప్రార్థించిన తరువాత వినుటకు ఎందుకు సమయం తీసికొనవలెను?
- మరణానంతర జీవితమును గూర్చి ఈనస్ ఏమి నేర్చుకొనెను? (ఈనస్ 1:27) ఈ వచనమును మీరు చదవవచ్చును లేక తరగతిని ఏక కంఠంతో చదువమని అడుగవచ్చును.

పిల్లలు ప్రశ్నలు అన్ని యు జవాబివ్వబడనివో లేదో చూచుటకు బోర్డుపై జాబితాను పరిశీలించుము

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు సమయములలో ఎప్పుడైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ప్రతి బిడ్డకూ ఒక పెన్సిలు మరియు కాగితము ఇచ్చి, మనము ఎప్పుడు ప్రార్థన చేయవచ్చును? ఎక్కడ ప్రార్థన చేయవచ్చును? దేనిని గూర్చి ప్రార్థన చేయవచ్చును? అను ప్రశ్నలకు సమాధానములను వ్రాయుటకు వీలుగా ప్రశ్నల మధ్య ఖాళీని వదులుతూ ప్రశ్నలను వ్రాయించుము. మీరు ప్రశ్నలను చర్చించు చుండగా వారిని జవాబులు వ్రాయనీయుము?
2. ప్రార్థన యొక్క పద్దతిని పునఃశ్చరణ చేయుము;
   మన పరలోకపు తండ్రిని సంభోధించుచూ ప్రారంభించుము
   మీరు ఏ విషయమై కృతజ్ఞత కలిగియున్నారో ఆయనకు చెప్పుము
   మీరు ఏమి కోరుకొనుచున్నారో ఆయనను అడుగుడి
   యేసు క్రీస్తు నామములో, ఆమెన్ అని ముగించుము.
3. ప్రార్థన యొక్క భాషను పునఃశ్చరణ చేయుము, మనము మీ, మీరు, మీ యొక్క అను పదములను నీ, నీ యొక్క నీవు అను పదములకు బదులుగా ఉపయోగించుట ద్వారా గౌరవమును చూపుచున్నామని పిల్లలు అర్థం చేసుకొనుటకు సహాయపడుము. (సమావేశపు రిపోర్టు ఏప్రిల్ 1993, 16...20 పేజీలు డాలిన్ హెచ్. ఓక్స్ లేదా ఎన్‌సైన్ మే 1993, 15...18 పేజీలు చూడుము)
4. ఎల్డర్ బాయిడ్ కె. పాకర్ యొక్క దిగువ వ్యాఖ్యానమును చూచి బోర్డుపై వ్రాయుము. (సమావేశపు రిపోర్టు,అక్టోబరు 1979, 30 వ పేజీలో లేదా ఎన్‌సైన్, నవంబరు 1979, 21

వ పేజీ యందు ఖాళీలను పూరించకుండా వదిలివేయుము. ఎల్డర్ బాయిడ్ కె. పాకర్ యొక్క వ్యాఖ్యానము లోని ఖాళీలను పూరించకుండా ప్రార్థనలకు జవాబులు పొందు కొన్ని మార్గములను వారు నేర్చుకొందురని పిల్లలకు చెప్పుము.

_________ చదువుట నుండి కొన్ని _________ వచ్చును, మరియు కొన్ని _________ ను వినుట ద్వారా, మరియు అప్పుడప్పుడు, ప్రాముఖ్యమైనప్పుడు కొన్ని సూటిగా _________ ద్వారా వచ్చును, ఆ ప్రేరణలు _________ మరియు తప్పు లేకుండా ఉండును.

ఖాళీలను పూరించుటకు ఈ క్రింది పదములను ఉపయోగించుడి

లేఖనములు
జవాబులు
స్పష్టముగా
శక్తివంతమైన
ప్రసంగీకులు
ప్రేరేపణ

5. వృత్తాంతములను సంరక్షించుటకు గూర్చిన ఈనస్ యొక్క ప్రార్థన, మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకడ ద్వారా వంద సంవత్సరముల తర్వాత ఏ విధముగా జవాబు ఇవ్వబడినదో వివరించుము?(ఈనస్ 1:14...16). ప్రభువు ఈనస్‌కు వాగ్దానం చేసిన విధముగా ప్రజలు నేడు మోర్మన్ యొక్క గ్రంథము చదువుట ద్వారా యేసుక్రీస్తును గూర్చిన సాక్ష్యమును పొందగలరు. ప్రార్థన మరియు మోర్మన్ యొక్క గ్రంథము ద్వారా ఒక వ్యక్తి యేసు క్రీస్తును గూర్చిన సాక్ష్యమును పొందిన అనుభవమును తరగతికి వచ్చి పంచుటకు ఒక తిరిగి వచ్చిన మిషనరీని ఆహ్వానించవచ్చును, లేదా ఒక తల్లి లేక తండ్రి ని లేదా వేరొక వార్డు సభ్యుని, ప్రార్థన అతనికి లేదా ఆమెకు మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చిన సాక్ష్యము పొందుటకు ఏ విధముగా సహాయపడినదో చెప్పుటకు అడుగవచ్చును.
6. అతడు విశ్వాసముతో కూడిన యథార్థవంతమైన ప్రార్థన చేసినపుడు జోసఫ్ స్మిత్ యొక్క మొదటి దర్శనమును పునఃశ్చరణ చేయుము. (జోసఫ్ స్మిత్ చరిత్ర 1:14...16) మొదటి దర్శనము యొక్క పటమును మీరు ఉపయోగించవచ్చును (సువార్త చిత్ర పటముల సముదాయము 403; 62470)
7. ఏడు మరియు తొమ్మిదవ విశ్వాస ప్రమాణము పునఃశ్చరణ చేయుము. రాబోవు వారములో ఇంటి వద్ద లేక తరగతిలో కంఠస్తము చేయుటకు ఒక దానిని ఎంచుకొనమని పిల్లలను ప్రోత్సహించుము.

---

## ముగింపు

**సాక్ష్యము**

మీ జీవితములో ప్రార్థన యొక్క శక్తిని గూర్చిన సాక్ష్యమును పంచుము. ప్రార్థనను గూర్చిన మీ విశ్వాసమును మరియు సాక్ష్యమును బలపర్చిన అనుభవమును మీరు చెప్పవచ్చును. ప్రార్థనతో వారికి కల్గిన అనుభవములను పంచుకొనుటకు పిల్లలను ఆహ్వానించుము.

**సూచించబడిన గృహ పఠనము**

ఈనస్ 1:1...8, 21...27 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
# 10

# రాజైన బెంజిమెన్ అతని ప్రజలకు బో ధించును

**ఉద్దేశ్యము**

వారి బాప్తీస్మపు నిబంధనలను పాటించుటకు మరియు యేసు క్రీస్తును అనుసరించుటకు పిల్లల యొక్క సమర్పణను బలపరచుట.

సిద్దపాటు

1. ప్రార్థనా పూర్వకముగా 2నీఫై 31:5...12 మరియు మోషైయ 2:1...22; 3:2...19; 4:11...16; 5:5...8; 13...16 చదువుడి. అప్పుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు, పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి సహాయము చేయు చర్చా ప్రశ్నలు మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు ఎంచుకొనుము.

   అవసరమగు సామాగ్రి;

   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము

   పటము 4...21, రాజైన బెంజిమెన్ అతని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుట.(సువార్త చిత్ర పటముల సముదాయము)

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

మీ తరగతి లోని పిల్లల్ల యొక్క ఇంటి పేర్లను బోర్డుపై వ్రాసి, వారు వాటిని ఎందుకు కలిగియున్నారో వివరించమని పిల్లలను అడుగుము

- ఒక __________ వారిగా (ఇంటి పేరును ఉపయోగించుము) పిలువబడుట మీకు ఎటువంటి అర్థమును కలిగియున్నది?

మనము ఒక కుటుంబములో జన్మించినపుడు. మనము ఆ కుటుంబము యొక్క పేరును కలిగియుందుము. ఈ పేరు, మన వారసత్వము, మన నమ్మకములు, మనం పనులు చేసే పద్దతి, మొదలగు అనేక ముఖ్య విషయములకు ప్రాతినిధ్య వహించ వచ్చును. మనము బాప్తీస్మము పొందినపుడు మనము యేసుక్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్దుల సంఘము యొక్క సభ్యులుగా అగుదుము మరియు మనపై యేసు క్రీస్తు యొక్క నామమును ధరించుకొందుము. మనము యేసుక్రీస్తు యొక్క నామమును మనపైకి తీసుకొనునప్పుడు, ఆయన యందు మన నమ్మకమును, ఆయన బోధలను అనుసరించుటకు మన అంగీకారమును మనము ప్రకటించు చున్నాము. యేసు క్రీస్తు యొక్క నామమును మనము ధరించుట యొక్క ప్రాముఖ్యతను బోధించిన ఒక ప్రవక్త రాజైన బెంజిమెన్ అని వివరించుము.

మోషైయ 2:1....22; 3:2...19; 4:11...16; 5:5...8; 13...16 నుండి రాజైన బెంజిమెన్ తన ప్రజలకు బోధించు వృత్తాంతమును బోధించుము. సరియైన సమయము నందు

పటమును ఉపయోగించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీ పాఠమును సిద్ధపరుచు చుండగా క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. పిల్లలు లేఖనములను అర్ధము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడు ప్రశ్నలను ఉపయోగించుము.పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- రాజైన బెంజిమెన్ తన ప్రజలను సమావేశము కమ్మని ఎందుకు పిలిచెను? (మోషైయ 1:10). దేవాలయము వద్ద వారి రాజు మరియు ప్రవక్త అయిన రాజైన బెంజిమెన్ యొక్క పిలుపునకు ప్రజలు ఏ విధముగా స్పదించిరి? (మోషైయ 2:1...6) జీవించియున్న ప్రవక్త యొక్క మాటలను మనము ఏ విధముగా విందుము లేక గైకొందుము? సాధారణ సమావేశము, సంఘ ముద్రణలు, సంఘ సమావేశములు, మరియు మొదలగునవి). మన నాయకుల యొక్క మాటలు వినుటకు మనము ఏ విధముగా సిద్దపడగలము? (మోషైయ 2:9)
- రాజైన బెంజిమెన్ అతని ప్రజలకు ఏ విధముగా సేవ చేసెను? (మోషైయ 2:12...15). మనము ఏ విధముగా పరలోకపు తండ్రిని సేవించగలమని రాజైన బెంజిమెన్ చెప్పెను? (మోషైయ 2:16...19). ఇతరులకు సేవ చేయుట ఏ విధముగా పరలోకపు తండ్రి యందు మన కృతజ్ఞతను మరియు ప్రేమను చూపునని భావించు చున్నావు?
- మనము పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలను పాటించినట్లయితే మనకు ఏమి వాగ్దానము చేయబడినది? (మోషైయ 2:22)
- రాజైన బెంజిమెన్ ప్రజలకు యేసు క్రీస్తును గూర్చి ఏమి బోధించెను? (మోషైయ 3:5...7, 9...10). మనలో ప్రతి ఒక్కరి కొరకు క్రీస్తు చేసిన గొప్ప సేవాత్మక కార్యము ఏది? (మోషైయ 3:11...13), మనము మన పాపముల విషయమై పశ్చాత్తాపము చెందునట్లు, బాప్తీముపొంది, పునరుత్థానమై మరియు మన పరలోకపు తండ్రితో నిత్యమూ జీవించు లాగున యేసు క్రీస్తు శ్రమపడెను మరియు మరణించెనని మన కొరకు ఆయన యొక్క త్యాగమును ప్రాయశ్చిత్తము అని పిలిచెదము.
- యేసు క్రీస్తు యొక్క నామమును మనము ధరించుట ఎందుకు ముఖ్యమైయున్నది? (మోషైయ 3:17). మనపై ఆయన నామమును ధరించుకొనుటకు మనము ఏమి చేయవలెనని యేసు క్రీస్తు అడిగెను (2నీఫై 31:5...12; మోషైయ 2:22, బాప్తీస్మము పొంది ఆజ్ఞలను పాటించుము. మోషైయ 3:19, మన యొక్క చిత్తమును రక్షకుని చిత్తమునకు అప్పగించుట)
- ఏ ఆజ్ఞలకు వారు విధేయత చూపవలెనని రాజైన బెంజిమెన్ అతని ప్రజలకు చెప్పెను? (మోషైయ 3:21; 4:11...15; 5:5 వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములోని పదములు వ్రాయబడిన చీటీలను మీ చర్చలో భాగముగా ఉపయోగించవచ్చును.) మనము ఆజ్ఞలను పాటించినచో ఏమి జరుగునని రాజైన బెంజిమెన్ చెప్పెను? (మోషైయ 2:41)
- రాజైన బెంజిమెన్ యొక్క బోధనలకు ప్రజలు ఏ విధముగా స్పదించిరి? (మోషైయ 5:2). ఈ మహిమకరమైన మార్పును అనుభూతి చెందుటకు మనమేమి చేయగలము? (మోషైయ 3:19)

- రాజైన బెంజిమెన్ యొక్క ప్రజలు ఏమి చేయుటకు నిబంధన చేసిరి? (మోషైయ 5:5...9)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము లేక పునశ్చరణ, సంక్షేపము, లేక సవాలు సమయములలో ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది పదములు వ్రాయబడిన చీటీలను తయారు చేసి ప్రదర్శించుము మరియు అతని ప్రజలకు బోధించుటకు రాజైన బెంజిమెన్ ఉపయోగించిన గోపురము యొక్క ప్రతిమను గీయుడి. చిత్రముపై పదములు వ్రాసిన చీటీలను అమర్చుచు, యేసు క్రీస్తు యొక్క నామమును మనపై ధరించుటకు మార్గములను చర్చించుము. పదములు చీటీలపై వ్రాయబడిన ఆజ్ఞలను, పాటించు మార్గములను గూర్చి ఆలోచించనీయుము.

   యేసు క్రీస్తు నందు విశ్వాసము నుంచుము (మోషైయ 3:21)
   పశ్చాత్తాపపడుట (మోషైయ 3:21)
   బాప్తీస్మపు నిబంధనలను చేయుట (మోషైయ 5:5)
   అనుదినము ప్రార్థించుము (మోషైయ 4:11)
   ఇతరుల యెడల దయగా నుండుము (మోషైయ 4:13)
   కలహించవద్దు లేక పోట్లాడవద్దు (మోషైయ 4:14)
   ఇతరులను సేవించుము (మోషైయ 4:15)
   పేదవారికి సహాయము చేయుము (మోషైయ 4:16)
   సువార్తను జీవించుము (మోషైయ 4:15)

2. సాధారణ దుస్తులు లేక వేషములు ఉపయోగించి, రాజైన బెంజిమెన్ తన ప్రజలతో మాట్లాడుటను నాటకీకరించుము. ప్రవేశము తరగతి ముందు భాగము వైపు ఉండునట్లుగా పిల్లలు వారి కుర్చీలను గుడారము ఆకారములో అమర్చుకొనవచ్చును, ముందుభాగము వైపునకు తిరిగి పిల్లలు గుడారములో నేలపైన కూర్చుండవచ్చును. గదిలోని ముందు భాగములో కుర్చీ పైన నిలబడియుండగా రాజైన బెంజిమెన్ పాత్రను పోషించు చున్న వ్యక్తి మాట్లాడవచ్చును. ఈ బిడ్డ చేత మోషైయ 2:9 నుండి బెంజిమెన్ మాటలను చదివించుము.

3. ఇటీవలి సంఘము యొక్క సాధారణ సమావేశమును గూర్చి పిల్లలకు చెప్పుము. వీలైతే ఎన్‌సైన్ యొక్క సమావేశపు ప్రతిని లేక అంతర్జాతీయ పత్రిక యొక్క ప్రతిని చూపుము. ఈ సమావేశమును రాజైన బెంజిమెన్ ఆయన ప్రజలతో జరిపిన సమావేశముతో పోల్చుము. రేడియో, టెలివిజన్, ఉపగ్రహ ప్రసారములు, మరియు ముద్రించిన సామాగ్రి ద్వారా సంఘము దాని సభ్యుల సంఘము యొక్క అధ్యక్షుని యొక్క మరియు ఇతర సాధారణ అధికారుల యొక్క సందేశములు గైకొనులాగున ఏ విధముగా సహాయము చేయునో వివరించుము. గత సమావేశము నుండి కొన్ని అంశములను చర్చించుము. తరువాతి సమావేశము నుండి కొన్ని అంశములను చర్చించుము. తరువాతి సమావేశము నుండి సందేశములను విని లేక చదివి మన ప్రవక్తలు మరియు నాయకుల యొక్క సలహాలను అనుసరించమని పిల్లలను ప్రోత్సహించుము.

4. మోషైయ 2:17 లోని చివరి వాక్య భాగమును పిల్లలు అర్థం చేసుకొని కంఠస్తం చేయులాగున సహాయం చేయుము. “మీ తోటి ప్రాణుల యొక్క సేవలో మీరున్న యెడల మీరు మీ దేవుని యొక్క సేవలో మాత్రమే ఉన్నారు”

   రాజైన బెంజిమెన్ యొక్క సందేశము, పదమూడవ విశ్వాస ప్రమాణము నకు ఏ విధముగా సంబంధం కలిగియున్నదో చర్చించుము. ఈ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము.

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము ఏ విధముగా మన జీవితములను ఆశీర్వదించునో సాక్ష్యమీయుము. మనము యేసు క్రీస్తు యొక్క నామమును మనపై తీసుకొనినప్పుడు, ఆజ్ఞలు పాటించవలసిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పుము. |
| సూచించబడిన గృహ పఠనము | మోషైయ 2:1...18 ను పాఠము యొక్క పునఃశ్చరణ గృహము వద్ద చదువమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

పాఠవ
# 11

# అబినడై మరియు రాజైన నోవాహు

**ఉద్దేశ్యము** యేసు క్రీస్తు యొక్క సాక్షులుగా నిలబడుటకు ధైర్యము కలిగియుండుటకు పిల్లలను ప్రోత్సహించుట

**సిద్ధపాటు**

1. మోషైయ 11:13; 15:1, 6...8; 16:14...15; 17; మరియు 19:4...20 ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠము చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" చూడుము)
2. అదనపు పఠనము: మోషైయ 14...16
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి సహాయపడు చర్చకు ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

   అవసరమగు సామాగి:

   5. ప్రతి బిడ్డకు ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   6. ఆసక్తిని రాబట్టు వేరొక ప్రోత్సాహక కార్యక్రమము కొరకు ఈ క్రింది వస్తువులను ఒక సంచిలో వేయుము:
      కాగితపు మీసము (వివరణను పాఠము యొక్క అంతములో చూడుము) ఫ్లాష్ లైటు లేక లైటు బల్బు
      పది ఆజ్ఞలు ప్రతిబింబించు కాగితపు ఆకృతి (వివరణను పాఠము యొక్క అంతములో చూడుము) యేసు క్రీస్తు యొక్క ఒక చిత్ర పటము త్రాడు లేక దారము ఒక అగ్గిపుల్ల
      పటము 4...22 రాజైన నోవాహు ముందు అబినడై (సువార్త చిత్ర పటముల సముదాయము 308; 62042)


**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

ప్రతి బిడ్డకు తొమ్మిది చుక్కలు గల చిత్రము యొక్క ప్రతిని ఇవ్వుము లేదా దానిని చాక్ బోర్డుపై గీయుము. వరుసగా నాలుగు సరళ రేఖలను పెన్సిలును ఎత్తకుండా లేక బోర్డుపై నుండి సుద్ద ముక్కను ఎత్తకుండా అన్ని చుక్కలను కలుపుతూ గీయవలెనని పిల్లలకు చెప్పుము. వారు అనేక పరిష్కారములను ప్రయత్నించిన తరువాత ఇతరులకు చెప్పకుండా ఒక బిడ్డకు సరియైన పరిష్కారమును చూపుము. ఆ బిడ్డ ఇంకొక బిడ్డకు చూపుట ద్వారా ఆ విధముగా అందరు పిల్లలు అన్ని చుక్కలను కలుపగలుగువరకు చేయనీయుము. మనము దేనినైన నేర్చుకొనినప్పుడు మనకు తెలిసిన దానిని వారికి బోధించుట ద్వారా ఇతరులు నేర్చుకొనుటకు సహాయము చేయగలము అని

వివరించుము. మనము పరలోకపు తండ్రిని గూర్చి నేర్చుకొనినప్పుడు మనము ఆయన గూర్చి వారికి చెప్పుట ద్వారా ఇతరులకు సహాయము చేయగలము.




ఆసక్తిని రాబట్టు వేరొక ప్రోత్సాహక కార్యక్రమము

సంచి నుండి వస్తువులను తీయుటకు వయసుల వారిగా చేయమని అతని లేక ఆమె వస్తువును గూర్చి ప్రతి బిడ్డను ఒకటి లేక రెండు విషయాలు చెప్పమని అడుగుము. ధీశాలి మరియు నీతిమంతుడైన ప్రవక్త అయిన అబినడైను గూర్చి పిల్లలు నేర్చుకొనుచుండగా ప్రతి వస్తువు అతని జీవితములో ఎటువంటి సంబంధము కలిగియున్నదో తెలుసుకొందురని వివరించుము.

లేఖన వృత్తాంతము

రాజైన నోవాహూ ముందు అబినడై పటమును ప్రదర్శించుము, మరియు మోషైయ 11..13; 15:1, 6...8; 16:14...15; 17 మరియు 19:4...20 నుండి అబినడై యొక్క వృత్తాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు “లేఖనముల నుండి బోధించుట పేజీ చూడుము). అది అతని జీవితము ఖరీదు చేసినప్పటికీ అబినడై యేసు క్రీస్తు యొక్క ధైర్యము గల సాక్షి అని నొక్కి చెప్పుము. ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమమును మీరు ఉపయోగించినట్లైన ప్రతి వస్తువు ఎట్లు అబినడై జీవితముతో సంబంధం కలిగియున్నదో వివరించుము.

| | |
|---|---|
| మీసము: | అబినడై మారు వేషములో తిరిగి వచ్చును (మోషైయ 12:1) |
| లైటు బల్బు లేదా ఫ్లాష్ లైటు: | అబినడై యొక్క ముఖము కాంతితో వెలుగొందును (మోషైయ 13:5) |
| పది ఆజ్ఞలు: | అబినడై పది ఆజ్ఞలను బోధించెను (మోషైయ 13:11...24) |
| క్రీస్తు యొక్క చిత్ర పటము: | అబినడై యేసు క్రీస్తు ను గూర్చి ధైర్యముగా సాక్ష్యమిచ్చెను. (మోషైయ 15,16, 17:8) |

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. లేఖనములను అర్థం చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు పిల్లలకు ఉత్తమముగా

ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్దృష్టిని పొందుటకు సహాయపడును.

- రాజైన నోవాహుకు మరియు అతని ప్రజలకు మొదట ఏమి చెప్పమని ప్రభువు అబినడైను ఆజ్ఞాపించెను? (మోషైయ 11:20..21)
- రాజైన నోవాహు మరియు అతని ప్రజలు ఏ రకమైన జీవితములను జీవించుచుండిరి? (మోషైయ 11:1...7, 14...15, 19)
- రాజైన నోవాహు మరియు అతని ప్రజలు అబినడై మాటలకు ఏ విధముగా స్పందించిరి? (మోషైయ 11:26...29). వారిని పశ్చాత్తాపమునకు పిలచు వారి యందు ప్రజలు ఎందుకు ఆగ్రహించుచుదురని నీవనుకొనుచున్నావు?
- ఆజ్ఞలను గూర్చి దుష్ట రాజైన నోవాహు మరియు అతని యాజకులకు అబినడై ధైర్యముగా ఏమి సాక్ష్యమిచ్చెను? (మోషైయ 12:33...36; 13:11...24), పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయులగుట మనకు ఎందుకు ముఖ్యము?
- రాజైన నోవాహు యొక్క ప్రజలు అబినద్దైపై వారి చేతులు వేయుటకు ఎందుకు భయపడిరి? (మోషైయ 13:3...5)
- అబినడై యేసు క్రీస్తును గూర్చి ఏమని సాక్ష్యమిచ్చెను? (మోషైయ 15:1, 6...8; 16:14...15)
- అబినడై తన ధైర్యమును ఏ విధముగా చూపెను? (మోషైయ 17:7...10) సరియైన దాని కొరకు నిలబడుట కొన్ని సార్లు ఎందుకు కష్టము? మనము సరైయైన దాని కొరకు ఏ విధముగా నిలబడగలము?
- అబినడై ఎందుకు కాల్చి చంపబడెను? (మోషైయ 17:20) ప్రభువు ఎందుకు ఈ విధముగా జరుగనిచ్చెను? (ఆల్మా 60:13)
- రాజైన నోవాహుకు ఏది ముఖ్యమై యుండెను? (మోషైయ 11:14; 19:7...8) అబినడైకు ఏదిముఖ్యమైయుండెను? (మోషైయ 13:4, 17:7...10) మనకు ఏది ముఖ్యమైయుండవలెను?
- అతని మరణమునకు మునుపు అబినడై యొక్క సాక్ష్యము ఎవరిని ప్రభావితము చేసెను? (మోషైయ 17:1...4)
- మోషైయ 12:3 లోని అబినడై యొక్క ప్రవచనము ఏ విధముగా నెరవేరినది? (మోషైయ 19:19...20)
- యేసు క్రీస్తు యొక్క సాక్షులుగా నిలబడుటకు నేడు సాహసము కలిగియున్న వారిగా నీవెవరిని గూర్చి ఆలోచించగలవు?

---

## వృద్ధి కలుగచేయు ప్రోత్సాహకార్యక్రమములు

పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేదా సవాలుగా ఏ సమయంలో నైనా, ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

పిల్లలు అబినడై మరియు రాజైన నోవాహు కథలో పాత్రల యొక్క భాగములు తీసుకొనునట్లు చేయుము మరియు ఒక విలేఖరి చేత వారిని మౌఖిక సంభాషణ

జరిపించుము. విలేఖరి ఆ పాత్రలను అడుగుటకు ఈ క్రింది ప్రశ్నల వంటి వాటి జాబితా తయారు చేయుము.

| | |
|---|---|
| నోవాహుకు విలేఖరి: | మీ ఖరీదైన భవనములకు మీరు ఎట్లు వెచ్చించకలిగిరి? |
| యాజకులకు విలేఖరి: | మీరు అబినడైను ఖైదు చేసి ఎందుకు పట్టుకొనిరి? |
| ఆల్మాకు విలేఖరి: | అబినడై యొక్క బోధలను గూర్చి మీరేమనుకొనుచున్నారు? |
| అబినడైకు విలేఖరి: | ఈ ప్రజలు మిమ్మును చంపవలెనని ఎందుకు కోరుకొనుచున్నారు? మీరు ఈ ప్రజలకు చెప్పిన దానిని మీరు ఎందుకు నిరాకరించకూడదు? |

నీటితో నింపబడిన ఒక పాత్రలో కొంచెం మిరియాల పొడి చల్లుడి. పిల్లలు అందరూ చూడగల ప్రదేశములో గిన్నెను పెట్టుడి. దుష్టత్వమును మిరియాల పొడి ధీ శాలురుగా ఉండవలెనని ఎంచుకొనిన వారిని సూచించునని వారికి చెప్పుము? ధీశాలురుల వద్ద పెట్టినప్పుడు ఏమి జరుగునో గమనించుమని వారిని అడుగుడి. గిన్నె మధ్యలో దుష్టత్వమునకు ప్రాతినిధ్యము వహించు గిన్నెలు శుభ్రము చేయు ద్రవమును ఒక చుక్కను వేయుము. మిరియాల పొడి తొందరగా ప్రక్కకు తొలగిపోవును. ఆల్మా, అబినడై యొక్క సాక్ష్యమును నమ్మినప్పుడు, ప్రవక్తకు విధేయత చూపుటలో ధీశాలిగా నుండుటకు ఎంచుకొని రాజైన నోవాహు యొక్క దుష్ట మార్గముల నుండి తొలగిపోయెను. వారునూ ధీశాలురుగా నుండుటకు వారు ఏ పనుల నుండి తొలగిపోవలెనో చెప్పమని పిల్లలను అడుగుము.

3. మోషైయ 12:34...36, 13:12...24 లో పది ఆజ్ఞలను చర్చించుము.
4. రాజైన బెంజిమెన్ యొక్క ధీర లక్షణములను రాజైన నోవాహు యొక్క లక్షణములతో పోల్చుము:
   రాజైన బెంజిమెన్: మోషైయ 2:10...14, 4:9...10
   రాజైన నోవాహు: మోషైయ 11:2, 6...7, 27; 19:8
5. దుష్ట రాజైన నోవాహు మరియు అతని ప్రజల చేత అబినదై ఆదరించబడిన విధానము మరియు క్రీస్తు ఆదరించబడిన విధానముల మధ్య పోలికలను చర్చించుము.
   క్రీస్తు: మోషైయ 15:5, మత్తయి 26:66, లూకా 24:20
   అబినడై: మోషైయ 13:1; 17:7, 10, 13

---

## ముగింపు


**సాక్ష్యము**

నీతిమంతులుగా నుండుట మనలను శ్రమల నుండి, బాధ నుండి విముక్తి చేయనప్పటికీ యేసు క్రీస్తు యందు మన సాక్ష్యములలో మనము ధీశాలురుగా యున్న యెడల పరలోకపు తండ్రి మనలను శాంతితో ఈ జీవితములో దీవించును మరియు రాబోవు జీవితములో తనకున్న దానంతటితో దీవించును అని సాక్ష్యమిమ్ము.

**సూచించబడిన గృహ పఠనము**

మోషైయ 11:1...2, 20...21, 26...29, 12:1...9 మరియు 17 ను ఈ పాఠము యొక్క పునఃశ్చరణగా ఇంటి వద్ద చదవమని సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము




TEN
COMMANDMENTS
1.
2.
3.
4.
5.
6.
7.
8.
9.
10.

# మోర్మన్ యొక్క జలముల వద్ద ఆల్మా బాప్తీస్మమిచ్చుట

పాఠవ
12

**ఉద్దేశ్యము**

వారి బాప్తీస్మము నిబంధనల యొక్క అర్థమును మరియు వాటిని పాటించుట యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు బోధించుట

**సిద్దపాటు**

1. మోషైయ 17:2...4, 18ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్దపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యము ను ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి సహాయపడుప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   ఎంపికకు ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము కొరకు ఒక తాళం మరియు తాళం చెవి. (ఉదాహరణకు తాళం కప్ప, డైరి, నగల పెట్టె, లేక సూట్‌కేస్)
   నిబంధన అను పదము వ్రాయబడియున్న కాగితపు పెద్ద తాళం చెవి. (పాఠము యొక్క ముగింపు చూడుము)
   ప్రతి బిడ్డకు 'నా బాప్తీస్మపు నిబంధనలు ' అను కరపత్రము యొక్క ఒక ప్రతి (పాఠము యొక్క అంతము వద్ద చూడుము)
   పటము 4...23 ఆల్మా మోర్మన్ యొక్క జలముల వద్ద బాప్తీస్మమిచ్చుట. (సువార్త చిత్ర పటముల సముదాయము 309; 62332)

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

ఒక తాళం చెవి ని ప్రదర్శించుము. తాళం చెవిని ఎందుకు ఉపయోగిస్తారు, అని పిల్లలను ప్రశ్నించుము. ఒక బిడ్డ తాళంను తెరుచుటకు తాళపు చెవిని ఉపయోగించునట్లు మీరు చేయవలెను. నిబంధన అను పదమును పిల్లలు చూడకుండునట్లు కాగితపు తాళం చెవిని పట్టుకొనుము మరియు దానిని మధ్యకు చింపుము. నీవు తాళం చెవిలో సగము మాత్రమే కలిగియున్న యెడల అది పనిచేయదని వివరించుము. నిబంధన అనుపదమును చూపుటకు తాళం చెవి యొక్క ముక్కలను తిరగవేయుము. ఈ పదమునకు అర్థము వారికి తెలియునేమో పిల్లలను అడుగుడి. సువార్తలో నిబంధన అనునది పరలోకపు తండ్రికి మరియు ఆయన పిల్లలకు మధ్య పవిత్ర ఒప్పందము లేక వాగ్దానము అని వివరించుము. పరలోకపు తండ్రితో మన

నిబంధనలను మనము పాటించినపుడు ఆయన ఎల్లప్పుడు ఆయన భాగమును నెరవేర్చును. కాని మన నిబంధన వాగ్దానములను మనము పాటించనట్లయిన వాగ్దానము విభిన్న మగును. దీవెనలకు మరియు నిత్య జీవితమునకు మన బాప్తీస్మపు నిబంధనలను పాటించుట ఒక తాళం చెవి వంటిది. నిత్య జీవితము అనగా పరలోకపు తండ్రి వలె అగుట మరియు నిత్యము ఆయనతో కలిసి జీవించుట అని వివరించుము. ఆల్మా మరియు అతని ప్రజలను గూర్చి పిల్లలు నేర్చుకొనుచుండగా వారు వారి బాప్తీస్మపు నిబంధనలను గూర్చి గుర్తు చేయబడుదురు మరియు మరింత మేలుగా ఏ విధముగా వాటిని పాటించగలరో గుర్తు చేయబడుదురు అని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

మోషైయ 17:2...4, 18 నుండి ఆల్మా మోర్మన్ యొక్క జలముల యందు బాప్తీస్మమిచ్చు వృత్తాంతమును బోధించుము. (లేఖనముల నుండి బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుడి) మనము బాప్తీస్మము సమయములో చేయు నిబంధనలను మరియు వాటిని పాటించుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పుము. సరియైన సమయము నందు పటమును ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

మీరు పాఠమునకు సిద్ధపడుచుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనం చేయుము. లేఖనములను అర్థం చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్‌దృష్టిని పొందుటకు ఉపయోగపడును.

- తనను తాను బాప్తీస్మము కొరకు సిద్దపరుచుకొనుటకు ఆల్మా ఏమి చేసెను? (మోషైయ 17:2...4; 18:1). మీ బాప్తీస్మమునకు మీరు ఏ విధముగా సిద్దపడిరి?
- మోర్మన్ అను ప్రదేశమును ప్రజలకు బోధించుటకు ఆల్మాకు మంచి దాగుకొను ప్రదేశముగా ఏది తయారు చేసెను? (మోషైయ 18:4...5) వారు ఎందుకు దాగుకొనవలసివచ్చెను?
- ఆల్మా యొక్క ప్రజలు వారు బాప్తీస్మము పొందవచ్చని తెలుసుకొనినపుడు ఏమనుకొనిరి? (మోషైయ 18:11). మీరు బాప్తీస్మము పొందినపుడు మీరు ఏ విధముగా అనుభూతి చెందిరి? ఆ రోజును గూర్చి మీకు ఏమి గుర్తున్నది?
- మనము బాప్తీస్మము పొందినపుడు మనలో ప్రతి ఒక్కరు ఏమి వాగ్దానములు చేసితిమి? పరలోకపు తండ్రి మనకు ఏమి వాగ్దానము చేసెను? (మోషైయ 18:8...10) "నా బాప్తీస్మపు నిబంధనలు" అను కరపత్రమును ప్రదర్శించుము మరియు ప్రతి వాగ్దానమును చర్చించుము. మనలో ఏ ఒక్కరు పరిపూర్ణులము కాము కానీ మన బాప్తీస్మపు నిబంధనలను పాటించుటకూ మనము సాధ్యమైనంత చేయవలెనని వివరించుము.
- మనము యేసు క్రీస్తు యొక్క నామము ధరించియున్నామని మరియు ఆయన సాక్షులుగా నిలుచు చున్నామని ఏ విధముగా చూపగలము?
- ఒకరి భారములు ఒకరు భరించుట మరియు ఇతరులతో కలిసి దుఃఖించుట అనగా నీకు అర్థమేమి? క్రీస్తు భూమిపైన జీవించియున్నప్పుడు మనలను మరియు ఇతరులను ఏ విధముగా సేవించెను? యేసు క్రీస్తు యొక్క ఉదాహరణను అనుసరించుచూ ఏ విధముగా మనము ఇతరులను సేవించగలము?

- వారి బాప్తీస్మపు నిబంధనలను పాటించుటకు సహాయము చేయుటకు అతని ప్రజలకు ఏ ఆజ్ఞలను ఆల్మా ఇచ్చెను? (మోషైయ 18:21…23; 27…29, మనం మరింతగా ఆల్మా యొక్క ప్రజల వలె ఏ విధంగా జీవించగలము?
- ప్రతి ఆదివారము మన బాప్తీస్మపు నిబంధనలను ఏ విధి ద్వారా పునఃప్రతిష్టించుకోగలము? పునః ప్రతిష్టించుకొనుట అనగా క్రొత్తవిగా చేయుట లేక తిరిగి ప్రారంభించుట అని మీరు వివరించగోరవచ్చు. పిల్లలతో సంస్కారపు ప్రార్థనను పునఃశ్చరణ చేయించి, వాటిలో ఇమిడియున్న నిబంధనలను కనుగొనుటకు సహాయం చేయుము. (మొరొనై 4:3; 5:2 చూడుము). కరపత్రము యొక్క ప్రతిని ప్రతి బిడ్డకు ఒకటి ఇయ్యుము మరియు వారి బాప్తీస్మపు నిబంధనలను పునః శ్చరణ చేయుము.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము లేక పునశ్చరణ, సంక్షేపము, లేక సవాలు సమయములో ఎప్పుడైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

మీరు తరగతిలో బాప్తీస్మపు నిబంధనలను గూర్చి చెప్పుచుండగా తగినంత బరువు గల ఒక పెద్ద పుస్తకమును, ఒక బిడ్డను అతని లేక ఆమె చేతిని నిలువుగా ఉంచి ఒక చేతిపై పట్టుకొనుమని చెప్పుము. అతని లేక ఆమె చేయి అలసిపోవుచున్నదేమో ఆ పుస్తకము పట్టుకొనిన బిడ్డను అడుగుము. ఆ పుస్తకం పట్టుకొనుటకు వేరొక బిడ్డను సహాయము చేయనీయుము. "అవి తేలికగునట్టు ఒకరి భారములు ఇంకొకరు భరించుట" అనునది మనకు బాప్తీస్మమివ్వబడిన సమయములో మనము చేసిన ఒక వాగ్దానము, వారి వయస్సులో పిల్లలకు కలుగు భారములను, హేళన చేయబడుట, అనారోగ్యముగా నుండుట, కుటుంబ సభ్యులతో సమస్యలు కలిగియుండుట, ఒక సమూహములో నుండగోరుట, పాఠశాల కష్టములు కలిగియుండుట వంటి వాటిని చర్చించుము. ఒకరి భారములొకరు తేలిక చేయుటకు వారు ఏ విధముగా సహాయము చేయగలరో పిల్లలను అడుగుము.

2. వారి బిడ్డ ఎవరికయినా సేవ చేసిన సందర్భమును చెప్పమని పిల్లల తల్లిదండ్రులను తరగతి ముందు అడుగుము. ఈ అనుభవములను తరగతిలో పంచుము. వారి సేవకొరకై పిల్లలను అభినందించుడి. ఈ సేవాత్మక కార్యములు వారిచే సేవించబడి వారి యొక్క భారములు తేలిక చేసినవని ఎత్తి చూపుము.

3. బాప్తీస్మము పొందినపుడు మనము చేసిన నిబంధనలో యేసు క్రీస్తు నామమును ధరించుటకు సమ్మతించి నిజమైన క్రైస్తవుడుగా లేక క్రీస్తు అనుచరుడుగా అగుట అని వివరించుము. మనము ఆయన నామమునకు అమూల్యముగా జీవించవలెను. సంఘము యొక్క ఎనిమిదవ అధ్యక్షుడు జార్జిఆల్బర్ట్ స్మిత్ యొక్క దిగువ కథను మీరు పంచుకొనుచుండగా ఎంత మంచిగా వారు యేసు క్రీస్తు యొక్క నామమును గౌరవించు చున్నారో ఆలోచించమని పిల్లలను అడుగుము.

   కొన్ని సంవత్సరముల క్రితము నేను తీవ్ర అనారోగ్యముతో నుంటిని. కొద్దిగానైనా కదలలేనంత బలహీనముగా నేను తయారైతిని.

   ఒక రోజు నా పరిసరములను గూర్చిన పరిజ్ఞానమును కోల్పోతిని. నేను లోకమునకు మరొకవైపుకు వెళ్ళిపోతినని తలంచితిని.

నేను నా పరిసరములలో వెదకులాడుట ప్రారంభించితిని. నేను కొద్ది సేపు నడిచిన తరువాత అడవిగుండా, ఒక మనిషి నా వైపు వచ్చుటను చూచితిని. అతడు చాలా భారీ మనిషి అని నేను గ్రహించితిని. అతనిని నా తాతయ్యగా గుర్తించినందున అతనిని చేరుటకు నా అడుగులు తొందరగా వేసితిని, అతడు వచ్చుటను చూచుటకు నేను ఎంతో సంతోషించితినో నాకు గుర్తుయున్నది. నాకు అతని పేరుపెట్టబడినది ఆ విషయమై నేను ఎప్పుడూ గర్వించితిని.

నా పితామహుడు నాకు కొద్ది అడుగుల దూరమునకు వచ్చినప్పుడు.... అతడు తిరిగి నా వైపు తీక్షణముగా చూచి....

“నీవు నా నామముతో ఏమి చేసితివో నేను తెలుసుకొనగోరుచున్నాను” అనెను.

“తెరపై పరిగెడుతున్న ఒక చిత్రము వలె నేను చేసినవి అన్నియూ నా ముందు కదిలినవి. నా జీవితము అంతయు నా ముందు కదిలినది. నేను నవ్వి నా పితామహుని వంక చూసితిని.

“నీవు సిగ్గుపడవలసిన పని ఏదియూ నీ పేరుతో నేను చేయలేదు” అని చెప్పితిని.

“ఆయన అడుగు ముందుకు వేసి తన బాహువులలోనికి తీసుకొనగా నేను నా భూలోక పరిసరములను గూర్చి తిరిగి జాగరూకుడనైతిని, నా తలగడ దానిపైన నీటిని పోసి యున్నట్లుగా తడిగా నున్నది. నేను సిగ్గుపడుకుండా జవాబివ్వకలిగితిని అని కృతజ్ఞతతో కూడిన కన్నీటితో తడిసినది” (“Your good name”, *Improvement Era,* Mar 1947, p. 139)

వారు స్వంత చిత్తముతో ఆజ్ఞలు పాటించి మరియు ఇతరులకు సేవను అందించిన యెడల వారు యేసు క్రీస్తు యొక్క నామమును గౌరవించు చున్నారు అని పిల్లలకు వివరించుము.


---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మనము బాప్తీస్మపు నిబంధనలను పాటించు చుండగా, మనము మరింత మేలుగా ఒకరినొకరు సేవించుటను, మరియు మరింతగా యేసు క్రీస్తు వలె అగుటకు నేర్చుకొందుము అని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | మోషైయ 18:1...11, 30...35 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ చదువమని పిల్లలకు సూచించుము. |

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

గమనిక: వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమమును తరువాతి పాఠములో ఉపయోగించుటకు నిర్ణయించుకొనిన యెడల, ఒక వారము ముందుగా నిర్వర్తింపులను చేయుము.


నిబంధన



# నా బాప్తీస్మపు నిబంధనలు

నేను సంస్కారమునందు పాల్గొనిన ప్రతీసారి క్రొత్తదియగును.

**బాప్తీస్మము నందు నేను ప్రభువుతో ఈ వాగ్దానములు చేయుదును.**

1. దేవుని యొక్క మందలోనికి వచ్చెదను (యేసు క్రీస్తు యొక్క సంఘ సభ్యులగుట)
2. ఆయన కుమారుడు లేక కుమార్తెగా పిలువబడుదును (నాపై క్రీస్తు యొక్క నామమును ధరింతును)
3. అవి తేలికగు లాగున ఇతరుల భారములను భరింతును; దుఃఖితులను, ఓదార్పు అవసరమైన వారిని ఓదార్చుదును (ఇతరులకు సహాయం చేయుట)
4. అన్ని సమయములలో మరియు అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవుని సాక్షులుగా నిలబడుట (క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చి అన్ని సమయములందూ మంచి ఉదాహరణగా ఉండుట)
5. దేవుని సేవించి ఆయన ఆజ్ఞలను పాటించుట

**నేను నా బాప్తీస్మపు నిబంధనలను పాటించినప్పుడు ప్రభువు ఈ నిబంధన చేయుచున్నాడు.**

1. నా పాపములను క్షమించును
2. నా పై ఆయన ఆత్మను సమృద్ధిగా కుమ్మరించును (నాకు పరిశుద్ధాత్మ యొక్క సహవాసమును ఇచ్చును)
3. మొదటి పునరుత్థానము వారిలో లెక్కింపబడుటకు మరియు నిత్య జీవము కలిగియుండునట్లు నన్ను విమోచించును. (అత్యున్నత రాజ్యములో ప్రవేశించి పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తుతో నివసించుటకు అనుమతించును)

# రాజైన లింహై యొక్క ప్రజలు మరియు ఆల్మా యొక్క ప్రజలు

పాఠవ
13

**ఉద్దేశ్యము**

తగ్గింపునూ, యేసు క్రీస్తు నందు విశ్వాసమునూ, శ్రమలను ఎదుర్కొనుటకు మనకు బలమివ్వగలవని పిల్లలకు బోధించుట

**సిద్దపాటు**

1. మోషైయ 21:1...16 22; 23:1...6 29...39 మరియు 24 ప్రార్థనా పూర్వకముగా చదువుము, మరియు మోషైయ 12:2, 4...5 ను పునఃశ్చరణ చేయుము. అప్పుడు పాఠమును చదివి మీరు ఏ విధముగా లేఖన వృత్తాంతమును బోధించవలెనని అనుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్దపరుచు కొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. అదనపు పఠనము: మోషైయ 20...25 (మొత్తం వృత్తాంతము కొరకు)
3. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చునట్లు సహాయపడు ప్రశ్నలనుమరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. మీరు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 1ని ఉపయోగించుటకు ప్రణాళిక చేసినట్లయిన కనీసం వారం రోజుల ముందుగానే నిర్వర్తింపులను చేయవలసి ఉండును.
5. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటములు 4...24, లేమనీయుల యొక్క రక్షణలో నీఫైయులు మరియు 4...25, రాజైన లింహై యొక్క ప్రజలు తప్పించుకొందురు.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ఈ క్రింది పదములను మరియు నిర్వచనములను బోర్డుపై లేక పోస్టరుపై వ్రాయుము. లేఖన వృత్తాంతము నుండి కొన్ని ముఖ్యమైన పదములను నేర్చుకొనబోవుచున్నారని పిల్లలకు వివరించుము. ఒక పదమును చెప్పి దాని నిర్వచనమును ఎంచుకొనుటకు పిల్లలను స్వచ్ఛందంగా ముందుకు రానీయుము.

| | |
|---|---|
| శ్రమలు | భరించుటకు కష్టమగు ఒక భారము లేక దుఃఖము |
| దాస్యము | నేర్చుకొనుటకు, సమ్మతికలిగి యుండు, గర్వము లేకుండబడుట |
| తగ్గింపు | దురదృష్టము, కష్టము లేక బాధ |
| హింసింపబడుట | స్వతంత్రత లేకుండుట, బానిసత్వము |
| విశ్వాసము | పీడించు, బాధలకు గురిచేయు, దాడిచేయు |
| భారము | చూడకనే నమ్మిక యుంచుట |

జవాబులు; శ్రమలు:; దాస్యము:; తగ్గింపు:; హింసింపబడుట:; విశ్వాసము:; భారము:;

**లేఖన వృత్తాంతము**

నీఫైయులను గూర్చి అబినడై యొక్క ప్రవచనములను మోషైయ 12:2, 4…5 నుండి పునఃశ్చరణ చేయుడి. రెండు విడి సమూహములుగా విడిపోయినప్పటికీ ఈ ప్రవచనములు అక్షర బద్ధముగా నెరవేరినవి. మోషైయ 21:1…16; 22; 23:1…6, 29…39; మరియు 24 నుండి రాజైన లింహై యొక్క ప్రజల యొక్క మరియు ఆల్మా యొక్క ప్రజల యొక్క వృత్తాంతములను బోధించుము. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము. (లేఖన వృత్తాంతములను బోధించుటకు సూచించబడిన మార్గముల కొరకు “లేఖనముల నుండి బోధించుట పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

మీ పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. పిల్లలకు లేఖనములను అర్థ చేసుకొనుటకు మరియు ఆ నియమములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట, వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

రాజైన లింహై యొక్క ప్రజలు

- లేమనీయులు లింహై యొక్క ప్రజలను ఏ విధముగా హింసించిరి? (మోషైయ 21:3) ఇది ఎందుకు జరిగినది? (మోషైయ 21:4; 12:2, 4…5)
- రాజైన లింహై యొక్క ప్రజలపై లేమనీయుల యెదుట మూడు సార్లు యుద్ధములో ఓడిపోవుట ఎటువంటి ప్రభావమును కలిగియుండెను? (మోషైయ 21:13…14) వినయముగా నుండుట అనగా నేమి? చివరిగా నీఫైయులు ఎందుకు తమను తాము వినయముగా చేసుకొనిరి అని నీవనుకొనుచున్నావు?
- లింహై యొక్క ప్రజల యొక్క మొరలను ఆలకించుటలో పరలోకపు తండ్రి ఎందుకు నెమ్మదిగా నుండెను? (మోషైయ 21:15). సహాయము కొరకు వారి ప్రార్థనలకు ఆయన చివరికి ఏ విధముగా జవాబిచ్చెను? (మోషైయ 21:15…16) లింహై యొక్క ప్రజలు దాస్యములో జీవించుట వలన ఏమి నేర్చుకొనగలిగిరి? మరింత వినయముగా, విధేయతగా, ప్రార్థనా పూర్వకముగా అగుటకు శ్రమలు మనకు మన జీవితములలో ఏ విధముగా సహాయపడును?

- రాజైన లింహై మరియు అతని యొక్క ప్రజలు దేవునితో నిబంధన లేక వాగ్దానము చేసిన తరువాత, ఆయనతో వారి నింబంధనలను వారు గౌరవింతురని చూపుటకు ఏమి చేయగోరిరి? (మోషైయ 21:35). మనము మన బాప్తీస్మపు నిబంధనలను గౌరవింతుమని పరలోకపు తండ్రికి ఏ విధముగా చూపగలము?

ఆల్మా యొక్క ప్రజలు

- ఆల్మా యొక్క ప్రజల యొక్క విశ్వాసము మరియు సహనము పరీక్షింపబడుటకు కొన్ని కారణములు ఏవి? (మోషైయ 23:21) మన విశ్వాసము మరియు సహనము పరీక్షించబడుచున్నప్పుడు మన నమ్మకమును ఆయన యందు ఉంచిన యెడల ప్రభువు వారికి మనకు ఏ వాగ్దానము చేసెను? (మోషైయ 23:22). ప్రభువు యందు నమ్మిక యుంచుట ద్వారా నీవు ఏ విధముగా ఆశీర్వదించబడితివి?
- అతని ప్రజలు భయమునొందరాదని ఆల్మా ఎందుకు చెప్పెను? (మోషైయ 23:27). అతని సలహాకు ప్రజలు ఏ విధముగా ప్రతిస్పదించిరి? (మోషైయ 23:28). ప్రభువు వారికి ఏ విధముగా సహాయము చేసెను? (మోషైయ 23:29). ధైర్యమును పొందుటకు పరలోకపు తండ్రి నీకు ఏ విధముగా సహాయము చేసెను?
- శ్రమల గుండా నీవు బలపడుటకు ఏమి చేయగలవు? మన పరలోకపు తండ్రి నిన్ను లేక నీ కుటుంబమును శ్రమలలో ఏ విధముగా దీవించెను?
- వారి దుష్ట పరిపాలకుడైన అమ్ములోన్ వారిని గట్టిగా ప్రార్థించుటకు అనుమతింపనప్పుడు ఆల్మా మరియు అతని ప్రజలు పరలోకపు తండ్రికి వారికి ఏమి అవసరమో ఏ విధముగా చెప్పిరి? (మోషైయ 24:12) పరలోకపు తండ్రి ఏ విధముగా వారి ప్రార్థనలకు జవాబిచ్చెను మరియు తన వాగ్దానములను నిలబెట్టుకొనెను? (మోషైయ 24:13...16) పరలోకపు తండ్రి ఆయన యొక్క వాగ్దానములను ఏ విధముగా నిలబెట్టుకొనెను?
- ఆల్మా మరియు అతని ప్రజలు లేమనీయుల నుండి విముక్తి పొందిన తరువాత ఏమి చేయుటకు గుర్తుంచుకొనిరి? (మోషైయ 24:21...22), శ్రమలలో కూడా కృతజ్ఞత చూపించుట ఎందుకు ముఖ్యము? మన దీవెనల కొరకై పరలోకపు తండ్రికి మనము ఏ విధముగా కృతజ్ఞత చూపగలము?
- వారి శ్రమల ద్వారా ప్రజలు ఏ విధముగా దీవింపబడిరి?
- యేసు క్రీస్తు నందు విశ్వాసము మరియు తగ్గింపు కలిగియుండుటకు శ్రమలలో నిన్ను ఏ విధముగా బలపరిచెను?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు సమయములో ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. రాజైన లింహై మరియు ఆల్మాలుగా వస్త్ర ధారణ చేయుటకు ఇద్దరు పెద్దలను ఆహ్వానించుము. రాజైన లింహై తన ప్రజల యొక్క వృత్తాంతమును మోషైయ 21, 22 ల నుండి చెప్పవచ్చును. ఆల్మా తన ప్రజల యొక్క వృత్తాంతమును మోషైయ 23 మరియు 24 లనుండి చెప్పవచ్చును. వృత్తాంతముల లోని సంఘటనలను గూర్చి పిల్లలను

ప్రశ్నలను అడుగనీయుము. వృత్తాంతముల సమయములో కానీ, వృత్తాంతముల ముగింపులో కానీ చర్చ మరియు అన్వయము, ప్రశ్నలను ఉపయోగించవచ్చును.

2. తరగతి యొక్క సంఖ్యపై ఆధారపడి తరగతిని రెండు నుండి నాలుగు జట్టులుగా విభజించుము, ప్రతి జట్టూ వంతుల వారిగా కథలోని వారి అభిమాన భాగమును మూకాభినయము చేయుచుండగా, వారేమి అభినయించు చున్నారో ఊహించి ఇతర జట్టు సభ్యులను చెప్పనీయుము.
3. నాల్గవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుము
4.
5. ఈ క్రింది లేఖనములను నిశ్శబ్దముగా చదవమని మరియు వారికి ముఖ్యమైన అర్థమును కలిగిన వాటిని గుర్తించమని ఆహ్వానించుము.
   మోషైయ 23:7, 15, 21...22
   మోషైయ 24:12...16, 21...22
   మోషైయ 25:10, 15...16, 22...24

---

## ముగింపు

సాక్ష్యము — శ్రమల సమయములో ప్రభువు నీ కిచ్చిన దీవెనలను గూర్చిన నీ సాక్ష్యమును మరియు కృతజ్ఞతను పిల్లలకు తెలియచేయుము.

సూచించబడిన గృహపఠనము — మోషైయ 21:6..16 మరియు 24:10...15ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ అధ్యయనము చేయమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

# చిన్నవాడైన ఆల్మా మరియు మోషైయ యొక్క కుమారులు పశ్చాత్తాపపడుదురు

పాఠవ
14

**ఉద్దేశ్యము** భూలోక సంతోషమునకు మరియు నిత్యజీవితమునకు పశ్చాత్తాపము తప్పని సరి అని పిల్లలకు బోధించుట.

**సిద్ధపాటు**

1. మోషైయ 27, 28:1…9 మరియు ఆల్మా 36:11…24 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము (మీ పాఠములను సిద్ధపరుచుకొనుట” పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   4. ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   5. పుస్తకములు, రాళ్ళు, లేక ఇటుకల వంటి నాలుగు లేక ఐదు బరువైన వస్తువులు మరియు ఒక వీపుపై తగిలించుకొను సంచి లేక బ్యాగు. ప్రతి వస్తువుకూ అబద్ధమాడుట, ఇతరులను హేళన చేయుట, పొగ త్రాగుట మొదలగునవి వంటి ఒక పాపమును వ్రాసి అతికించుము.
   పటము 4…2, ఆల్మాకు మరియు మోషైయ యొక్క కుమారులకు దూత కనిపించుట

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

అనేక బరువైన వస్తువులతో కూడిన వీపుకు తగిలించుకొను బ్యాగును తరగతికి తీసుకొని రమ్ము (ఈ వయస్సు పిల్లలు శోధింపబడు కొన్ని ప్రత్యేక విషయములు మీరు ఎరిగి యుండవచ్చును. వాటి పేర్లను చీటీలపై వ్రాసి అతికించుము) ఆ బరువైన సంచీని పిల్లలు ఒకరి తరువాత ఒకరు పట్టుకొననిమ్ము. వస్తువులను ఒకొక్కటిగా బయటకు తీయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

అన్ని పాపములు తీసివేయబడిన తరువాత పిల్లల యొక్క భారము లేక ఎక్కువ బరువు తేలిక అగును. (ఈ వస్తువులను మీరు మరలా పాఠములో ప్రస్తావించుట కొరకు ప్రదర్శనలో ఉంచవచ్చును) బరువైన బ్యాగును మరియు తేలికైన బ్యాగును పోల్చి

చూడుము. విశ్వాసము మరియు పశ్చాత్తాపము మరియు బాప్తీస్మముతో ఆయన యొద్దకు వచ్చిన యెడల మన భారములు తేలిక చేయబడును అని యేసు చెప్పెను. పశ్చాత్తాపము అనగా ఒక పాపము చేసిన విషయమై చింతించుట, మరలా చేయకుండుట, మరియు మరింతగా రక్షకుని వలె జీవించుటకు ప్రయత్నించుట. ఈ పాఠములో చిన్న వాడైన ఆల్మా మరియు మోషైయ యొక్క కుమారులు పాపము యొక్క భారమును, మరియు యేసు క్రీస్తు నందు విశ్వాసము మరియు పశ్చాత్తాపము ద్వారా ఆ భారము తొలగింపబడినప్పుడు వచ్చు సంతోషమును ఏ విధముగా కనుగొనిరో పిల్లలు చూచెదరు.

**లేఖన వృత్తాంతము**

మోషైయ 27 మరియు 28:1...9లో వ్రాయబడిన విధముగా చిన్న వాడైన ఆల్మా మరియు మోషైయ యొక్క కుమారు ల యొక్క జీవితములలో సంభవించిన గొప్ప మార్పు యొక్క కథను సరియైన సమయములో పటమును ఉపయోగించి బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుడి) ఈ పాఠము చిన్న వాడైన ఆల్మాను గూర్చి అని పిల్లలు అర్థము చేసికొనినట్లు సహాయము చేయుము.(అతని తండ్రి పెద్దవాడైన ఆల్మా, అబినడై యొక్క బోధనల ద్వారా మార్పు పొందిన ఆల్మా) చిన్న వాడైన ఆల్మా పశ్చాత్తాపము పొందుటకు అనుసరించిన విధానము మరియు మనము పశ్చాత్తాపము చెందినప్పుడు మనం కూడా అనుసరించవలసిన అదే విధానమును గూర్చి చర్చించుము. (ఆల్మా 36:16...21 చూడుడి)

1. పాపమును గుర్తించుట
2. పాపమును ఒప్పుకొని క్షమాపణ కొరకు ప్రార్థించుట
3. చేసిన తప్పుకు పరిహారము చేయుటకు మనకు సాధ్యమైనది చేయుట
4. పాపమును వదిలి పెట్టుట
5. ఆజ్ఞలకు విధేయత చూపి మరింతగా రక్షకుని వలె జీవించుట

**చర్చ మరియు అన్వయము ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. లేఖనములను అర్థము చేసికొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడు ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- అవిశ్వాసులు సంఘ సభ్యులకు ఏమి చేయుచున్నారు? హింసింపబడుట అనగా అర్థము ఏమిటి? ఈ ప్రజలు సంఘము యొక్క సభ్యులను ఎందుకు హింసించిరి అని నీవనుకొనుచున్నావు? (మోషైయ 27:1, 8...10), ఏ విధములుగా సంఘము యొక్క సభ్యులు ఈ దినములలో హింసింపబడవచ్చును?
- చిన్న వాడైన ఆల్మా కొరకు మరియు మోషైయ యొక్క కుమారుల కొరకు ఎవరు ప్రార్థించిరి? వారు దేని కొరకు ప్రార్థించిరి; (మోషైయ 27:14), నీ గురించి ప్రార్థన చేసినపుడు నీ తల్లిదండ్రులు దేనిని గూర్చి ప్రార్థన చేయుదురని నీ వనుకొనుచున్నావు?
- జవాబులు పొందుటకు మనము ఏ విధముగా ప్రార్థించవలెను? (మోషైయ 27:14) వారి ప్రార్థనలకు జవాబులు పొందిన అనుభవములను పంచుకొనమని తరగతి సభ్యులను ఆహ్వానించుము. అటువంటి అనుభవమును మీరునూ పంచుకొనవచ్చును.
- ఆల్మా మరియు అతని నలుగురు స్నేహితులు ఏ విధముగా పరలోకపు తండ్రి యొక్క శక్తికి అనుభూతి చెందిరి? (మోషైయ 27:11, 15, 18)

- ఈ ఆత్మీయ అనుభవము కారణముగా ఆల్మాకు ఏమి జరిగినది? (మోషైయ 27:19) ఇది ఏ విధముగా ఆల్మా యొక్క జీవితములో గొప్ప దీవెన?
- అతని కుమారునికి ఏమి జరిగినదో తెలుసుకొనినప్పుడు పెద్ద వాడైన ఆల్మా ఏమి చేసెను? (మోషైయ 27:20...23). మన తల్లిదండ్రులు మనము పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయులము కావలెనని ఎందుకు కోరుదురు?
- దూత అతనితో మాట్లాడిన తరువాత ఆల్మా ఏ విధమైన అనుభూతి పొందెను? (ఆల్మా 36:11...17) మన పాపముల కొరకు మనం చింతించుట ఎందుకు ముఖ్యము?
- యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తమును గూర్చిన జ్ఞానము ఆల్మా పశ్చాత్తాపము చెందుటకు ఏ విధముగా సహాయపడినది? (ఆల్మా 36:17...18), రక్షకుని జ్ఞప్తికి తెచ్చుకొనినప్పుడు ఆల్మా ఏమి చేసెను? (ఆల్మా 36:18) మనము పశ్చాత్తాప పడినపుడు మన పాపములను ఒప్పుకొని క్షమాపణ కొరకు ప్రార్థించుట ఎందుకు ముఖ్యము?
- ఆల్మా అతడు చేసిన తప్పుకు ఏ విధముగా పరిహారము చేయుటకు ప్రయత్నించుచుండెను? (ఆల్మా 36:24), పశ్చాత్తాపము నందు భాగముగా, మనము మార్పు నొంది, మనము చేసిన తప్పిదములకు పరిహారము చేయుటకు ప్రయత్నించుట ఎందుకు ముఖ్యము?
- చిన్న వాడైన ఆల్మా మరియు మోషైయ యొక్క కుమారుల పశ్చాత్తాపము చెంది. వారి దుష్ట మార్గముల నుండి మారినప్పుడు ఇతరులకు సహాయము చేయుటకు వారు ఏమి చేయగోరిరి? (మోషైయ 27:32, 35, 28:1) మన కుటుంబములు మరియు స్నేహితుల మధ్య మంచికి ఉదాహరణగా మనము ఏ విధముగా ఉండగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము లేక పునశ్చరణ, సంక్షేపము లేదా సవాలు. ఏ సమయంలోనైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఒక పాపాయి యొక్క పటమును ఉపయోగించుము లేక చిన్న బిడ్డతో ఉన్న ఒకరిని తరగతికి తీసుకొని రమ్మని ఆహ్వానించుము. ఆ పాపాయి యొక్క స్వచ్ఛతను పశ్చాత్తాపము చెందిన ఒక వ్యక్తి యొక్క స్వచ్ఛతతో పోల్చుము.
2. పశ్చాత్తాపము మరియు బాప్తీస్మము ఏ విధముగా అతని జీవితము మరియు సంతోషములను ప్రభావితము చేసినవో పంచుటకు ఇటీవలె మార్పు చెందిన ఒక వ్యక్తిని ఆహ్వానించుము.
3. పాపము నుండి విముక్తుడైన వ్యక్తికి ప్రాతి నిధ్యం వహించుటకు ఒక సీసా నిర్మలమైన నీటిని ఉపయోగించుము. నీటిలోనికి ఆహారములో కలుపు రంగును కొద్దిగా వేయుము, మరియు నీటిలో అంతటా రంగు ఏ విధముగా వ్యాపించునో చూపుము. దీనిని పాపముతో పోల్చుము. రంగును తొలగించి వేయుటకు కొన్ని చుక్కల ద్రవ రూపములో నున్న బ్లీచ్‌ను ఉపయోగించుము. దీనిని పశ్చాత్తాపము మనలను పాపము నుండి పరిశుభ్రము చేయు విధానమునకు పోల్చుము. (ఈ ప్రయోగమును ఎంత ఆహారపు రంగును, మరియు బ్లీచ్‌ను ఎంత ఉపయోగించవలెనో తెలుసుకొనుటకు ముందుగా ప్రయత్నించగోరవచ్చును.)

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | కేవలము పశ్చాత్తాపము మరియు యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తముల ద్వారా మాత్రమే మన పాపము యొక్క భారము తేలిక చేయబడును మరియు మనము క్షమాపణ మరియు సంపూర్ణ ఆనందము పొందగలము అని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | మోషైయ 27:10...24 ను పాఠము యొక్క పునఃశ్చరణగా గృహము వద్ద అధ్యయనము చేయమని పిల్లలకు సూచించుము |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

# అమ్మోనైహాకు ఆల్మా మరియు అమ్యులెక్ మిషను

పాఠవ
15

---

**ఉద్దేశ్యము** విశ్వాసముగా పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయుల మగుట యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు బోధించుట

---

**సిద్ధపాటు**

1. ఆల్మా 8:8...9; 34 మరియు 11:21....12:9 ను ప్రార్ధనా పూర్వకముగా అధ్యయనం చేయుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్ధపరుచు కొనుట” పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము)

2. అదనపు పఠనము: ఆల్మా 10
3. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యము ను నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటము 4...27, ఆల్మా అమ్మోనైహా యొక్క ప్రజలకు బోధించుట


---

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఈ క్రింది వివరణ ను బోర్డుపై గీయుము



చౌక్కాపై చాక్‌పీస్‌ను ఉంచి ఒక బిడ్డను ఈ క్రింది ఆచరణ సూత్రములను ఉపయోగించి గీత గీయుమనుడి

1. మూడు గడులు కుడి వైపుకు వెళ్ళుము
2. రెండు గళ్ళు క్రిందికి వెళ్ళుము
3. ఒక గడి ఎడమ వైపునకు వెళ్ళుము
4 ఒక గడి పైకి వెళ్ళుము
5. రెండు గళ్ళు ఎడమ వైపుకు వెళ్ళుము
6. ఒక గడి క్రిందికి వెళ్ళుము
7. ఒక గడి కుడి వైపుకు వెళ్ళుము
8. ఒక గడి క్రిందికి వెళ్ళుము
9. రెండు గళ్ళు కుడి వైపుకు వెళ్ళుము

- ఒక వేళ బిడ్డ పేరు, నా సూచనలను అనుసరించకుండిన యెడల ఆ రేఖ నక్షత్రముపై ముగిసి యుండెడిదా?

ప్రతి సూచనను పాటించుటలో విధేయత కలిగియుండినందుకు ఆ బిడ్డకు కృతజ్ఞతలు చెప్పుము. ఈ పాఠములో వారు...చేయమని అడుగబడిన ప్రతి దానికి విధేయత కలిగియున్న ఇద్దరు మిషనరీలను గూర్చి నేర్చుకొందురని పిల్లలకు చెప్పుము.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 8:8...9:34 మరియు 11:21...12:19 నుండి ఆల్మా మరియు అమ్యులెక్ గూర్చి మరియు అమ్మోనైహా కు వారి మిషనును గూర్చిన కథను పిల్లలకు బోధించుడి (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము) సరియైన సమయము నందు పటమును ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయమునకు ప్రశ్నలు**

మీరు ఈ పాఠమును సిద్ధపరచుచుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖన రెఫరెన్సులను అధ్యయనము చేయుము. లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ నియమములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలలో కలిసి తరగతిలో లేఖనపు రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- అమ్మోనైహా యొక్క ప్రజలు ఆల్మాకు ఎందుకు చెవి యొగ్గలేదు?(ఆల్మా 8:9). ప్రజల యొక్క హృదయములను మృదువుగా చేయుటకు ప్రయత్నించుటకు ఆల్మా ఏమి చేసెను? (ఆల్మా 8:10)
- ఆల్మా మొదటి సారిగా అమ్మోనైహాకు వెళ్ళినప్పుడు కలిగిన ఆ అనుభవమును నీవు పొందినట్లయిన నీవు ఏమి చేసియుందువని నీవనుకొనుచున్నావు? (ఆల్మా 8:13...14). ఆల్మాను సంతోషించమని దేవదూత ఎందుకు చెప్పెను? (ఆల్మా 8:15). నీవు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయతను చూపినపుడు ఏ విధముగా అనుభూతి చెందెదవు?
- ఆల్మా కొరకు ఒక సందేశముతో మొదటి సారిగా దేవదూత ఎప్పుడు పంపబడెను? (ఆల్మా 8:15 లో విముక్తి గావించబడెను అను పదమును పాదసూచి నందు చూపించి మరియు అప్పుడు ఒకరిచే మోషైయ 27:11...16 చదివించుము) ఆల్మా ఏ విధముగా పశ్చాత్తాపము చెంది మరియు పరలోకపు తండ్రికి విధేయుడైన సేవకుడుగా ఏ విధముగా ఆయెనో సంక్షిప్తముగా పునఃశ్చరణ చేయుము (పాఠము 14 చూడుము)
- దేవదూత ఆజ్ఞలకు ఆల్మా స్పందించిన విధానము నుండి మనము ఏమి నేర్చుకొనగలము? (ఆల్మా 8:18)
- ఆల్మాకు సహాయము చేయుటకు అమ్యులెక్ ఎందుకు అంతటి సమ్మతిని కలిగియుండెను? (ఆల్మా 8:20) ఆల్మా మరియు అమ్యులెక్ ఏమి చేయుటకు ఆజ్ఞాపించబడిరి? (ఆల్మా 8:24)

- అమ్మోనైహా యొక్క దుష్ట జనులను ఎదుర్కొనుటకు పరలోకపు తండ్రి ఏ విధముగా ఆల్మా మరియు అమ్యులెక్ సహాయము చేసెను? (ఆల్మా 8:30...32). కష్ట సమయములలో పరలోకపు తండ్రి యొక్క సహాయము పొందుటకు యోగ్యత కలిగియుండుటకు మనము ఏమి చేయగలము?
- వారు పశ్చాత్తాపము చెందక మరియు ఆజ్ఞలకు విధేయత చూపక ఉండిన యెడల అమ్మోనైహా ప్రజలకు ఏమి జరుగునని ఆల్మా ప్రవచించెను? (ఆల్మా 9:18)
- యేసు క్రీస్తును గూర్చి ఆల్మా మరియు అమ్యులెక్ ఏమి ప్రవచించిరి? (ఆల్మా 9:26...28)
- ఉపవాసముండుట అనగా అర్థమేమిటి? అమ్మోనైహా ప్రజలను గూర్చి ఆల్మా ఎందుకు ఉపవాసముండెను? (ఆల్మా 10:7). ఉపవాసముండుట మీకు ఏ విధముగా ఆశీర్వాదము కాగలదు?
- జీజ్రోమ్ ను ఏ విధముగా శోధించుటకు ప్రయత్నించెను? (ఆల్మా 11:22). ఈ శోధనకు అమ్యులెక్ ఏ విధంగా స్పదించెను? (ఆల్మా 11:23...25). ఏదైనా పొరపాటును నీవు చేయించుటకు ప్రయత్నము లేక కుయుక్తిని ఎవరైనా ప్రయత్నము చేసితిరా? మీరు అటువంటి శోధనలను ఏ విధముగా ఎదిరించగలరు?
- ఆల్మా మరియు అమ్యులెక్ విధేయత వలన జీజ్రోమ్ ఏ విధముగా ఆశీర్వదించబడెను? జీజ్రోమును ఏది పశ్చాత్తాపపడునట్లు చేసెను? (ఆల్మా 12:7...8). మీ సాక్ష్యమును పంచుట ఇతరుల సాక్ష్యమును పొందుటకు ఏ విధముగా ఉపయోగపడును? దేవుడు మనకు ఏ విధముగా తీర్పుతీర్చును అను దానిని గూర్చి ఆల్మా జీజ్రోమ్ ఏమి బోధించెను? (ఆల్మా 12:12...15)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు సమయములలో మీరు ఉపయోగించవచ్చు.

1. యేసు క్రీస్తు యొక్క బోధనలకు మరియు మిషను యొక్క నియమములకు విధేయత చూపుట అతనికి లేదా ఆమెకు ఎంత ముఖ్యమైయున్నదో పంచుకొనుటకు తరగతిని దర్శించుమని ఒక తిరిగి వచ్చిన మిషనరీని ఆహ్వానించుము. మిషనరీలు ప్రతి ఉదయము లేఖన పఠనము మరియు ప్రార్థనతో యేసుక్రీస్తు యొక్క సువార్తను బోధించుటకు బయటికి వెళ్లుటకు తమను తాము బలపరుచుకొందురని వివరించుము. ఆజ్ఞలకు విధేయత చూపుట వారికి విశ్వాసము, ధైర్యము మరియు సాతాను నుండి రక్షణ పొందుటకు సహాయపడునని పిల్లలకు బోధించుము.

   ఒక బిడ్డ ఆల్మా వలె వస్త్రధారణ గావించుటకు ఒకటి లేక ఎక్కువ వస్తువులను తీసుకొనిరమ్ము. అమ్మోనైహాకు ఆల్మా యొక్క మిషనును పాత్రాభినయము చేయుటకు కొందరు పిల్లలను తీసుకొని రమ్ము. ఆల్మా పాత్రను తీసుకొనుచున్న బిడ్డకు ఈ క్రింది సందేశము వ్రాయబడియున్న ఒక కార్డును ఇయ్యుము. “నేను ఆల్మాను, నేను మీకు మన రక్షకుడైన యేసు క్రీస్తును గూర్చి మరియు ఏ విధముగా ఆయన ఆజ్ఞలకు విధేయత చూపవలెనో బోధించుటకు వచ్చియున్నాను. నేను లోపలికి రావచ్చునా?” ఈ క్రింది సందేశములతో ఇతర బిడ్డలకు కార్డులను ఇయ్యుము.

   > మేము ఇకపై ఎంత మాత్రమూ సంఘ సభ్యులము కాదు. ఆల్మా, నీవు చెప్పినది ఏదియూ మేము నమ్మము,

నీవు లోపలికి రాలేవు ఆల్మా, మా గృహమును, మా పట్టణమును వదిలిపో లోపలికి రమ్ము నేను నీ సందేశమును వినగోరుచున్నాను.

వద్దు, నీవు ఎంతటి తిరుగుబాటు తత్వము కలవాడవో మాకు గుర్తున్నది ఆల్మా మేము ఒక వేషధారిని వినజాలము.

మిషనరీలు కలిగియుండవలసిన ధైర్యమును గూర్చి మాట్లాడుము మరియు యేసు క్రీస్తునందు విశ్వాసము మరియు ఆయన ఆజ్ఞలకు విధేయత మనకు ఏ విధముగా ధైర్యము నిచ్చునో మాట్లాడుము

3. అమ్యులెక్ పాత్ర ధరించుటకు ఒక బిడ్డను అడుగుము, వేరొక బిడ్డను జీజ్రొమ్ పాత్ర చేయుచూ ఆరు వెండి ఓంటైలు ఉన్నట్లుగా నటించుటకు అడుగుము. ఈ క్రింది సందేశమును వ్రాసియున్న కార్డుకు ఆ బిడ్డకు ఇయ్యుము. "ఇదిగో ఇక్కడ వెండి యొక్క ఆరు ఓంటైలు ఉన్నవి మరియు నీవు సర్వోన్నతుడైన దేవుని యొక్క ఉనికిని తిరస్కరించిన యెడల వీటన్నిటినీ నేను నీ కిచ్చెదను ".

పాత్రాభినయమును ఆపి ఈ లంచమునకు అమ్యులెక్ ఏమి చెప్పవలెను అని పిల్లలను ప్రశ్నలు అడుగుము. ఏది సరియైనదో దానిని చేయుటకు అమ్యులెక్ యొక్క ధైర్యము గూర్చి నొక్కి చెప్పుము. విధేయత కలిగియుండుటకు పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తు మనలను కలిగియుండమని కోరిన ధైర్యమును గూర్చి చెప్పుము.

ప్రార్థన చేయుట, సంఘమునకు వచ్చుట, పాటలు పాడుట, సాక్ష్యమును చెప్పుట, సంస్కారము నందు పాల్గొనుట, సంస్కారము సమయములో యేసు క్రీస్తును గూర్చి ఆలోచించుట, దయగల సేవా కార్యక్రమాలు చేయుట, దశమ భాగము చెల్లించుట వంటివి చేయవలెను

ఏ ఆజ్ఞలకు విధేయత చూపిరి లేక ఈరోజు చూపుదురు అని పిల్లలను అడుగుము. వారి కార్యములు, మాటలు మరియు ఆలోచనలు విషయమై రాబోవు వారములో జాగ్రత్తగా ఉండమని పిల్లలను ప్రోత్సహించుము మరియు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయత చూపుటకు ధైర్యము కలిగియుండుటకు ప్రోత్సహించుము.

---

## ముగింపు

**సాక్ష్యము**

మనతో ఉండి, తిరిగి ఆయన యొద్దకు చేరుటకు సహాయము చేయు ఆత్మను కలిగియుండుటకు యోగ్యులమగుటకు ఆయన ఆజ్ఞలను పాటించమని పరలోకపు తండ్రి మనలను కోరుచున్నాడని సాక్ష్యము చెప్పుము.

**సూచించబడిన గృహ పఠనము**

ఆల్మా 8:14...20 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణగా చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# చెరసాలలో ఆల్మా మరియు అమ్యులెక్

పాఠవ
16

**ఉద్దేశ్యము** వారు సరియైన దానిని దృఢపరుచునట్లు యేసు క్రీస్తు నందు విశ్వాసమును వృద్ధి చేసుకొనునట్లు పిల్లలకు సహాయపడుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 14:1…16;10 ను ప్రార్థనా పూర్వకముగా అధ్యయనం చేయుము. అపుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచు కొనుట " పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట " పేజీ చూడుము)
2. అదనపు పఠనము ఆల్మా 60:13
3. పిల్లలను పాల్గొను నట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేరునట్లు సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుట

   అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   ఒక గొడుగు
   పటములు 4…28 అమ్మోనైహా నందు ఆల్మా మరియు అమ్యులెక్ 4…29 పడిపోయిన చెరసాల నుండి ఆల్మా మరియు అమ్యులెక్ బయటకు నడుచుట

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

పిల్లలకు ఒక గొడుగును (లేక ఒక గొడుగు కలిగియున్నట్లుగా నటించుము) మరియు ఒక మోర్మన్ యొక్క గ్రంథమును చూపుము. ఈ రెండు వస్తువులు ఏ విధముగా పోలిక కలిగినటువంటివో అడుగుము. మనము ఒక గొడుగును తెరచి దాని క్రింద నిలుచుంటేనే గానీ అది మనలను వర్షము నుండి రక్షించదు. అదే విధముగా, మోర్మన్ యొక్క గ్రంథమును మనము తెరచి, ప్రార్థనా పూర్వకముగా అధ్యయనము చేసి దాని బోధలను జీవించక పోయినట్లయిన అది యేసు క్రీస్తు నందు మన విశ్వాసమును వృద్ధి చేయలేదు.

మోర్మన్ యొక్క గ్రంథము యొక్క వారి ప్రతులను తెరువమని మరియు ఇద్దరు మిషనరీలను చెరసాల గోడలు నేల కూలుటకు కారణమగుటకు ఏ విధముగా తగిన విశ్వాసమును కలిగియుండిరో నేర్చుకొనుటకు పిల్లలను ఆహ్వానించుము.

లేఖన వృత్తాంతము

ఆల్మా 14:1…16;10 నుండి ఆల్మా మరియు అమ్యులెక్ వృత్తాంతము ను బోధించుము (లేఖనముల నుండి బోధించుటకు సూచింపబడిన మార్గము ల కొరకు "లేఖనముల నుండి బోధించుట పేజీ చూడిడి). సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొని ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు ఉపయోగపడును.

- క్రిందటి పాఠము నుండి అమ్యులెక్ యొక్క కథను పునఃశ్చరణ చేయుము అమ్యులెక్ గుర్తెరిగినప్పుడు అతడు ఏ విధముగా భావించెను? (ఆల్మా 14:6)
- అతని పాపముల కొరకై అతడు చింతించు చుండెనని అమ్యులెక్ ఏ విధముగా చూపెను? (ఆల్మా 14:7) ప్రజలు అతనితో ఏ విధముగా వ్యవహరించిరి? పరలోకపు తండ్రి యందు నమ్మికయుంచు వారిని ప్రజలు కొన్ని సార్లు ఎందుకు హింసించెదరు?
- అమ్మోనైహా యొక్క ప్రజలు అమ్యులెక్ మరియు ఆల్మా మరియు అమ్యులెక్ లందు నమ్మిక యుంచిన వారికి ఏమి చేసిరి? (ఆల్మా 14:7, 9) ఈ విధముగా నీకు జరిగినచో నీ వెట్లు భావింతువు?
- చింతించు చున్న ఆల్మా మరియు అమ్యులెక్ తగుల బెట్ట బడుచున్న లేఖనములు మరియు భార్యలు మరియు, పిల్లలను చూచినప్పుడు ఆల్మాకు పరిశుద్ధాత్మ ఏమి చెప్పెను? (ఆల్మా 60:13). అగ్ని నుండి ప్రజలను రక్షించుటకు ఆల్మా  ను పరలోకపు తండ్రి ఎందుకు అనుమతించలేదు?
- సత్యము యొక్క రక్షణలో మరణించు నీతిమంతులైన ప్రజలకు ఏమి జరుగును? (ఆల్మా 60:13) కొన్ని సార్లు నీతిమంతులైనప్రజలు సత్యమును సమర్థించుటలో చనిపోయిరని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.
- వారి విపరీతమైన హింసలకు ఆల్మా మరియు అమ్యులెక్ తట్టుకొనగలిగిరి అని నీవనుకొనుచున్నావు? యేసు క్రీస్తు నందు ఆల్మా మరియు అమ్యులెక్ లు కలిగియున్న విశ్వాసమును నీవునూ పొందుటకు ఏమి చేయగలవు? నీతి కొరకు నిలచుట ఏ విధముగా ధైర్యము నిచ్చును?
- ఆల్మా మరియు అమ్యులెక్ చెరసాలలో ఉన్నప్పుడు వారు ఏమి చేయుటకు శక్తి ఇవ్వబడిరి? (ఆల్మా 14:25...28), వారికి ఆ శక్తిని ఎవరు ఇచ్చిరి? ఆ నగర ప్రజలు ఎందుకు ఆల్మా మరియు అమ్యులెక్ నుండి పారిపోయిరని నీవనుకొనుచున్నావు? (ఆల్మా 14:29)
- కాలుతున్న జ్వరములో అమ్యులెక్ ఎందుకు అనారోగ్యపడెను? (ఆల్మా 15:3) భౌతికముగా మరియు ఆత్మీయముగా రెండు విధములా స్వస్థత పొందుట అమ్యులెక్ ఏ విధముగా సాధ్యమయ్యెను? (ఆల్మా 15:6...8), నీవు ఏదైనా తప్పు చేసినప్పుడు నీవు ఏ విధముగా భావించితివి? నీవు పశ్చాత్తాపపడినప్పుడు ఏ విధముగా భావించితివి? (పిల్లలను ఇబ్బందికి గురి చేయు విషయములను చర్చించకుండా జాగ్రత్త తీసికొనుము)
- అతడు స్వస్థపరచబడి బాప్తీస్మము పొందిన తరువాత అమ్యులెక్ ఏమి చేసెను? (ఆల్మా 15:12), ఇతరులతో సువార్తను పంచుటకు ఇప్పుడు నీవేమి చేయుచున్నావు? ఒక పూర్తి కాలపు మిషనును సేవించుటకు నీవు ఏ విధముగా సిద్ధపడగలవు? అతడు మిషనరీ కావున అమ్యులెక్ కు ఏమి జరిగెను? (ఆల్మా 15:6). మిషనుపై వెళ్ళుటకు నేడు మిషనరీలు ఏ త్యాగము చేయుదురు?

- వారు పశ్చాత్తాపపడుటకు తిరస్కరించిన యెడల అమ్మోనైహా ప్రజలకు ఏమి జరుగునని ఆల్మా ప్రవచించెను? (ఆల్మా 9:18) ఈ ప్రవచనము ఏ విధముగా నెరవేరెను? (ఆల్మా 15:15; 16:2...3, 9...10)
- ఆల్మా మరియు అమ్యులెక్ కథ నుండి యేసు క్రీస్తు నందు విశ్వాసము కలిగి, నిజమైన దాని కొరకు నిలబడుటకు సహాయము చేయు దానిని నీవేమి నేర్చుకొంటివి?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠము లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలుగా ఏ సమయంలోనైన మీరు ఉపయోగించవచ్చును.

"సత్యము కొరకు నిలుచుట "పాఠము చివర ఉన్న చార్టు యొక్క ప్రతులను తయారు చేయుము. ప్రతి ఒక్కరికి ఒకటి ఇయ్యుము, ఎడమ చేతి వైపున ఉన్న పదముల నుండి కుడి చేతి వైపున ఉన్న పదములను కలుపుతూ ఒక గీత పిల్లలు గీసేలా చేయుము, అది చేయుటకు ధైర్యము అవసరమగు వాక్యము వచ్చును. వారు ముగించినప్పుడు నిలబడమని అడుగుము. అందరూ నిలబడి యుండినప్పుడు వారిని కూర్చోమని చెప్పి వారు దాని కొరకు నిలబడుటకు విశ్వాసముగా చేయుటకు సమ్మతించినప్పుడుఒక వాక్యమును ఎంచుకొనమని చెప్పుము. ప్రతి బిడ్డకూ గదిలో ముందుకు వచ్చి వారి లక్ష్యమును గొడుగును తెరుచు చుండగా మరియు దాని క్రింద నిల్చు చుండగా గట్టిగా మరలా చెప్పు అవకాశమును ఇయ్యుము. ఉదాహరణకు:"ఎప్పుడూ మోసము చేయకుండుటకు నేను నిలబడగోరు చున్నాను" (అనేక మంది బిడ్డలు ఒకే లక్ష్యమును ఎంచుకొనిననూ ఫరవాలేదు) గొడుగు దాని క్రింద నిల్చున్నట్లయిన మనలను సాతాను నుండి రక్షించునటువంటి యేసు క్రీస్తు యొక్క బోధలకు ప్రాతినిధ్యము వహించునని వివరించుము.

### సరియైన దాని కొరకు నిలబడుట

| | |
|---|---|
| ఎంచుకొను | ప్రార్థన |
| చెప్పు | సంపద |
| ఎప్పటికిని | దయ |
| విధేయత | చూపు మోసగించు |
| గౌరవము | సత్యము |
| ఉండు | ప్రమాణము చేయుట |
| నిరోధించుట | సరియైనది |
| చెప్పు | ఆజ్ఞలు |
| వెంబడించు | లేఖనములు |
| అధ్యయనము | యేసు |

2. యేసు క్రీస్తు నందు వారి విశ్వాసమును బలపరుచుకొనుట కొరకు పిల్లలు ఏమి చేయగలరో పిల్లలతో బోర్డుపై ఒక జాబితాను తయారుచేయుము. రాబోవు వారములో చేయుటకు జాబితాలో నుండి ఒక పనిని ఎంచుకొనమని ప్రతి బిడ్డనూ అడుగుము. పిల్లలను కళ్ళు మూసుకొని ఆ లక్ష్యమును నెరవేర్చుటను ఉంచుకొననీయుము. వచ్చే వారము వారు ఎంత బాగా సఫలము అయినారో చెప్పుటకు ఆహ్వానించుము.

3. నాల్గవ విశ్వాస ప్రమాణము ను చదువుము, మరియు దానిలో జాబితా చేయబడిన స్థాయిలను అన్నింటినీ అమ్యులెక్ ఏ విధముగా అనుసరించెనో గుర్తించమని పిల్లలను అడుగుము.

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | ఆల్మా మరియు అమ్యులెక్ చేసిన విధముగా మనము ఆజ్ఞలకు లోబడిన యెడల యేసు క్రీస్తు నందు మన స్వంత విశ్వాసము పెరుగును మరియు సరియైన దాని కొరకు నిలబడుటకు ధైర్యము కలిగియుందుము అని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | ఆల్మా 14:23–29 మరియు 15:1–13 లను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ చదవమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

# సరియైన దాని కొరకు నిలబడుట

| | |
|---|---|
| ఎంచుకొను | ప్రార్థనలు |
| సంపద | చెప్పుము |
| ఎప్పటికిని | దయ |
| విధేయత | చూపు మోసగించు |
| గౌరవించు | సత్యము |
| ఉండు | ప్రమాణము చేయుట |
| నిరోధించు | సరియైనది |
| ఆజ్ఞలు | చెప్పుము |
| వెంబడించు | లేఖనములు |
| అధ్యయనము | చేయు యేసు |


# సరియైన దాని కొరకు నిలబడుట

| | |
|---|---|
| ఎంచుకొను | ప్రార్థనలు |
| సంపద | చెప్పుము |
| ఎప్పటికిని | దయ |
| విధేయత | చూపు మోసగించు |
| గౌరవించు | సత్యము |
| ఉండు | ప్రమాణము చేయుట |
| నిరోధించు | సరియైనది |
| ఆజ్ఞలు | చెప్పుము |
| వెంబడించు | లేఖనములు |
| అధ్యయనము | చేయు యేసు |

పాఠవ
17

# అమ్మోన్ ఒక గొప్ప సేవకుడు

**ఉద్దేశ్యము** యేసు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచూ మంచి ఉదాహరణగా నుండుట ద్వారా సువార్తను పంచుటకు ప్రతి బిడ్డనూ ప్రోత్సహించుట

**సిద్దపాటు**

ఆల్మా 17...19 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

2. పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చు మరియు పిల్లలను పాల్గొన చేయుటకు సహాయము చేయు చర్చకు ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

అవసరమగు సామాగ్రి:
ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
పటము 4...30 అమ్మోన్ రాజైన లమోనై యొక్క మందలను రక్షించును (సువార్త చిత్ర పటముల సముదాయము 310; 62535)

**సూచింపబడిన పాఠ్యాంశాభి వృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

సభ్యుడు కాని వ్యక్తిగా ఒక బిడ్డను పాత్రాభినయము చేయమనుము. ఇద్దరేసి పిల్లలను ఒకొక్క సారి మిషనరీలుగా పెట్టుడి. (కోరినట్లయిన కాగితపు నామ సూచికలను వాడవచ్చును) . ప్రతి మిషనరీ జంటకు శోధకుల యొక్క ఈ క్రింది వాటిని పోలిన ఒకటి లేక రెండు ప్రశ్నలకు జవాబు నివ్వనీయుము.

పరలోకపు తండ్రి జీవించు చున్నాడని నీవు ఎలా ఎరుగుదువు?
మీ పరలోకపు తండ్రి ఎటువంటి వారు?
యేసు క్రీస్తు ఎవరు?
మన కొరకు యేసు క్రీస్తు ఏమి చేసెను?
పరిశుద్ధాత్మ ఎవరు?
పరిశుద్ధాత్మ మనకు ఏ విధముగా సహాయము చేయును?

పరలోకపు తండ్రి, యేసు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మను గూర్చి వారు ఎవరికైనా చెప్పేటప్పుడు ఎటువంటి భావములు పొందిరో పిల్లలను అడుగుము. పరలోకపు తండ్రి, యేసు క్రీస్తు మరియు పరిశుద్దాత్మలను గూర్చి వారికి తెలిసిన దానిని వారు చెపినప్పుడు

వారి యొక్క సాక్ష్యములను పంచిరి అని పిల్లలు గుర్తెరుగు లాగున సహాయము చేయుము.

బదులుగా ఉపయోగించదగిన ప్రోత్సాహ కార్యక్రమముగా వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము -1 ని ఉపయోగించవచ్చును.

బలమైన సాక్ష్యము కలిగిన గొప్ప మిషనరీని గూర్చి ఈ పాఠము అని వివరించుము

**లేఖన వృత్తాంతము**

సరియైన సమయము నందు పటమును ఉపయోగించి ఆల్మా 17…19 నుండి రాజైన అమ్మోనైహా మరియు అమ్మోన్ యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. అమ్మోన్, పరలోకపు తండ్రిని గూర్చిన అతని జ్ఞానమును గూర్చి రాజైన లమోనైకు సాక్ష్యమిచ్చెనని పిల్లలకు వివరించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” పేజీ చూడుము.

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను మీరు పాఠమును సిద్దపరుచు చుండగా అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో రెఫరెన్సులను తరగతిలో చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు ఉపయోగపడును.

- “ప్రభువు చేతిలో ఒక పరికరముగా నుండుట” అనగా నేమి?(ఆల్మా 17:9) పరికరము అనగా పనిముట్టు అని వివరించుము. మోషైయ యొక్క కుమారులు పశ్చాత్తాపము చెందిన తరువాత వారు మిషనుకు ఏ విధముగా సిద్దపడిరి? (ఆల్మా 17:2…3). ఇతరులతో సువార్తను పంచుటకు నీవు ఏమి చేయుచున్నావు? ఒక విశ్వాసము గల మిషనరీగా అగుటకు నీవు ఏమి చేయగలవు?
- లేమనీయుల వద్దకు మిషనుపై వెళ్ళుటకు మోషైయ యొక్క కుమారులు ఎందుకు కోరుకొనిరి? (ఆల్మా 17:16) పరలోకపు తండ్రి యొక్క బిడ్డలు అందరు యేసు క్రీస్తు యొక్క సువార్తను విని మరియు అర్థము చేసుకొనుట ఎందుకు ముఖ్యము?
- అతడు దుష్ట లేమనీయులతో పోరాడుతున్నప్పుడు అమ్మోన్ దేని కొరకు ఆశించెను? (ఆల్మా 17:29)
- ప్రభువు మోషైయాకు అతని కుమారులను గూర్చి ఏమి వాగ్దానము చేసెను? (ఆల్మా 17:35). ఈ సమయము నందు ప్రభువు తన వాగ్దానమును ఏ విధముగా నెరవేర్చెను? (ఆల్మా 19:22…23)
- అమ్మోన్ యొక్క ఉదాహరణ రాజైన లమోనై పై ఏ విధముగా ప్రభావం చూపెను? (ఆల్మా 18:9…11) నా కొరకు ఎవరు మంచి ఉదాహరణను చూపిరి? నీవు ఎవరికి మంచి ఉదాహరణగా ఉండగలవు?
- అమ్మోన్ యొక్క సాక్ష్యము మరియు ప్రభువు యొక్క ఆత్మ రాజైన లమోనైను ఏ విధముగా ప్రభావితము చేసెను? (ఆల్మా 18:40…43) ఇతరుల సాక్ష్యములు నీ కేవిధముగా సహాయము చేసినవి? నీ సాక్ష్యమును ఇతరులతో నీవు ఏ విధముగా పంచగలవు?
- రాణి మరియు ఆమె సేవకురాలైన ఏబిష్ ఏ విధముగా వారి గొప్ప విశ్వాసమును చూపిరి? (ఆల్మా 19:8…12, 17)

- రాజైన లమోనై మరియు రాణి ఇద్దరూ దేనిని గూర్చి సాక్ష్యమిచ్చిరి? (ఆల్మా 19:12...13, 29...30). అతడు యేసు క్రీస్తును చూసిన తరువాత రాజైన లమోనై ఎటువంటి భావములు పొందెను? (ఆల్మా 19:12...13)
- అమ్మోన్ మరియు రాజైన లమోనై చేసిన విధముగా యేసు క్రీస్తును గూర్చి నేర్చుకొనుటకు ఇతరులకు మనము సహాయము చేయుట ఎందుకు ముఖ్యము?

---

**వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు**

పాఠము లేక సంక్షేపము, పునఃశ్చరణ లేదా సవాలు సమయములో ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

భవన నిర్మాణపు పని వారు, వైద్యులు, తోట పని వారు, చిత్ర కారులు మొదలగు వారు ఉపయోగించు పరికరములు లేక పనిముట్లను కొన్ని పిల్లలకు చూపించుము. వాటిలో ప్రతి దానిని గూర్చి పిల్లలకు ఏమి తెలియునో, ఎవరు ఉపయోగించెదరో, ఏ విధముగా అది ఉపయోగింపబడునో చెప్పమని పిల్లలను అడుగుము.

పనిముట్ల యొక్క ప్రాముఖ్యతను చర్చించుము. దేవుని యొక్క హస్తము లలో ప్రతి బిడ్డా ఒక పనిముట్టు వలె ఏ విధముగా ఉండగలరో వివరించుము.

పిల్లలు ప్రతి ఒక్కరికి ఒక కాగితము మరియు పెన్సిలు ఇచ్చి, సంఘము ను గూర్చి మరియు యేసు క్రీస్తు యొక్క సువార్తను గూర్చి వారి భావములన్నియు సాక్ష్యములను వ్రాయనీయుము. పరలోకపు తండ్రికి సాన్ని హిత్యమును కలిగింప చేయు భావములను మరియు అభిప్రాయములను వారు చేర్చవచ్చును. తమ సాక్ష్యములు పంచుటకు ఎవరినైనా గూర్చి ఆలోచించమని పిల్లలను అడుగుము.

ఇంటికి తీసుకొని వెళ్ళుటకు ప్రతి బిడ్డచే ఈ దిగువ కార్డును తయారు చేయించుము.

__________ ద్వారా ఇప్పుడు నేను మిషనరీగా ఉండగలను (వారిచే ఖాళీ పూరింపచేయుడి)

---

**ముగింపు**

**సాక్ష్యము**

ఆయనను గూర్చి మరియు ఆయన సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు ప్రభువు మనలను దీవించును. మనము యేసు క్రీస్తు యొక్క సువార్తను జీవించు చుండగా మన ఉదాహరణల ద్వారా ఇతరులతో మనం సువార్తను పంచవచ్చును.

**సూచించబడిన గృహ పఠనము**

ఆల్మా 17:19...25, 18:8...40 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణ గా చదవమని పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# రాజైన లమోనై యొక్క తండ్రి పరివర్తన చెందును

పాఠవ
18

**ఉద్దేశ్యము**

విమోచన ప్రణాళిక ద్వారా మన పాపముల కొరకు మనము క్షమించబడవచ్చును, అని అర్థము చేసుకొనుటకు ప్రతి బిడ్డకూ సహాయము చేయుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 20:1....22, 26 మరియు 23:1, 4...5 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు మీరు పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు పిల్లలకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. ఈ క్రింది ఎనిమిది పదముల చీటీలను సిద్దము చేయుము (లేక పదములను బోర్డుపై వ్రాయుటకు ప్రణాళిక చేయవచ్చును)
   - సృష్టి
   - ఆదాము మరియు హవ్వ.....పతనము
   - పాపము
   - భౌతిక మరణము
   - యేసు క్రీస్తు...... ప్రాయశ్చిత్తము
   - పునరుత్థానము
   - పశ్చాత్తాపము
   - విమోచన ప్రణాళిక
4. అవసరమగు సామాగ్రి;
   - ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   - పటము 4...a, క్రీస్తు అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572); 4...31, అమ్మోన్ మరియు లమోనైలు, లమోనై యొక్క తండ్రికి లేఖనములను చదువుట.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ఆ రాత్రి ఒక కల వచ్చినప్పుడు వారు ఏ విధముగా అనుభూతి చెందిరో గుర్తు చేసుకొనుటకు పిల్లలను అడుగుము. వారి అనుభూతి ఎట్టిదో పంచుకొనుటకు ఒకరు లేక ఇద్దరు బిడ్డలను ఆహ్వానించుము. అప్పుడు నిద్ర లేచి నిజము కాదు కేవలము కల అని గుర్తించినప్పుడు ఎంత హాయి కలిగినదో గుర్తుంచుకొనమని అడుగుము.

పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు అవిధేయత చూపుట బాధ, దుఃఖము మరియు శ్రమ కలుగచేయునని వివరించుము. అవిధేయులైనందుకు దోషములను అనుభవించు చున్న వారు "నిద్ర లేచి" ఆ పాపములు పోయినట్లు కనగొనుటకు కోరుకొందును. పాపములకు క్షమాపణ అంత సులభము కాదు కానీ మన పాపముల కొరకు క్షమింపబడుటకు పరలోకపు తండ్రి మనకు ఒకమార్గమును కల్పించెను.

ఈ క్రింది నాలుగు పదముల చీటీలను ప్రదర్శించుము; 'సృష్టి ' "ఆదాము మరియు హవ్వ... పతనము; 'పాపము ' మరియు 'భౌతిక మరణము ' సంక్షిప్తముగా (రెండు నిమిషములు వచ్చునట్లు ప్రణాళిక చేయుము) భూమి సృష్టింపబడక మునుపు మనమందరమూ పరలోకపు తండ్రికి ఆత్మీయ బిడ్డలుగా జీవించితిమి. యేసు క్రీస్తు పరలోకపు తండ్రి యొక్క నిర్దేశకత్వములో ఈ లోకమును మరియు దానిపై నున్న వాటన్నింటినీ సృష్టించెను. ఆదాము మరియు హవ్వలు వారు తినరాదని పరలోకపు తండ్రి చేత ఆజ్ఞాపించబడిన ఫలమును తినుటకు కోరుకున్న ప్రదేశమైన ఏదేను వనములో ఉంచబడిరి. ఫలమును తినుటలో ఆదాము మరియు హవ్వల అవిధేయత పతనము అని పిలువబడును. మనము భూమిపై జన్మించుటను సాధ్యము చేసిన కారణముగా ఆదాము మరియు హవ్వ లకు మనము కృతజ్ఞత కలిగియున్నామనివివరించుము. పతనము అవసరమై యుండెను కానీ అది మన అందరి కొరకు రెండు గంభీర మైన ఫలితములను కలిగియున్నది

మంచి చెడుల మధ్య బలహీనమైన ఎంపికలను చేసి మనము అందరమూ పాపము చేయుదుము.మనమందరమూ భౌతిక మరణము పొందెదము.

భూమి సృష్టింపబడక మునుపు, మనము పశ్చాత్తాపము చెందిన యెడల మనలను రక్షించు లేక విమోచించగల ప్రణాళికను పరలోకపు తండ్రి అప్పటికే కలిగియున్నాడని వివరించుము. (ఆల్మా 12:22...25) అతడు తీక్షణమైన పాపములను చేసియున్నాడని గుర్తెరిగిన లేమనీయుల రాజు అతని పాపముల కొరకు ఏ విధముగా క్షమాపణ పొందెనో అను దానిని గూర్చి ఈ పాఠములో పిల్లలు నేర్చుకొందురని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 20:1...22, 26 లో వ్రాయబడిన రాజైన లమోనై యొక్క తండ్రి పరివర్తన యొక్క వృత్తాంతమును బోధించుము. విమోచన ప్రణాళిక గూర్చి రాజైన లమోనై యొక్క తండ్రి ఏమి నేర్చుకొనెనో మీ చర్చలో చేర్చుము (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము) సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖన రెఫరెన్సులను అధ్యయనం చేయుము. లేఖనములను అర్థము చేసుకొని పిల్లలు వారి జీవితములలో ఆ సూత్రములను అన్వయించుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- రాజైన లమోనై అమ్మోన్ తో కలిసి మిద్దోని దేశమునకు ఎందుకు వెళ్ళెను? (ఆల్మా 20:1...5) అహరోను, అమ్మోను యొక్క ఖైదు చేయబడిన మిషనరీ సహోదరులలో ఒకడు అని వివరించుము.
- రాజైన లమోనై యొక్క తండ్రి మొదటి సారిగా అమ్మోన్‌ను కలిసినపుడు అతడు సువార్తను గైకొనుటకు సిద్దముగా లేడని మనము ఏ విధముగా ఎరుగుదుము? (ఆల్మా 20:10, 13...14)

- తరువాత అతడు సువార్త యొక్క సందేశమును గైకొనుటకు లమోనై యొక్క తండ్రి యొక్క హృదయమును మృదువు చేయుటకు ఏమి సహాయము చేసెను? (ఆల్మా 20:26...27) నీ యెడల ప్రేమను చూపించు వారి కొరకు నీవు ఎటువంటి భావములను కలిగియున్నావు? ఇతరులకు నీ ప్రేమను ఏ విధముగా చూపెదవు?
- అతడు లమోనై యొక్క తండ్రిని దర్శించబోవుచున్నాడని అహరోను ఏ విధముగా ఎరుగును? (ఆల్మా 22:1)
- లమోనై యొక్క తండ్రి కలవర పడుటకు ఏది కారణం ఆయెను? (ఆల్మా 22:4...6)
- "మీరు పశ్చాత్తాపము పొందిన యెడల మీరు రక్షించబడుదురు మరియు మీరు పశ్చాత్తాపము పొందని యెడల మీరు అంత్య దినమున కొట్టి వేయబడుదురు" అని అమ్మోను చెప్పినప్పుడు ఎందుకు లమోనై యొక్క తండ్రి ఆసక్తిగల వాడాయెనని నీవనుకొనుచున్నావు?(ఆల్మా 22:6)
- రాజైన లమోనై యొక్క తండ్రికి బోధించినప్పుడు అహరోను ఏమి ఉపయోగించెను? (ఆల్మా 22:12) లేఖనములను చదువుట మనకు ఏ విధముగా సహాయము చేయగలదు?
- లమోనై యొక్క తండ్రితో అహరోను చర్చించిన మొదటి విషయము ఏమిటి? (ఆల్మా 22:7...8) పరలోకపు తండ్రి యందు నమ్మికయుంచుట ఎందుకు అంత ముఖ్యము?
- సృష్టిని గూర్చి అహరోను లమోనై యొక్క తండ్రికి ఏమి బోధించెను? (ఆల్మా 22:10)
- మనము ఎవరి స్వరూపము నందు సృజించబడియున్నాము (ఆల్మా 22:12) నీవు నీ పరలోకపు తండ్రి యొక్క స్వరూపము నందుసృష్టించబడితివి అని తెలుసుకొనుట ఎందుకు ముఖ్యము?
- పతనము మరియు ప్రాయశ్చిత్తము గూర్చి లమోనై యొక్క తండ్రికి అహరోను ఏమి బోధించెను? (ఆల్మా 22:12...14)

మన పాపముల కొరకు శ్రమపడుట, మన కొరకు తన ప్రాణము నిచ్చుట, మరియు పునరుత్థానము చెందుట ద్వారా యేసు క్రీస్తు పతనము యొక్క ప్రభావములను జయించెనని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము. ఆదాము మరియు హవ్వ...పతనము అను పదము వ్రాయబడియున్న కార్డుపై "యేసు క్రీస్తు - ప్రాయశ్చిత్తము" అను పదములు వ్రాయబడిన చీటీ పెట్టుము.

యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము కారణముగా మనము అందరము పునరుత్థానము అగుదుము. "భౌతిక మరణము" అను చీటీపై "పునరుత్థానము" అను చీటీని ఉంచుము.

యేసు మన పాపముల కొరకు శ్రమ పడుట ద్వారా పశ్చాత్తాపపడి క్షమాపణ పొందుటను మనకు సుసాధ్యము చేసెను. "పాపము" అను చీటీపై "పశ్చాత్తాపము" అను చీటీ పెట్టుము.

- విమోచన ప్రణాళిక అను చీటీనీ అన్ని చీటీలకంటె పైన పెట్టుము ఇది మనము ఆయనవలె అగుటకు సహయము చేయుటకుపరలోకపు తండ్రి యొక్క ప్రణాళికను వివరించుము అహరోను విమోచన ప్రణాళికను వివరించిన తరువాత లమోనై యొక్క తండ్రి ఏమి తెలుసు కొన గోరెను? (ఆల్మా 22:15)
- అహరోను లమోనై యొక్క తండ్రిని ఏమిచేయమని చెప్పెను? (ఆల్మా2216) మన పాపములకొరకు క్షమాపణ పొంది నిత్య జీవితమును పొందుటకు యోగ్యత కలిగి యండుటకు మనము ఏమి చేయవలెను?

- అతడు పశ్చత్తాప పడుగోరుచున్నాడని చూపుటకు లమోనై యొక్క తండ్రి ఏమి చేసేను? (ఆల్మా22;22-17-18) రాజు యొక్క పరివర్తన కారణముగా ఏమి జరిగెను? (ఆల్మా 22;22-23; 25-26; 23:4-5)

---

**వృద్ధిని కలుగ జేయు ప్రొత్సాహక కార్య క్రమములు,**

పాఠము సందర్భముగా సమిక్ష, సంక్షేపము లేక సవాలుగా ఏ సమయములోనయినా ఈక్రింది ప్రొత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును,-

వారు ప్రత్యేకముగా ముఖ్యము అని భావించిన ఈ క్రింది వాని వంటి లేఖనములలోని వాక్యములు వారి లేఖనముల ప్రతులు గుర్తించుమని పిల్లలను ఆహ్వానించుము

మీరు పశ్శతాపము పొందిన యెడల మీరు రక్షింపబడుదురు మరియు మీరు పశ్చాతాపము పొందని యెడల అంత్యదినమున మీరు కొట్టివేయబడుదురు (ఆల్మా 22;6)

నిన్ను తెలుసు కొనుటకు నేను నా పాపములన్ని వదలి వేసేదను (ఆల్మా22;18);

రెండవ మరియు మూడవ విశ్వాస ప్రమాణాలను పునర్విమర్శనము చేయుము మరియు పిల్లలు వాటిని అర్థంచేసుకొని కంఠస్తము చేయుటకు సహాయము చేయుము

ఒక పెద్ద చతురస్త్రమును బోర్డు పై లేక కాగితము పై గీయుము దానిని తొమ్మిది సమాన చతుస్త్రముగా విభజించుము.చూపిన విధముగా చతురస్రములు 1 నండి 9 సంఖ్యలతో గుర్తించుము.

| | | |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 4 | 5 | 6 |
| 7 | 8 | 9 |

క్లాసును రెండు జట్టులుగా విభజించుము, ఒకొక్క జట్టుకు మరియు వంటి గుర్తింపునీయుము. 1 నుండి తొమ్మిది మధ్యలో ఒక అంకెను ఎంచుకొనమని మొదటి

జట్టులో నుండి ఒకరిని అడుగుము అపుడు దానికి సంబంధించిన ఈ క్రింది ప్రశ్నను
జట్టులో నుండి ఒకరిని అడుగుము అపుడు దానికి సంబంధించిన ఈ క్రింది ప్రశ్నను
చదువుము. ఆ జట్టులోని ఏ సభ్యుడైనా జవాబివ్వవచ్చును. ఆ జట్టు సభ్యులు ఎవరైనా సరిగా సమాధానము ఇచ్చినచో, వారు సమాధానము ఇచ్చిన ప్రశ్న యొక్క సంఖ్యగల చతురస్రములు వారి జట్టు యొక్క మార్కును వారు గుర్తించవచ్చును, వారు ఆ ప్రశ్నకు సరిగా సమాధానమివ్వకపోయిన యెడల ఆ చతురస్రమును ఖాళీగా వదిలివేయుము. రెండు జట్టులూ ఒకరి తరువాత ఒకరిని అవకాశము తీసుకొననిమ్ము. ఏదైనా ఒక జట్టు అడ్డముగా, నిలువుగా లేక కర్ణములు గా ఒక వరుసలో మూడు మార్కులు సంపాదించిన యెడల ఆట ముగియును.

1. మన కొరకు పరలోకపు తండ్రి యొక్క గొప్ప ప్రణాళిక ఏమని పిలువబడును? (రక్షణ యొక్క ప్రణాళిక, విమోచన యొక్క ప్రణాళిక లేదా సంతోషము యొక్క ప్రణాళిక)
2. విమోచన అనగా నేమి? (పాపము యొక్క బంధము నుండి మనలను రక్షించుట)
3. భూమిని ఎవరు సృష్టించిరి? (పరలోకపు తండ్రి యొక్క నిర్దేశకత్వములో యేసు క్రీస్తు)
4. భూమి పైన మొదటి మనుష్యులు ఎవరు? (ఆదాము మరియు హవ్వ)
5. ఆదాము మరియు హవ్వ నిషేధింపబడిన ఫలమును తినిన కారణముగా ఏమి జరిగినది? (వారు ఏదేను వనములో నుండి త్రోసివేయబడిరి, వారు పిల్లలను పొందకలిగిరి, వారు మర్త్యులైరి, మంచి చెడుల మధ్య వారు ఎంపిక చేసుకొనగలిగిరి (మోషే 5:11 చూడుడి)
6. అహరోను రాజుకు లేఖనములు లేక కంచు పలకల నుండి బోధించెను సువార్తను లేక విమోచన యొక్క ప్రణాళికను బోధించుటకు మనము ఉపయోగించు లేఖనముల యొక్క పుస్తకములు ఏమిటి? (బైబిలు, మోర్మన్ యొక్క గ్రంథము, సిద్దాంతములు మరియు నిబంధనలు మరియు గొప్ప వెలగల ముత్యము)
7. రాజైన లమోనై యొక్క తండ్రికి అహరోను బోధించిన మొదటి విషయము ఏమిటి? (ఒక దేవుడు ఉన్నాడు)
8. మనము తిరిగి వెళ్ళి ఆయనతో జీవించుటకు యేసు ఏ విధముగా సాధనము చేసెను? (ఆయన మన పాపముల కొరకు శ్రమపడి మరియు మరణించెను)
9. పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళకలుగుటకు మనము ఏమి చేయవలెను? (మన పాపములకు పశ్చాత్తాప పడి, మన నిబంధనలను పాటించి, మంచి పనులు చేయవలెను)

ఆటను మరలా ఆడుటకు పాఠము నుండి ప్రశ్నలను తయారు చేయుము.

---

## ముగింపు

సాక్ష్యము

మన పరలోకపు తండ్రి మనలను ప్రేమించు చున్నాడు మరియు మనము మన పాపములకు పశ్చాత్తాపపడి ఆయన వలె అగుటకు విమోచన యొక్క ప్రణాళికను ఏర్పాటు చేసియున్నాడు, అని సాక్ష్యమియ్యుము.

| | |
|---|---|
| సూచించబడిన గృహ పఠనము | ఈ పాఠము యొక్క పునఃశ్చరణగా గృహము వద్ద ఆల్మా 22:1...16ను పిల్లలు చదవవలెనని సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |
| | గమనిక: వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 1ను మీరు రాబోవు వారపు పాఠములో ఉపయోగించగోరిన యెడల మీరు నిర్దేశకములను ఒకటి లేక రెండు వారములు ముందుగానే చేయవలెను. |

# ఆంటై- నీఫై - లీహైయులు

పాఠవ
19

**ఉద్దేశ్యము** పవిత్ర నిబంధనలను పాటించుటకు ప్రతి బిడ్డ యొక్క కోరికను బలపరుచుట.

**సిద్దపాటు**

1. ఆల్మా 23...24; 26:23...33 మరియు 27ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనయు చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెనో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)
2. అదనపు పఠనము ఆల్మా 25:1....26
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయము చేయు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను మరియు చర్చ కొరకు ప్రశ్నలను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   వేరొక ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము కొరకు ఒక ఖాళీ పెట్టె లేక గిన్నె, పెట్టెలో పలుచని పొరగా వేయుటకు సరిపడు ఇసుక లేక ఉప్పు, గుర్తించుటకు ఒక క్రేయాను మరియు ఒక రాయి.
   1. పటము 4- 33, "ఆంటై -నీఫై - లీహైయులు వారి ఖడ్గములను పాతి పెట్టుట" (సువార్త చిత్ర పటముల సముదాయము 311; 62565)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభ ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ఆంటై -నీఫై - లీహైయులు వారి ఖడ్గములను పాతి పెట్టు పటమును చూపుము, వారు దాడి చేయబడబోవు ప్రమాదములో నున్నారని తెలిసియు వారి ఆయుధములను పాతిపెట్టగోరుదురేమో పిల్లలను అడుగుము. ఆంటై - నీఫై - లీహైయులు వారి శత్రువులు వారిని చంపుటకు ప్రణాళిక చేయుచున్నారని ఎరుగుదురు. కానీ వారు పోరాడబోవుట లేదని పరలోకపు తండ్రితో నిబంధనచేసియున్నారు. సువార్త నిబంధన పరలోకపు తండ్రికి మరియు ఆయన పిల్లలకు మధ్య ఒక ఒప్పందము లేక వాగ్దానము అని వివరించుము. మీరు వారి కథను చెప్పుచుండగా ఆంటై -నీఫై - లీహైయులు ఎందుకు ఈ నిబంధన చేసియున్నారో మరియు వారు ఈ వాగ్దానమును ఏ విధముగా నిలుపుకొనియున్నారో వినుటకు పిల్లలను అడుగుము.

ప్రత్యమ్నాయ ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

పెట్టె లోపల అడుగు ఉపరి తలంపై ఉప్పు లేక ఇసుకను చల్లుము. మీ వేలితో వాగ్దానము లను మాటను ఇసుకలో లేక ఉప్పులో వ్రాయుము. పిల్లలను ఈ క్రింది ప్రశ్నలను అడుగుము.

- వారి యొక్క వాగ్దానములోని భాగమును అతిక్రమించిన వారితో ఎవరితోనైన, మీరు ఎప్పుడైనా ఒప్పందము లేక వాగ్దానము చేసితిరా? (మీరు ఇసుకపై లేక ఉప్పుపై నెమ్మదిగా ఆ పదము చెరిగి పోవునట్లు గాలిని ఊదుచుండగా, ఆ వాగ్దానము అతిక్రమించబడినపుడు వారు ఎట్టి అనుభూతి పొందిరో చెప్పుటకు పిల్లలను అడుగుము) .
- మనము పరలోకపు తండ్రితో చేసిన వాగ్దానమును ఏమని పిలిచెదము? (నిబంధన)
- మనము ఎప్పుడు పరలోకపు తండ్రికి వాగ్దానములను చేసెదము? (మనకు బాప్తీస్మమివ్వబడినపుడు)

అజాగ్రత్తగా వాగ్దానము చేయబడకూడదని పిల్లలకు జ్ఞాపకము చేయుము. మీ మాటను నిలబెట్టుకొనుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పుము. నిబంధన అను మాటను రాయిపై ఒక క్రేయాను లేక మార్కరుతో వ్రాయుము. సువార్త నిబంధన పరలోకపు తండ్రికి మరియు ఆయన పిల్లలకు మధ్య వాగ్దానము అని వివరించుము. ఆ పదము తొందరగా తొలగింపబడలేదు అని చూపుటకు రాయిపై ఊదుము. మనము వాగ్దానములు చేయుచుండగా అవి పవిత్రమైనవి అని మనము గుర్తుంచుకొనవలెను. వాటిని పాటించుటకు మనము స్థిర మనస్కులమై ఉండవలెను.

**లేఖన వృత్తాంతము**

ఆంటై -నీఫై - లీహైయులు వారి నిబంధనలను ఏ విధముగా గౌరవించిరో ఆ వృత్తాంతమును ఆల్మా 23...24, 26:23...33 మరియు 27 నుండి బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు “లేఖనముల నుండి బోధించుట vii” పేజీ చూడుము). సరియైన సమయము నందు పటమును ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖన రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడుము.

- మోషైయ యొక్క నలుగురు కుమారుల పేర్లు ఏమిటి?(మోషైయ 23:1)
- మోషైయ యొక్క కుమారులు లేమనీయుల మధ్య సువార్తను బోధించవలెనని ఎందుకు కోరుకొనిరి? (మోషైయ 28:3) మోషైయ యొక్క కుమారులు వారి ప్రణాళికలను గూర్చి చెప్పినప్పుడు జారహేమ్లా లోని నీఫైయులు ఎందుకు నవ్విరి? (ఆల్మా 26:23...25)
- లేమనీయులు యేసు క్రీస్తునకు ఏ విధముగా పరివర్తన చెందిరి? (ఆల్మా 23:5...6) ఈ పరివర్తకులలో ఎందరు యేసు క్రీస్తు నందు విశ్వాసములో బలముగా నిలిచిరి? యేసు క్రీస్తు నందు మన విశ్వాసమును బలముగా ఉంచుకొనుటకు మనము ఏమి చేయగలము?
- లేమనీయులలో పరివర్తన పొందిన వారు ఎందుకు పేరు మార్చుకొనిరి? (ఆల్మా 23:16...17) తరువాత ఈ పరివర్తన పొందిన వారు జెర్షోన్ దేశమునకు తరలినప్పుడు వారు ఏ పేరుతో కనుగొనబడిరి? (ఆల్మా 27:26) నీఫై ఏ నామమును ధరించుటకు నీవు వాగ్దానము చేసియున్నావు? (మోషైయ 5:7...8)

- ఆంటై - నీఫై - లీహైయులు వారి శత్రువులతో ఎప్పుడూ పోరాడకుండుటకు ఎందుకు స్థిర నిశ్చయము కలిగియుండిరి? (ఆల్మా 24:10...13, 16)
- వారి ఆయుధములను పాతిపెట్టుచుండగా ఆంటై - నీఫై - లీహైయులు ప్రభువుతో ఏ నిబంధనలను చేసిరి? (ఆల్మా 24:17...18) ఈ నిబంధనను పాటించుటకు ఆంటై - నీఫై - లీహైయులు ఎంత సమర్పణ కలిగియుండిరి? (ఆల్మా 24:19...22). మనము ఏ ఆజ్ఞలను పాటించుటకు నిబంధన చేసియున్నాము? (బుద్ధి వాక్యము, దశమ భాగము, సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుట మరియు శుద్ధమైన ఆలోచనలను మరియు కార్యములను కలిగియుండుట.
- దేవుని యొక్క ప్రజలు పోరాడక సంహరింపబడుటకు క్రింద పడుటను చూచిన అనేక లేమనీయుల యుద్ధ వీరులకు ఏమి జరిగెను? (ఆల్మా 24:24...27). మన ఉదాహరణ సంఘము నందు చేరగోరుటకు ఇతరులకు ఏ విధముగా సహాయము చేయును? మన నిబంధనలను పాటించుటలో మన ఉదాహరణ ఇతరులు తమ నిబంధనలను పాటించగోరుటకు ఏ విధముగా సహాయపడును?
- తమ ఆయుధములను పాతి పెట్టుట ద్వారా అంటై -నీఫై - లీహైయులు తమ శత్రువుల కొరకు ఎటువంటి స్వభావమును కనపరచిరి? (ఆల్మా 26:32...33). యేసు క్రీస్తు యొక్క సువార్తకు నిజముగా పరివర్తన పొందిన ప్రజలు వారి శత్రువులతో కూడి అందరి జనుల యెడల ప్రేమ, మరియు శ్రద్ధ ఎందుకు కలిగియుందురని నీవనుకొనుచున్నావు?
- ఆంటై - నీఫై - లీహైయుల మరణమునకు ఎందుకు భయపడలేదు? (ఆల్మా 27:28)
- ఆంటై -నీఫై - లీహైయుల యొక్క రాజు అతడు మరియు అతని ప్రజలు నీఫైయులకు దాసులుగా నుండవలెనని ఎందుకు చెప్పెను? (ఆల్మా 27:4...8)
- మన నిబంధనలను గౌరవించుటలో మరింతగా ఆంటై -నీఫై - లీహైయుల వలె అగుటకు మనము ఏమి చేయగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా పాఠము లో లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలు గా ఏ సమయములోనైన ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. వారి సహోదరులతో పోరాడబోవుటకు వారి ఖడ్గములను తన జనులు తీసుకొనరని అతడు చెప్పుచుండగా లేమనీయుల యొక్క రాజు పాత్రను ఒకరు అభినయించునట్లు చేయుము. అతడు తన ఖడ్గమును పాతిపెట్టునప్పుడు తాను చేసిన నిబంధనను పునర్విమర్శనము చేయుము (ఆల్మా 24:6...13, 16...18)
2. 10, 13 వ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శనము చేయుము. అమ్మోన్ యొక్క ప్రజలు ఈ సూత్రములతో నివసించియుండిరా అని పిల్లలను అడుగుము. ఈ సూత్రములను జీవించుట ఏ విధముగా మన నిబంధనలను పాటించుటకు సహాయము చేయునో వారిని అడుగుము.

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | క్రీస్తు యొక్క సంఘము యొక్క సభ్యులుగా మనము పవిత్ర నిబంధనలను చేసియున్నాము, అని సాక్ష్యమియ్యుడి. వాగ్దానము చేయబడిన దీవెనలను పొందవలెనని మనము కోరిన యెడల మన నిబంధనలను గౌరవించవలెను. |
| సూచించబడిన గృహ పఠనము | ఆల్మా 24:6–27 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణగా చదవమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

# కొరిహోర్, క్రీస్తు విరోధి

పాఠవ
20

**ఉద్దేశ్యము**

యేసు క్రీస్తును అనుసరించుట ద్వారా సాతాను చేత మోసగించబడుటను వారు తప్పించుకోవచ్చును అని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుట.

**సిద్దపాటు**

1. ఆల్మా 30 మరియు మొరోనై 7:15...17 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెనని అనుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్దపరుచు కొనుట" పేజి మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుడి)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయము చేయు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను మరియు చర్చా ప్రశ్నలను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   వాస్తవమైన పదములు వ్రాయబడిన కాగితపు చీటీలు, మరియు టేపు
   పటములు 4...9, క్రీస్తు యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240, 62572)
   4...34 దేవుడు కలడు అని ఆల్మా కొరిహోర్‌కు సాక్ష్యమిచ్చుట, 4...35 ఒక దేవుడు కలడని అతడు ఎరుగునని కొరిహోర్ వ్రాయును.

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభ ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

తరగతి ఎదుట వాస్తవమైన పదములు (ఉదాహరణకు, క్రింది ప్రతి జత లోని మొదటి పదము) కాగితపు చీటీలపై వ్రాయుము మరియు ప్రతి బిడ్డ యొక్క కుర్చీ క్రింది ఒక పదమును అతికించుము. (లేదా తరగతిలోనికి ప్రవేశించుటకు ముందు వాటిని మీరు పిల్లల చేతికి ఇయ్యవచ్చును). వారి కుర్చీల క్రింద ఉన్న పదములను కనుగొనమని పిల్లలను ఆహ్వానించుము అతని లేక ఆమె కాగితముపై ఉన్న పదమునకు వ్యతిరేక పదమును ఆలోచించమని ప్రతి బిడ్డనూ అడుగుము. మిగిలిన తరగతి అంతయూ బిడ్డల యొక్క కాగితములపై ఉన్న వాస్తవమైన పదములను ఊహించుటకు ప్రయత్నించు చుండగా ప్రతి బిడ్డనూ అతని లేక ఆమె కాగితముపై ఉన్న పదమునకు తాను ఆలోచించిన వ్యతిరేక పదమును చెప్పనిమ్ము.

పద ఉదాహరణలు:

| | | |
|---|---|---|
| వెలుగు / చీకటి | ఒప్పు / తప్పు | పరిశుభ్రము /అపరిశుభ్రము |
| జీవము / మరణము | శాంతి / యుద్ధము | సంతోషము /దుఃఖము |
| మంచి / చెడు | సత్యము /అసత్యము | ఆరోగ్యము /అనారోగ్యము |
| ప్రేమ /ద్వేషము | నిజము /అబద్దము | దయ / నిర్దయ |
| జయము / అపజయము | శుద్దము / అశుద్దము | ఆనందము /విచారము |

ప్రతి ఒక్కరు అవకాశము పొందిన తరువాత, ఈ కార్యక్రమములో ప్రతి పదమునకు వ్యతిరేకార్థము ఉన్నట్లే యేసు క్రీస్తు యొక్క ప్రతి బోధనకూ సాతాను ఒక వ్యతిరేకమైన లేక కల్పితమైన బోధను కలిగియున్నది అని వివరించుము. పరలోకపు తండ్రిని అనుసరించుట మనకు సంతోషమును తెచ్చును వారు అబద్దములు చెప్పినప్పుడు ఎటువంటి భావములు పొందెదరో మరియు నిజములు చెప్పినప్పుడు ఎటువంటి భావములు పొందుదురో ఈ రెండింటి మధ్య బేధమును చెప్పమని పిల్లలను అడుగుము.

ఏదైనా విషయమును గూర్చి మనము ఎక్కువ నేర్చుకొనినప్పుడు మనం దానికి మరియు దాని వ్యతిరేకార్థమునకు మధ్య బేధమును ఎక్కువగా చెప్పగలమని పిల్లలకు వివరించుము. యేసు క్రీస్తును గూర్చి మనము ఎక్కువ నేర్చుకొనిన మరియు అనుసరించినపుడు మనము సాతాను యొక్క శోధనలు మరియు మోసకరత్వమును ఎక్కువగా నిరోధించగలము.

యేసు క్రీస్తుకు వ్యతిరేకి అయిన ఒక క్రీస్తు విరోధిని గూర్చి పిల్లలు నేర్చుకొందురని వివరించుము. యేసు కీస్తును చురుకుగా బహిరంగముగా లేక రహస్యముగా వ్యతిరేకించు ఎవరైనా లేక ఏదైనా క్రీస్తు విరోధి అగుదురు.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 30 నుండి కొరిహోర్ యొక్క వృత్తాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట vii పేజీ చూడుము) వారు ఆల్మా 30:37...45 లో ప్రశ్నలు మరియు జవాబులు చదువుచుండగా ఒక బిడ్డను ఆల్మా యొక్క భాగమును మరియొక బిడ్డను కొరిహోర్ యొక్క భాగమును చదువింపవచ్చును.సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయము ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ నియమములను వారి జీవితములో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయము చేయును.

ప్రజలు వెర్రి పట్టిన వారని కొరిహోర్ ఎందుకు అనెను? (ఆల్మా 30:12...16) యేసు క్రీస్తు మన కొరకు సజీవుడై యున్నాడని మనము ఏ విధముగా తెలుసుకోగలము? (యేసు క్రీస్తు యొక్క సాక్ష్యము పొందుట ద్వారా) ఒక సాక్ష్యమును మనము ఏ విధముగా పొందగలము? (లేఖనములను అధ్యయనము చేయుట, ప్రార్థన చేయుట, ప్రవక్తలను ఆలకించుట ద్వారా మొదలగునవి)

- యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము యొక్క అవసరతను గూర్చి కొరిహోర్ ఏమని చెప్పెను? (ఆల్మా 30:17) పాపమును మనము స్వయముగా ఎందుకు జయించలేము? పాపమును జయించుటను యేసు క్రీస్తు మన కొరకు ఎట్లు సాధ్యము చేసెను?
- యేసు క్రీస్తును గూర్చిన ఆల్మా యొక్క సాక్ష్యములో ఏది నీ మనస్సున నాటుకొన్నది? (ఆల్మా 30:39...41). నీవు ఆల్మావై యున్నట్లయిన యేసు క్రీస్తును గూర్చి కొరిహోర్ ఏమి చెప్పియుందువు?
- ఒక దేవుడు ఉన్నాడని అతనిని ఒప్పించుటకు ఒక సూచన కొరకు కొరిహోర్ అల్మాను అడిగినప్పుడు, ఆల్మా అతనికి ఏ ఉదాహరణలనిచ్చెను? (ఆల్మా 30:44) పరలోకపు తండ్రి ఉనికిని కలిగియున్నాడని నీవు తెలుసుకొనుటకు నీకు అనుదినము సహాయము

చేయు దేనిని నీ చుట్టూ నీవు చూచుచున్నావు? పరలోకపు తండ్రి జీవించి యున్నాడని ఎరుగుటకు నీకు సహాయము చేయగల ఏ అనుభవములను నీవు కలిగియున్నావు?

- కొరిహోర్ ఏ సూచనను పొందెను? (ఆల్మా 30:48...50) అతడు మూగవానిగా మొత్తబడిన తరువాత దేవుని గూర్చి మరియు సాతాను గూర్చి కొరిహోర్ ఏమి వ్రాసెను? (ఆల్మా 30:52...53)
- అతనిని సేవించు వారికి సాతాను ఏ విధముగా సహకరించును? (ఆల్మా 30:60) అతనిని సేవించు వారిని పరలోకపు తండ్రి ఏ విధముగా బహుకరించును? (మోషైయ 2:41). ఆజ్ఞలు పాటించినందుకు వారు దీవించబడిన అనుభవములను పంచమని తరగతి సభ్యులను ఆహ్వానించుము.
- యేసు క్రీస్తు యొక్క బోధనలను వ్యతిరేకించు ప్రభావములలో నీవు దేనినైనా ఎరిగియున్నావా? అవి క్రీస్తును పోలినవిగా లేవని నీ వెరుగుదువు కనుక నీవు ఏ విషయములను అలక్ష్యం చేయుదువు? క్రీస్తు నందు నమ్మిక యుంచుటకు ఏ విషయములు నిన్ను ప్రోత్సాహము లేక ప్రోద్బలపరుచు చున్నవి? (మొరోనై 7:15...17)
- సాతానుచే మోసగించబడుట నుండి నీవు ఏ విధముగా రక్షింపబడెదవు? (ఆజ్ఞలను పాటించుట, పరిశుద్ధాత్మకు చెవి యొగ్గుట ద్వారా, లేఖనములను అధ్యయనము చేయుట మరియు జీవించియున్న ప్రవక్తను అనుసరించుట ద్వారా)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠము సందర్భముగా లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలుగా ఏ సమయములోనైనా మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ పాఠము యొక్క అంతములో యేసు క్రీస్తు నందు నమ్మిక యుంచుటకు ఇది నన్ను ప్రోద్బల పరచునా" అను కరపత్రముయొక్క ప్రతులను పిల్లలకీయుము. ప్రోద్బలము అనగా ఒక వ్యక్తిని దేనినైనా నమ్ముటకు లేదా చేయుటకు ఒప్పించుట అని వివరించుము. మంచి చెడుల మధ్య నిర్ణయమును చేయుటకు ఇది ప్రవక్త మొరొనై మనకు ఇచ్చిన మార్గదర్శకము అని వారికి చెప్పుము. (మొరొనై 7:15...17చూడుడి) ఏదైనా వారిని మంచి చేయుటకు మరియు క్రీస్తునందు నమ్మిక యుంచుటకు ప్రోద్బల పరచిన యెడల అది మంచి అని, అలా చేయని యెడల అది చెడు అని పిల్లలు తప్పకుండా అర్థము చేసుకొనునట్లు చూడుము. పిల్లలు ఈ కాగితమును జ్ఞాపకార్థముగా గృహమునకు తీసుకొని వెళ్లగోరవచ్చు.
2. పదమూడవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము మరియు అది కూడా మంచిని ఎంచుకొనుటకు ఏ విధముగా మార్గదర్శకమో చర్చించుము.
3. పరలోకపు తండ్రి సజీవుడై యున్నాడని సాక్ష్యము నిచ్చు ప్రకృతి లోని వస్తువుల యొక్క పటములను చూపుము. సమావేశ మందిరములోని లైబ్రరీలో ఈ క్రింది వాటి వంటి పటములను మీరు కనుగొనవచ్చును. సృష్టి - ప్రాణము గల జీవులు (62483) ప్రపంచము (62196), శరద్ ఋతువులోని పుష్పములను చూచుచున్న పిల్లలు (62270), ఒక పాపతో నున్న కుటుంబము (62307) మరియు మొదలగునవి. ఆ పటములను చూచినపుడు

వారు ఏ అనుభూతిని పొందిరో మరియు ఆ పటములు దేవునిని గూర్చి ఏ విధముగా సాక్ష్యమిచ్చుచున్నవో వ్యక్తపరచుటకు పిల్లలను ఆహ్వానించుము.

సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క దిగువ వ్యాఖ్యానమును చదివి చర్చించుము. మోసమును తప్పించుకొనుటకు మోర్మన్ యొక్క గ్రంథము బలమైన పరికరము ఏ విధముగా అగునో నొక్కి చెప్పుము.

(మోర్మన్ యొక్క గ్రంథము నందు), ఆ పుస్తకమును యథార్థముగా పఠించుట ప్రారంభించునపుడు మీ జీవితములలో ప్రవహించ నారంభించు ఒక శక్తి కలదు. శోధనను నిరోధించుటకు నీవు మరింత ఎక్కువ శక్తిని కనుగొందువు. మోసకరత్వమును తప్పించుకొనుటకు ఎక్కువ శక్తిని నీవు కనుగొందువు, తిన్నని ఇరుకైన మార్గమునందు నిలచి యుండుటకు శక్తిని నీవు కనుగొందువు (a witness and a warning page 21-22)

---

## ముగింపు

సాక్ష్యము

మనము ఆజ్ఞలను పాటించిన యెడల పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణలను అనుసరించిన యెడల, లేఖనములను అధ్యయనము చేసిన యెడల, జీవించియున్న ప్రవక్తను అనుసరించిన యెడల మోసగింపబడము అని సాక్ష్యమిమ్ము.

సూచించబడిన గృహ పఠనము

ఆల్మా 30:12...18, 37...56, 60 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునఃశ్చరణగా చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఇది నన్ను యేసు క్రీస్తు యందు నమ్మిక యుంచుటకు ఒప్పించునా?

మొరోనై 7:15–17 చూడుము

ఇది నన్ను యేసు క్రీస్తు యందు నమ్మిక యుంచుటకు ఒప్పించునా?

మొరోనై 7:15–17 చూడుము

ఇది నన్ను యేసు క్రీస్తు యందు నమ్మిక యుంచుటకు ఒప్పించునా?

మొరోనై 7:15–17 చూడుము

ఇది నన్ను యేసు క్రీస్తు యందు నమ్మిక యుంచుటకు ఒప్పించునా?

మొరోనై 7:15–17 చూడుము

ఇది నన్ను యేసు క్రీస్తు యందు నమ్మిక యుంచుటకు ఒప్పించునా?

మొరోనై 7:15–17 చూడుము

పాఠవ
21

# జోరమీయులు మరియు రామ్యంప్టమ్

**ఉద్దేశ్యము** తగ్గింపు తోను, యథార్థతతోను పరలోకపు తండ్రిని ఆరాధించుటకు పిల్లలకు నేర్పుట

**సిద్దపాటు** ఆల్మా 31; 34:1...30, 38...41 మరియు 35:1...9 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖిన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు బాగుగా సహాయపడునని మీరు భావించేప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

అవసరమగు సామాగ్రి:
- ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
- తినుటకు ఉపయోగించు రెండు జతల పాత్రలు
- పటము 4...36, జోరామీయులు మరియు రామ్యంప్టమ్

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభ ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము: నమ్మింప చేయు విందును చేయుము. ఆహారము లేకుండా రెండు ప్లేట్లు, రెండు గ్లాసులు మరియు రెండు జతల గిన్నెలు పెట్టుము. తినుచున్నట్లుగా నటించుము, మరియు రుచికరమైన ఆహారము విషయమై ఉత్సాహమును నటించుము. నీతో చేరుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము. ఖాళీ గిన్నెల నుండి ఆరగించుటకు ఈ పాఠములో వివరించబడిన జోరమీయులు యథార్థత లేని అబద్దపు ఆరాధన యొక్క ఖాళీ తనముతో పోల్చవచ్చును. శరీర బలమునకు తినకుండుట ఎంత మంచి చేయునో, ఆత్మీయ పోషణకు అటువంటి అబద్దపు ఆరాధన అంతే మంచిని చేయును. ఈ పాఠములో పిల్లలు దేవుని ఆరాధించుటకు సరియైన మరియు యథార్థమైన మార్గములను గూర్చి నేర్చుకొందురు.

లేఖిన వృత్తాంతము: ఆల్మా 31లో వ్రాయబడిన జోరమీయులు వృత్తాంతమును మరియు వారి తప్పుడు నమ్మకములను పంచుము (లేఖిన వృత్తాంతమును బోధించు పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) సరియైన సమయము నందు పటములను ఉపయోగించుము

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు: ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను మీరు పాఠమును సిద్దపరుచుచుండగా అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో

కలిసి తరగతిలో రెఫరెన్సులను బోధించుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- జోరమీయులు ఎవరు? (ఆల్మా 31:1...3, 8) సంఘము యొక్క బోధల నుండి వారు ఏ విధముగా పడిపోయిరి? (ఆల్మా 31:8...11)
- ఎలా, ఎప్పుడు మరియు ఎక్కడ జోరమీయులు ఆరాధించిరి? (ఆల్మా 31:13...18, 21...23) పరలోకపు తండ్రిని మరియు యేసు క్రీస్తును మనము ఏ విధముగా ఆరాధించవలెను?
- జోరమీయులు నమ్మిన కొన్ని సరికాని విషయములు ఏమిటి? (ఆల్మా 31:15...17). పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తు ఎవరు? మరియు వారు ఎట్లు ఉందురో తెలుసుకొనుటకు ఎందుకు ముఖ్యము?
- జోరమీయుల ప్రార్థనలు యధార్థత లేనివని మనము ఏ విధముగా ఎరుగుదుము? (ఆల్మా 31:23, 27) మన ప్రార్థనలను మరింత యథార్థవంతముగా మనము ఎలా చేయగలము?
- జోరమీయులు వారు ఇతరుల కంటే మేలైన వారని ఎందుకు తలంచిరి? (ఆల్మా 31:24...25, 27...28). ఏ విధములుగా కొన్ని మార్లు మనము ఇతరుల కంటే మేలైన వారమని తలంచు అవకాశము కలదు? గర్వము ఎందుకు తీవ్రత గల పాపము? (అది మనలను దేవుని నుండి మరలించి వేయును)
- సత్యము నుండి పడిపోయిన ప్రజలను చూచినపుడు ఆల్మా మరియు ఇతర నాయకులు ఏమనుకొనిరి? (ఆల్మా 31:19, 24, 30....31). సత్యము తెలియని వారికి మనము ఏ విధముగా సహాయము చేయగలము? తక్కువ - ఉత్సాహము గల సభ్యులకు మనము ఏ విధముగా సహాయము చేయగలము?
- జోరమీయులు వారి హృదయములను వేటిపై పెట్టిరి? (ఆల్మా 31:28) ఏ ప్రాపంచిక సంబంధమైన వస్తువులపై మీ వయస్సు పిల్లలు ఈ దినములలో తమ హృదయములు పెట్టిరి? మన హృదయములను ప్రాపంచిక సంబంధ విషయాలపై పెట్టుట ఎందుకు సరికాదు?
- అల్మా తనను గూర్చి మరియు అతని సహవాసులను గూర్చి ఏ విషయములలో ప్రార్థించెను? (ఆల్మా 31:31...35) ప్రత్యేకమైన విషయములను గూర్చి ప్రార్థన చేయుట ఏ విధముగా మన ప్రార్థనలను మరింత యథార్థవంతమైనవిగా చేయును?ఒక సమస్యలో ప్రార్థించుట నీకు ఏ విధముగా సహాయము చేసెను?
- అమ్యులెక్ యేసు క్రీస్తును గూర్చి ఏమి సాక్ష్యమిచ్చెను? (ఆల్మా 34:8) జోరమీయులు యేసు క్రీస్తు యొక్క సాక్ష్యమును ఏ విధముగా పొందిరి? (ఆల్మా 34:17)
- ఏ విధముగా మరియు ఎప్పుడు మనము ప్రార్థించవలెను? మనము దేనిని గూర్చి ప్రార్థించవలెను? (ఆల్మా 34:18...27). పరలోకపు తండ్రిని వారములో ప్రతి దినమూ ఏ విధముగా మనము ఆరాధించగలము?
- మన ప్రార్థనలు ప్రభావవంతమైనవిగా అగుటకు మనము ప్రార్థించిన తరువాత ఏమి చేయవలెను? (ఆల్మా 31:28)
- అమ్మోన్ యొక్క ప్రజలు (ఆంటై -నీఫై - లీహైయులు) వారితో కలిసిన జోరమీయులు ఏ విధముగా వ్యవహరించిరి? (ఆల్మా 35:9) ఒక క్రొత్త వ్యక్తితో లేక మన మధ్య నున్న పేదవారితో మనము ఏ విధముగా వ్యవహరించవలెను? ఇది ఏ విధముగా పరలోకపు తండ్రి కొరకు మన ప్రేమను చూపును? (మత్తయి 25:40; మోషైయ 2:17)

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా లేక పునఃశ్చరణ, సంక్షేపము లేక సవాలుగా ఏ సమయములోనైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక అంతకంటె ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది లేఖన రెఫరెన్సులను బోర్డుపై వ్రాయుము. ఈ వచనములలో జోరమీయుల తప్పుడు నమ్మకములను ఆల్మా మరియు జోరమీయులు సరియైన బోధనలతో కూడిన వచనములతో జత పరుచుమని పిల్లలను అడుగుము.

   ఆల్మా 31:16 (క్రీస్తు ఉండబోరని జోరమీయులు నమ్మిరి)
   ఆల్మా 31:20…23 (జోరమీయులందరు అదే ప్రార్థనను చేసిరి మరియు వారము అంతయు ఎప్పుడు ఆరాధించలేదు)
   ఆల్మా 31:24 (జోరమీయులు హృదయములను సంపదలపై పెట్టిరి)
   ఆల్మా 34:8 (జోరమీయులు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చెను)
   ఆల్మా 34:19…27 (మనము ఎల్లప్పుడు అన్ని విషయములను గూర్చి ప్రార్థన చేయవలెనని జోరమీయులు బోధించెను)
   ఆల్మా 34:28..29 (మన సంపదలను పేదలకు ఇయ్యవలెనని జోరమీయులు బోధించెను)

2. వారు అపహాస్యము చేయబడుచున్న యెడల వారే విధముగా భావింతురో పిల్లలను అడుగుము. జనులు గర్విష్టులై యుండు విధానములను చర్చించుము. లీహై యొక్క దర్శనములోని గొప్ప మరియు విశాలమైన భవనము లోకము యొక్క గర్వమును ప్రతిబింబించునని పిల్లలకు గుర్తు చేయుము. వినయముగా నుండుట గర్వము కలిగియుండుటకు వ్యతిరేకమని వివరించుము. వారు మరింత వినయముగల వారుగా అగుటకు ప్రయత్నించు ఒక మార్గమును ప్రతి బిడ్డా ఒక కాగితముపై వ్రాయునట్లు చేయుము.

3. ఈ క్రింది వచనములను లేదా పాఠములోని ఏవైనా ఇతర ముఖ్యమైన వచనములను చదివి గుర్తుంచుటకు పిల్లలను ఆహ్వానించుము (వారికి ముఖ్యమైన వచనము అంతా లేక భాగమును పిల్లలు కంఠస్తము చేయగోరవచ్చు)

   ఆల్మా 31:34…35
   ఆల్మా 34:8
   ఆల్మా 36:26…28
   ఆల్మా 34:38

## ముగింపు

**సాక్ష్యము**

మనము వినయముగా, యథార్థముగా, పరలోకపు తండ్రిని ఆరాధించిన యెడల ఆయన మనలను దీవించును మరియు మన ప్రార్థనలకు మనము జవాబులు పొందెదము అని సాక్ష్యమిమ్ము.

**సూచింపబడిన గృహ పఠనము**

ఆల్మా 31:8…25 మరియు 34:17…29 ను ఈ పాఠము యొక్క పునఃశ్చరణ గృహము వద్ద చదువుటకు పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# ఆల్మా విశ్వాసమును గూర్చి బోధించును

పాఠవ
22

**ఉద్దేశ్యము**

దేవుని యొక్క వాక్యము విశ్వాసము చేత పోషించబడినప్పుడు మన హృదయములలో యేసు క్రీస్తు నందు సాక్ష్యముగా ఎదుగునని పిల్లలకు బోధించుట.

**సిద్దపాటు**

1. ఆల్మా 32...33 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించవలెనని కోరుదురో నిర్ణయించుకొనుము. (మీ పాఠము లను పిద్దపరుచు కొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి సహాయపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. పాఠము యొక్క అంతములో ఉన్న దృశ్య సహాయకములను పరిశీలించి పాఠము సమయములో వాటిని ఏ విధముగా ప్రదర్శించవలెనని కోరుచున్నారో నిర్ణయించుకొనుము. ప్రతి వివరణను కాగితముపై ప్రతిని తయారు చేయుము. దళసరి కాగితముపై ప్రతి పటమును కాపీ చేయుము లేదా ప్రతి దృశ్య సహాయమును బోర్డుపైన గీయుటకు సిద్దపడుము.

   అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   వీలైనట్లయిన ప్రతి బిడ్డకూ ఒక విత్తనము
   పాఠము చివర ఉన్న దృశ్య సహాయము యొక్క, కాగితపు ప్రతి (విత్తనము, మొలకెత్తుతున్న విత్తనము, చిన్న మొక్క, చెట్టు, వర్షము, సూర్యుడు, మట్టి మరియు ఎరువు)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ప్రతి బిడ్డకూ ఒక విత్తనమును ఇయ్యుము, విత్తనము యొక్క దృశ్య వివరణను చూపుము లేక బోర్డుపై ఒక విత్తనమును గీయుము.

- విత్తనము ఏమి కాగలదు? (ఒక మొక్క లేక చెట్టు, విత్తనము యొక్క రకముపై ఆధారపడి)
- ఒక విత్తనము పెరుగుట ప్రారంభించ కలుగుటకు ముందు ఏమి జరుగ వలెను? (మొలకెత్తుతున్న విత్తనము యొక్క దృశ్య వివరణను చూపుము లేదా ఒక దానిని బోర్డుపై గీయుము)

- ఒక చెట్టు చిన్నగా ఉన్నప్పుడు ఏ విధముగా కనపడును? (చిన్న మొక్క యొక్క దృశ్య వివరణను చూపుము లేదా బోర్డుపై ఒక దానిని గీయుము) అది ఎదిగినపుడు ఏ విధముగా కనబడును? (ఒక చెట్టు యొక్క దృశ్య వివరణను చూపుము లేక బోర్డుపై గీయుము)
- ఒక మొక్కగా లేదా చెట్టుగా ఎదుగుటకు సహాయము చేయుటకు ఏ పోషణ ఒక విత్తనమునకు అవసరము? (పోషణ అనగా వాటిని జీవములో మరియు ఆరోగ్యవంతముగా ఉంచి పెరుగుటకు సహాయము చేయు నీరు, ఎరువు, సూర్యరశ్మి, మరియు మట్టి వంటిది. సూర్యుడు, వర్షము, మట్టి, మరియు ఎరువు లు కల దృశ్య వివరణను విత్తనము యొక్క పటము దగ్గర పెట్టుము.

ఈ పాఠములో వారు ఏ విధముగా బలమైన సాక్ష్యమును పొందగలరో నేర్చుకుందురని పిల్లలకు వివరించుము. పాఠములో ప్రతి నియమమును మీరు చర్చించు చుండగా వృద్ధిని కలుగచేయు ఉత్సాహక కార్యక్రమము 1 లోని పదముల చీటీలను మీరు ఉపయోగించవచ్చును.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 32...33 నుండి ఆల్మా జోరమీయులకు బోధించు వృత్తాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమునుబోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) మంచి పోషణ మరియు సంరక్షణ పొందినవిత్తనము ఫలముల నిచ్చు వృక్షము అగు విధముగానే మన హృదయములలో నాటబడి మరియు సరియైన విధముగా పోషించబడిన దేవుని వాక్యము బలమైన సాక్ష్యముగా అభివృద్ధి చెందును.

**చర్చ మరియు అన్వయము ప్రశ్నలు**

మీరు పాఠములను సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

గత పాఠములో పిల్లలు ధనికులు మరియు గర్విష్టులు అయిన జోరమీయులు గూర్చి నేర్చుకొనిరని వివరించుము

- పేదవారైన జోరమీయులు ఎందుకు వినయము కలవారిగా నుండిరి? (ఆల్మా 32:2..3) ప్రజలను సువార్తను వినుటకు తగినంత వినయము కలవారిగా చేయు కొన్ని శ్రమలు ఏవి?
- “హృదయములలో పేదవారిగా నుండుట” అనగా నేమి? (వినయముగా, బోధింపబడు వారిగా, నిజముగా పశ్చాత్తాపము చెంది మరియు గర్వము నుండి విముక్తులై)
- పేదవారిగా నుండుట ఈ ప్రజలకు ఏ విధముగా ఆశీర్వాదకరముగా నుండెను? (ఆల్మా 32:12...13). శ్రమలచే లేక పేదరికములో బాధపడుచూ లేకున్ననూ జనులు వినయముగా నుండవచ్చును కానీ కొన్ని మార్లు సంపదలతో నున్న మనుష్యులు గర్విష్టులగుదురు. మనము సువార్తను బోధించబడినపుడు వినయము కలిగి యుండుట మనకు ఎందుకు అవసరము?
- విశ్వాసము అనగా నేమి? (ఆల్మా 32:21). సువార్త యొక్క సాక్ష్యమును అభివృద్ధి పరుచుకొనుటకు మనము తప్పక విశ్వాసమును కలిగియుండవలెను? (ఆల్మా 32:26). సాక్ష్యము పొందుటకు సమయము తీసుకొనునని వివరించుము. ఆజ్ఞలను

పాటించుట అవి సత్యము అవి మనము సాక్ష్యము పొందుటకు సహాయము చేయును.

- విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు ఏమి చేయమని ఆల్మా మనకు చెప్పెను? (ఆల్మా 32:27). నమ్మిక యుంచుటకు మన కోరికను వృద్ధి చేసుకొనుటకు మనము ఏమి చేయగలము?
- ఆజ్ఞలకు విధేయత చూపుట ఏ విధముగా దేవుని యొక్క వాక్యముపై "ప్రయోగము" అనగా మీకు ఖచ్చితముగా తెలియని దానిని ప్రయత్నించుట. మనము ప్రయోగము చేసినపుడు లేక బుద్ధి వాక్యము వంటి ఆజ్ఞలను పాటించినపుడు మన విధేయతకు మనము దీవెనలు పొందెదము మరియు మన సాక్ష్యములు బలపడును. ఆజ్ఞలకు మీ విధేయత ద్వారా ఏ విధముగా మీ విశ్వాసము పెరిగినది?
- మన సాక్ష్యములు వృద్ధి చెందునట్లు మనము ఏ విధముగా దేవుని వాక్యమును మన హృదయములలో నాటగలము? (క్రమముగా లేఖనములను చదువుట ద్వారా. ప్రైమరీలో, సంస్కారపు కూడిక యందు మరియు కుటుంబ సాయంకాలపు కూడిక యందు ప్రార్థించుట, మరియు స్థిరముగా సువార్త సూత్రములను మన జీవితములలో అన్వయించుకొనుట ద్వారా)
- మంచి విత్తనము, లేక సువార్త యొక్క ఒక సాక్ష్యము మన లోపల పెరుగుట ప్రారంభమగుచున్నది అని మనము ఎలా తెలుసుకోగలము? (ఆల్మా 32:28, 34). వారి సాక్ష్యములను పంచి, వారు వాటిని ఎలా పొందిరో వివరించమని తరగతి సభ్యులను ఆహ్వానించుము. పిల్లలను సాక్ష్యములు పొంది, వాటిని బలపరుచుకొనమని ప్రోత్సహించుము. వారు విశ్వాసము కలిగియుండిన యెడల వారు సువార్త యొక్క బలమైన సాక్ష్యము పొందగలరని వారికి హామీ ఇయ్యుము.
- ఒక విత్తనమును పోషించుట అనగా అర్థము ఏమిటి? (పోషించుట అనగా ఆహారము నిచ్చుట లేదా జాగ్రత్త వహించుట) సువార్త యొక్క మన సాక్ష్యములను పోషించుటకు మనము ఏ లక్షణములను తప్పక కలిగియుండవలెనని ఆల్మా మనకు చెప్పెను? (ఆల్మా 32:41...42)
- విశ్వాసము మరియు ఒక సాక్ష్యమును వృద్ధి చేసుకొనుట యందు సహనము మరియు పరిశ్రమ అవసరమని మీరు ఎందుకు అనుకొనుచున్నారు? లేఖనములను అధ్యయనము చేయుట ఏ విధముగా మన విశ్వాసమును మన సాక్ష్యమును బలపరచగలదు? (ఆల్మా 33:14)
- ఏ ముఖ్యమైన బోధన మన సాక్ష్యములో తప్పక భాగమై యండవలెను? (ఆల్మా 33:22)
- ఒక బలమైన సాక్ష్యము ఏ విధముగా ఒక చెట్టు వంటిది? (ఆల్మా 33:23) ఒక సాక్ష్యమును కలిగియుండుట నిత్య జీవమును పొందుటకు ఏ విధముగా మీకు సహాయము చేయును? మీ సాక్ష్యము ఏ విధముగా మీ సమస్యలను సాధించుట సులభతరము చేసినదో మరియు మీకు ఆనందము తెచ్చినదో మీరు చెప్ప గోరవచ్చు.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సమయములో పునర్విమర్శనము, సంగ్రహము లేక సవాలు ఏ సమయములోనైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములో ఒకటి లేక అంతకంటే ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

ఈ క్రింది పదములు వ్రాయబడిన చీటీలను తయారు చేయుము
దేవుని యొక్క వాక్యము
యేసు క్రీస్తు యొక్క సాక్ష్యము
ప్రార్థించుము
లేఖనములను అధ్యయనము చేయుము
ఆజ్ఞలకు విధేయత చూపుము
సేవ చేయుము

పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు బోధించు చుండగా ఆల్మా 32లో దేవుని వాక్యము ఒక విత్తనముతో పోల్చబడినదని వివరించుము. "దేవుని వాక్యము" అను పదము ఉన్న చీటీని విత్తనము యొక్క దృశ్య వివరణపై ఉంచుము. (ఈ లేఖనములో, దేవుని వాక్యము అనగా సువార్త లేదా యేసు క్రీస్తు యొక్క బోధనలు) అని వివరించుము. విత్తనము చెట్టుగా ఎదిగినట్లు మనము దేవుని వాక్యమును నేర్చుకొని విధేయత చూపినచో మనము సువార్త యొక్క బలమైన సాక్ష్యమును పొందుదుము.

1. "యేసు క్రీస్తు యొక్క సాక్ష్యము" అను పదము ఉన్న చీటీని చెట్టు యొక్క దృశ్య వివరణపై ఉంచుము. విత్తనము చెట్టుగా ఎదుగుటకు పోషణ మరియు సంరక్షణ అవసరమైనట్టుగానే సువార్త యందు మన సాక్ష్యము బలముగా ఎదుగుటకు విశ్వాసము మరియు సంరక్షణ అవసరము. వారి సాక్ష్యములను బలమైనవిగా చేయుటకు వారు ఏమి చేయగలరో పిల్లలను అడుగుము. వారు సమాధానమిచ్చినపుడు "ప్రార్థించుము ", "లేఖనములను అధ్యయనము చేయుము ", "ఆజ్ఞలకు విధేయత" మరియు "సేవ చేయుట" చీటీలను చేయుము, ఒక చెట్టును సంరక్షించు విషయాల యొక్క దృశ్య వివరణల వద్ద ఉంచుడి.

2. ఈ పాఠమునకు సంబంధించిన కొన్ని పదములను కాగితములపై వ్రాసి కాగితములను ముక్కలుగా కత్తిరించి విడి, విడిగా పజిల్స్‌ను తయారు చేయుము. ఆ పదములలో దీనత్వము, కోరిక, పోషణ, విధేయత మొదలగునవి ఉండవచ్చును. మీ వద్ద ఉన్న పదములను బట్టి వీలైనన్ని సమూహములుగా తరగతిని విభజించుము. ఒక సమూహము పదమును చేరినట్లయిన ఆ సమూహము నుండి ఒక బిడ్డను, ఆ పదము గూర్చి పాఠము ఏమి బోధించినదో పునర్విమర్శన చేయుము.

3. ఉపవాసము, దశమ భాగము, లేక బుద్ధి వాక్యము వంటి సువార్త సూత్రములను కాగితపు భాగములపై ఒకొక్క దానిపై ఒకటి వ్రాసి సిద్ధము చేయుము. ఆ బిడ్డ దానిని చూడకుండా ప్రతి బిడ్డకూ వెనుక ఒకొక్క కాగితమును పిన్ను లేదా టేపుతో అతికించుము. ఆ పిల్లలు ఆ సూత్రము ఏమిటో కనుగొను ప్రయత్నముగా ఇతర పిల్లలను ప్రశ్నలు అడుగనిమ్ము, లేదా తరగతిలో మిగిలిన పిల్లలను వారికి కిటుకుల ను ఇయ్యనీయుము ఆ బిడ్డ దానిని సరిగా ఊహించిన తరువాత, అతనిని లేక ఆమెను ఎవరైనా ఆ సూత్రము యొక్క సాక్ష్యమును ఏ విధముగా పొందగలరో అడుగుము. ప్రతి సందర్భములోనూ ప్రార్థించుట మరియు ఆ సూత్రమును జీవించుట సమాధానములలో తప్పని సరిగా చేర్చబడవలెను.

---

## ముగింపు

సాక్ష్యము



పిల్లలు కనుక చిన్న తనములోనే దేవుని యొక్క వాక్యమును మరియు ఆజ్ఞలకు విధేయత చూపుటను నేర్చుకొనినట్లయితే వారు యేసు క్రీస్తు యొక్క సువార్త యొక్క




సత్యమును గూర్చి బలమైన సాక్ష్యమును పొందుదురు అని సాక్ష్యమియ్యుము. రక్షకుని యందు మరియు ఆయన సువార్త యందు మీ విశ్వాసమును గూర్చి మీ భావములను పంచుకొనుము.

సూచించబడిన గృహ పఠనము

ఆల్మా 32:21...22, 26...28, 40... 43 మరియు 33:14...23 ను ఈ పాఠము యొక్క పునర్విమర్శనము గృహము వద్ద చదువుటకు పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఎరువు




# ఆల్మా అతని కుమారులైన హీలమన్ మరియు షిబ్లోన్ సలహా నిచ్చును

పాఠవ
23

**ఉద్దేశ్యము**

లేఖనములు మనకు ఈ జీవితములో ఆనందమునకు మూలములు గాను మరియు మన పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు నిత్య జీవితము పొందుటకు మార్గదర్శకములు గాను ఇవ్వబడెను అని పిల్లలకు బోధించుట.

**సిద్దపాటు**

1. ఆల్మా 37...38 ను ప్రార్ధనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెనని అనుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యము ను ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. ప్రతి బిడ్డకూ (వీలైనట్లయిన) "లేఖనములు" (పాఠము యొక్క అంతములో) కరపత్రము యొక్క ప్రతిని సిద్దము చేయుము

   "నిత్య జీవితము" అను పదము ఉన్న చీటీని తయారు చేయుము.

   అవసరమగు సామాగ్రి:
   
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   
   యేసు క్రీస్తు యొక్క చిన్న పటము, లేదా యేసు క్రీస్తు అని వ్రాయబడిన చీటీ
   
   పటము 4...9, క్రీస్తు అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572), మరియు 4...15, లియహోనా (సువార్త చిత్ర పటముల సముదాయము 302, 62041)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్ధన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

యేసు క్రీస్తు యొక్క చిన్న పటమును లేక "యేసు క్రీస్తు" అను పదము ఉన్న చీటీని తరగతి ప్రారంభమగుటకు ముందు తరగతి గదిలో ఎక్కడైనా దాయుము. "నిత్య జీవితము" అను పదములు గల చీటీని ప్రదర్శించుము. సంఘము యొక్క సభ్యులుగా మనము ఈ జీవితములో ఆనందమును కనుగొనగోరుచున్నాము. పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు దేవుని యొక్క సమక్షములో ఎప్పటికీ కుటుంబములుగా జీవించుట మరియు నిత్య జీవితమును పొందుటను కోరుచున్నామని వివరించుము. నిత్య జీవితము ఆయన పిల్లలకు దేవుడిచ్చిన గొప్ప బహుమానము అని పిల్లలు అర్థము

చేసుకొనుటకు సహాయము చేయుము. ఆయనలో నిత్యమూ జీవించుటకు మనము యోగ్యులముగా నుండవలెనని పరలోకపు తండ్రి కోరుచున్నాడు. వారికి నిత్య జీవితము పొందుటకు సహాయము చేయుగోరుచున్న ఒక వ్యక్తి యొక్క చిన్న పటము లేక (పదము వ్రాయబడిన చీటీ) గదిలో ఒక ప్రదేశములో దాయబడియున్నది అని పిల్లలకు చెప్పుము. పటమును వెదకుటకు (పదము వ్రాయబడిన చీటీ) పిల్లలకు 30 సెకెన్లు సమయము నియ్యుము. మనలను నిత్యజీవితమునకు నడిపించుటకు పరలోకపు తండ్రి ఒక మార్గదర్శకుడిని ఇచ్చెనని పిల్లలకు గుర్తు చేయుము. అవసరమైనట్లయిన సహకరించు సూచనలు ఇయ్యుము.

దాచబడిన "యేసు క్రీస్తు "యొక్క పటము (పదము వ్రాయబడిన చీటీను పిల్లలు కనుగొనిన తరువాత వారికి యేసు క్రీస్తు యొక్క పెద్ద పటమును మరియు మీ లేఖనములను చూపుము. యేసు క్రీస్తును గూర్చి మనము నేర్చుకొని మరింతగా ఆయన వలె తయారై మన పరలోకమందున్న తండ్రి యొద్దకు తిరిగి చేరులాగున మనకు సహాయము చేయుటకు మార్గదర్శకముగా మనకు లేఖనములు ఇయ్యబడినవని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

సూచించబడిన పటములను ఉపయోగించి ఆల్మా 37...38 లో కనుగొనబడు 'అతని కుమారులైన హీలమన్ మరియు షిబ్లోన్ లకు ఆల్మా సలహానిచ్చు వృత్తాంతమును బోధించుము. లేఖనములను గూర్చి మరియు అవి మనకు ఏ విధముగా మార్గదర్శకములు కాగలవు అను దానిని గూర్చి ఆల్మా యొక్క బోధలను వక్కాణించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించుము, మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు**

మీ పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- మోర్మన్ యొక్క గ్రంథము లోని ప్రవక్తలకు కంచు పలకలను పొంది వాటిని రక్షించుట ఎందుకు ముఖ్యమై యుండెను? (ఆల్మా 37:4, 8 పాఠము 3 చూడుము)
- లీహైకు లియహోనా ఎందుకు ఇవ్వబడెను? అది ఏ విధముగా పని చేసెను? (1నీఫై 16:10, 28)
- లేఖనములు ఏ విధముగా లియహోనా వంటివి (ఆల్మా 37:44...45) లేఖనములు పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి ఆయనలో చేరి నివసించుటకు ఏ విధముగా మనకు సహాయము చేయును?
- లేమనీయులకు వారు పశ్చాత్తాపపడునట్లు చేయు దేనిని లేఖనములు బోధించెను? (ఆల్మా 37:9)
- ఆల్మా తన కుమారుడు హీలమన్ ను ప్రజలకు ఏమి బోధించమని అడిగెను? (ఆల్మా 37:32...34) శోధనలను మనము ఏ విధముగా జయించగలము?
- హీలమన్ "నీ యౌవనమందు జ్ఞానమును నేర్చుకొనుము" అని సలహా ఇచ్చినపుడు ఆల్మా యొక్క అర్థమేమి? (ఆల్మా 37:35) మన యౌవనము సువార్తను జీవించుట ఎందుకు ఎంతో ముఖ్యము?

- ప్రార్థనను గూర్చి ఆల్మా హీలమన్ కు ఏమని బోధించెను? (ఆల్మా 37:36...37). ఎలా మరియు ఎప్పుడు నీవు ప్రార్థించవలెను? "చివరి దినమున పైకెత్తబడుట" అనగా అర్థము ఏమి? ఇది ఆజ్ఞలు పాటించిన వారు అందరూ పరలోకపు తండ్రి యొక్క సమక్షమునకు ప్రవేశించి నిత్యము ఆయనతో జీవించు సమయము అయినట్టి చివరి తీర్పును గూర్చి చెప్పుచున్నది అని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.
- ఆల్మా యొక్క కుమారుడైన షిబ్లోన్ అతనికి ఏ విధముగా గొప్ప ఆనందమును తెచ్చెను? (ఆల్మా 38:2...4). ఆజ్ఞలకు నీ యొక్క విధేయత ఏ విధముగా నీ తల్లిదండ్రులకు సంతోషమును తెచ్చును?
- గర్వము అనగా నేమి? (ఆల్మా 38:11 వినయముగా లేకుండుట లేక బోధింపబడు వారిగా లేకుండుట. గర్విష్టులైన ప్రజలు వారు ఇతరుల కంటె ముఖ్యులు అని అనుకొందురు. గర్విష్టులైన వారు పరలోకపు తండ్రి చిత్తము కాక తమ చిత్తమును అనుసరించెదరు. మన తప్పులను అంగీకరించుట మరియు సరిచేసుకొనుటను నేర్చుకొనుట ఏ విధముగా మనలను పరలోకపు తండ్రికి దగ్గరగా తీసుకువచ్చును. ఆత్మ స్తుతి అనగా నేమి?
- అతడు తన కుమారునికి బోధించిన విషయములు ఆల్మా ఏ విదముగా ఎరుగును? (ఆల్మా 38:6...8). ఆల్మాకు చేసినట్లు పరిశుద్ధాత్మ మనకు బోధించి సహాయము చేయకలుగుటకు మనము ఏమి చేయవలెను? ఏది సరియైనదో దానిని చేయుటకు పరిశుద్ధాత్మ నీకు ఏ విధముగా బోధించినది లేక సహాయము చేసినది?
- ఆల్మా షిబ్లోన్ యేసు క్రీస్తును గూర్చి ఏమని సాక్ష్యము ఇచ్చెను? (ఆల్మా 38:9). అటువంటి సాక్ష్యమును పొందుటకు మనకు సహాయము చేయుటకు మనము లేఖనములను ఏ విధముగా ఉపయోగించగలము? వాటిని ప్రతి దినము చదివి ధ్యానించుట, వాటిని అర్థము చేసుకొనుటకు ఆత్మ యొక్క సహాయమును వెదకుట, మరియు వాటిని మన స్వంత అనుభవములకు మరియు సందర్భములకు వ్యక్తిగత అన్వయము చేసుకొనుట.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠము సందర్బముగా పునర్విమర్శనము లేక సవాలుగా ఏ సమయములోనైనా మీరు ఉపయోగించవచ్చును.

మనకు లేఖనములు ఇవ్వబడుటకు ఒక కారణము, మన సమస్యలను జయించి మరియు పరిష్కరించుటకు సహాయము చేయుట అని వివరించుము. ప్రతి తరగతి సభ్యునికి వ్రాయబడిన నాలుగు సందర్బముల యొక్క ప్రతిని ఇయ్యుము. ప్రతి బిడ్డనూ ఒక భాగస్వామితో కలిసి జాబితా చేయబడిన లేఖనములు ఏ విధముగా ఒకొక్క సందర్బములో సహాయము చేయునో నిర్ణయించుటకు పనిచేయమని అడుగుము. ఈ క్రింద ఇవ్వబడిన నాలుగు సందర్బములు కేవలము ఉదాహరణలు మాత్రమే. మీ తరగతిలో పిల్లలకు మేలుగా సంబంధించు ఇతర వాటిని మీరు ఉపయోగించవచ్చును. (ఒకొక్క సందర్బమునకు ఒకటి కంటే ఎక్కువ లేఖనములు అన్వయము కావచ్చును.)

జిమ్ బాప్తీస్మము తీసికొనినప్పుడు అతని కుటుంబము అతనితో ఆగ్రహముగా నుండెను. పూర్తి సమయమపు మిషనరీగా సేవ చేయుటకు పిలుపును అంగీకరించమని జిమ్‌ను బిషప్పు అడిగినప్పుడు, జిమ్ వద్ద సరిపడు డబ్బు లేదు.

షెల్లి ఒక ముఖ్యమైన నిర్ణయము చేయవలసి యుండెను, కానీ ఎంతో మందితో మాట్లాడిన తరువాత కూడా ఏమి చేయవలెనో ఆమె నిర్ణయించలేకుండెను.

హీథర్ యొక్క స్నేహితులు తరచుగా ఆమె చేత వారితో కలిసి షాపులో దొంగతనము చేయుటకు తీసుకు పోవుటకు ప్రయత్నము చేయు చుండిరి. ఆమె తిరస్కరించినపుడు వారు ఆమెను ఎగతాళి చేయుచుండిరి.

నియమిత సమయములో పూర్తి చేయుటకు కష్ట సాధ్యమైన పని డఫ్ కు పాఠశాలలో ఇవ్వబడెను.

ఆల్మా 26:12, 1నీఫై 3:7, ఆల్మా 37:37, 1నీఫై 17:3

ఈ క్రింది పదములను ఆల్మా 37 నుండి రెండు విడి కాగితముల పైకి కాపీ చేయుము.

"నీ యౌవనము నందు జ్ఞానమును నేర్చుకొనుము" అవును దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు నీ యౌవనమందు నేర్చుకొనుము" (ఆల్మా 37:35)

"నీ పనులన్నిటిలో ప్రభువుతో ఆలోచన చేయుము, ఆయన నిన్ను మేలు కొరకు నడిపించును" (ఆల్మా 37:37)

ప్రతి లేఖనమునూ విడి పదములుగా కత్తిరించుము. మొదటి లేఖనమును ఒక పాత్రలో మరియు రెండవ దానిని ఇంకొక దానిలో వేయుము, మరియు వాటిని తరగతి ముందు ఉంచుము. తరగతిని రెండు గుంపులుగా విభజించుము. ప్రతి గుంపుకూ ఒక కాగితం మరియు పెన్సిలు ఇయ్యుము.ప్రతి గుంపు నుండి ఒకొక్కరిగా పాత్ర వద్దకూ వచ్చి ఒక పదమును తీసుకొని వెళ్ళనీయుము. తరువాతి వ్యక్తి  కూడా అదే విధముగా దానిని చేయవలెను. ప్రతి గుంపు ఆ పదములను సరియైన క్రమములో అమర్చుదురు. పిల్లలకు సహాయము అవసరమైన యెడల వారికి లేఖనపు రెఫరెన్సులను ఇయ్యుము. గుంపులు వారి లేఖనములను గుర్తించినపుడు వారు వాటిని వ్రాసి కంఠస్తము చేయవచ్చును. ముగింపులో, ప్రతి గుంపు వారి లేఖనమును ముక్త కంఠముతో ఒప్పగించి చెప్పవచ్చును.

తరగతితో కలిసి 1నీఫై 16:28ను చదువుము. "మరియు ఇది జరిగెను, ఆ గోళమందున్న ముళ్ళు వాటి యెడల మేము చూపిన విశ్వాసము మరియు శ్రద్ధ మరియు లక్ష్యములను బట్టి, అవి పనిచేసెనని నీఫైయను నేను చూచితిని" లీహైకు మరియు అతని కుటుంబమునకు లియహోనా ఏ విధముగా పనిచేసెనో చర్చించుడి. తరగతి సభ్యులను మూడు గుంపులుగా విభజించండి మరియు ప్రతి గుంపునకు మూడు పదములలో ఒక దానిని (విశ్వాసము, శ్రద్ధ లేదా చెవి యొగ్గుట) నిర్వచనముతో సహా ఇయ్యుము.

విశ్వాసము: అదృశ్యమైనవి మరియు సత్యమైన వాటి యందు నమ్మకము
శ్రద్ధ: దేనినైనా సాధించుటకు సమర్పణతో కూడిన యత్నమునకు; చెవియొగ్గుట; ఆసక్తి కనపరుచు; దృష్టి పెట్టు

ప్రతి గుంపునూ వారి పదము యొక్క అర్థమును చర్చించనీయుడి,మరియు ఆ సూత్రము ఏ విధముగా వారికి పరలోకపు తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు లేఖనములు మార్గదర్శకములుగా ఉపయోగించుటలో సహాయపడునో

చర్చించనీయుము. దృశ్యాత్మకముగా వివరించుటకు వారిని ఒక ఉదాహరణను ఆలోచించ ప్రయత్నము చేయనీయుము. రెండు లేక మూడు నిమిషముల తరువాత ఆ సూత్రము లేఖనములను లియహోనా గా ఉపయోగించుటకు ఏ విధముగా వారికి సహాయము చేయునో తరగతికి వివంచుటకు ప్రతి గుంపును ఎవరినైనా ఒకరిని ఎంచుకొననీయుము.

వార్డు మెంబరును ఒకరిని మీ తరగతికి వచ్చి అతనికి లేక ఆమెకు ఎప్పుడైనా లేఖనములు నడిపింపును లేక ప్రార్థనలకు జవాబులను ఇచ్చిన అనుభవమును పంచమని ఆహ్వానించుము.

ఎనిమిదవ విశ్వాస ప్రమాణమును చదివి చర్చించుము. పరలోకమందున్న మన తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు లేఖనములు ఏ విధముగా మనకు సహాయపడునో నొక్కి చెప్పుము. ఎనిమిదవ విశ్వాస ప్రమాణము యొక్క పటమును మీరు ఉపయోగించవచ్చు. (65008)

---

## ముగింపు

**సాక్ష్యము**

అనుదినమూ లేఖనములు చదువుట, మన సమస్యలను పరిష్కరించుటకు, శోధనలు జయించుటకు మరియు ఇరుకైన మరియు సంకుచితమైన మార్గముపై నిలిచి, పరలోకమందున్న మన తండ్రి యొద్దకు తిరిగి చేరి మరియు నిత్యజీవితమును పొందుటకు సహాయము చేయును, అని సాక్ష్యమియ్యుము.

పిల్లలకు ప్రతి ఒక్కరికి కరపత్రము యొక్క ఒక ప్రతిని ఇయ్యుము. దానిని వారి లేఖనములలో బుక్ మార్కుగా పెట్టమని సూచించుము.

**సూచించబడిన గృహ పఠనము**

ఆల్మా 37:33...47 మరియు 38:1...12 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనము చదువమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# లేఖనములు

పరలోకమందున్న నా తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు మరియు నిత్య జీవితమును పొందుటకు నా మార్గదర్శి

1. నేను లేఖనములను అనుదినమూ చదివి ధ్యానింతును
2. వాటిని అర్థము చేసుకొనుటకు ఆత్మ యొక్క సహాయమును నేను కోరుదును.
3. నేను లేఖనములను నా స్వంత అనుభవములు మరియు సందర్భములతో పోల్చెదను.


# లేఖనములు

పరలోకమందున్న నా తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు మరియు నిత్య జీవితమును పొందుటకు నా మార్గదర్శి

1. నేను లేఖనములను అనుదినమూ చదివి ధ్యానింతును
2. వాటిని అర్థము చేసుకొనుటకు ఆత్మ యొక్క సహాయమును నేను కోరుదును.
3. నేను లేఖనములను నా స్వంత అనుభవములు మరియు సందర్భములతో పోల్చెదను.

# లేఖనములు

పరలోకమందున్న నా తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు మరియు నిత్య జీవితమును పొందుటకు నా మార్గదర్శి

1. నేను లేఖనములను అనుదినమూ చదివి ధ్యానింతును
2. వాటిని అర్థము చేసుకొనుటకు ఆత్మ యొక్క సహాయమును నేను కోరుదును.
3. నేను లేఖనములను నా స్వంత అనుభవములు మరియు సందర్భములతో పోల్చెదను.

# లేఖనములు

పరలోకమందున్న నా తండ్రి యొద్దకు తిరిగి చేరుటకు మరియు నిత్య జీవితమును పొందుటకు నా మార్గదర్శి

1. నేను లేఖనములను అనుదినమూ చదివి ధ్యానింతును
2. వాటిని అర్థము చేసుకొనుటకు ఆత్మ యొక్క సహాయమును నేను కోరుదును.
3. నేను లేఖనములను నా స్వంత అనుభవములు మరియు సందర్భములతో పోల్చెదను.

# ఆల్మా అతని కుమారుడైన కొరియాంటన్‌కు సలహానిచ్చును

పాఠము
24

**ఉద్దేశ్యము** మన ఎంపికలపై ఆధారపడి మంచి మరియు చెడు పరిణామములు ఉండునని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 39 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించగోరుదురో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట "vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొనునట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమములో జాబితా చేయబడిన వస్తువుల పటమును తయారు చేయుము, లేక వాటిని బోర్డుపై వ్రాయుము.
4. అవసరమగు సామాగ్రి: ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభ ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

వారు ఒంటరిగా ఒక తెప్పపై ఒక మహా సముద్రము మధ్యన ప్రయాణించు చున్నట్లు ఊహించుకొనమని పిల్లలను అడుగుము. తెప్ప నీటిలో కొంచెం మునిగి ప్రయాణించు చున్నది కావున వారి బరువును వారు తగ్గించవలసియుండెను. వారి వద్దనున్న సరుకులలో రెండు వస్తువులను మినహా మిగిలిన వాటిని వారు బయట పడవేయవలెను.

ఈ క్రింది జాబితా నుండి వారు ఉంచుకొనగోరు రెండు వస్తువులను ఎంచుకొనమని పిల్లలను అడుగుము

- లైఫ్ జాకెట్
- ప్రథమ చికిత్స పెట్టె
- బంగారముతో నిండిన పెట్టె
- చేపలు పట్టు గాలము, ముల్ల, త్రాడు
- డజను సీసాల మంచి నీరు యొక్క పెట్టె
- టూవే - రేడియో
- అత్యవసర వెలుగు యొక్క పెట్టె
- సొరచేపలను తిప్పికొట్టు నది ఉన్న పెద్ద డబ్బా

ఎంపికలను బోర్డుపై జాబితా చేయుము మరియు పిల్లలను వారి ఎంపికలకు కారణములను వివరించమని అడుగుము. ఈ ప్రోత్సాహక కార్యక్రమములోని ఎంపికలు గందరగోళమును సృష్టించవలెను. భవిష్యత్తులో ఏమి జరుగునో వారికి తెలియదు కనుక ఎంపిక చేసుకొనుట కష్టతరము అయ్యెనని చూపించుము. వారు మునిగిపోయి లైఫ్ జాకెట్ అవసరము కావచ్చును. దాహమైనపుడు నీరు అవసరము కావచ్చును, ఆకలి అయి చేపలు పట్టు గాలము అవసరము కావచ్చును, సహాయము అడుగుటకు రేడియో అవసరము కావచ్చును, గాయమునకు గురి అయి ప్రథమ చికిత్స పెట్టె అవసరము కావచ్చును, రాత్రి సమయములో రక్షింపబడుటకు వెలుగు అవసరము కావచ్చును, లేక తరువాతి కొద్ది గంటలలో రక్షింపబడి మరియు నిధిని తమ వద్దనే ఉంచుకొనినట్లయితే బాగుండునని అనుకోవచ్చును.

జీవితములో మనము చేయుటకు ఎన్నో కష్టతరమైన ఎంపికలు కలిగియున్నామని వివరించుము. కానీ మనకు సహాయము చేయుటకు మన పరలోకపు తండ్రి ఆజ్ఞలను ఇచ్చియున్నాడని వివరించుము. ఈ పాఠము ఎంపికలను చేయుటను గూర్చి.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 39 నుండి అతని కుమారుడైన కొరియాంటన్‌కు సలహా నిచ్చు వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము.) గమనిక: ఆల్మా 39:3...6 లో ప్రత్యేకముగా నున్న దానిని బోధించవద్దు. కొరియాంటన్ జోరమీయుల మధ్య మిషను పై ఉండగా చాలా తీవ్రమైన పాపమును చేసెను. అవి కేవలము సంక్షిప్తముగా వివరించుము. కొరియాంటన్ యొక్క పాపము యొక్క స్వభావము ఏమిటి అని పిల్లలు ప్రశ్నించిన యెడల దానిని వారి తల్లిదండ్రులతో చర్చించమని సూచించుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- కొరియాంటన్ యొక్క సహోదరుడు అతనికి ఎట్టి ఉదాహరణగా నుండెను? (ఆల్మా 39:1). ఒక నీతివంతమైన ఉదాహరణ కొరకు నీవు ఎవరి వైపు చూచెదవు? వారు నీతివంతమైన ఏ ఎంపికలు చేసియున్నారు?
- ఆల్మా, కొరియాంటన్ యెడల ఆనందకరముగా లేడని ఎందుకు చెప్పెను? (ఆల్మా 39:2) కొరియాంటన్ అతని తండ్రి యొక్క మాటలకు చెవి యొగ్గలేదు అనగా నేమి? (కొరియాంటన్ ఆల్మాకు విధేయత చూపకుండెను) మనము మన తల్లిదండ్రులకు ఎందుకు విధేయులమై యుండవలెను? ఆత్మ స్తుతి చేసుకొనుట అనగా నేమి? (గొప్పలు చెప్పుకొనుట లేదా మనలను మనము ఇతరుల కంటే అధికులుగా ఉంచుకొనుట) . ఆత్మస్తుతి చేసుకొనుట ఎందుకు తప్పు?
- కొరియాంటన్‌కు అతని పాపములను గుర్తు చేయుచున్నానని ఆల్మా ఎందుకు చెప్పెను? (ఆల్మా 39:7...9. ఈ విషయము లన్నిటి యందు నిన్ను సిలువ వేసుకొనుట (9వ వచనము) అనగా ఈ దుష్టత్వముల నుండి తొలగి పోవుట అని అర్థము అని వివరించుడి. మన పాపములన్నిటిని గూర్చి ఎవరు ఎరుగుదురు? (ఆల్మా 39:8). దోషిగా తలపింప చేయు భావములు ఏ విధముగా ఒక వ్యక్తిని పశ్చాత్తాపమునకు నడిపించును?

- ఎంపికలను చేయుటలో కొరియాంటన్‌కు ఎవరు మంచి సలహాను ఇవ్వగలరని ఆల్మా చెప్పెను? (ఆల్మా 39:10). నీ తల్లిదండ్రులు మరియు నీ కుటుంబము మంచి నిర్ణయములు చేయుటలో నీకు ఏ విధముగా సహాయము చేసెను? ఏ ఇతర మార్గముల ద్వారా నీవు నీతి యుక్తమైన సలహాలను పొందగలవు?
- కొరియాంటన్ యొక్క అవినీతికరమైన కార్యములు జోరమీయులను ఏ విధముగా ప్రభావితము చేసినవి? (ఆల్మా 39:11). మన ఎంపికలు ఇతరులను ఏ విధములుగా ప్రభావితము చేయును?
- నీవు చేయవలసిన కొన్ని ఎంపికలు ఏవి? నీవు ఏదైనా తప్పును చేయుచున్నప్పుడు తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ నీకు ఏ విధముగా సహాయము చేయవచ్చును? నీవు మంచి నిర్ణయమును చేసియున్నావని తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ నీకు ఏ విధముగా సహాయము చేయవచ్చును? నిర్ణయములు చేయుటకు వారికి పరిశుద్ధాత్మ సహాయము చేసినప్పటి అనుభవములను పంచుటకు తరగతి సభ్యులను ఆహ్వానించుము.
- పశ్చాత్తాపమును గూర్చి కొరియాంటన్‌కు ఆల్మా ఏమని బోధించెను? (ఆల్మా 39:13) "నీ సమస్త మనస్సు, బలము మరియుశక్తితో ప్రభువు వైపునకు తిరుగుము" అనగా అర్థము ఏమిటని నీవనుకొనుచున్నావు? మన తప్పుడు ఎంపికల ద్వారా మనముబాధించిన వారికి మనము క్షమాపణ ఎందుకు చెప్పవలెను?
- సంపదలను కోరుటను గూర్చి ఆల్మా యొక్క సలహా ఏమిటి? (ఆల్మా 39:14) సంపదలు వారి జీవితములలో అతి ముఖ్యమైనవిగా మారినప్పుడు ప్రజలకు ఏమి జరుగును?
- యేసు క్రీస్తు యొక్క మిషనును గూర్చి ఆల్మా కొరియాంటన్‌కు ఏమని బోధించెను? (ఆల్మా 39:15) కొరియాంటన్ దేనిని గూర్చి బోధించవలసియుండెను? (ఆల్మా 39:16) మన చుట్టూ ఉన్న వారితో సువార్తను పంచుటకు మనము ఏమి చేయగలము?

వారి జీవితములలో వారు చేయు ఎంపికల యొక్క పరిణామములను గూర్చి అర్థము చేసుకొనుటకు పిల్లలకు సహాయము చేయుటకు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు 2, మరియు 3 లను మీరు ఉపయోగించవచ్చును.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయంలోనైనా లేక పునర్విమర్శనముగా సంక్షేపము లేక సవాలుగా ఈ క్రింది వానిలో ఒకటి లేక ఎక్కువ ప్రోత్సాహక కార్యక్రమములను మీరు ఉపయోగించవచ్చును.

1. రెండవ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శించి చర్చించుము, మరియు పిల్లలను దానిని కంఠస్తము చేయనీయుము. ప్రతి వ్యక్తియు ఆతను లేక ఆమె చేసిన దానికి బాధ్యులు అని సూచించుము.
2. ఈ క్రింది లేక వాటిని పోలిన ప్రాంతములలో వారు చేయదగిన ఎంపికలను గూర్చి పిల్లలతో చర్చించుము. మీ తరగతి లోని పిల్లలకు వచ్చు అవకాశమున్న సమస్య యొక్క ఉపాయములను ఉపయోగించుము. యేసు వారిని ఏ రకములైన ఎంపికలు చేయగోరుచున్నాడో వారిని అడుగుము. వారు చేయదగిన వివిధ ఎంపికల యొక్క పరిణామములను వారు పరిగణలోనికి తీసుకొనుటకు వారికి సహాయము చేయుము.

వారు ఉపయోగించు భాష
సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుట
వారు ధరించు వస్త్రములు
వారి తల్లిదండ్రులకు విధేయత చూపుట
వారు విను సంగీతము
దొంగతనము
వారు చూచు టెలివిజన్ కార్యక్రమాలు, వీడియోలు, మరియు సినిమాలు
సత్యము చెప్పుట
వారు చదువు పుస్తకములు, మరియు వార్త పత్రికలు

ఈ క్రింది వాటి వంటి ఎంపికలు మరియు పరిణామములు కలిగిన సందర్బములను పిల్లల చేత పాత్రాభినయము చేయించుము

ఒక స్నేహితుడు ఒకరిని గూర్చి అబద్దము చెప్పును
అనుచితమైన ఒక వీడియో లేక చిత్రమును నీ స్నేహితుడు నిన్ను చూడగోరుచున్నాడు
నీకు ఒక స్నేహితుడు ఒక అనుచితమైన కథను చెప్పును
పాఠశాలలో ఒక స్నేహితుడు నీవు మోసము చేయవలెనని కోరును
ఒక స్నేహితుడు నీవు బుద్ది వాక్యము అతిక్రమించవలెనని కోరును
ఒకరు నీకు అక్రమమైన మందులు ఇవ్వజూచును

4. అధ్యక్షుడు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ చేసిన ఈ క్రింది నిర్ణయము యొక్క పరిణామములను పిల్లలతో చర్చించుము.

   "నేను ఇంకనూ చిన్న పిల్లవానిగా నున్నప్పుడే నేను బుద్ది వాక్యమును ఎప్పుడూ అతిక్రమించననీ నా హృదయము నందు నిర్ణయించుకొంటిని. ప్రభువు వీనిని చెప్పినప్పుడు మనుష్యులు ఈ నాశనకర పదార్థములను విడిచిపెట్టుట అయనకు ఆనందదాయకములని మరియు నేను చేయగోరినది నా పరలోకపు తండ్రిని ఆనందింప చేయుట అని నేను ఎరుగుదును. కావున నేను ఈ ప్రమాదకర వస్తువులను ఎప్పుడు ముట్టుకొనుట కూడా చేయనని నా మనస్సునందు బలముగా స్థిరముగా నిర్ణయించుకొంటిని. నా మనస్సు నందు పూర్తిగా మరియు నిస్సందేహముగా నిశ్చయించుకొనిన వాడనైనందున ఆ వాగ్దానమును నా కొరకు మరియు నా పరలోకపు తండ్రి కొరకు నిలబెట్టుకొనుట మరీ అంత కష్టము కాదని నేను కనుగొంటిని" (In conference report April 1974, p:127 or Ensign May 1974 p:88)

5. "నేను నీతియుక్తమైన ఎంపికలు చేసెదను" అను చిన్న కరపత్రమును మీ తరగతిలో ప్రతి బిడ్డకూ తయారు చేయుము. కరపత్రములను తిరుగవేసి బల్లపై పెట్టుడి మరియు పిల్లలు ఒకొక్కరిగా ముందుకు వచ్చి ఒకటి ఎంచుకొననీయుము. ప్రతి బిడ్డనూ ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వమని అడుగుము.

- ఈ వారము నీతియుక్తమైన ఎంపికలు చేయుటకు నిన్ను నడిపించుటకు నీవు దేనిని ఉపయోగించెదవు?
- తప్పుడు ఎంపికలను చేయుట యొక్క పరిణామము (ఫలితము) ఏమి కావచ్చును?
- నీతి యుక్తమైన ఎంపిక చేయుట యొక్క ఫలితము ఏమి కావచ్చును?

ఈ ప్రోత్సాహక కార్యక్రమము యొక్క అంతము నందు, మనము ఎంపిక చేయక ముందు పరిణామములను గూర్చి ఆలోచించుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పుము

6. పదకొండవ విశ్వాస ప్రమాణమును మరియు ఏ విధముగా ప్రతి వ్యక్తి అతని లేక ఆమె ఎంపికలకు బాధ్యులగుదురో చర్చించుము

- సువార్తను నమ్ముటకు మనము ఎవరినైనా ఎందుకు బలవంతము చేయకూడదు?
- ఇతరులు మనము కోరినట్లుగా మనలను దేవుని ఆరాధించుకొననీయవలెనని మనము ఎందుకు ఆశించవలెను?

పిల్లలను పదకొండవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుటకు సహాయము చేయుము

---

## ముగింపు

సాక్ష్యము

యేసు క్రీస్తును అనుసరించుటకు నిర్ణయించుకొనుట నీతియుక్తమైన ఎంపికలు చేయుటకు నడిపించును అని మరియు నిజమైన సంతోషమును కనుగొనుటకు ఇది ఏకైక మార్గము అని సాక్ష్యము నీయుము.

సూచించబడిన గృహ పఠనము

ఆల్మా 39:12...19 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనము గా చదువుటకు పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
# 25

# సైన్యాధిపతి మొరోనై జారహెమ్న ను ఓడించును

**ఉద్దేశ్యము**

దుష్టత్వము నుండి రక్షణగా దేవుని యొక్క కవచమును ధరించుటకు ప్రతి బిడ్డనూ ప్రోత్సహించుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 43...44 మరియు ఎఫెసీయులకు 6:11, 13...18 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖిన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెనని మీరు కోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము: సిద్ధాంతములు మరియు నిబంధనలు 27:15...18 పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా ఉపయోగపడును
3. పిల్లలను పాల్గొనచేయు మరియు వృద్ధిని కలుగచేయు మీరు భావించే ప్రోత్సాహక కార్యక్రమములను మరియు ప్రశ్నలను ఎంచుకొనుము
4. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   ఒక బైబిలు
   దేవుని యొక్క కవచమును గూర్చి పిల్లలకు మీరు ఏ విధముగా బోధించగోరుచున్నారో దానిపై ఆధారపడి, పదములు వ్రాయబడిన కాగితముపై మరియు కవచము మరియు మనిషి యొక్క ఆకారము యొక్క చిన్న కటౌట్లను ప్రతిబిడ్డ కొరకూ తయారు చేయుము. బోర్డుపై గీయబడిన బొమ్మపై పెట్టుటకు ఒక పెద్ద కవచము యొక్క సెట్టు లేక ఒక బిడ్డకు వేయుటకు కార్డుబోర్డుతో చేయబడిన ఒక కవచము యొక్క సెట్టు. (పాఠము యొక్క అంతము నందు దృశ్య వివరణ చూడుము) .
   పటము 4...37 కెప్టెన్ మొరోనై యొక్క సైనికులు లేమనీయులతో పోరాడుదురు మరియు 4...18 జారహెమ్లా యొక్క సైన్యము తమ ఆయుధములను క్రింద పడవేయును

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

- పురాతన కాలములో మనుష్యులు యుద్ధమునకు కత్తులు, బల్లెములతో వెళ్ళినప్పుడు వారి తలలను, గుండెలను, ఉదరములు, చేతులు, కాళ్ళు, పాదములను వారు ఏ విధముగా సంరక్షించుకొనిరి? (కవచముతో)

మనము అందరము దుష్టత్వమునకు వ్యతిరేకముగా ఒక యుద్ధములో ఉన్నాము అని వివరించుము. సాతాను యొక్క శోధనలు మరియు శక్తులు చాలా నిజమైనవి.

పరలోకపు తండ్రి మనలను రక్షణ లేకుండా దుష్టత్వమునకు వ్యతిరేకముగా యుద్ధములో పోరాడవలెనని కోరుటలేదు. ఒక బిడ్డ చేత ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 6:11, 13...18 ను చదివించుము. పదములు వ్రాయబడిన కాగితములను లేక కటౌట్లను ఉపయోగించి కవచములోని ప్రతి భాగమును వివరించుము. కవచములోని ప్రతి భాగమునకు మనము మన చుట్టూ ఉన్న దౌష్ట్యముల నుండి రక్షించబడుటకు ఏ విధముగా నివసించవలసిన అవసరము ఉన్నదో దానికి సంబంధింప చేయుము.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 43...44 నుండి కెప్టెను మొరొనై జారహెమ్లను ఓడించు వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) మొరొనై యొక్క సైన్యము మనుష్యులు చేసిన కవచమును ధరించుట మాత్రమే కాక దేవుని కవచము యొక్క బలమైన సంరక్షణను కలిగి యుండెను అని నొక్కి చెప్పుము. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు మీ పాఠములను సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొని ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు వారికి ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- లేమనీయుల సైన్యాధ్యక్షుడైన జారహెమ్నా లేమనీయులపైన చీఫ్ కెప్టెన్‌గా జోరమీయులను మరియు అమలేకీయులను ఎందుకు నియమించెను? (ఆల్మా 43:6...7) లేమనీయులు నీఫైయులపై ఎందుకు పోరాడగోరిరి? (ఆల్మా 43:8, 29)
- నీఫైయులు పోరాడుటకు ఎందుకు సమ్మతముగా నుండిరి? (ఆల్మా 43:45, 47) మన గృహముల కొరకు, కుటుంబముల కొరకు, స్వేచ్ఛల కొరకు మరియు సంఘము కొరకు పోరాడుట ఎందుకు యోగ్యమై యున్నది? దేనిని నీవు పోరాడుటకు తగిన దానిగా ఎంచెదవు?
- లేమానీయులను జెర్షోను వద్ద ఎదుర్కొనుటకు కెప్టెన్ మొరొనై తన సైన్యమును ఏ విధముగా సిద్దము చేసెను? (ఆల్మా 43:18...19) ఈ సిద్దపాటు లేమనీయులను ఎందుకు భయపెట్టినది? (ఆల్మా 43:20...21). నీవు ఏ మార్గములలో దేవుని యొక్క ఆత్మీయ కవచమును ధరించి నిజమైన దాని కొరకు నిలబడుటకు సిద్దపడియుండగలవు?
- అతని సైన్యములను ఎక్కడకు పంపవలెనో కెప్టెన్ మొరొనై ఏ విధముగా కనుగొనెను? (ఆల్మా 43:23...24). ఈ దినమున ప్రవక్తలు మనకు ఏ విధముగా సహాయము చేయుదురు?
- నీఫైయుల సైన్యము కవచమును ధరించినప్పటికీ వారు ఎందుకు భయపడి లేమనీయుల నుండి పారిపోవుటకు కోరుకొనిరి? ఆల్మా 43:48) మొరొనై వారిని ఏ విధముగా ప్రేరేపించెను?

- పోరాడుటకు బలమును మరియు ధైర్యమును పొందుటకు కెప్టెన్ మొరోనై యొక్క సైన్యము ఏమి చేసెను? (ఆల్మా 43:49...50) దేవుని కవచమును ధరించుటకు ప్రార్థన నీకు ఏ విధముగా సహాయము చేయగలదు? (ఎఫెసీయులు 6:18)
- మొరోనై లేమనీయులను చుట్టు ముట్టిన తరువాత అతడు రక్తము చిందించు మనిషి కాదని చూపుటకు అతడు ఏమి చేసెను? (ఆల్మా 43:54, 44:1...2, 6)
- మొరోనై యొక్క సైన్యము చేతికి లేమనీయులను ప్రభువు ఎందుకు అప్పగించెను? (ఆల్మా 44:3). మనము విశ్వాసము కలిగియుండినట్లైన నీఫైయులకు మరియు మనకు ప్రభువు ఏమి వాగ్దానము చేసెను? (ఆల్మా 44:4). నీఫైయులను ఏమి రక్షించు చున్నది అని జారహెమ్న అనుకొనెను? (ఆల్మా 44:4)
- ఆగ్రహుడైన జారహెమ్న శాంతి యొక్క ఒప్పందము చేయకుండినప్పుడు ఏమి జరిగినది? (ఆల్మా 44:12). పోరాడకుండుటకు నిబంధనను చేసిన లేమనీయులకు ఏమి జరిగెను? (ఆల్మా 44:15) వాగ్దానములు మరియు నిబంధనలను నిలబెట్టుకొనుట మనకు ఎందుకు ముఖ్యమై యున్నది?

---


## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠ్యం సందర్భములో ఏ సమయంలోనైన లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. జతపరుచు ఆటను ఒక దానిని ఆడుము.("లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము) కవచము యొక్క భాగముల క్రింది పేర్లను ఆరు కార్డులపై వ్రాయుము. అవి వేటిని సూచించునో మరో ఆరు కార్డుల సెట్టుపై వ్రాయుము. పిల్లలను కవచములోని భాగము యొక్క పేరు, దేవుని యొక్క కవచములోని దేనిని సూచించునో దానితో జత చేయనీయుము.
   దట్టీ (పట్టీ..... సత్యము (ఎఫెసీయులకు 6:14)
   వక్షస్థల కవచము... నీతి (ఎఫెసీయులకు 6:14)
   జోడు........ సమాధాన సువార్త వలనైన సిద్దపాటు (ఎఫెసీయులకు 6:15)
   డాలు....... విశ్వాసము (ఎఫెసీయులకు 6:16)
   శిరస్త్రాణము.... రక్షణ (ఎఫెసీయులకు 6:17)
   కత్తి...... దేవుని యొక్క వాక్యము లేదా దేవుని యొక్క ఆత్మ (ఎఫెసీయులకు 6:17; సి & ని 6:2)
2. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 6:13...18 ఉపయోగించి, దేవుని యొక్క కవచములో ప్రతి భాగము దేనిని సూచించునో పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము. ఒక బంతిని లేక బీన్ సంచిని ఒక బిడ్డకు విసరి కవచములోని ఒక భాగము యొక్క పేరును చెప్పుము. ఆ కవచములోని భాగము యొక్క అర్థమును ఆ బిడ్డ చేత చెప్పించి, ఆ బంతిని కవచము యొక్క అర్థమును ఇచ్చి వేరొక భాగమును ఎంచుకొను వేరొక బిడ్డకు ఎగురవేసినప్పుడు వేరొక భాగము యొక్క పేరును చెప్పనీయుము. మరియు ఆ విధముగా......
3. మనలను ఆత్మీయముగా చంపుటకు లేక గాయపరచుటకు సాతాను ఎటువంటి వాటిని ఉపయోగించునో పిల్లలను అడుగుము. వివిధమైన సినిమాలు, టెలివిజన్

కార్యక్రమాలు, వీడియోలు, పుస్తకములు లేదా వార పత్రికలు, వంటి వాటిని మీరు ప్రస్తావించవచ్చును. వాక్యమును అతిక్రమించుటకు శోధనలు; సంఘమునకు వెళ్లకుండా ఉండుటకు శోధనలు, మొదలగునవి. వారి ఆత్మీయ కవచమును బలపరుచుకొనుటకు వ్యక్తిగత మరియు కుటుంబ ప్రార్థనలు చేయుట, వ్యక్తిగత మరియు కుటుంబ లేఖన పఠనము చేయుట, కుటుంబ సాయంకాలపు కూడిక కలిగియుండుట, సంఘమునకు హాజరగుట వంటి వాటిని ఏమి చేయుచున్నారో పిల్లలతో చర్చించుము.

4. కెప్టెన్ మొరొనై లేమనీయుల యొక్క సైన్యమును ఆల్మా 43:31–42లో చెప్పబడినట్లు ఏ విధముగా గారడీ చేసెనో చర్చించుము. నీఫైయులు మరియు లేమనీయుల సైన్యములు ఉన్న స్థానములను వివరించుటకు బోర్డును ఉపయోగించుము.






---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మనలను చెడు నుండి రక్షించుకొనుటకు దేవుని యొక్క కవచమును ధరించుట యొక్క ప్రాముఖ్యతను గూర్చిన సాక్ష్యమీయుము |
| సూచించబడిన గృహ పఠనము | ఆల్మా 43:41–54 మరియు 44:1–4 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము. |

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము





పాఠవ
# 26

# సైన్యాధిపతి మొరోనై మరియు స్వేచ్ఛ యొక్క ధ్వజము

**ఉద్దేశ్యము**

చెడును నిరోధించుట ద్వారా మరియు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలను పాటించుట ద్వారా నిజమైన స్వతంత్రత వచ్చునని పిల్లలకు బోధించుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 46, 48 మరియు 49:21–30ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" vi పేజీ చూడుము మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుడి)
2. అదనపు పఠనము: ఆల్మా 47, 49:1–20
3. పిల్లలను పాల్గొనచేయు, మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:
   - ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   - తెల్లని వస్త్రము యొక్క పెద్ద భాగము (పెద్ద కాగితము లేక బోర్డును మీరు ఉపయోగించవచ్చును) ఒక స్తంభము లేక కర్ర మరియు టేపు
   - పటము 4–39, కెప్టెన్ మొరోనై స్వేచ్ఛ యొక్క ధ్వజము ను నిలబెట్టును (సువార్త చిత్ర పటముల సముదాయము 312; 62051)

**సూచింపబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

కెప్టెన్ మొరోనై యొక్క పటమును ప్రదర్శించుము. వారి లేఖనములలో ఆల్మా 46ను తెరువమని పిల్లలను అడుగుము. కెప్టెన్ మొరోనై మరియు అమలిక్యా అను సైనికాధికారులు అయిన ఇద్దరు మనుష్యులను గూర్చి పిల్లలు నేర్చుకొందురని వివరించుము. జన్మము చేత నీఫైయుడై యుండెను కాని అతడు పూర్తిగా ప్రభువును మరచి పోయెను. అబద్ధము మరియు మోసము చేత మరియు హత్య చేత అతడు లేమనీయులకు రాజు అయ్యెను. అతడు నీఫైయులు మరియు లేమనీయులు ఇద్దరిపై రాజు అగుటకు నీఫైయులను యుద్ధములో అమలిక్యా ఓడించగోరెను.

నీఫైయుల సైన్యమునకు కెప్టెన్ మొరోనై సర్వసైన్యాధ్యక్షుడు. అతడు ప్రభువును మరియు అతని ప్రజలను ప్రేమించిన బలమైన మరియు శక్తివంతమైన మనుష్యుడు. అతని ప్రజలను అమలిక్యా మరియు అతని లేమనీయుల సైన్యము నుండి రక్షించుటకు అతడు ప్రతిజ్ఞతో వాగ్దానము చేసియుండెను.

అమలిక్యా మరియు అతని సైన్యము నీఫైయులను నాశనము చేయుటకు సిద్దపడుచుండగా కెప్టెన్ మొరోనై తమను తాము రక్షించుకొనేందుకు అతని ప్రజలను సిద్దపరుచు చుండెను.

వస్త్రమును చేతితో పైకి పట్టుకొని (లేక కాగితము) ఒక పెద్ద ముక్కను చించివేయుము, లేదా బోర్డుపై చినిగిన వస్త్రము యొక్క బొమ్మను గీయుము. కెప్టెన్ మొరోనై, అతని కోటు నుండి ఒక భాగమును చించే అతడు స్వేచ్ఛ యొక్క ధ్వజముగా పిలిచిన ధ్వజముగా లేక జెండాగా చేసెను అని పిల్లలకు వివరించుము. ఆల్మా 46:12 ను ముక్త కంఠముతో చదువుటకు పిల్లలను ఆహ్వానించుము. చించిన వస్త్రము లేక కాగితము ముక్కలలో ఒక దానిపై ఈ క్రింది పదములు వ్రాయుము. "మన దేవుని యొక్క మన మతము, మరియు స్వతంత్రము, మరియు మన శాంతి, మన భార్యలు, మన పిల్లలు యొక్క జ్ఞాపకార్థము". మీరు వస్త్రము లేక కాగితమును ఉపయోగించిన యెడల పిల్లల చేత జెండాను స్తంభమునకు అతికింప చేయుము. జెండాను తరగతి గది ముందు నిలువబెట్టుమని ఒక బిడ్డను అడుగుము.

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 46...49 నుండి వారి స్వేచ్ఛను మరియు స్వాతంత్ర్యమును నిలబెట్టుకొనుటకు తన ప్రజలను సిద్దపరచిన శక్తివంతమైన దేవుని యొక్క మనుష్యుడైన కెప్టెన్ మొరోనై యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుట కు సూచింపబడిన పద్ధతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు ఉత్తమముగా లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ నియమములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- నీఫైయుల మధ్య శాంతిని ఏది భయపెట్టుచుండెను? (ఆల్మా 45:24; 46:1...2) అమలిక్యాను చాలామంది ప్రజలు ఎందుకు అనుసరించిరి? (ఆల్మా 46:5)
- ఈ విభేదమును గూర్చి వినినప్పుడు కెప్టెన్ మొరోనై ఏమి చేసెను? (ఆల్మా 46:11...12). స్వేచ్ఛ యొక్క ధ్వజమును కెప్టెన్ మొరోనై చేసిన తరువాత అతడు ఏమి చేసెను? (ఆల్మా 46:13, 16)
- నీఫైయులు ప్రజలను ఏమి చేయమని కెప్టెన్ మొరోనై అడిగెను? (ఆల్మా 46:19...20) స్వేచ్ఛ యొక్క ధ్వజముపై వ్రాయబడిన మాటలు నీఫైయులను ఎందుకు ప్రేరేపించెనని నీవనుకొనుచున్నావు?
- మొరోనైను అనుసరించిన ప్రజలు ఏ నిబంధనను చేసియున్నారు? (ఆల్మా 46:21...22). ఈ నిబంధన చేయుటకు ప్రజలకు వారి మతమును మరియు వారి స్వేచ్ఛను రక్షించుకొనుటకు ఏ విధముగా సహాయపడినది అని నీవనుకొనుచున్నావు? మనము చేసిన కొన్ని నిబంధనలు ఏవి?
- తన ప్రజలు ఏమి గుర్తుంచుకొనవలెనని కెప్టెన్ మొరోనై కోరెను?(ఆల్మా 46:23...24). ఈ వచనములు పాత నిబంధన యోసేపును గూర్చి మరియు అతని అనేక రంగుల కోటును గూర్చి చెప్పుచున్నవని సూచించుము)

- లేమనీయుల యొక్క సిద్దపాట్ల నుండి నీఫైయుల యొక్క సిద్దపాట్లు ఏ విధముగా విభిన్నముగా నున్నవి? (ఆల్మా 48:7). నీఫైయులు వారి పట్టణములను కాపాడుకొనుటకు ఏ విధముగా ప్రయత్నించిరి? (ఆల్మా 49:2, 4) సాతాను యొక్క ప్రభావములను ఓడించుటకు మనలను మనము ఏ విధముగా సిద్దపరుచుకొనగలము?
- యుద్దమును గూర్చి నీఫైయులు ఏమని బోధించబడిరి? (ఆల్మా 48:14) పరలోకపు తండ్రి వారి కొరకు ఏమి చేయునని వారు నమ్మిరి?(ఆల్మా 48:15...16)
- కెప్టెన్ మొరోనైను గూర్చి ఈ వృత్తాంతమును నమోదు చేసిన ప్రవక్త మోర్మన్ ఏ విధముగా భావించెను? (ఆల్మా 48:11...13, 17...18) నీవు ఏ విధములుగా కెప్టెన్ మొరోనై వలె ఉండగోరుదువు?
- నీఫైయులు యుద్ధము చేయగోరకపోయినప్పటికిని వారు లేమనీయులతో ఎందుకు యుద్దము చేసిరి? (ఆల్మా 48:23...24)
- నోవాహు యొక్క పట్టణమునకు వ్యతిరేకముగా జరిగిన చివరి యుద్దములో లేమనీయులకు ఏమి జరిగెను? (ఆల్మా 49:21...25). ఈ యుద్దములో పోరాడుటకు నీఫైయులకు ఏది ధైర్యమును ఇచ్చెను అని నీవనుకొనుచున్నావు? నీతియుక్తతను మరియు స్వతంత్రతను కాపాడుటకు నీకు ఏది ధైర్యము నిచ్చును?
- లేమనీయులు పారిపోయి, నీఫైయులు శత్రువుల నుండి విడుదలను పొందిన తరువాత నీఫైయులు ఏమి చేసిరి? (ఆల్మా 49:28) మనము అనుభవించు స్వతంత్రతల విషయమై ఏ విధముగా మనము కృతజ్ఞతను చూపగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేదా పునర్విమర్శనము లేదా సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

కెప్టెన్ మొరోనై యొక్క పటమును పిల్లలకు చూపుము. మనలను దుష్టత నుండి రక్షించుకొనుటకు దేవుని యొక్క కవచమును ధరించవలసిన అవసరమును పునర్విమర్శనము చేయుము. నీతియుక్తతను మరియు సత్యమును కాపాడుటకు ప్రతి బిడ్డా, పరలోకపు తండ్రిచే ఈ సమయము నందు పంపబడియున్నారని సూచించుము. మొరోనై యొక్క యుద్ద కవచములోని ప్రతి భాగమును గుర్తించమని (ఆల్మా 46:13) మరియు ఆత్మీయ కవచముగా అది దేని ప్రాతినిధ్యం వహించునో చెప్పమని పిల్లలను అడుగుము.(పాఠము 25 మరియు ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 6:11, 13...18చూడుము)

నడుము కవచము: సత్యము. దీని అర్థము చెడు నుంచి మంచిని తెలుసుకొనుట, సత్యమును ప్రేమించుట, మీ సత్ శీలత కాపాడుకొనుట మరియు నైతికముగా శుభ్రముగా నుండుట

వక్ష స్థల కవచము: నీతియుక్తత. దీని అర్థము సరియైన దానిని ఎంచుకొని యేసు క్రీస్తును అనుసరించుట.

డాలు: విశ్వాసము. దీని అర్థము ప్రభువైన యేసు క్రీస్తు నందు విశ్వాసమును కలిగియుండుట

శిరస్త్రాణము: రక్షణ. దీని అర్థము పరలోకపు తండ్రితో యోగ్యులుగా జీవించుటకు తీర్పు తీర్చబడుట

కత్తి: ఆత్మ లేదా పరిశుద్ధాత్మ. దీని అర్థము పరిశుద్ధాత్మ చేత నడిపించబడుట మరియు బయలు పరచబడిన యేసు క్రీస్తు యొక్క వాక్యము.

జోడు: శాంతి యొక్క సువార్త యొక్క సిద్దపాటు. దీని అర్థము మనము ఇరుకైన సంకుచితమైన మార్గములో నడుచులాగున సువార్తను అర్థము చేసుకొనుట

ఈ పాఠములో జత చేయబడిన కరపత్రము యొక్క ప్రతిని ప్రతి బిడ్డకు ఇయ్యుము మరియు వారి కాగితములపై నున్న ఖాళీలను పిల్లలు పూరించులాగున వారితో పనిచేయుము. క్రింద ప్రతి బిడ్డా అతను లేక ఆమె పేరును సంతకం చేయనీయుము. ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమములో ఉపయోగించబడిన స్వేచ్ఛ యొక్క ధ్వజమును తరగతి ముందుకు వెళ్లి ఎత్తుటకు ఇద్దరు బిడ్డలను ఆహ్వానించుము. వారి కాగితములపై ఉన్న చివరి వ్యాఖ్యానమును ప్రతి ఒక్కరి చేత గట్టిగా చదివించుము "దుష్టుల యొక్క తీవ్రమైన అస్త్రములకు వ్యతిరేకముగా నిలబడుటకు నేను సిద్దముగా ఉన్నాను" అను వ్యాఖ్యానమును ప్రతి ఒక్కరి చేత చదివించుము మరియు ఆ వ్యాఖ్యానము యొక్క అర్థమేమిటో చర్చించుము. పిల్లలు వారి కుటుంబములకు చూపించుటకు వారి "దేవుని యొక్క వచము" కాగితములను ఇంటికి తీసుకు వెళ్లనీయుము.


2. మీ దేశము యొక్క జెండాను ప్రదర్శించుము. జెండా అనునది ఒక అద్భుతమైన జ్ఞాపిక అని వివరించుము. ప్రజలకు వారెవరో మరియు వారి దేశము దేనికి నిలబడునో దానికి గుర్తుగా ప్రతి దేశము ఒక జెండాను కలిగియుండును. ప్రతి బిడ్డకూ ఒక కాగితము యొక్క భాగమును లేక వస్త్రమును మరియు కొంత సొమ్ముని ఇచ్చి, వారెవరు, వారు దేని యందు ఆనందించెదరు, వారు ఏమి తినుటకు ఆశించుచున్నారు, లేదా వారు దేని కొరకు నిలబడుదురు వంటి వారికి ముఖ్యమైన దానిని చూపించుచూ వారి వ్యక్తిగత జెండాను ఒకటి రూపొందించమని అడుగుము. ఈ విషయములకు ప్రాతినిధ్యము వహించు కొన్ని గుర్తులను మీరు పంచుకొనవచ్చును.
3. పిల్లలతో పండ్రెండవ విశ్వాస ప్రమాణమును చర్చించి దానిని వారు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | స్వతంత్రత గొప్ప దీవెన అని సాక్ష్యమీయుము. చెడును నిరోధించునప్పుడు మరియు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయులమైనప్పుడు మనము నిజమైన స్వతంత్రత పొందగలమని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | ఆల్మా 48:11...13, 17...18ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనము గా చదువమని పిల్లలకు సూచించుము. |

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము



# దేవుని యొక్క పూర్తి కవచమును నేను ధరించెదను

______________________ తో నా నడుమును బిగించుకొని నేను నిలిచెదను.

___________________ యొక్క వక్షస్థల కవచముతో నా హృదయమును నేను కప్పుకొందును

____________________________ తో నేను నా పాదములను ధరించుకొందును

____________________ యొక్క డాలును నేను నా చేతి లోనికి తీసుకొందును

________________ యొక్క శిరస్త్రాణముతో నా శిరస్సును నేను కప్పుకొందును

_______________________ యొక్క ఖడ్గమును నా చేతిలోనికి తీసుకొందును

దుష్టుల యొక్క తీవ్రమైన అస్త్రములకు వ్యతిరేకముగా నిలబడుటకు నేను సిద్ధముగా ఉందును.

ఎఫెసీయులకు వ్రాయబడిన పత్రిక 6:11...17; సిద్ధాంతము మరియు నిబంధనలు 27:15...18 చూడుము

# హీలమన్ మరియు రెండు వేల మంది యుద్ధ వీరులు

పాఠవ 27

**ఉద్దేశ్యము**

నీతి యుక్తమైన తల్లిదండ్రుల యొక్క ఉదాహరణలను మరియు బోధలను అనుసరించుట సత్యమును మరియు నీతిని కాపాడుటకు మనకు శక్తిని ఇచ్చును అని పిల్లలకు బోధించుట.

**సిద్ధపాటు**

1. ఆల్మా 53:10...23 మరియు 56:1...58; 27 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి మీరు పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించవలెనని కోరుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్ధపరుచుకొనుట” vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము: ఆల్మా 24
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు వారికి బాగుగా ఉపయోగపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటములు 4..33. ఆంటై -నీఫై - లీహైయులు తమ ఖడ్గములను పాతిపెట్టుట (సువార్త చిత్ర పటములు సముదాయము 311; 62565) మరియు 4...40, రెండు వేల మంది యౌవన యుద్ద వీరులు (సువార్త చిత్ర పటముల సముదాయము 313; 62050)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

*ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము*

ఆంటై - నీఫై - లీహైయులు వారి ఖడ్గములను పాతిపెట్టుచున్న పటమును ప్రదర్శించుము. ఈ గొప్ప ప్రజలను గూర్చి వారు కొన్ని వారముల క్రితము నేర్చుకొని యుండిరి అని పిల్లలకు గుర్తు చేయుము.(పాఠము 19 చూడుడి) పిల్లలను ఈ క్రింది ప్రశ్నలను అడుగుము.

- ఆంటై -నీఫై - లీహైయులు ఎవరు? వారు తమ కత్తులను ఎందుకు పాతిపెట్టిరి?

ఒక బిడ్డ చేత ఆల్మా 24:19 చదివించుము. ఆంటై- నీఫై- లీహైయులు తమ పిల్లల కొరకు గొప్ప ఉదాహరణను ఉంచిరి అని వివరించుము.

నిజాయితీ, దయ, దశమ భాగము చెల్లించుట, సబ్బాతు దినమును పరిశుద్దముగా ఆచరించుట, మొదలైనటువంటి, వారు వారి తల్లిదండ్రుల యొద్ద నేర్చుకొన్నటువంటి ముఖ్యమైన సూత్రములకు ఉదాహరణలను మరియు ఆ సూత్రములకు విధేయత చూపుట ఏ విధముగా వారిని ఆశీర్వదించినదో పంచుటకు పిల్లలను ఆహ్వానించుము.

మన జీవితములు అంతయూ మనలను ప్రేమించుటకు, బోధించుటకు మరియు నడిపించుటకు పరలోకపు తండ్రి మనకు తల్లిదండ్రులను ఇచ్చెనని వివరించుము. ఈ

పాఠము సమయములో ఆంటై -నీఫై- లీహైయుల కుమారులైన రెండు వేల మంది యౌవ్వన యుద్ధ వీరులు నీతి మంతులైన వారి తల్లిదండ్రుల బోధలను మరియు ఉదాహరణలను వారి స్వతంత్రతను కాపాడుకొనుటకు, వారి నిబంధనలను పాటించుటకు, ఏ విధముగా ఉపయోగించిరో పిల్లలు నేర్చుకొందురు అని వివరించుము.

గమనిక: పిల్లలలో ఎవరైనా వారి అవ్వ లేక తాతలు, బంధువులు మరియు ఇతరుల చేత పెంచబడుచున్నట్లయిన వారి ప్రాముఖ్యమైన ప్రభావమును చేర్చునట్లు పాఠమును మార్చుము.

లేఖన వృత్తాంతము — సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుచూ ఆల్మా 53, 56...58 నుండి హీలమన్ మరియు రెండు వేల మంది యౌవ్వన యుద్ధ వీరులు యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖిన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) . వారి తల్లిదండ్రుల యొక్క బోధలను అనుసరించి ఈ యౌవనులు ఏ విధముగా యుద్ధములో కాపాడబడిరో నొక్కి చెప్పుము.

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు — మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొని, ఆ నియమములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు పిల్లలకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- రెండు వేల మంది యౌవన యుద్ధ వీరుల యొక్క తల్లిదండ్రులు ఏ నిబంధనలు చేసిరి? (ఆల్మా 53:10...12). ఈ నిబంధనను అతిక్రమించుటను గూర్చి వారు ఎందుకు ఆలోచించిరి? (ఆల్మా 53:13), లేమనీయులతో యుద్ధము చేయుటకు ఆంటై -నీఫై -లీహైయులు సహాయమును హీలమన్ ఎందుకు కోరలేదు? (ఆల్మా 53:14...15). మన నిబంధనలను పాటించుట ఎందుకు అంత ముఖ్యము?
- రెండు వేల మంది యౌవనులు పోరాడుటకు ఎందుకు నిర్ణయించుకొనిరి? (ఆల్మా 53:16). ఈ యౌవన యుద్ధ వీరులు దేని కొరకు పోరాడుటకు నిబంధన చేసిరి? (ఆల్మా 53:17)?
- ఈ యువకులు ఎటువంటి వారు (ఆల్మా 53:20...21) "మీకు అప్పగించబడిన ఏ విషయమందైననూ అన్ని సమయములలోను సత్యము "గా ఉండుట అనగా అర్థము ఏమి? నీవు సత్యమైన మరియు దేవుని యెదుట యథార్థవంతునిగా ఉండగల కొన్ని మార్గములు ఏవి?
- మొరోనై ఈ యౌవన యుద్ధ వీరుల బలము మరియు ధైర్యమును గూర్చి హీలమన్ ఏమి చెప్పెను? (ఆల్మా 56:45) వారికి వారి తల్లులు ఏమి బోధించియుండిరి? (ఆల్మా 56:46..48) వారికి మరణమునకు ఎందుకు భయపడలేదు? సవాళ్లను ఎదుర్కొను ధైర్యము మరియు విశ్వాసము కలిగియుండునట్లు నిన్ను సిద్ధము చేయుటకు నీ తల్లిదండ్రులు ఏ విధముగా ప్రయత్నించు చున్నారు?
- యుద్ధము నందు రెండు వేల మంది యౌవన యుద్ధ వీరులకు బలమును మరియు ధైర్యమును ఇచ్చినదేది? (ఆల్మా 57:26...27, 58:39...40)

- ఈ యుద్ధ వీరులు ఏ విధముగా హీలమన్‌ను అనుసరించిరి? (ఆల్మా 57:21) "ఖచ్చితత్వముతో అనుసరించుట అనగా అర్థము ఏమి? మీ నాయకుల మరియు తల్లిదండ్రుల యొక్క సలహాలను ఖచ్చితత్వముతో అనుసరించుట ఎందుకు ముఖ్యము?
- వారికి శక్తి అవసరమైనప్పుడు రెండు వేల మంది యౌవన యుద్ధ వీరులు ఏమి చేసిరి? (ఆల్మా 58:10) వారి ప్రార్థనలకు ఏ విధముగా జవాబు ఇయ్యబడెను? (ఆల్మా 58:11). వారు లేక కుటుంబ సభ్యులు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడిన అనుభవములను పంచుటకు తరగతి సభ్యులను ఆహ్వానించుము.
- ఈ యువకుల ధైర్యము మరియు గొప్ప విశ్వాసము ఏ విధముగా సన్మానించబడినవి? (ఆల్మా 56:56; 57:25, 58:39) వారిని మరణము నుండి ఏ శక్తి రక్షించినది? (ఆల్మా 57:26...27; 58:40)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఏ సమయములోనైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. పిల్లలు ప్రతి ఒక్కరికి గృహమునకు తీసుకొని వెళ్ళుటకు పాఠము చివర ఉన్న కరపత్రము యొక్క ప్రతిని తయారు చేయుము.
2. ఈ క్రింది వ్యాఖ్యానములను పూరించుటకు పిల్లలకు స్వేచ్ఛ నీయుము

   నేను _________ యౌవన యుద్ధ వీరుల వలె ఉండగలను

   _________ అని నాకు నా తల్లిదండ్రులు బోధించిరి అని జ్ఞాపకము ఉంచుకొనుట ద్వారా నేను యౌవన యుద్ధ వీరుల వలె ఉండగలను.

   యౌవన యుద్ధ వీరుల విషయమై నేను _________ ను ఎక్కువగా అభిమానించెదను

   రెండు వేల మంది యౌవన యుద్ధ వీరుల వృత్తాంతములో _________ నాకు అభిమాన భాగము
3. రెండు వేల మంది యౌవన యుద్ధ వీరులను గూర్చిన వారి అభిమాన వచనములను కొన్నింటిని వారి లేఖనములలో గుర్తించుటకు పిల్లలను ప్రోత్సహించుము. ఈ క్రింది ఉదాహరణలలో నుండి కొన్నింటిని వారు ఎంచుకొనగోరవచ్చును.

   ఆల్మా 53:20...21
   ఆల్మా 56:45....48
   ఆల్మా 57:21, 25...27
   ఆల్మా 58:10...11
   ఆల్మా 58:39...40
4. ఐదవ ఆజ్ఞను కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము. (మోషైయ 13:20) చూడుము

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మన తల్లిదండ్రుల యొక్క నీతియుక్తమైన బోధలు మరియు ఉదాహరణలు అనుసరించుట ద్వారా వచ్చు దీవెనలను గూర్చి మీ సాక్ష్యమును పంచుకొనుము. |
| సూచించబడిన గృహ పఠనము | ఆల్మా 53:16...21, 56:45...48 మరియు 57:25...27 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువుటకు పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |



“వారు యౌవనులు మరియు వారి మనస్సులు దృఢమైనవి
మరియు వారు వారి నమ్మకమును దేవుని యందు
నిరంతరము ఉంచు చున్నారు” (ఆల్మా 57:27)



“వారు యౌవనులు మరియు వారి మనస్సులు దృఢమైనవి
మరియు వారు వారి నమ్మకమును దేవుని యందు
నిరంతరము ఉంచు చున్నారు” (ఆల్మా 57:27)



“వారు యౌవనులు మరియు వారి మనస్సులు దృఢమైనవి
మరియు వారు వారి నమ్మకమును దేవుని యందు
నిరంతరము ఉంచు చున్నారు” (ఆల్మా 57:27)



“వారు యౌవనులు మరియు వారి మనస్సులు దృఢమైనవి
మరియు వారు వారి నమ్మకమును దేవుని యందు
నిరంతరము ఉంచు చున్నారు” (ఆల్మా 57:27)

పాఠవ
# 28
# చెరసాలలో నీఫై మరియు లీహై

**ఉద్దేశ్యము**

ఆయన బోధనలు జీవించుటకు ఎంచుకొనుట ద్వారా రక్షకుని వారి జీవితములకు పునాదిగా చేసుకొనుటకు పిల్లలను ప్రోత్సహించుట.

**సిద్ధపాటు**

1. హీలమన్ 5ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి మీరు పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను నిర్ణయించు కొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా ఉపయోగపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

   అవసరమగు సామాగ్రి:
   - ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   - ఒక రాయి, ఉప్పు లేక ఇసుక, పెట్టె యొక్క మూత లేక లోతులేని పెనము
   - పటము 4...41, చెరసాలలో నీఫై మరియు లీహై

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

ఒక భవనము నిర్మించబడక మునుపు భవనము వత్తాసు కొరకు ఆధారపడుటకు పనివారు బలమైన పునాదిని తయారు చేయుదురు. పునాదులు నిర్మించుటకు రాయి మరియు ఇసుకల యొక్క పటిష్టతలను పిల్లలతో పోల్చి చూడనీయుము. మధ్య స్థాయి పరిణామము గల ఒక రాయిని మరియు పెట్టె యొక్క మూత లేక లోతులేని పెనము దానిలో ఇసుక లేక ఉప్పును నింపి బల్లపై పెట్టుము, రాయిపై ఉంచుము మరియు అప్పుడు ఉప్పులేక ఇసుకపై ఊదుము.

వారు ఒక ఇంటిని నిర్మించు చున్నట్లయిన, పునాది కొరకు ఇసుకను కాక రాయిని ఎందుకు ఎంచుకొందురు? అని పిల్లలను అడుగుము. మన జీవితములో నిర్మించబడవలసిన బలమైన పునాది అయిన రాయితో లేఖనములు యేసు క్రీస్తును పోల్చు చున్నవి అని వివరించుము. ఆయన బోధనలు జీవించుటకు ఎంచుకొనినప్పుడు మన జీవితములను మనము క్రీస్తు యొక్క రాతి పునాదిపై నిర్మించుకొందుము.

"బుద్ధి గల వాడు మరియు బుద్ధి లేని వాడు" (పిల్లల గీతముల పుస్తకము. 281) ను పాడుము. ప్రాథమిక కోరిస్టరును ఈ పాటపాడుటకు మీ తరగతికి సహాయము చేయుటకు మీరు ఆహ్వానించగోరవచ్చును. మీరు ఆ పాటను టేప్ రికార్డరులో కూడా

వినిపించవచ్చును. లేక తరగతి సభ్యులచే పాటలోని పదములను ముక్త కంఠముతో చెప్పించవచ్చును.

నీఫై మరియు లీహైలు ఈ వృత్తాంతములో రక్షకుని యొక్క ఖచ్చితమైన పునాదిపై వారి జీవితములను నిర్మించుకొనిరి, అనగా యేసు క్రీస్తును గూర్చి వారు బలమైన సాక్ష్యములు కలిగియుండిరి. ఆయనను గూర్చి బలమైన సాక్ష్యము పొందుటకు అనేకమంది లేమనీయులకు వారు సహాయము కూడా చేసిరి. మనము కూడా మన జీవితములను ఏకైక ఖచ్చితమైన పునాది అయిన యేసు క్రీస్తుపై నిర్మించుకొనగలము.

**లేఖన వృత్తాంతము**

హీలమన్ 5లో కనుగొనబడు లీహై మరియు నీఫైల వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన విధానముల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) ఏ విధముగా ఈ ఇద్దరు విశ్వాసులైన మనుష్యులు, యేసు క్రీస్తును వారి జీవితములకు పునాదిగా చేసుకొనిరో నొక్కి చెప్పుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట  వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- హీలమన్ ఎవరు? (హీలమన్ 2:2). అతని కుమారులకు హీలమన్ నీఫై మరియు లీహై అని ఎందుకు పేరు పెట్టెను? (హీలమన్ 5:6)
- మనము బాప్తీస్మము పొందినపుడు ఎవరి నామమును మనపై ధరించెదము? (2నీఫై 31:13). మనము యేసు క్రీస్తు వలె మరింతగా ఎట్లు కాగలము?
- నీఫై న్యాయాధిపతి పీఠమును ఎందుకు వదిలివేసెను? (హీలమన్ 5:2...4)
- మన పాపముల నుండి రక్షించబడుటను యేసు క్రీస్తు మనకు ఏ విధముగా సాధ్యము చేసెను? (హీలమన్ 5:9...10). యేసు క్రీస్తు మనలను పాపము నుండి విమోచించకలుగునట్లు మనము ఏమి చేయవలెను? (హీలమాన్ 5:11)
- “దేవుని యొక్క కుమారుడైన క్రీస్తు, మన విమోచకుని యొక్క బండపైన మీరు మీ పునాదిని నిర్మించవలసియున్నది” అనగా అర్థము ఏమి? (హీలమన్ 5:12). యేసు క్రీస్తు ఎందుకు ఏకైక ఖచ్చితమైన పునాది? యేసును మీ జీవితమునకు పునాదిగా మీరు ఏ విధముగా చేసుకొనగలరు?
- సాతాను “తన బలమైన గాలులను, అతని బాణములను మరియు వడగళ్లను ”నేడు వ్యక్తులపైన మరియు కుటుంబములపైన ఏ విధముగా ముందుకు పంపును? క్రీస్తు యొక్క పునాదిపై జీవితములను నిర్మించుకొనిన వారిపై అపవాది ఎంతటి శక్తిని కలిగియున్నది? (హీలమాన్ 5:12)
- హీలమన్ యొక్క బోధలు, నీఫై మరియు లీహైలను ఏ విధముగా పభావితము చేసెను? (హీలమన్ 5:13...14). నీ జీవితములో నీకు సహాయము చేసిన వేటిని మీ తల్లిదండ్రులు నీకు ఏమి బోధించిరి?

- చెరసాలలో నీఫై మరియు లీహై పటమును ప్రదర్శించుము. నీఫై మరియు లీహైలు చెరసాలలో ఏ విధముగా కాపాడబడిరి? (హీలమన్ 5:22...23). మనము యోగ్యులమై ఉన్న యెడల మనము ఏ విధముగా సహాయము చేయబడవచ్చును?
- చెరసాలలో ఉన్న లేమనీయులతో యేసు క్రీస్తు ఏ విధముగా సంభాషించెను? (హీలమన్ 5:29...30). ఆ స్వరము ఏ విధముగా ఉండెను? లేమనీయులకు ప్రభువు ఏమి చెప్పెను? (హీలమన్ 5:29,32)
- చీకటి యొక్క మబ్బులు తొలగిపోవుటకు ఏమి చేయవలెనని అమ్మినాదాబ్ లేమనీయులకు చెప్పెను? (హీలమన్ 5:41) చీకటి తొలగించబడిన తరువాత లేమనీయులకు ఏమి జరిగెను? (హీలమన్ 5:43...47) మీరు అక్కడ ఉన్న యెడల ఎటువంటి అనుభూతి పొంది యుండెడి వారని అనుకొనుచున్నారు? మన జీవితములలో ఆత్మను కలిగియుండుట ఎటువంటి అనుభూతి? వారి జీవితములలో ఆత్మను అనుభూతి చెందినటువంటి అనుభవములను పంచుటకు పిల్లలను అనుమతించుము.
- లేమనీయులకు ఎవరు దర్శనమిచ్చిరి? (హీలమన్ 5:48) దూతలను చూచిన తరువాత లేమనీయులు ఏమి చేసిరి? (హీలమన్ 5:50)
- మార్పు చెందిన వారు వారి క్రియలను ఏ విధముగా మార్చుకొనిరి? (హీలమన్ 5:51...52). యేసు క్రీస్తు మన సాక్ష్యముల యొక్క పునాది అని చూపుటకు మనము జీవించకలుగు కొన్ని విధములు ఏవి?

---

**వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు**

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా, పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది మాటలను కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము. హీలమన్ 5:12 “జ్ఞాపకముంచుకొనుడి, మీరు మీ పునాదిని కట్టవలయును. అది దేవుని యొక్క కుమారుడైన క్రీస్తే, మన విమోచకుడైన బండపైన అయ్యున్నదని జ్ఞాపకముంచుకొనుడి” పిల్లలను సవాలు చేయుడి

   నాల్గవ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శనము చేయుము, మరియు దానిని కంఠస్తము చేయుటకు సహాయము చేయుము. సువార్త యొక్క నియమములు మరియు సువార్త యొక్క విధులు, యేసు క్రీస్తు యొక్క పునాదిపై మన జీవితములను నిర్మించుకొనుటకు ఏ విధముగా సహాయము చేయునో పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.

---

**ముగింపు**

సాక్ష్యము

రక్షకుని గూర్చి మీ జీవితములో ఆయన ప్రభావమునుగూర్చి సాక్ష్యమియ్యుము. సాతాను యొక్క శోధనలను ఎదిరించుటకు నీ సాక్ష్యము ఏ విధముగా నీకు బలము నిచ్చు చున్నదో పంచుకొనుము. ఆయన బోధలను అనుసరించుటకు ఎంచుకొనుట ద్వారా

మరియు ఆయన వలె మరింతగా అగుటకు నిర్విరామముగా ప్రయత్నించుట ద్వారా యేసు క్రీస్తును వారి జీవితములకు పునాదిగా చేసుకొనుటకు పిల్లలతో సవాలు చేయుము.

సూచించబడిన గృహ పఠనము

హీలమన్ 5:12ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువుటకు పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# నీఫై ప్రవచించును

పాఠము

29

---

**ఉద్దేశ్యము** రక్షకుని గూర్చి బోధించుటకు మరియు పశ్చాత్తాపము చెందుటకు సహాయము చేయుటకు మరియు జరుగబోవు వాటిని గూర్చిహెచ్చరించుటకు పరలోకపు తండ్రి ప్రవక్తలను పంపునని పిల్లలకు బోధించుట.

---

**సిద్దపాటు**

1. హీలమన్ 6:18...23 మరియు 7...9ను ప్రార్థనా పూర్వకముగా అధ్యయనము చేయుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలు మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   - ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   - పాఠము యొక్క అంతములో ఉన్న పాద ముద్రల యొక్క ఏడు ప్రతులు ప్రతి పాద ముద్రపై ఈ క్రింది పదములలో ఒక దానిని వ్రాయుము. ప్రవక్తను అనుసరించుడి, అతనికి మార్గము తెలియును.
   - జీవించియున్న ప్రవక్త యొక్క సందేశపు ఒక ప్రతి (ఎన్‌సైన్ యొక్క కాన్ఫరెన్సు ప్రతి లేక అంతర్జాతీయ వార పత్రిక యొక్క ప్రతి నుండి)
   - జీవించియున్న ప్రవక్త యొక్క ఒక పటము

---

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమములు**

తరగతి ప్రారంభమునకు ముందు కాగితపు పాద ముద్రలను ఏ క్రమములోనైనా తిరగవేసి తరగతి గది నేలకు అతికించుము. పాదముద్రలు ప్రవక్త యొక్క పటము వద్దకు నడిపించునట్లు చేయుము. పాద ముద్రల యొక్క మార్గమును అనుసరించమని పిల్లలను అడుగుము. అప్పుడు పాదముద్రలను సేకరించి సరియైన క్రమములో అమర్చుము. వాటిపై వ్రాయబడిన పదములను గట్టిగా తరగతిచే చదివించుము. మనము ఈ మాటలను అనుసరించిన యెడల మనము సత్యమును తెలుసుకొనగలము మరియు మోసము చేయబడుట నుండి తప్పించుకొనగలము అని వివరించుము. ఈ పాఠము హీలమన్ యొక్క కుమారుడైన ప్రవక్తయైన నీఫైను గూర్చినది అని వివరించుము. నేరము జరిగిన ప్రదేశము నందు లేకుండానే హత్య జరిగినది అని మరియు హంతకుడు ఎవరో అని నీఫైకు తెలియును. ప్రవక్త నీఫైను గూర్చి వారు మరింత నేర్చుకొనుచుండగా వారు జీవించియున్న ప్రవక్త యొక్క మాటల యందు వారి నమ్మకమును బలపర్చుకొనగలరని పిల్లలకు చెప్పుము.

**లేఖిన వృత్తాంతము** హీలమన్ 7..9 నుండి నీఫై యొక్క హెచ్చరిక మరియు అనుభవములను పిల్లలకు బోధించుము. (పిల్లలకు లేఖిన వృత్తాంతమును బోధించుటకు పద్దతుల కొరకు “లేఖినముల నుండి బోధించుట ’ vii పేజీ చూడుము). మనకు రక్షకుని గూర్చి బోధించుటకు, సంతోషమును కనుగొనుటకు సహాయము చేయుటకు, పశ్చాత్తాప పడుటకు, సహాయము చేయుటకు మరియు రాబోవు విషయములను గూర్చి మనలను హెచ్చరించుటకు పరలోకపు తండ్రి ప్రవక్తలను పంపును అని నొక్కి చెప్పుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు** మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖినపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖినములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుడి. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట వారికి లేఖినముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- గాడియాంటన్ దోపిడీదారులు ఎవరు? (హీలమన్ 6:18) ఈ ముఠా ఏ ప్రమాణములను తీసుకొనెను? (హీలమన్ 6:21...22) గాడియాంటన్ దోపిడీదారులు ఏ దుష్ట కార్యములు చేసిరి? (హీలమన్ 6:23)
- ప్రజల యొక్క దుష్టత్వము కారణముగా నీఫై ఏమి చేసెను? (హీలమన్ 7:6...7, 10). అతనిని వారు గోపురముపై చూచి నప్పుడు ప్రజలు ఏమి చేసిరి? (హీలమన్ 7:11...12)
- నీఫై ప్రజలకు ఏమి చెప్పెను? (హీలమన్ 7:13...18). అతడు పశ్చాత్తాపమును గూర్చి ఎందుకు మాట్లాడెనని నీవనుకొనుచున్నావు? మనము పశ్చాత్తాపము చెందుటకు ఏమి చేయవలెను?
- వారు పశ్చాత్తాపము చెందని యెడల ఏమి జరుగును అని నీఫై చెప్పెను? (హీలమన్ 7:19, 22). ఈ విషయములు జరుగునని నీఫై ఏ విధముగా ఎరుగును? (హీలమన్ 7:29) మనము పశ్చాత్తాపము చెందని యెడల మనకు ఏమి జరుగునని ఇతర ప్రవక్తలు చెప్పిరి? జీవించియున్న ప్రవక్తలకు చెవి యొగ్గుట మన జీవితములలో మనకు ఏ విధముగా సహాయము చేయును? (సి & ని 21:4...6)
- నీఫై యొక్క బోధలకు న్యాయాధిపతులు ఏ విధముగా ప్రతిస్పందించిరి? (హీలమన్ 8:1). కొంతమంది ప్రజలు నీఫైను ఏ విధముగా బలపరిచిరి? (హీలమన్ 8:7...9). సత్యము కొరకు నిలుచుటకు కొన్నిమార్లు ఎందుకు ధైర్యము అవసరమగును? జీవించియున్న ప్రవక్త ను నిలుపుటకు మనము ఏమి చేయగలము?
- పరిశుద్ద ప్రవక్తలు అందరూ దేనిని గూర్చి సాక్ష్యమిచ్చిరి? (హీలమన్ 8:14...16) యేసు క్రీస్తును గూర్చి జీవించియున్న ప్రవక్త మనకు ఏమి బోధించెను? యేసును గూర్చి జీవించియున్న ప్రవక్త ఇచ్చిన సందేశమును సంక్షిప్తముగా మీరు పంపగోరవచ్చును.
- వారి అత్యుత్తమ న్యాయాధిపతిని గూర్చి నీఫై ప్రజలకు ఏమి చెప్పెను? (హీలమన్ 8:27...28). ఏమి జరిగెనో నీఫైకు ఏ విధముగా తెలియును?
- వారు న్యాయపీఠము వద్దకు పరుగెత్తి వెళ్ళినప్పుడు ఆ అయిదుగురు మనుష్యులు దేనిని గూర్చి ఆలోచించు చుండిరి? (హీలమన్ 9:2). చివరికి ఆ అయిదుగురు మనుష్యులూ నీఫై యొక్క అన్ని మాటలను నమ్మిరి అని మనకు ఎలా తెలుసును? (హీలమన్ 9:4...5, 39). జీవించియున్న ప్రవక్తను గూర్చి మన సాక్ష్యమును బలపరుచుకొనుటకు మనము ఏమి చేయగలము?

- నీఫై ఒక అబద్ధపు ప్రవక్త అని ప్రజలను ఒప్పించుటకు ఇతర న్యాయాధిపతులు ఏ విధముగా ప్రయత్నించిరి? (హీలమన్ 9:16). వారి నిందలకు నీఫై యొక్క ప్రతిస్పందన ఏమిటి? (హీలమన్ 9:25...35)
- కొంతమంది ప్రజలపై నీఫై యొక్క బయల్పాటు ఎటువంటి ప్రభావమును కనపర్చెను? (హీలమన్ 9:39...41). ప్రవక్తలను అనుసరించుట ద్వారా నీవు ఏ విధముగా ఆశీర్వదించబడితివి? ప్రవక్త యొక్క పాత్రను అర్థము చేసుకొనుటకు పిల్లలకు సహాయము చేయుటకు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 3ను మీరు ఉపయోగించవచ్చును.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము సందర్భముగా ఏ సమయములోనైన, పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. హీలమన్ 8..9 నుండి వృత్తాంతమును పిల్లల చేత పాత్రాభినయము చేయించుము.
2. ఎల్డర్ జేమ్స్ ఇ. ఫాస్ట్ నుండి ఈ క్రింది వ్యాఖ్యానమును చదివి చర్చించుము

   “సంఘమునకు బయల్పాటు దారునిగా సంఘము యొక్క అధ్యక్షునిగా మన అందరి కొరకూ నడిపింపును పొందును అని మనము వాగ్దానము చేయబడితిమి. ఆయన చెప్పిన దానికి మరియు సలహాలకు చెవియొగ్గుట యందు మన భద్రత ఆధారపడి యుండును. (అక్టోబరు 1989, కాన్ఫరెన్సు రిపోర్టులో 11వ పేజీ; లేదా ఎన్‌సైన్ నవంబరు 1989 10వ పేజీ; సిద్ధాంతములు మరియు నిబంధనలు 21:4...6 కూడా చూడుడి)
3. కడవరి దిన ప్రవక్తలు పరలోకపు తండ్రి నుండి జ్ఞానమును ఏ విధముగా బయల్పరుచుట కొనిసాగించుదురో చర్చించుము? బుద్ది వాక్యము వంటి కడవరి దిన బయల్పాటుల యొక్క కొన్ని ఉదాహరణలు ఇయ్యుము. (సిద్ధాంతములు మరియు నిబంధనలు 89 చూడుము) మరియు వాటిని అనుసరించిన వారి జీవితములను అవి ఏ విధముగా ఆశీర్వదించినవో చెప్పుము. ఇటీవలి కాన్ఫరెన్సు సందేశములో నుండి జీవించియున్న ప్రవక్త యొక్క మాటలను పంచుము. (అంతర్జాతీయ వార్తాపత్రికలు చూడుడి) ప్రవక్త యొక్క సలహాను అనుసరించుట ద్వారా వారు ఏ విధముగా ఆశీర్వదింపబడగలరో పిల్లలను అడుగుము.
4. తొమ్మిదవ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శనము చేసి పిల్లలు దానిని కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.


---

## ముగింపు

**సాక్ష్యము** — జీవించియున్న ప్రవక్తను గూర్చి మరియు ఆయన బోధించిన వాటి యొక్క సత్యమును గూర్చి సాక్ష్యమియ్యుము. ప్రవక్త యొక్క బోధలను అనుసరించుట ద్వారా మీరు ఏ విధముగా ఆశీర్వదించబడితిరో పిల్లలకు చెప్పుము.

**సూచించబడిన గృహ పఠనము** — ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా గృహము వద్ద హీలమన్ 8:25...28, 9ను చదువుటకు పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము



పాఠవ
# 30

# నీఫై గొప్ప శక్తిని పొందును

**ఉద్దేశ్యము** యాజకత్వము యొక్క శక్తి మరియు అధికారము ద్వారా యేసు క్రీస్తు ఆయన అనుచరులను మరియు ఆయన సంఘమును ఆశీర్వదించును అని పిల్లలకు బోధించుట

**సిద్దపాటు**

1. హీలమన్ 10ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి, పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెననుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్దపరుచుకొనుట” vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము:హీలమన్ 11:1…18
3. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము
లైట్లను ఆర్పివేసి మీ తరగతిని ప్రారంభించుము. అసాధారణమైనది ఏదైనా వారు గమనించిరేమో పిల్లలను అడుగుము. ఎవరినైనా లైట్లు వేయమని అడుగుము. వెలుగును ఇచ్చునటువంటి విద్యుత్ యొక్క శక్తిని గూర్చి చర్చించుము. విద్యుత్తుతో పిల్లలు గృహములలో ఏవి పనిచేయునో చర్చించుము.. (స్టవ్, రిఫ్రిజిరేటర్, ఫాన్ (పంకాలు), పరికరములు మరియు మొదలగునవి). ఈ పాఠము వేరొకరకమైన శక్తిని గూర్చి అని, విద్యుత్తు కంటె బలమైన ఒక శక్తి; దేవుని యొక్క యాజకత్వము యొక్క శక్తిని గూర్చి అని వివరించుము.

వేరొక ప్రోత్సాహక కార్యక్రమము
విద్యుత్తు లేని తరగతి గదుల కొరకు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 1ని చూడుము

లేఖన వృత్తాంతము
హీలమన్ 10 నుండి, పరలోకపు తండ్రి యొక్క పనిని చేయుటకు యాజకత్వము యొక్క రక్షణ మరియు ముద్రించు శక్తిని, నీఫై పొందు వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (పిల్లలకు లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన విధానముల కొరకు “లేఖనముల నుండి బోధించుట” p. vii

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు
మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొనుటకు

మరియు ఆ నియమములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- నీఫై తన స్వంత గృహమునకు అతని మార్గమున వెళ్ళినప్పుడు అతడు ఏమి చేయుచుండెను? (హీలమన్ 10:2...3). ధ్యానించుట  అనగా అర్థము ఏమిటి? (గూర్చి ఆలోచించుట లేక లోతుగా పరిగణన లోనికి తీసుకొనుట) మనము దేనిని గూర్చి ఆలోచించవలెను లేదా ధ్యానించవలెను?
- నీఫైయులకు సువార్తను ప్రకటించుటకు అతడు శ్రమించు చుండగా నీఫై ఎందు నిరాశ చెందెను? (హీలమన్ 10:3)
- నీఫైను గూర్చి పరలోకపు తండ్రిని మరియు యేసు క్రీస్తును సంతోష పరచిన విషయము ఏది? (హీలమన్ 10:4). వారిని మనము ఏ విధముగా సంతోషపరచగలము?
- నీఫైకు ఏ దీవెనలను యేసు క్రీస్తు వాగ్దానము చేసెను? (హీలమన్ 10:5) "క్రీస్తు యొక్క చిత్తమునకు వ్యతిరేకమైనది" దేని కొరకూ నీఫై ప్రార్థించడు అనగా అర్థము ఏమిటి? యేసు క్రీస్తు యొక్క చిత్తమును అనుసరించుటను మనము ఏ విధముగా నేర్చుకొనగలము?
- ఏమి చేయుటకు నీఫైకు శక్తి ఇవ్వబడెను? (హీలమన్ 10:6...10)
- నీఫైకు ఇవ్వబడిన ముద్ర వేయు శక్తి ఏది? (హీలమన్ 10:7; సి &ని 132:7 కూడా చూడుము) యాజకత్వము యొక్క ఈ ముద్ర వేయు శక్తి ఈ దినమున మనలను ఏ విధముగా దీవించగలదు? (దేవాలయములలో మన కుటుంబములు నిత్యమూ కలిసియుండుటకు ముద్ర వేయబడును) . మీ కుటుంబము నిత్యమూ కలిసి జీవించగలదని తెలుసుకొనుట నీకు ఎటువంటి అనుభూతిని ఇచ్చు చున్నది? పిల్లలలో ఎవరైనా ముద్రింపబడుటకు దేవాలయమునకు వెళ్ళియుండిన యెడల, వారు వారి కుటుంబములకు ముద్ర వేయబడినపుడు ఎటువంటి అనుభూతి పొందిరో వారిని అడుగవచ్చును.
- ప్రజలకు ఏమి చెప్పుటకు ప్రభువు నీఫైను ఆజ్ఞాపించెను? (హీలమన్ 10:11) ప్రభువు అతనితో మాట్లాడుట ముగించినప్పుడు నీఫై అతని విధేయతను ఏ విధముగా చూపెను? (హీలమన్ 10:12). ఏ మార్గములలో ప్రభువు మనతో మాట్లాడును? మనము ఏ విధముగా విధేయతను చూపగలము?
- ముఖ్య న్యాయాధిపతి యొక్క హత్యను గూర్చిన నీఫై యొక్క బయల్పాటు, నీఫైయుల యొక్క జీవితమును ఎందుకు మార్చలేదు? (హీలమన్ 10:13)
- ఈ ప్రజలకు దేవుని యొక్క వాక్యమును ప్రకటించు చుండగా నీఫై ఏ విధముగా కాపాడబడెను? (హీలమన్ 10:15...17) "దేవుని యొక్క శక్తి" నీఫైతో నున్నది? అనగా అర్థమేమిటని నీవు అనుకొనుచున్నావు? యాజకత్వము నేడు మనలను ఏ విధముగా కాపాడి దీవించగలదు?
- నీఫై బోధల యొక్క ఏ ప్రభావము ఈ ప్రజలపై నున్నది? (హీలమన్ 10:18)
- యాజకత్వము యొక్క శక్తి ద్వారా నీవు మరియు నీ కుటుంబము ఏ విధముగా ఆశీర్వదించబడిరి?

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని సంక్షేపము, పునర్విమర్శనము, లేక సవాలుగా మీరు ఉపయోగించవచ్చును.

1. మీరు ఒక పదమును గూర్చి ఆలోచించు చున్నారని పిల్లలకు చెప్పుము. ఈ క్రింది వివరణలను విని, వారికి పదము తెలిసినప్పుడు, చేతిని పైకి ఎత్తుమని వారిని అడుగుము.

   ఇది దేవుని యొక్క శక్తి. ఈ శక్తి ద్వారా ప్రభువు ఆయన బిడ్డలను మరియు ఆయన సంఘమును ఆశీర్వదించును.ఈ శక్తిని కలిగియున్న వారు ప్రభువైన యేసు క్రీస్తుకు ప్రాతినిధ్యం వహించెదరు. రక్షకుడు జరగవలెనని కోరు పనులను చేయుటకు ఈ శక్తిని కలిగియున్న వారు నియమించబడుదురు.

- ఈ అధికారము యొక్క పేరు ఏమిటి? (యాజకత్వము)

  ఈ క్రింది పదములు వ్రాయబడిన కాగితములను ప్రదర్శించుము. "పరిచారకుడు ", "బోధకుడు ", "యాజకుడు ", "పన్నెండు ", "పధ్నాలుగు ", "పదహారు ", పద్దెనిమిది"

  ఈ క్రింది వివరణలను పిల్లల కొరకు ఒక్కొక్కటి ఒక్కొక్క సారి చదువుము. వివరణలకు సరిపడు పదములు వ్రాయబడిన రెండు కాగితములను కనుగొని వాటిని బోర్డుపై పెట్టుమని వారిని ఆహ్వానించుము. వివరణలను క్రమము లేకుండా చదివిన యెడల పెద్ద పిల్లలకు మరింత సవాలుగా ఉండును. (అహరోను యాజకత్వము యొక్క విధుల కొరకు వివరణలు మరియు నియమములు 20:46...59 నుండి తీసుకొనబడినవి. మెల్కీసెదెకు యాజకత్వము లోని ఎల్డర్ యొక్క కార్యలయము కొరకు వివరణలు సి & ని 20:38....45; 107:11...12 నుండి తీసుకోబడినవి)

  నేను నా పైన అహరోను యాజకత్వ అధికారము నియమించబడియున్నాను. నేను సంస్కారము అందించుదును. యాజకత్వ నాయకులకు వార్తాహరుడు గా నేను సేవచేయవచ్చును. నేను ఉపవాస అర్పణలను సేకరించుదును. సంఘ భవనములకు మరియు స్థలములకు జాగ్రత్త వహించుటకు నేను సహాయము చేయుదును. నేను ఏమై యున్నాను? నేను నియమింపబడకలిగినపుడు నా వయస్సు ఎంత? (పదములు వ్రాయబడిన కాగితములు "పరిచారకుడు", "పండ్రెండు")

  నేను అహరోను యాజకత్వము కలిగియుందును. పరిచారకుని యొక్క అన్ని శక్తులూ మరియు విధులు నేను కలిగియున్నాను, మరియు నేను సంస్కారము కొరకు రొట్టె మరియు నీరు సిద్ధపరిచెదను. నేను గృహ బోధకునిగా నియమింపబడవచ్చును. నేను ఏమై యున్నాను? నేను నియమింపబడకలిగినపుడు నా వయస్సు ఎంత? (పదములు వ్రాయబడిన కాగితములు "బోధకుడు" "పధ్నాలుగు")

  నేను అహరోను యాజకత్వము కలిగియుందును. పరిచారకుడు మరియు బోధకుల యొక్క అన్ని విధులు మరియు శక్తులునేను కలిగియున్నాను మరియు నేను సంస్కారమును నిర్వహించుదును (దీవించుదును). బాప్తీస్మమిచ్చుటకు,

అహరోను యాజకత్వము కలిగియున్న ఇతరులను నియమించుటకు సహాయము చేయుటకు, మెల్కీసెదెకు యాజకత్వము కలిగియున్న వారు లేనట్లయిన సమావేశముల యొక్క బాధ్యత వహించుటకు నాకు అధికారము కలదు.సంఘ సభ్యులు ఆజ్ఞలను జీవించుటకు నేను సహాయము చేయుదును. నేను ఏమై యున్నాను? నేను నియమింపబడకలిగినపుడు నా వయస్సు ఎంత? (పదములు వ్రాయబడిన కాగితములు "యాజకుడు" "పదహారు"

> నేను మెల్కీసెదెకు యాజకత్వము కలిగియుందును. నేను పూర్తి కాలపు మిషను పరిచర్య చేయవచ్చును. నేను బోధించుటకు, హెచ్చరించుటకు, వివరించుటకు, బాప్తీస్మము ఇచ్చుటకు మరియు సంఘమును కనిపెట్టుటకు పిలువబడితిని. నేను పరిశుద్ధాత్మ వరమును ఇవ్వవచ్చును, సమావేశములను నిర్వహించవచ్చును, చిన్న పిల్లలను దీవించవచ్చును, అస్వస్థులైన వారికి సేవ చేయవచ్చును మరియు కుటుంబ సభ్యులను దీవించవచ్చును, నేను ఏమై యున్నాను? నేను నియమింపబడకలిగినప్పుడు నా వయస్సు ఎంత? (పదములు వ్రాయబడిన కాగితములు "ఎల్డర్", "పద్దెనిమిది")

ఈ నాలుగు యాజకత్వ కార్యాలయముల యొక్క విధులను గూర్చి వారు నేర్చుకొనిన ఒక విషయమును చెప్పమని పిల్లలను అడుగుము.

యాజకత్వపు శక్తిని గూర్చి ఈ క్రింది కథను చెప్పుము:

ఎల్డర్ హెచ్. బి. బ్రౌన్, పన్నెండు మంది అపోస్తులుల కోరము యొక్క ఒక సభ్యుడుగా ఉండెను. ఎల్డర్ బ్రౌన్ యువకునిగా నున్నప్పుడు అతడు కెనడా సైన్యములో అధికారిగా నుండెను, మరియు మొదటి ప్రపంచ యుద్ధములో ఇంగ్లాండు రాజు తరుపున పోరాడుటకు ఇంగ్లండు పంపబడెను.

రాజునకు ఒక అధికారిగా నుండుటను, రాజు కొరకు ఎన్నో పనులు చేయకలుగుటకును, శక్తి కలిగియుండుటను ఎల్డర్ బ్రౌన్ ఇష్టపడెను.

ఒక ఉదయం ఎల్డర్ బ్రౌన్‌కు ఒక ఫోన్ పిలుపు వచ్చెను. ఆసుపత్రిలో నున్న ఒక సైనికుడు, ఎల్డర్ బ్రౌన్ వచ్చి తనను చూడవలెనని కోరెను. ఆసుపత్రిలో ఉన్న అనేక మంది సైనికులు ఎల్డర్ బ్రౌన్‌ను దర్శించమని కోరిరి. ఒక అధికారిగా వారిని ఇంటికి పంపివేయుటకు రాజు నుండి అతనికి అధికారము కలదు అని వారికి తెలుసు. ఎల్డర్ బ్రౌన్ ఆసుపత్రికి వెళ్ళినప్పుడు, అధికారిగా అతడు కలిగియున్న శక్తిని గూర్చి ఆలోచించెను. రాజు కొరకు మాట్లాడి, సైనికులు ఉండవలెనో లేక ఇంటికి వెళ్ళవలెనో నిర్ణయించకలిగియుండినందుకు అతడు ఆనందించెను.

"ఎల్డర్ బ్రౌన్ సైనికుని గదిలోనికి వెళ్ళినప్పుడు, ఇంటికి పంపివేయబడుటకు సైనికుడు అడుగలేదు. బదులుగా అతడు "బ్రౌన్ సహోదరుడా! నాకు ఒక దీవెన ఇచ్చెదవా? నేను మరణించబోవుచున్నానని నాకు భయముగా నున్నది, మరియు నన్ను జీవించనీయమని నీవు దేవుని అడుగవలెనని నేను కోరుచున్నాను"

ఎల్డర్ బ్రౌన్ ఆశ్చర్య పోయెను. అతడు అధికారిగా నుండి, మరియు రాజు యొక్క పని చేయకలిగియుండినందుకు ఆ సైనికుడు అతనిని పిలువనంపలేదు, అతడు యాజకత్వమును కలిగియున్నందుకు మరియు పరలోకపు తండ్రి యొక్క పని చేయకలిగియుండినందుకు సైనికుడు అతనిని పిలువనంపెను. రాజు యొక్క శక్తి ఆ సైనికుని ప్రాణమును కాపాడకలిగి యుండలేదు అని బ్రౌన్ ఎరుగును. సైనికుని

రక్షించుటకు పరలోకపు తండ్రి యొక్క శక్తి అవసరము. అప్పుడు తన చేతులను సైనికుడి పై ఉంచి అతనికి దీవెనను ఇవ్వగా అతడు చాలా దీనత్వమును అనుభూతి చెందెను.

ఎల్డర్ బ్రౌన్ ఆసుపత్రిని వదిలి వెళ్ళుచుండగా, అధికారిగా అతని శక్తిని గూర్చి అతడు ఆలోచించుట లేదు. అతని యాజకత్వపు అధికారము యొక్క శక్తిని గూర్చి అతడు ఆలోచించు చుండెను. భూమి పైన పరలోకపు తండ్రి యొక్క పనిని చేయుటకు మనుష్యులు యాజకత్వము కలిగియుండవలెనని అతడు ఎరుగును. అతడు యాజకత్వము కలిగియుండినందుకు అతడు సంతోషించెను. (Continuing the quest, p:26-27 నుండి తీసుకోబడినది)

4. యాజకత్వము కలిగియున్న వారు యాజకత్వమును ఉపయోగించుటను కలిగియున్న ఈ క్రింది పటములలో ప్రతి దానిని లేక అటువంటి పటముల యొక్క ప్రతులను పిల్లలకు ఇయ్యుము. (పటములను మీ సమావేశ మందిరము యొక్క గ్రంథాలయము నుండి పొందవచ్చును) . వారి పటమును చూపి, ప్రతి పటములోను ఏ విధి జరుపబడుచున్నదో మరియు ఆబాలుడు లేక మనుష్యుడు యాజకత్వములో ఏ కార్యస్థానము కలిగియున్నాడో వివరించుటకు పిల్లలను ఆహ్వానించుము.
   - బాలుడు బాప్తీస్మమివ్వబడుట (62018)
   - బాలిక నిర్ధారణ పొందుట (62020)
   - సంస్కారమును పంచుట (62021)
   - యాజకత్వము లోనికి (62341)
   - నియమింపబడుట
   - రోగులకు పరిచర్య చేయుట (62342)
   - సంస్కారమును దీవించుట (62343)
5. ఎల్డర్‌ల చేత యాజకులు మరియు బోధకులు ఏ విధముగా నియమింపబడవలెనో మొరోనై 3ను చదివి చర్చించుము
6. అయిదు మరియు ఆరు విశ్వాస ప్రమాణములను చదివి చర్చించుము. ఆ విశ్వాస ప్రమాణములను పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.
7.

---

## ముగింపు

**సాక్ష్యము**

మీ జీవితములో యాజకత్వపు శక్తి యొక్క దీవెనను గూర్చి సాక్ష్యమియ్యుము. యాజకత్వము వారి జీవితములలో దీవెనగా నుండిన అనుభవములను చెప్పుటకు పిల్లలను ఆహ్వానించుము.

**సూచించబడిన గృహ పఠనము**

గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనము గా హీలమన్ 10:1...12ను చదువుటకు పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

గమనిక: వచ్చే వారపు పాఠము కొరకు ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమమును ఉపయోగించుకొనుటకు మీరు నిర్ణయించుకొనినట్లయిన, పాత్రాభినయము చేయుటకు ముగ్గురు తరగతి సభ్యులను ముందుగానే నియమించుము.

# లేమనీయుడైన సమూయేలు

పాఠవ

31

**ఉద్దేశ్యము**

యేసు క్రీస్తు యొక్క మిషను మరియు జీవితమును గూర్చి ప్రవక్తలు ముందుగానే చెప్పిరి అని పిల్లలకు బోధించుట

**సిద్దపాటు**

1. హీలమన్ 13–14, మరియు 16 మరియు 3నీఫై 23:9–13ను ప్రార్థనా పూర్వకముగా అధ్యయనము చేయుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము: హీలమన్ 15
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా ఉపయోగపడు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   నీఫై, అబినడై, మరియు ఆల్మా (ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము చూడుము) ల యొక్క ప్రవచనముల భాగములు వ్రాయబడిన నోట్ కార్డులు
   నీఫై, అబినడై, మరియు ఆల్మా వేషధారణలో కొరకు చిన్న పాటి అలంకరణ, ఉత్తరీయములు, అంగీలు, పేరును ధరించునవి ఉపయోగించుటకై పిల్లల కొరకు తీసుకొని రమ్ము.
   పటము 4–42, గోడపై లేమనీయుడైన సమూయేలు (సువార్త చిత్ర పటముల సముదాయము 314, 62370)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

మీ తరగతి నుండి బాగుగా చదువగల ముగ్గురు పిల్లల చే నీఫై. అబినడై, మరియు ఆల్మాల పాత్రాభినయము చేయించుము. వారిలో ప్రతి ఒక్కరూ ఒక పేరుగల చీటీ లేక అసంపూర్ణ వస్త్రధారణ ను కలిగియుండవచ్చును. తరగతిని దర్శించి యేసు క్రీస్తు యొక్క జీవితమును గూర్చి మరియు మిషనును గూర్చిన వారి ప్రవచనములను మరలా చెప్పుటకు కాలయంత్రం నుండి వచ్చినట్లుగా వారు నటించవచ్చును.

"కీస్తు పుట్టుకకు దాదాపు ఆరువందల సంవత్సరముల మునుపు నేను వాగ్దాన దేశమునకు చేరుకొంటిని. క్రీస్తు పుట్టుకను మరియు మరణమును గూర్చి నాకు బోధించిన ఒక దర్శనమును గూర్చి నా ప్రజలకు నేను చెప్పితిని; 'నేను చూచితిని మరియు తిరిగి ఆ కన్యకను, ఆమె చేతులలో ఒక బిడ్డను ఎత్తుకొని యుండుట

చూచితిని, మరియు ఆ దేవదూత నాతో చెప్పెను. ఇదిగో దేవుని యొక్క గొఱ్రె పిల్లను చూడుము, అతడు సిలువపైన ఎత్తబడి మరియు లోక పాపముల నిమిత్తము వధింపబడుటను నేనుచూచితిని (1నీఫై 11:20...21, 33) నేను ఎవరిని? (నీఫై)

"యేసు క్రీస్తునకు దాదాపు నూటా యాభై సంవత్సరములకు ముందు నేను జీవించితిని. నన్ను ప్రజలు ఇష్టపడలేదు మరియు నేను వారికి చెప్పిన విసయముల యందు నమ్మికయుంచలేదు. యేసు క్రీస్తు 'నరుల యొక్క సంతానము మధ్యకు దిగి వచ్చునని మరియు 'జనుల అతిక్రమములను తనపై తీసుకొని "బాధింపబడి మరియు వధింపబడుట" ద్వారా తన జనులను విమోచించును (మోషైయ 15:1, 7, 9) అని నేను ప్రవచించితిని. నా సాక్ష్యము కొరకై నేను కొయ్యకు కాల్చబడితిని నేను ఎవరిని"? (అబినడై)

"యేసు క్రీస్తు పుట్టుటకు వంద సంవత్సరముల మునుపు నేను పొందిన ప్రత్యేక దర్శనము తరువాత రాబోవుచున్న మన విమోచకుని ద్వారా మాత్రమే నేను రక్షించబడగలనని నేను ఎరిగితిని, మరియు ఆయన ప్రతి రకమైన బాధలు మరియు శ్రమలు మరియు శోధనలు అనుభవించుచూ ముందుకు వెళ్ళును, మరియు ఆయన వదులు చేయునట్లు ఆయన మరణమును తనపైన తీసుకొనును, (మరియు) వారి యొక్క బలహీనతలను బట్టి తన జనులను ఆదరించును లేక సహాయము చేయును; (ఆల్మా 7:10...12)అని నేను నేర్చుకొనిన దానిని జనులకు చెప్పుటకు నేను ప్రతి చోటా ప్రయాణించితిని.నేను ఎవరిని? (ఆల్మా)

ఈ ముగ్గురు ప్రవక్తలు మాత్రమే యేసు క్రీస్తును గూర్చి ప్రవచించలేదు ఇతర ప్రవక్తలందరూ ప్రకటించిరి. మోషైయ 13:33 చూడుము; "ఏలయనగా ఇదిగో మెస్సియా యొక్క రాకడను గూర్చి మరియు దేవుడు తన జనులను విమోచించు నని మోషే వారికిప్రవచించలేదా? అవును మరియు లోకము ప్రారంభమైనది మొదలుకొని ప్రవచించిన ప్రవక్తలు అందరూ వారు అంతో లేక ఇంతో ఈ విషయములను గూర్చి పలికియుండలేదా? "ఈ పాఠములో క్రీస్తు యొక్క జననము, మిషను, మరియు మరణమును గూర్చి శక్తితో మరియు గొప్ప ధైర్యముతో బోధించిన మరియొక ముఖ్య ప్రవక్త, లేమనీయుడైన సమూయేలు గూర్చి వారు నేర్చుకొందురని వివరించుము.

**లేఖన వృత్తాంతము**

పిల్లలకు హీలమన్ 13...14, 16 నుండి లేమనీయుడైన సమూయేలు యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) యేసును మరియు ప్రాయశ్చిత్తమును గూర్చి ప్రజలకు సమూయేలు ధైర్యముగా బోధించెనని చెప్పుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయము చేయును.

- నీఫైయులకు బయలు పరుచుటకు లేమనీయుడైన సమూయేలుకు ఏ సందేశము పంపబడెను? (హీలమన్ 13:6..7) సమూయేలు బోధించుటకు పంపబడిన సంతోషకరసువర్త మానము ఏమిటి? (హీలమన్ 14:9), 11...13. "సంతోషకర సువర్త

మానము" అనగా "మంచి వార్త" లేక సువార్త అని వివరించుడి) యేసు క్రీస్తు యొక్క సువార్త మనకు ఎందుకు మంచి వార్త? (మనము పశ్చాత్తాపము చెంది మన పాపముల విషయమై క్షమాపణ పొందవచ్చును)

- వారు పశ్చాత్తాపము పొందని యెడల నీఫైయులకు ఏమి జరుగునని సమూయేలు చెప్పెను? (హీలమన్ 13:6, 8...10) మనతో ఆత్మను కలిగియుండుట ఎందుకు ముఖ్యము? పశ్చాత్తాపమును విడిచి పెట్టకుండుట ఎందుకు ముఖ్యము? (హీలమన్ 13:38)
- నీఫైయులు ప్రవక్తలకు బదులుగా ఎవరిని అనుసరించు చుండిరి? (హీలమన్ 13:27...29) ఎటువంటి "మూర్ఖమైన మరియు అంధమార్గ దర్శినిలు మనలను నేడు నడిపించు చున్నవి? కొన్ని సార్లు ఏ విధముగా ఇతరులు మన చేత తప్పు చేయించుటకు ప్రయత్నము చేయుదురు?
- సమూయేలు యొక్క బోధలను ప్రజలు ఎందుకు తిరస్కరించిరి? (హీలమన్ 14:10)
- గోడపైన లేమనీయుడైన సమూయేలు పటమును ప్రదర్శించుము. సమూయేలు పట్టణపు గోడపైకి ఎందుకు ఎక్కెను? (హీలమన్ 14:11...12) ఐదు సంవత్సరములలో ఏమి జరుగునని సమూయేలు ప్రవచించెను? మరియు గురుతులు ఏమిటి? (హీలమన్ 14:2...6). క్రీస్తు యొక్క మరణ సమయములో ఏ గురుతులు ఉండవచ్చును? (హీలమన్ 14:20...28). నీఫైయులకు ప్రభువు ఎందుకు ఈ సూచనలను బయలుపరిచెను? (హీలమన్ 14:12...13, 28)
- ప్రాయశ్చిత్తమును గూర్చి సమూయేలు ఏమి బోధించెను? (హీలమన్ 15...18) ప్రాయశ్చిత్తమును మనము అర్థము చేసుకొనినప్పుడు మనము ఏ బాధ్యతను కలిగియున్నాము? (హీలమన్ 14:19), మన కార్యముల యెడల మనము ఎటువంటి బాధ్యతను కలిగి యున్నాము? (హీలమన్ 14:30...31)
- సమూయేలు బోధించుట ముగించిన తరువాత అతనిని నమ్మిన వారు ఏమి చేసిరి? (హీలమన్ 16:1) అతనిని నమ్మిన వారు ఏమి చేసిరి? (హీలమన్ 16:6). ప్రవక్తలను నమ్మకుండుటకు ప్రజలు ఎందుకు ఎంచుకొనిరి అని నీవనుకొనుచున్నావు? ప్రవక్తల యందు మన సాక్ష్యములను బలపరుచుకొనుటకు మనము ఏమి చేయగలము?

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా, పునర్విమర్శనము, సంక్షేపము లేక సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. జీవించియున్న ప్రవక్త యొక్క కొన్ని ఇటీవలి సందేశములను కనుగొనుము. (ప్రత్యేకముగా అంతర్జాతీయ వార పత్రికలలో, కాన్ఫరెన్సు ప్రతులను చూడుము). సందేశము నుండి కొన్ని భాగములను చదువుడి మరియు నేడు ప్రవక్త వారిని ఏమి చేయమనిబోధించు చున్నాడో పిల్లలను కనుగొననీయుము. పిల్లల జవాబులను బోర్డుపై వ్రాయుము. వారు అనుసరించగోరు ఒక సూత్రమును పిల్లలలో ప్రతి ఒక్కరిని ఎంచుకొననీయుము, మరియు దానిని ఒక నోట్ కార్డుపై వ్రాయించుము.
2. బోర్డుపై రెండు వరుసల శీర్షికలను వ్రాయుము. క్రీస్తు జననము యొక్క శీర్షికలను వ్రాయుము. "క్రీస్తు జననము యొక్క సూచనలు" మరియు "క్రీస్తు మరణము యొక్క

సూచనలు" ఈ పాఠములు చర్చించబడిన యేసు క్రీస్తు యొక్క జననము మరియు మరణము యొక్క సూచనలు విడి కాగితములపై వ్రాయుడి, మరియు వాటిని చిన్న పాత్రలో కలుపుడి. పిల్లలు ఒకరి తరువాత ఒకరు ఒక దానిని మరియు చదివి దానిని రెండు శీర్షికలలోను ఒక దాని క్రింద పెట్టనీయుము.

క్రీస్తు జననము యొక్క గురుతులు
- పరలోకములో గొప్ప వెలుగులు
- ఒక పగలు ఒక రాత్రి మరియు పగలు అసలు రాత్రి లేనట్లుగా
- ఒక క్రొత్త తార
- ఆకాశములో అనేక అద్భుతములు మరియు సూచనలు

క్రీస్తు మరణము యొక్క సూచనలు (హీలమన్ 14:20...28)
- సూర్యుడు, చంద్రుడు, మరియు తారలు అంధకారమగును
- మూడు రోజుల పాటు వెలుగుండదు
- అనేక గంటల సమయము కొరకు ఉరుములు, మరియు మెరుపులు
- భూమి కంపించును మరియు వణుకును
- గట్టి ముద్ద అయిన బండలు పగులును
- గొప్ప తుఫానులు ఉండును
- పర్వతములు క్రిందకు పరచబడును
- లోయలు పర్వతము లగును.
- రహదారులు పాడై పోవును
- పట్టణములు నిర్జనమగును

3. ఆరు, ఏడు, మరియు తొమ్మిదవ విశ్వాస ప్రమాణములను కంఠస్తము చేయుము.

---

## ముగింపు

సాక్ష్యము — గత కాలము మరియు ప్రస్తుతము రెండు కాలముల లోనూ ప్రవక్తలు మనకు చెప్పు విషయముల యొక్క యథార్థతను గూర్చి సాక్ష్యమీయుము.

సూచించబడిన గృహ పఠనము — హీలమన్ 14:1...14, 20...31ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# యేసు క్రీస్తు యొక్క పుట్టుక గురుతులు ఊ ఎరికా

పాఠమ
# 32

**ఉద్దేశ్యము** మనము విశ్వాసము కలిగియున్నప్పుడు యేసు క్రీస్తు నందు మన సాక్ష్యములను సూచనలు బలపరచగలవు అని పిల్లలకు బోధించుట

**సిద్దపాటు**

1. 3నీఫై 1…2 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము అపుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించవలెనని అనుకొనుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్దపరుచుకొనుట” vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పాఠము యొక్క అంతములో దృశ్య సహాయములు చేర్చబడినవి. (లేక మీరు బోర్డుపై సాధారణ చిత్రములు వేయవచ్చును)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

అనేక సంవత్సరముల క్రితము సంభవించిన ఒక సంఘటనను గూర్చిన కొన్ని కిటుకులను మీరు ఇవ్వబోవుచున్నారని పిల్లలకు చెప్పుము. ఆ కిటుకులు ఏ సంఘటనను వివరించు చున్నవో వారికి తెలిసినపుడు వారిని చేయి ఎత్తమని అడుగుము. వారి చేతికి మీరు అందించు చుండగా తరగతి ముందుకు వచ్చి ఆ పటములు పట్టుకొనుటకు పిల్లలను ఆహ్వానించుము. (పాఠము చివర ఉన్న సహాయములను చూడుము)

దూత
గొఱెల కాపరి యొక్క కర్ర
గాడిద
నక్షత్రము
పశువుల శాల
పసిపాప

ఆ సంఘటన యేసుక్రీస్తు యొక్క జననము అని పిల్లలు ఊహించినప్పుడు, నక్షత్రమును ప్రదర్శించుము. ఈ పాఠము యెరుషలేమునకు దూరముగా ఎక్కడ రక్షకుని జననము యొక్క సూచనల కొరకు ఎదురు చూచి ప్రజలు నక్షత్రమును చూచిరో ఆ ప్రదేశమును గూర్చి బోధించును అని వివరించుము.

లేఖన వృత్తాంతము

క్రీస్తు యొక్క జననము సమయములో జారహెమ్ల లోని ప్రజల వృత్తాంతమును 3నీఫై 1...2 నుండి పిల్లలకు బోధించుము (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) ఈ వృత్తాంతములోని నీఫై, హీలమన్ యొక్క కుమారుడైన నీఫై యొక్క కుమారుడు అని వివరించుము.

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయించుకొనుటకు ఉత్తమముగాఉపయోగపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలతో కలిసి రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సమాయపడును.

- లేమనీయుడైన సమూయేలు యొక్క ప్రవచనములను గూర్చి ప్రజలలో కొందరు ఏమనుచుండిరి? (3నీఫై 1:5...6). విశ్వాసులు అవిశ్వాసుల పట్ల ఎట్లు ప్రతిస్పందించెను? (3నీఫై 1:7)
- వారు ఏ సూచన కొరకు ఎదురుచూచు చుండిరి? (3నీఫై 1:8). వారి ధృఢత్వము వారి విశ్వాసమును గూర్చి మనకు ఏమి బోధించు చున్నది?
- విశ్వసించిన వారికి అవిశ్వాసులు ఎటువంటి బెదిరింపును పెట్టిరి? (3నీఫై 1:9) దేవుని యందు నమ్మిక యుంచు వారి యెడల కొందరు ఎందుకు ఆగ్రహమును కలిగియుందురు అని నీవనుకొనుచున్నావు?
- ప్రజల యొక్క దుష్టత్వమును చూచినపుడు నీఫై ఏమి చేసెను? (3నీఫై 1:12), నీఫై యొక్క ప్రార్థనకు జవాబు ఏమై యుండెను? (3నీఫై 1:13...14) తాను లోకములోనికి వచ్చుచున్నాడని యేసు క్రీస్తు ఎందుకు చెప్పెను?
- ఆ ప్రవచనము ఏ విధముగా నెరవేరెను? (3నీఫై 1:15, 19). ఆ ప్రవచనము నెరవేరుట యొక్క సూచనలను చూచినపుడు అవిశ్వాసులు ఎందుకు ఎంతో భయపడిరి? (3నీఫై 1:18). నీవు అక్కడ ఉండిన యెడల ఏ విధముగా అనుభూతి చెందియుండెడి వాడవు?
- బెత్లెహేములో కూడా కనబడిన ఏ సూచనను నీఫైయులు చూచిరి? (3నీఫై 1:21)
- సూచనల యందు నమ్మిక యుంచకుండా ప్రజలను నిలుపుటకు ప్రయత్నించుటకు సాతాను ఏమి చేయును? (3నీఫై 1:22). ప్రజలు ప్రభువు నందు వారి నమ్మకమును ఏ విధముగా చూపిరి? (3నీఫై 1:22...23)
- ప్రజల యొక్క విశ్వాసము మరియు నీతియుక్తత తగ్గుటకు కారణమైనది ఏది జరిగెను? (3నీఫై 1:29...30) మన తల్లిదండ్రుల యొక్క నీతియుక్తమైన ఉదాహరణలను మరియు బోధలను అనుసరించుట ఎందుకు ముఖ్యము? నీ తల్లిదండ్రులకు విధేయత చూపుట ద్వారా నీవు ఏ విధముగా దీవించబడితివి?
- వారు చూచిన అనేక సూచనల పట్ల ప్రజల యొక్క వైఖరి ఏమై యుండెను? (3నీఫై 2:1...2). సూచనల మీద ఆధారపడిన సాక్ష్యముల యొక్క బలమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము? మన సాక్ష్యములను బలపరుచుకొనుటకు మనము ఏమి చేయగలము?
- నీఫైయుల యొక్క అవిశ్వాసము యొక్క ఫలితములు ఏవి? (3నీఫై 2:3, 11) తమను తాము రక్షించుకొనుటకు నీతిమంతులైన నీఫైయులు మరియు లేమనీయులు ఏమి

చేసిరి? (3నీఫై 2:12). సంఘము లోని ఇతర సభ్యులలో కలిసి ఉండి పరలోకపు తండ్రిని ఆరాధించుట, మనము బలముగా ఎదుగుటకు ఏ విధముగా మనకు సహాయపడును?

- వారి దుష్టత్వము కారణముగా చివరకు ప్రజలకు ఏమి జరిగెను? (3నీఫై 2:17...19)
- యేసుక్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి ప్రవచనములు నెరవేరునని నీవు ఏ విధముగా ఎరుగుదువు? (3నీఫై 1:20)
- యేసుక్రీస్తు మరలా వచ్చినప్పుడు లోకము ఏ విధముగా ఉండునని నీవు అనుకొనుచున్నావు? ఆయన వచ్చినపుడు ఎటువంటి వ్యక్తిగా నీవు ఉండగోరుచున్నావు? రెండవ రాకడకు సిద్దపడుటకు ఇప్పుడు మనము ఏమి చేయగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. సూచనలను అడిగిన లేక చూచిన వ్యక్తులు, వారి పాత పాఠములలో నేర్చుకొనిన వారి అవిశ్వాసులైన పేర్లను కొన్నింటిని చెప్పమని పిల్లలను అడుగుము మరియు వారి సాక్ష్యములపై ఆ సూచనలు కలిగియున్న ప్రభావమును చర్చించుము. పిల్లలకు సహాయము అవసరమైన యెడల ఈ క్రింది ఉదాహరణలు ఉపయోగించుము.
   లేమన్ మరియు లెముయెల్ (1నీఫై 3:28...31; 17:45)
   షేరమ్ (జేకబ్ 7:13...20)
   కొరిహోర్ (ఆల్మా 30:43...56)
2. గృహ బోధకులుగా లేక దర్శించు బోధకులుగా నటించుమని పిల్లలను అడుగుము. యేసుక్రీస్తును గూర్చి వారి సాక్ష్యము నందు బలముగా నిలిచియుండుటకు ప్రజలకు సహాయము చేయుటకు వారు ఏమి బోధించుదురో పంచుటకు పిల్లలను స్వచ్ఛందముగా ముందుకు రానియ్యుము.
3. 3నీఫై 1:20 ను కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము మరియు అది మన జీవితములలో ఏ విధముగా అన్వయించునో చర్చించుము.

   పదవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుము.

---

## ముగింపు


**సాక్ష్యము**

చెప్పబడిన అన్ని ప్రవచనములను పరలోకపు తండ్రి నెరవేర్చునని సాక్ష్యమీయుము. నీతియుక్తమైన జీవితములు జీవించుట మరియు ఆయన మరలా వచ్చినపుడు రక్షకుని కలుసుకొనుటకు సిద్దపడుట యొక్క అవసరతను నొక్కి చెప్పుము.

**సూచించబడిన గృహ పఠనము**

3నీఫై 1:4...15, 19...22ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము



# రక్షకుడు నీఫైయులకు దర్శనమిచ్చును

పాఠమ
# 33

**ఉద్దేశ్యము**

యేసుక్రీస్తు దేవుని యొక్క కుమారుడనియు, మరియు ఆయన మన రక్షకుడనియు, ఆయన నేడు జీవించియున్నాడనియు, ప్రతి బిడ్డ యొక్క సాక్ష్యమును బలపరచుట.

**సిద్దపాటు**

2. 3నీఫై 8...11 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచు కొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము.
2. అదనపు పఠనము:3నీఫై 7
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

అవసరమగు సామాగ్రి:

ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
పటము 4...43, క్రీస్తు నీఫైయులకు దర్శన మిచ్చుట (సువార్త చిత్ర పటముల సముదాయము 315, 62047)? 4...44, ప్రపంచ పటము; మరియు 4...45, పశ్చిమార్థ గోళము; యేసు బోధించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 316; 62380)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

వారిలో ఎవరైనా భయమును కల్గించు మరియు తీవ్రమైన తుఫానులో ఉండిరేమో పిల్లలను అడుగుము. అటువంటి అనుభవమును పంచుటకు ఒకరు లేక ఇద్దరు పిల్లలను ఆహ్వానించుము లేదా మీరు పొందిన అటువంటి అనుభవమును మీరు పంచవచ్చు. యెరుషలేములో యేసుక్రీస్తు సిలువవేయబడినప్పుడు అమెరికాలో భయంకరమైన తుఫాను మరియు గొప్ప నాశనము ఉండెనని వివరించుము. ప్రపంచ పటమును ఉపయోగించి అతడు ఎక్కడ జీవించెను మరియు మరణించెను, ఏది ఇప్పుడు ఇశ్రాయేలుగా పిలువబడుచున్నదో చూపించుము. ఈ పాఠము యేసు క్రీస్తు యొక్క మరణ సమయములో అమెరికాలో ఏమి జరిగినదో దానిని గూర్చి అని వివరించుము.

లేఖన వృత్తాంతము

సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుచూ 3నీఫై 8:5...11; 41 నుండి రక్షకుని మరణము యొక్క సూచనలను మరియు ఆయన దర్శనము యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన విధానముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

### చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనం చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయము చేయునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- లేమనీయుడైన సమూయేలు రక్షకుని మరణమును గూర్చి నీఫైయులకు ఏమని ప్రవచించెను? (హీలమన్ 14:20...27) వారిని సిద్ధపరుచుటకు అతడు ఎందుకు ప్రయత్నించు చుండెను? (హీలమన్ 14:28...29). ఈ ప్రవచనములు ఏ విధముగా నెరవేర్చబడెను? (3నీఫై 8:5...25)
- రక్షకుడు, ప్రజలు చంపబడుటకు కారణము ఏమని చెప్పెను? (3నీఫై 9:2, 12) చంపబడని ప్రజలకు ఆయన ఏమి చెప్పెను? (3నీఫై 9:13...14) క్రీస్తు యొద్దకు రండి అనగా అర్థము ఏమి? మనము మరింతగా రక్షకుని వలె అగుట ద్వారా మనము ఏ దీవెనలను పొందెదము?
- ఆయన మిషనును గూర్చి రక్షకుడు ప్రజలకు ఏమి బోధించెను? (3నీఫై 9:15...17) యేసు క్రీస్తు దేవుని కుమారుడని తెలుసుకొనుట మనకు ఎందుకు ముఖ్యము?
- ఆయన లోకములోనికి వచ్చుటకు కారణము ఏమిటని యేసు చెప్పెను? (3నీఫై 9:21), మన పాపముల నుండి రక్షింపబడుటకు మనము ఏమి చేయవలెను? (3నీఫై 9:22) ప్రాయశ్చిత్తమును అర్థము చేసుకొనుట ప్రజలు ఏ విధముగా భావించునట్లు చేయును? (3నీఫై 10:10)
- బౌంటిఫుల్ దేశములోని దేవాలయము వద్ద నున్న ప్రజలు ఎన్ని సార్లు పరలోకము నుండి స్వరమును విని అర్థము చేసుకొని యుండలేదు? (3నీఫై 11:3...4). స్వరమును అర్థము చేసుకొనకలుగుటకు ప్రజలు ఏమి చేసిరి? (3నీఫై 11:5...6) "దానిని వినుటకు వారి చెవులను తెరచుట" అనగా అర్థము ఏమి? (మన పరలోకపు తండ్రి మనము వినవలెనని కోరిన దానిని మనము తప్పక విని గ్రహించుటకు తయారుగా నుండవలెను)
- పరలోకపు తండ్రి మూడవ సారి చెప్పినప్పుడు ప్రజలు ఏమి వినియుండిరి? (3నీఫై 11:6...7). ఈ పరిచయము నుండి మనము ఏ ముఖ్య విషయములు నేర్చుకొనియున్నాము? (యేసు క్రీస్తు దేవుని యొక్క కుమారుడనియు మరియు వారు ఇద్దరూ వేర్వేరే వ్యక్తులనియూ, తండ్రి కుమారుని ప్రేమించు చున్నాడనియు మరియు మనము కుమారుని ఆలకించవలసి లేదా వినవలసియున్నదనియు మనము నేర్చకొనియున్నాము) యేసుక్రీస్తు యొక్క మాటలను మేలుగా విని, అర్థము చేసుకొనుటకు మనము ఏమి చేయగలము?
- వారు పరలోకము వైపు పైకి చూచినపుడు ప్రజలు ఏమి చూచిరి? (3నీఫై 11:8). రక్షకుడు ఆయన ఎవరో వారికి చెప్పినప్పుడు ప్రజలు భూమిపైన ఎందుకు పడిరి అని నీవనుకొనుచున్నావు? (3నీఫై 11:10...12) నీవు అక్కడ ఉండిన యెడల నీవు ఎటువంటి అనుభూతిని పొందియుండెడి వాడవు? క్రీస్తు ప్రజలను ఎందుకు తన శరీరములోని గాయములని తడిమి తెలుసుకొననిచ్చెను? (3నీఫై 11:14...15)

- నీఫైయులు ఎట్లు అనుభూతి చెంది రక్షకుని కొరకు కృతజ్ఞతను మరియు ప్రేమను కనబర్చిరి? (3నీఫై 11:16...17) ఆయన కొరకు మరియు ఆయన మన కొరకు చేసిన దానికి మనము ఏ విధముగా ప్రేమ మరియు కృతజ్ఞతను చూపగలము?
- ఏ ముఖ్యమైన విధిని నిర్వర్తించుటకు నీఫైకు యేసుక్రీస్తు శక్తిని ఇచ్చెను? (3నీఫై 11:19...21) బాప్తీస్మములు ఏ విధముగా నిర్వర్తించబడవలెను? (3నీఫై 11:22...27)
- వాదము మరియు వివాదమును గూర్చి రక్షకుడు ఏమని చెప్పెను? (3నీఫై 11:28...30)
- నిత్యజీవమును పొందుటకు మనమందరమూ ఏమి చేయవలెనని ఆయన చెప్పెను? (3నీఫై 11:33...38)
- ఈ లోకములో నేడు ఏకైక గొప్ప వార్త యేసుక్రీస్తు జీవించియున్నాడు అనునదియే. అనేక మంది ప్రజలు ఆయన ఎన్నడో నివసించెను అని మరియు ఎప్పుడో సిలువ మీద మరణించెను అని ఆలోచించెదరు. ఆయన సంఘము యొక్క సభ్యులముగా మనలను ప్రత్యేకముగా రక్షకునికి దగ్గరగా చేయు జ్ఞానమును దేనిని మనము కలిగియున్నాము? (ఆయన మన పాపముల కొరకు శ్రమపడి యున్నాడని మరియు మన కొరకు ఆయన ప్రాణములను ఇచ్చియున్నాడని మరియు ఆయన సజీవుడైయున్నాడని, నేడు ఆయన సంఘమును నడిపించు చున్నాడని మనము ఎరుగుదుము)

  యేసుక్రీస్తును గూర్చి వారి భావములను వ్యక్తము చేయుటకు పిల్లలను ఆహ్వానించుము

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేదా సంక్షేపము, పునర్విమర్శనము, లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. మొదటి రెండవ, లేదా నాల్గవ విశ్వాస ప్రమాణములను చదివి చర్చించుము, వాటిలో ఒక దానిని కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయుమ చేయుము.
2. సాక్ష్యమును కలిగియుండుట యొక్క అర్థమును చర్చించుము. ఈ జీవితములో ఒక శక్తి కలిగియుండకల్గిన ఎంతో ముఖ్యమైన వాటిలో ఒకటి ఆయనను దైవికము చేయునటువంటి, యేసుక్రీస్తు నిజముగా ఒక వ్యక్తి, దేవుని కుమారుడు అనే ఒక సాక్ష్యము. ఒక సాక్ష్యము అనునది జ్ఞానముగా మారునటువంటి ఒక ఆత్మీయ భావన మరియు బలమైన నమ్మకము. ఒక సాక్ష్యమును పొందుటను నీవు ప్రారంభించినపుడు, సువార్త సత్యమైనదని, నీలో నీవు భావించుట పారంభించుదువు. ఈ భావమును నీవు అధ్యయనము, ప్రార్థన మరియు విధేయతలతో పోషించినట్లయిన అది పెరుగును, మరియు బలపడును. పరలోకపు తండ్రి యెడల మరియు ఆయన కుమారుడైన యేసు క్రీస్తు యెడల నీవు కలిగియున్న విశ్వాసము మరియు ప్రేమ కారణముగా నీవు సరియైన ఎంపికలు చేయుట ప్రారంభించుదువు. మనము మన సాక్ష్యమును చెప్పినప్పుడు పరలోకపు తండ్రి మరియు యేసు క్రీస్తులకు మన సమర్పణను మరియు ఇతరులకు మన భావములను మనము వ్యక్తపరుచుదుము. మనము జీవించు విధానము, వస్త్రధారణ మరియు

కార్యముల ద్వారా కూడా మనము సాక్ష్యమును పంచుదుము. మనము సరియైన దానిని ఎంపిక చేసుకొనినప్పుడు, యేసుక్రీస్తు యొక్క మరియు ఆయన సువార్త యొక్క సాక్ష్యమును మనము కలిగియున్నామని మనము ఇతరులకు చూపుచున్నాము.

3. యేసు క్రీస్తును గూర్చి మనము నిరంతరమూ నేర్చుకొనుట ఎందుకు ముఖ్యమో చర్చించుడి. మనము మనం ఆరాధించు, గౌరవించు మరియు తెలుసుకొనిన వారి వలె అగు అవకాశము కలదని వివరించుడి. మనము ఆయనను గూర్చి నేర్చకొనుచూ మరియు ఆయన ఉదాహరణను అనుసరించుటకు ప్రయత్నించు చుండగా, మరింతగా ఆయన వలె అగుదుము మరియు మనము యేసుక్రీస్తుకు దగ్గర కాగలము.

---

**సాక్ష్యము**

యేసు క్రీస్తు యొక్క దైవత్వము మరియు యథార్థతను గూర్చి సాక్ష్యమీయుము.

సూచించబడిన గృహ పఠనము

3నీఫై 11ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము.

పాఠవ
# 34

# యేసుక్రీస్తు నీఫైయులకు కలిగియుండవలసిన లక్షణములను బో ధించును

**ఉద్దేశ్యము** నీఫైయులకు యేసుక్రీస్తు బోధించిన కలిగియుండవలసిన లక్షణములు మరియు ఇతర సత్యములు మరింతగా మన పరలోకపు తండ్రి మరియు ఆయన కుమారుని వలె అగుటకు మనకు సహాయము చేయునని పిల్లలకు బోధించుట.

**సిద్దపాటు**

1. 3నీఫై 12 మరియు 13ను ప్రార్ధనా పూర్వకముగా అధ్యయనము చేయుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్దపరుచుకొనుట” vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొను నట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయునని మీరు భావించు చర్చా ప్రశ్నలను మరియు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

   అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటము 4...45, యేసు పశ్చిమార్ధ గోళము నందు బోధించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 316; 62380)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్ధన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

పిల్లలను జతలుగా విభజించుము. పిల్లలు సరిసంఖ్యలో లేకుండిన యెడల ఒకరికి భాగస్వామిగా నుండుము. మొదట మార్గదర్శకములను వినమని మరియు అప్పుడు జ్ఞాపకముంచుకొని అవి ఇవ్వబడిన వరుస క్రమములో వాటిని చేయమని పిల్లలను అడుగుము.

1. నీ భాగస్వామితో కరచాలనము చేసి, అతనికి లేక ఆమెకు నీ పూర్తి పేరును చెప్పుము.
2. అతనిని లేక ఆమెను గూర్చి నీవు అభిమానించునది ఒక దానిని గూర్చి నీ భాగస్వామికి చెప్పుము.
3. ఒక సారి చుట్టూ తిరిగి నీ భాగస్వామికి నిన్ను గూర్చి నీవు ఇష్టపడు విషయమును ఒక దానిని చెప్పుము
4. నీ భాగస్వామి యొక్క అభిమాన మోర్మన్ యొక్క గ్రంథపు ప్రవక్తను కనుగొనుము
5. కూర్చుని నీ చేతులు కట్టుకొనుము

పిల్లలను ప్రారంభించమని అడుగుము. అంతా గుర్తుంచుకొనుటకు పిల్లలు కష్టపడుచున్న యెడల, నిర్దేశకములను మరలా చెప్పి వారిని మరలా

ప్రయత్నించనీయుము. ఈ ప్రోత్సాహక కార్యక్రమము అనేకసార్లు సార్లు మరలా చేయించిన యెడల అందరూ వారు చేయుటకు అడుగబడిన దానిని గుర్తుంచుకొనకలుగుదురు అని వివరించుడి. మన జీవితములు అంతయూ మనము యేసుక్రీస్తు యొక్క బోధనలు అనుసరించుటకు ఎంచుకొనినట్లయిన మనము క్రమక్రమముగా మన పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు వలె అగుటకు నేర్చుకొందుము.

ఆయన పునరుత్థానము చెందిన తరువాత యేసుక్రీస్తు అమెరికా వారిని దర్శించెనని వివరించుడి. ఆయన పండ్రెండు మంది శిష్యులను ఎంచుకొని నీఫైయులకు యెరుషలేము లోని కొండమీది ప్రసంగములో బోధించిన అవే సూత్రములను బోధించెను. (మత్తయి 5...7 చూడుము) కలిగియుండవలసిన లక్షణములుగా తెలుపబడిన ఈ బోధలు మనము జీవించుటకు మనకు ముఖ్యము. కలిగియుండవలసిన లక్షణము అను పదమునకు సంతోషము లేక దీవెన అని అర్థము.

**లేఖన వృత్తాంతము**

పశ్చిమ అర్థగోళము నందు యేసు బోధించుచున్న పటమును ప్రదర్శించుము. మరియు 3నీఫై 12 మరియు 13 నుండి యేసుక్రీస్తు మోక్షానందములను గూర్చి బోధించు వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన విధానము కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) ఆయన వలె మరియు ఆయన తండ్రి వలె ఏ విధముగా కాగలమని రక్షకుడు మనకు బోధించు చున్నాడని నొక్కి చెప్పుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

ఈ క్రింది ప్రశ్నలు మరియు లేఖనపు రెఫరెన్సులను మీరు పాఠమును సిద్దపరుచు చుండగా అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులను చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయము చేయును.

- ఎవరికి చెవి యొగ్గి విధేయత చూపవలెనని నీఫైయులకు యేసుక్రీస్తు చెప్పెను? (3నీఫై 12:1). నేడు మన సంఘ నాయకులకు మనము చెవియొగ్గి, విధేయత చూపుట ఎందుకు ముఖ్యము?
- మనము బాప్తీస్మము పొందినపుడు మనము ఏ దీవెనలు పొందుదుము? (3నీఫై 12:2) పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయవలెనన్న మనము ఏమి చేయవలెను?
- “ఆత్మ యందు దీనులు” గా నుండుట అనగా అర్థమేమి? (3నీఫై 12:3. బోధింపదగిన, మోసకరము గాని, లేదా ఆత్మ స్తుతితో కూడనిది) మనము బోధింపతగిన వారమని పరలోకపు తండ్రికి మనము ఏ విధముగా చూపగలము? 3వ వచనములోని “నా దగ్గరకు వచ్చు వారు” అను పదములు బైబిలులోని వృత్తాంతములో లేవు కానీ అవి కలిగియుండవలసిన లక్షణములను మేలుగా అర్థము చేసుకొనుటకు మనకు సహాయపడును అని చెప్పుము. మనము రక్షకుని యొద్దకు రానంత వరకూ “ఆత్మ యందు దీనులై యుండుట” మాత్రమే చాలదు ఇది కలిగియుండవలసిన ఇతర లక్షణములకు కూడా వర్తించును.

మనము పశ్చాత్తాపపడి ఆయన యొద్దకు “చిన్న పిల్లల వలె” రావలెనిని రక్షకుడు బోధించెను (3నీఫై 9:22). ప్రతి బిడ్డలోనూ మీరు గమనించిన ఉదాహరణ పూర్వక లక్షణమును చూపించుము. తరగతిలో వినయముగా నుండుట, నేర్చుకొనుటకు ప్రయత్నము చేయుట, ఇతరులు నేర్చుకొనుటకు సహాయము చేయుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పుము.

3నీఫై 12:4 చదువుము. నీవు ఆత్మ చేత ఓదార్చబడిన సమయము యొక్క అనుభూతిని పంచుము. వారు ఓదార్చబడినపుడు పొందిన అనుభవములను పంచుటకు పిల్లలను ఆహ్వానించుము.

- సాత్వీకులు అనగా అర్థము ఏమి? (3నీఫై 12:5) మృదువుగా మరియు దయతో నుండుట మరియు స్వయంనియంత్రతను చూపుట) మనము సాత్వీకులమై యున్నప్పుడు మనము మరియు ఇతరులు ఏ విధముగా ఆశీర్వదింపబడుదుము?
- నీతి నిమిత్తం ఆకలిదప్పులు గొనుట అనగా అర్థము ఏమి? (మనము ఆహారము మరియు నీరు కోరినంతగా మంచిగా నుండుటకు కోరుకొనవలెను) మనము నీతి కొరకు ఆకలిదప్పులు కలిగియున్న యెడల మనము ఏమి వాగ్దానము చేయబడితిమి? (3నీఫై 12:6)
- కనికరము చూపుట అనగా నేమి? (3నీఫై 12:7) క్షమించుటకు సమ్మతి కలిగియుండుట, దయ మరియు ప్రేమ కలిగియుండుట). మనము కనికరము చూపినప్పుడు మనకు ఏమి వాగ్దానము చేయబడినది? నీవు ఎప్పుడైనా ఒకరిని క్షమించుటకు ఎంచుకొనినప్పుడు మరియు ఆ విధముగా చేసినపుడు ఏ అనుభూతిని పొందితివో ఆ అనుభవమును పంచగోరవచ్చును.
- హృదయ శుద్ధి కలిగియుండుట అనగా నేమి? (3నీఫై 12:8 నిష్కపటముగా మరియు నిష్కళంకముగా నుండుట మరియు శుద్ధమైన మనస్సులను మరియు హృదయములను కలిగియుండుట, మంచి వాటియందు ఆనందించుటకు ఆలోచనలలోను, మరియు చర్చలలోనూ, చెడు లేదా దుష్టత్వమునుండి మరలిపోవుట) చెడుకు బదులుగా మంచి ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుటకు కొన్ని ఉదాహరణలు ఏమి? సువార్త యొక్క బోధలకు విధేయత చూపుట హృదయ శుద్ధిని కలిగియుండుటకు మనకు ఏ విధముగా సహాయపడును?
- సమాధానపరుచు వారుగా నుండుట అనగా నేమి? (3నీఫై 12:9) సమాధాన పరుచు వారిగా ఉండుట ద్వారా నీవు మార్చుకొనే కొన్ని సందర్భములు ఏవి? నీవు సమాధానపరుచు వారిగా నున్నప్పుడు అది నీకు ఎట్టి అనుభూతిని ఇచ్చును?
- ఆయన యందు వారి సాక్ష్యము మూలముగా హింసింపబడు (హేళన చేయబడు, అపహాస్యము చేయబడు, మరియు బాధింపబడు) వారికి రక్షకుడు ఏమి వాగ్దానము చేసెను? (3నీఫై 12:10…12) రక్షకుని నిమిత్తము హింసలను తట్టుకొనిన వారెవరినైనా నీవు ఎరుగుదువా? నీవు లేక ఎవరైనా నీకు తెలిసిన ఇతరులు వారు విమర్శించబడినప్పటికీ సరియైన దాని కొరకు నిలిచినప్పటి సమయమును నీవు పంచగోరవచ్చును.
- లోకము యొక్క ఉప్పుగా ఉండుట అనగా అర్థము ఏమిటి? (3నీఫై 12:13). వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 4 చూడుము) ఇతరులకు మీ నీతియుక్తమైన ఉదాహరణ ఏ విధముగా ఉప్పుతో పోల్చబడవచ్చును?
- ఒక బక్కెట్ లేక క్యాన్ క్రింద పెట్టబడిన వెలిగించబడిన క్రొవ్వొత్తి ఎంతటి వెలుగును ఇచ్చును? (3నీఫై 12:14…16) మీరు ఏ విధములుగా మీ వెలుగును (ఉదాహరణను) ప్రకాశించనీయగలరు? ఎవరైనా ఇతరుల యొక్క ఉదాహరణ ఏ విధముగా నీ జీవితములో ఒక వెలుగు వలె నుండెను?
- ఆజ్ఞలను పాటించుట ఏ విధముగా మనము మరింతగా పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు వలె అగుటకు సహాయము చేయగలదు? (3నీఫై 12:48)

- ఇతరులను క్షమించుట మనకు ఎంత ముఖ్యము? (3నీఫై 13:14...15)
- 3నీఫై 13:6....18 నుండి ఉపవాసమును గూర్చి మనము ఏమి నేర్చుకొనగలము?
- "భూమి మీద మీ కొరకు నిధులను కూర్చుకొనవద్దు....కానీ పరలోక మందు మీ కొరకు నిధులను కూర్చుకొనుడి" అనగా అర్థము ఏమిటి అని నీవనుకొనుచున్నావు? (3నీఫై 13:19...20) ఈ జీవితములో నుండి తరువాతి జీవితములోనికి ఏ నిధులను మనము తీసుకొని వెళ్ళగలము? మనకు ఇప్పుడు ముఖ్యముగా అనిపించు ఏ నిధులను మనము మనతో తీసుకొని వెళ్ళలేము?
- యేసుక్రీస్తు మనకు ఆజ్ఞలను ఎందుకు ఇచ్చును? (3నీఫై 12:20) ఈ వచనముల నుండి రాబోవు వారములో నీవు మరింతగా రక్షకుని వలె అగుటకు సహాయము చేయు ఇతర సత్యములు వేటిని నీవు నేర్చుకొంటివి?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము, లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒక దానిని లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. బోర్డుపై దీవించబడుదురు మరియు వాగ్దానము అను రెండు శీర్షికలను వ్రాయుము. 3నీఫై 12:3, 3నీఫై 12:4, మరియు పదవ వచనము వరకూ విడి కాగితములపై వ్రాసి వాటిని తరగతి సభ్యులకు పంచి పెట్టుము. పిల్లలు వారి కాగితములపై నున్న వచనములను చదివి ఒక్కొక్క వచనములో ఏ వాగ్దానము ఉన్నదో మీకు చెప్పనీయుము. వారి ప్రతిస్పందనలను సరియైన శీర్షిక క్రింద వ్రాయుము. ("క్రీస్తు యొద్దకు వచ్చుట" యొక్క ప్రాముఖ్యతను కలిగియుండవలసిన ప్రతి లక్షణమును గూర్చి చర్చించినపుడు నొక్కి చెప్పుము) మీరు ముగించినపుడు, బోర్డుపై ఈ క్రింది జాబితా ఉండవలెను.

| దీవించబడుదురు | వాగ్దానము |
|---|---|
| ఆత్మ యందు దీనులై క్రీస్తు యొద్దకు వచ్చు వారు | పరలోక రాజ్యమును పొందుదురు |
| దుఃఖపడు వారు | ఓదార్చబడుదురు |
| సాత్వీకులు | భూమిని స్వతంత్రించుకొందురు |
| నీతి నిమిత్తమై ఆకలిదప్పులు కలవారు | పరిశుద్ధాత్మ చేత నింపబడుదురు |
| కనికరము గల వారు | కనికరమును పొందుదురు |
| హృదయ శుద్ధి కల వారు | దేవుని చూచెదరు |
| సమాధాన పరుచు వారు | దేవుని బిడ్డలుగా పిలువబడుదురు |
| రక్షకుని కొరకు హింసించబడు వారు | పరలోక రాజ్యమును గైకొందురు |

2. పదమూడవ విశ్వాస ప్రమాణమును చర్చించి పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.

3. ఈ వచనములలో ఒక దాని ప్రకారము వారు ఏ విధముగా మేలుగా జీవించగలరో పిల్లలను అడుగుడి మరియు వారి సలహాలను బోర్డుపై వ్రాయుము. ఈ వారములో దానిపై పనిచేయుటకు ఉండవలసిన లక్షణములలో ఒక దానిని ఎంచుకొనుటకు పిల్లలను ప్రోత్సహించుము. "ఈ వారము నేను మరింతగా అను దానిపై అచ్చు వేయబడి ఒక కాగితమును పిల్లలకు ఇవ్వగోరవచ్చును, వారిని ఖాళీని పూరింప చేసి కాగితమును గృహమునకు తీసుకొని వెళ్ళనీయుము.

4. పిల్లలకు కొంత ఉప్పును చూపించుడి. ఉప్పు కొన్ని వందల సంవత్సరములుగా ఆహారములకు రుచిని చేర్చుటకు మరియు వాటిని పాడవకుండా భద్రపరచుటకు ఉపయోగించబడుచున్నది అని వివరించుము. ఉప్పు ఆహారమును భద్రపరచినట్లుగానే పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తులతో మన బంధము మనము వారి బోధలకు విధేయత చూపి వారి ఆజ్ఞలను పాటించినపుడు భద్రపరచబడును. ఉప్పు ఆహారమునకు రుచిని చేర్చునట్లుగా, నీతి యుక్తముగా జీవించుట ద్వారా ఈ లోకమునకు మనము మంచితనమును చేర్చగలము. పిల్లలను ఈ క్రింది ప్రశ్నలను అడుగుము.

- రక్షకునితో మన సంబంధమును ప్రభావితము చేయగల లోక సంబంధమైన అపవిత్ర (అపరిశుద్ధ) మైన కొన్ని ప్రభావములు ఏవి?
- అది మలినములతో బలహీనపరచబడినపుడు ఉప్పు దాని సారమును(రుచిని) (అపరిశుద్ధ ఆలోచనలు, ప్రభావములు మరియు చర్యలు) కోల్పోయినట్లు గానే, మన జీవితముల లోనికి మలినములను మనము అనుమతించినప్పుడు మనకు ఏమి జరుగును?

ఈ పాఠమును మీరు ఉపవాస ఆదివారమును బోధించుచుండినట్లయిన, పాప్‌కార్న్ వంటి ఆహారము ఉప్పుతో మరియు ఉప్పు లేకుండా సిద్ధపరుచుడి (పిల్లలెవరైనా ఎలర్జీ కలిగియున్నారేమో తల్లిదండ్రులతో కనుగొనుడి) మరియు ఆ భేదమును పిల్లలు రుచి చూడనీయుము కొన్ని ఆహారములకు ఉప్పు ఎంత ముఖ్యమో వివరించుము. భూమి యొక్క ఉప్పుగా ఎంచబడుటకు మనము క్రీస్తును పోలిన కొన్ని లక్షణములను అభివృద్ధి చేసుకొనవలెను మరియు ఇతరులకు సేవను అందించవలెను అని అర్థము చేసుకొనుటకు పిల్లలకు సహాయము చేయుము.

6. ఈ క్రింది లేఖనమును చదువుము చేయుము అను పదమును వినినపుడు ప్రతి సారి పిల్లలను తమ చేతులను ఎత్తమనుము

"ఇదే నా సువార్త: మరియు నా సంఘములో మీరు చేయవలసిన విషయములను మీరు ఎరిగియున్నారు. ఏలయనగా నేను చేయగా మీరు చూచిన పనులను మీరు కూడా చేయవలెను. ఏలయనగా నేను చేయుట మీరు చూచిన దానిని కూడా మీరు చేయవలెను.

"కాబట్టి మీరు ఈ విషయములను చేసిన యెడల మీరు ధన్యులు ఏలయనగా మీరు అంత్య దినమున పైకి లేపబడుదురు (3నీఫై 27:21...22)

రక్షకుడు మనలను చేయమని ఆజ్ఞాపించిన పనులను మనము చేసిన యెడల ఆయన మనలను దీవించును. విధేయత దీవెనలను తెచ్చును అనునది నిత్యమైన చట్టము. సి & ని 130:20...21 ను మీరు చదివి చర్చించగోరవచ్చును.

7. సంఘము యొక్క పన్నెండవ అధ్యక్షుడైన స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ యొక్క ఒక పటమును చూపుము. ఆయన యొక్క అభిమాన నీతి వాక్యములలో ఒకటి అయిన దానిని చేయుము అని పిల్లలకు చెప్పుము. యేసు యొక్క బోధలను కేవలము తెలుసుకొనుటయే కాక నిజానికి చేయుట అవసరము అని అధ్యక్షుడు కింబల్ ఎరుగును. అధ్యక్షుడు కింబల్ మరియు "నేను దేవుని బిడ్డను" పాటను గూర్చిన ఈ కథను చెప్పుము.

"1957లో ప్రైమరీ జనరల్ బోర్డు....నయోమి డబ్ల్యు. రాన్ డాల్ మరియు మిల్ట్రెడ్ టి. పెట్టిట్ లను (పిల్లలకు సువార్త బోధింపబడుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి పాట ఒక దానిని వ్రాయమని అడిగెను. నయోమి రాన్ డాల్ నివేదిక చేసెను; ఆ సాయంత్రము, "నేను మోకాళ్లుని, నా పరలోకపు తండ్రి సరియైన పదములను నాకు తెలియచేయునని అర్థించుచూ బిగ్గరగా ప్రార్థించితిని. ప్రాతః కాలమును 2గంటలు అయినప్పుడు నేను మేల్కొల్పబడి, మరలా పాటను గూర్చి ఆలోచించుట ప్రారంభించితిని. నా మనస్సుకు మాటలు వచ్చినవి....నేను వెంటనే పైకి లేచి నాకు వచ్చిన విధముగా పదములను వ్రాయుట పారంభించితిని. మూడు వచనములు మరియు పల్లవి వెంటనే ఏర్పరచబడెను. ఆ పనిని కృతజ్ఞతా పూర్వకముగా పరీక్షించితిని. ఆ పదముల యొక్క సందేశమును గ్రహించి, మరియు నా పడక గదికి తిరిగి వెళ్ళి నీకు కృతజ్ఞతలు అని చెప్పుటకు "నా పరలోకపు తండ్రి యెదుట నే
ను మోకరించితిని.

"పల్లవి యొక్క పదములు మొదటిగా, 'ఒక దినమున ఆయనతో కలిసి నివసించుటకు / నేను తెలుసుకొనవలసినదంతయూ నాకు నేర్పుము అని చదువుబడినవి. పాట అచ్చయిన కొన్ని సంవత్సరముల తరువాత అప్పుడు పన్నెండు మంది అపోస్తులల కోరములో సభ్యుడైన స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ ప్రైమరీ పిల్లల పాటలు పాడువారు ఆ పాటను పాడిన ఒక కాన్ఫరెన్సుకు హాజరయ్యెను. నయోమి రాన్‌డాల్ చెప్పెను; తిరిగి ఇంటికి ప్రయాణమగుచున్నప్పుడు ఆయన ఒక ప్రైమరీ జనరల్ బోర్డు సభ్యునితో మాట్లాడెను (మరియు) ఆ పాటయందు తన ప్రేమను వ్యక్తపరిచెను. పల్లవిలో ఒక పదము ఆయనను వ్యాకులపరిచెను అని వ్యాఖ్యానించెను. "నేను తెలుసుకొనవలసినవన్నియూ నాకు బోధించుము "అని చెప్పు వరుసను "నేను చేయవలసిన దంతయూ నాకు నేర్పుము" అని మార్చుటకు సహోదరి రాన్‌డాల్ పరిగణించునేమోనని తన విస్మయమును వ్యక్తపరిచెను. తప్పకుండా నేను ఆనందముగా ఆయన సలహాను అంగీకరించితిని.

"పదములు మొదట వ్రాయబడినపుడు నేను ఆ ఆలోచనను ఎందుకు చేర్చలేదు అని నేను ఆశ్చర్యపోతిని. కాలము గడుచు చుండగా నేను చాలా యధార్థముగా ఈ పాట ఈ మార్గములో మార్పు చెందవలెనని ప్రభువు కోరెనని భావించితిని. ఎందుకనగా, ఇది సంఘము అంతటి లోనూ సభ్యులకు అవసరమైనది, సువార్తను కేవలము తెలుసుకొనుట మాత్రమే కాదు, దినదినమూ దేవుని చిత్తమును చేయుట మరియు ఆజ్ఞలను పాటించుట మన నిత్యమైన లక్ష్యమును చేరుటకు మనకు సహాయము చేయును అని బోధించు సమయముగా వారి మనస్సులపై ప్రభావమును చూపును.

ప్రతి బిడ్డనూ "దానిని ఇప్పుడు చేయుము" అని ఒక కార్డుపై వ్రాసి గృహమునకు తీసుకువెళ్లనీయుడి.

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | కలిగియుండవలసిన లక్షణములను మరియు ఇతర ఆజ్ఞలను జీవించుట ద్వారా మనము దీవించబడుదుము మరియు మనము మరింతగా పరలోకపు తండ్రి వలె అగుదుము అని సాక్ష్యమీయుడి. |
| సూచించబడిన గృహ పఠనము | 3నీఫై 12:3...24, 39...48 ను గృహము వద్ద పిల్లలు ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువమని సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

పాఠవ
# 35
# యేసు క్రీస్తు రోగులను స్వస్థపరుచును మరియు పిల్లలను దీవించును

**ఉద్దేశ్యము**

యేసు క్రీస్తు మనలో ప్రతి ఒక్కరినీ ప్రేమించు చున్నాడనీ పిల్లలకు బోధించుట మరియు ఆయన యందు విశ్వాసము కలిగియుండుట ద్వారా ఆనందమును అనుభవించుటకు వారిని ప్రోత్సహించుట.

**సిద్దపాటు**

1. 3నీఫై 17ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి లేఖన వృత్తాంతమును పిల్లలకు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము" (మీ పాఠములను సిద్దపరుచుకొనుట" పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vi పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్దిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములును ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   ఉప్పు
   పటములు 4...46. యేసు నీఫైయులను స్వస్థపరచుట (సువార్త చిత్ర పటముల సముదాయము 317; 62541) 4...47, యేసు నీఫైయులతో ప్రార్థించుట (62542) మరియు 4...48, యేసు నీఫైయుల పిల్లలను దీవించును.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

పిల్లలలో ప్రతి ఒక్కరికీ ఉప్పును రుచి చూపించుము. మరియు గతంలో ఎప్పుడూ దాని రుచి చూడని ఒకరికి దాని రుచిని ఏ విధముగా వారు వివరించుదురో అడుగుము. ఆ రుచిని "ఉప్పగా" అని వివరించలేరని ఎందుకనగా ఉప్పును ఎప్పుడూ రుచి చూడని వ్యక్తి ఆ పదము యొక్క అర్థము ఏమిటో తెలుసుకొనలేడని వారికి మీరు జ్ఞాపకము చేయవలసిరావచ్చు. నీవు అనుభవించిన విషయములను కొన్ని సార్లు ఇతరులు అర్థము చేసుకొనగల పదములలో వివరించుట కష్టము అని వివరించుము. నీఫైయులు వారికి యేసుక్రీస్తు దర్శన మిచ్చినపుడు ఎంతటి గొప్ప ఆనందము పొందిరనగా వారు చెప్పిరి, "మేము రెంటిని చూచి మరియు వినిన అంత గొప్ప మరియు అద్బుతమైన విషయములను ఏ నాలుక పలుకలేదు లేక ఏ మనుష్యుని చేతనైననూ ఎక్కడా వ్రాయబడలేదు, లేక మనుష్యుల యొక్క హృదయము ఊహించలేవు (3నీఫై 17:17) ఈ పాఠములో వారు విను విషయములకు వారి మనస్సులలో రూపము ఇచ్చిన యెడల వారి

ఆత్మలతో పదము వివరించలేని కొన్ని సత్యములను వారు అనుభూతి చెందగలరు మరియు అర్థము చేసుకొనగలరు అని పిల్లలకు చెప్పుము.

లేఖన వృత్తాంతము

సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుచూ యేసుక్రీస్తు రోగులను స్వస్థపరచుట మరియు పిల్లలను దీవించుట యొక్క వృత్తాంతములను పిల్లలకు 3నీఫై 17 నుండి బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్ధతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) ప్రజల కొరకు రక్షకుని యొక్క ప్రేమ మాటలు వ్యక్తపరచలేనంత గొప్పది అని నొక్కి చెప్పుము.)

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- ఆయన వారికి బోధించిన విషయములను అర్థము చేసుకొనుటకు సహాయము చేయుటకు ప్రజలు ఏమి చేయవలెనని యేసుక్రీస్తు చెప్పెను? (3నీఫై 17:3) ధ్యానించుట అనగా అర్థము ఏమి? (ఒక దానిని గూర్చి లోతుగా ఆలోచించుట) . మన సంఘ నాయకులు మరియు బోధకులు బోధించిన వాటిని గూర్చి ధ్యానించుట మరియు ప్రార్థించుట ఎందుకు ముఖ్యము?
- ఆయన నీఫైయులను దర్శించిన తరువాత ఆయన ఎక్కడకు వెళ్ళుచున్నాడని రక్షకుడు చెప్పెను? (3నీఫై 17:4) యేసు పరలోకపు తండ్రి యొక్క బిడ్డలనూ అందరినీ ప్రేమించు చున్నాడనీ ఇది ఏ విధముగా చూపును?
- ఆయన వెళ్ళుచున్నాడనీ రక్షకుడు చెప్పినప్పుడు ప్రజలు ఏమి చేసిరి? (3నీఫై 17:5) ఆయన వారిని ప్రేమించెనని చూపుటకు ఆయన ఏమి చేసెను? (3నీఫై 17:6…8)
- ప్రజలు స్వస్థపరచబడుటకు కారణము ఏమిటని యేసుక్రీస్తు చెప్పెను? (3నీఫై 17:8). కొన్ని సార్లు అద్భుతములు జరుగకుండుటకు గల ఒక కారణము ఏమిటి? (ఈథర్ 12:12, 18)
- యేసుక్రీస్తు రోగులను స్వస్థపరచినపుడు నీఫైయులు ఏ విధముగా వారి కృతజ్ఞతలు చూపిరి? (3నీఫై 17:10). పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు లకు ఎప్పుడు మీరు కృతజ్ఞత చూపవలెను? మీరు గైకొను దీవెనలకు మీ కృతజ్ఞతను మీరు ఏ విధముగా చూపగలరు?
- యేసుక్రీస్తు రోగులను స్వస్థపరచిన తరువాత ప్రజలను ఏమి చేయమని ఆయన ఆజ్ఞాపించెను? (3నీఫై 17:11). పిల్లలను ఆయన యొద్దకు తీసుకొని రాబడినప్పుడు ఆయన ఏమి చేసెను? (3నీఫై 17:13…15). ఆయన పరలోకపు తండ్రికి ప్రార్థించిన మాటలు ఎందుకు వ్రాయబడలేదు? (3నీఫై 17:16…17)
- యేసు ఎందుకు దుఃఖించెను? (3నీఫై 17:20…21). సువార్త నీకు ఏ విధముగా సంతోషమును తెచ్చెను? పిల్లల కొరకు తనప్రేమను ఆయన ఏ విధముగా చూపెను? (3నీఫై 17:21). యేసుక్రీస్తు నిన్ను తన చేతుల లోనికి తీసుకొని నిన్ను దీవించి నీ కొరకు పరలోకపు తండ్రికి ప్రార్థించిన యెడల నీవు ఎట్లు అనుభూతి చెందుదువు?

• రక్షకుడు వారి చిన్న బిడ్డలను చూడమని వారి తల్లిదండ్రులకు చెప్పినపుడు తల్లిదండ్రులు ఏమి చూచిరి? (3నీఫై 17:23...24) పరిచర్య చేయుట అనగా అర్థము ఏమి? (సహాయము చేయుట లేదా సేవ చేయుట) ఇతరులకు సేవ చేయుటకు మనము ఏమి చేయగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయంలోనైనా లేక సంక్షేపము లేక, పునర్విమర్శనము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒక దానిని లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన ఎజ్రాటాఫ్ట్ బెన్సన్ నుండి ఈ క్రింది వ్యాఖ్యానమును చదివి చర్చించుము.

   "ప్రియమైన పిల్లలారా, దేవదూతలు మీకు కూడా పరిచర్య చేయును అని మీకు నేను వాగ్దానము చేయుచున్నాను. మీరు వారిని చూడలేక పోవచ్చును కానీ వారు మీకు సహాయము చేయుటకు అక్కడ ఉందురు మరియు వారి యొక్క సమక్షమును మీరు అనుభూతి చెందెదరు....

   "ప్రియమైన పిల్లలారా, మీరు ఆయన యొక్క ఎక్కువ ధీశాలులైన పిల్లలలో కొందరు కావున ఈ సమయమునందు పరలోకపు తండ్రి మిమ్ములను భూమికి పంపెను. ఈ దినమున లోకములో ఎక్కువ దుష్టత్వము ఉండునని ఆయన ఎరుగును, మరియు మీరు ఎక్కువ విశ్వాసముతో మరియు విధేయతతో ఉందురని ఆయన ఎరుగును" (ఏప్రిల్ 1989, కాన్ఫరెన్సు రిపోర్ట్ లో 105వ పేజీ; లేదా ఎన్‌సైన్ మే 1989, 83వ పేజీ)

2. 3నీఫై 17:20...21 ను కలిసి చదువుము. ఈ వచనములలో నుండి వారు ముఖ్యమని భావించు ఒక పదము లేదా పదముల సమూహమును ఎంచుకొనమని పిల్లలను అడగుము, మరియు అప్పుడు వారు ఎంచుకొనిన పదముల గూర్చి వారి భావాలను పంచనీయుము.

3. వారి జీవితములో అత్యంత ఆనందముగా ఉన్న సమయములను గూర్చి ఆలోచించమని పిల్లలను అడుగుము. ఆ సమయములను గూర్చి ఈ క్రింది ప్రశ్నలను అడుగుము.

   • నీవు ఏమి చేయుచుంటివి?

   • నిన్ను ఏమి ఆనందపరిచెను?

   • యేసు బోధించిన విధముగా జీవించినపుడు మనము ఎందుకు అత్యంత సంతోషము గల వారమగుదుము?

   • కొందరు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో నీవు ఎందుకు అత్యంత ఆనందముగా నుందువు?

   మనము సమాజముగా మనము ప్రేమించు వారితో మరియు మనలను ప్రేమించు వారితో నుండ గోరుదుము అని వివరించుము. మనము ఆజ్ఞలకు విధేయులమైన యెడల పరలోకపు తండ్రితో మరియు యేసు మరియు మన కుటుంబములతో మనము ఎప్పటికీ కలిసి నివసించగలము. ఇది మన అనుభవములోనికి రాగల గొప్ప సంతోషమును మనకు ఇచ్చును.

4. సమృద్ధి దేశము వద్ద కూడిన నీఫైయుల ప్రజలు సరిపడునంతగా సిద్దపడి లేరు కావున పరలోకపు తండ్రి వారు తెలుసుకొనవలెనని కోరిన దంతయూ రక్షకుడు వారికి చెప్పలేకపోయెను. యేసు ప్రజలను ఏమి చేయమని అడిగెను? (3నీఫై 17:3 నుండి పిల్లలను ఖాళీలను పూరింపనీయుము)

   కాబట్టి.మీరు __మీ__ __గృహములకు__ __వెళ్ళుము__ __మరియు__ __నేను__ __చెప్పిన__ __ఆ__ __విషయములపై__ __యోచించుము__ __మరియు__ __మీరు__ __గ్రహించు__ __నట్లు__ నా నామముందు తండ్రిని అడుగుము (3నీఫై 17:3)

   ఒక సమావేశపు, సంస్కారపు కూడిక, లేదా ప్రాథమికను అనుసరించి నీవు వినిని దానిని అర్థము చేసుకొనుటకు నీకు సహాయము చేయుటకు ఏమి చేయవలెను?

---

## ముగింపు

**సాక్ష్యము**

యేసుక్రీస్తు మరియు పరలోకపు తండ్రి అందరూ పిల్లలను ప్రేమించు చున్నారు మరియు మనము యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగియుండి మరియు ఆజ్ఞలకు విధేయత చూపిన యెడల మనము మరలా వారితో జీవించుట యొక్క ఆనందమును తెలుసుకొందుము. అని సాక్ష్యమిమ్ము.

**సూచించబడిన గృహ పఠనము**

గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా 3నీఫై 17ను చదువమని పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
# 36 యేసుక్రీస్తు నీఫైయులకు సంస్కారము నిచ్చును

**ఉద్దేశ్యము** ఆయన ఆత్మను తమతో కలిగియుండునట్లు ఎల్లప్పుడూ యేసుక్రీస్తును ఎల్లప్పుడూ గుర్తుంచుకొనుటకు పిల్లలను ప్రోత్సహించుట

**సిద్ధపాటు**

3నీఫై 18:1...14 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము లను ఎంచుకొనుము.
3. ఈ క్రింది పదములను కాగితపు భాగములపై వ్రాయుము (లేదా వాటిని బోర్డుపై వ్రాయవచ్చును)

   అంధకారము
   నాశనము
   స్వరము
   ఆయన గాయముల యొక్క గుర్తులు
   దేవదూతలు

అవసరమగు సామాగ్రి:

ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
పటములు 4...43 క్రీస్తు నీఫైయులకు దర్శనమిచ్చుట (సువార్త చిత్ర పటముల సముదాయము 315, 62047) 4...46, యేసు నీఫైయులను స్వస్థపరచుట (సువార్త చిత్ర పటముల సముదాయము 317, 62541), 4...47, యేసు నీఫైయులతో కలిసి ప్రార్థన చేయుట (62542) మరియు 4...49 పునరుత్థానము చెందిన యేసుక్రీస్తు (సువార్త చిత్ర పటముల సముదాయము 239, 62187)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

వారి జీవితముల నుండి ఏ ముఖ్య సంఘటనలు వారికి గుర్తున్నవో పిల్లలను అడుగుము. ఈ సంఘటనలను గుర్తుంచుకొనుటకు వారికి ఏమి సహాయము చేయుచున్నదో అడుగుము.

సిద్ధపాటు విభాగములో జాబితా చేయబడిన పటములను చూపుము, మరియు మీరు సిద్ధపరచిన పదములు ఒకొక్కటిగా చూపుము. ప్రతి పదము లేదా పటము ద్వారా వాక్య భాగము యేసు యొక్క దర్శనము గూర్చి ఏమి గుర్తుంచుకొనుటకు సహాయము

చేయుచున్నదో అడుగుము ఆయనను ఎల్లప్పుడూ గుర్తుంచుకొనుటకు మనకు సహాయము చేయుటకు యేసు చేసిన దానిని గూర్చి ఈ పాఠము అని వివరించుము.

లేఖన వృత్తాంతము

3నీఫై 18:1…14 నుండి పిల్లలకు వృత్తాంతమును బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుడి)

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు వారికి ఉత్తమముగా సహాయపడు ను అని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- ఆయన శిష్యులను ఏమి తీసుకు రమ్మని యేసుక్రీస్తు అడిగెను? (3నీఫై 18:1) రొట్టెతో యేసు ఏమి చేసెను? (3నీఫై 18:3…4), ఆయన ద్రాక్షారసముతో ఏమి చేసెను? (3నీఫై 18:8….9)
- సంఘము యొక్క సభ్యులకు సంస్కారమును దీవించుటకు లేదా సిద్దపరచుట లేదా పంచిపెట్టుటకు మునుపు ఒక యువకుడు ఏమి కలిగియుండవలెను?(3నీఫై 18:5) మన వార్డులో ఎవరు సంస్కారమును సిద్దపరుచుదురు, దీవించుదురు, మరియు పంచుదురు?
- సంస్కారపు రొట్టె దేనిని గుర్తు చేసుకొనుటకు మనకు సహాయము చేయును? (3నీఫై 18:7) (3నీఫై 18:7) సంస్కారపు నీరు మనకు ఏమి గుర్తుచేసుకొనుటకు సహాయము చేయును? (3నీఫై 18:11)
- మనము సంస్కారమునందు పాలుపంచుకొనినప్పుడు ఎవరితో వాగ్దానము చేయుదుము?
- ఆయనను మనము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనినట్లయిన యేసుక్రీస్తు మనకు ఏమి వాగ్దానము చేసెను? (3నీఫై 18:7). ఆయన ఆత్మను మనతో కలిగియుండుట అనగా అర్థము ఏమిటి? (మనము పరిశుద్ధాత్మ చేత నడిపించబడి సహాయము చేయబడుదుము) ఆయన ఆత్మను మనము మనతో కలిగియుండునట్లు రక్షకుని ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనుటకూ వారము నందు అంతయూ మనమేమి చేయగలము?
- సంఘము యొక్క సభ్యులు సంస్కారము నందు పాల్గొనినపుడు పరలోకపు తండ్రికి వారు ఏమి సాక్ష్యమిచ్చుచున్నారు? (3నీఫై 18:10) ఆయన ఆజ్ఞలను పాటించుటకు సమ్మతి కలిగియుండుట అనగా నేమి? మనము సమ్మతి కలిగి పాటించవలెనని పరలోకపు తండ్రి కోరుకొన్ని ఆజ్ఞలు ఏవి? వారు మరింత పూర్తిగా విధేయులగుటకు ఇష్టపడు ఒక ఆజ్ఞను నిశబ్దముగా ఎంచుకొనమని పిల్లలను అడుగవచ్చును.
- మనము సంస్కారము నందు పాలుపంచుకొనినప్పుడు, ఏ నిబంధనలను గుర్తు చేసుకొందుము లేక పునఃశ్చరణ చేసుకొందుము (3నీఫై 18:11) బాప్తీస్మము నందు మనము చేయు నిబంధనలను గూర్చి తరచుగా ఆలోచించుట మేలుగా జీవించుటకు ఏ విధముగా మనకు సహాయము చేయును? (మోషైయ 18:10) సంస్కారపు ప్రార్థనలను జాగ్రత్తగా వినుమని మరియు వారి బాప్తీస్మపు నిబంధనలను వచ్చే వారము

సమయములో పాటించుటకు మార్గములను ఆలోచించమని పిల్లలను సవాలు చేయుము

- సంస్కారము నందు మనము యోగ్యులముగా పాలుపంచుకొనినప్పుడు ఏ విధముగా ఆశీర్వదింపబడుదుము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయముములోనైనా లేక పునర్విమర్శనము లేదా సంక్షేపము లేదా సవాలుగా ఈక్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. మొరోనై 4:3 మరియు 5:2 నుండి సంస్కారపు ప్రార్థనలను పిల్లలచే చదివించుము వారు సంస్కారము నందు పాలుపంచుకొనుటకు సిద్దపడు మార్గములను సూచించమని పిల్లలను అడుగుము.పిల్లలకు సహాయము అవసరమైన యెడల ఈ క్రింది సలహాలను మీరు ఉపయోగించవచ్చును.
   సంస్కారపు గీతము యొక్క పదములను పాడుము
   సంస్కారపు ప్రార్థన యొక్క పదములను వినుము
   రక్షకుని యొక్క ప్రేమ, శ్రమ, పునరుత్థానము మరియు బోధనలు గూర్చి ఆలోచించుము
   పరలోకపు తండ్రితో మన నిబంధనలను గూర్చి ఆలోచించుము.

   మీరు ఆత్మను అనుభూతి చెందిన సరియైన అనుభవమును ఒక దానిని పంచుము. పిల్లలలో ఎవరైనా ఆత్మతో అనుభవమును పొందియున్న యెడల వారు పంచుటకు ఇష్టపడినచో అట్లు చేయుటకు వారిని ఆహ్వానించుము. యేసుక్రీస్తు వారిని వారి జీవితములలో ఆత్మను కనుగొని మరియు ఎల్లప్పుడూ అనుభూతి చెందవలెనని కోరుచున్నాడని వారికి చెప్పుము. సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క ఈ క్రింది వ్యాఖ్యానమును చర్చించుము. “చాలా తరచుగా మనము ప్రభువు యొక్క స్వరమును ఒక భావము ద్వారా విందుము. మనము వినయము కలిగిన వారము మరియు వివేకము గల వారము ఉన్నట్లయిన మన భావముల ద్వారా ప్రభువు చాలా తరచుగా మనలను ప్రేరేపించును. అందుకే ఆత్మీయ ప్రేరేపణలు మనలను కొన్ని సందర్భములందు గొప్ప ఆనందమునకు మరియు కొన్ని సార్లు కన్నీటికి కదిలించును (ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క బోధలు, 77వ పేజీ)

3. సంస్కాపు కూడిక సమయములో వారికి రక్షకునిని గుర్తు చేసుకొనుటకు సహాయము చేయుదేనినైనా పిల్లలు చిత్రించు చుండగా వారు ఆలాపించుటకు బాగా ఎరిగిన ప్రాథమిక గీతమును ఒక దానిని ఎంచుకొనుము. గెత్సెమనే తోటలో యేసుక్రీస్తు, నీఫైయులతోయేసుక్రీస్తు, వారి జీవితములలో పిల్లలు కృతజ్ఞత కలిగియుండు ఒక దీవెన మరియు మొదలగునవి ఎంపిక చేసుకొనవచ్చును. సంస్కారపు కార్యక్రమము జరుగు చుండగా వారి ఆలోచనలను రక్షకునిపై పెట్టుటకు పిల్లలను ప్రోత్సహించుము.

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | పునరుత్థానము చెందిన యేసుక్రీస్తు పటమును చూపుము. మనము యేసుక్రీస్తును గుర్తుంచుకొని మరియు ఆయన ఆజ్ఞలను పాటించినపుడు, మనతో పరిశుద్ధాత్మను మనము కలిగియుందుము అని సాక్ష్యము పంచుము. |
| సూచించబడిన గృహ పఠనము | 3నీఫై 18:1...14 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

పాఠవ
# 37

# యేసుక్రీస్తు నీఫైయులకు ప్రార్థించుటను నేర్పును

**ఉద్దేశ్యము** వారు శోధనలోనికి ప్రవేశించకుండునట్లు ప్రార్థన చేయుటకు పిల్లలను ప్రోత్సహించుట

**సిద్ధపాటు**

1. 3నీఫై 18:15...25; 19; 20:1 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును చదివి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచు కొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము: ఆల్మా 13:28...29, మత్తయి 41 మరియు సి & ని 31:12; 61:39
3. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు పిల్లలకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
4. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటము 4...47, యేసు నీఫైయులతో కలిసి ప్రార్థించుట (62542), మరియు 4...50, కుటుంబ ప్రార్థన (62275)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

ఎల్డర్ రెక్స్ డి. పెనెగర్ నుండి ఒక ప్రత్యేక కుటుంబ ప్రార్థనను గూర్చిన ఈ క్రింది కథను పంచుము

అనేక సంవత్సరముల క్రితము ఒక ఉదయము సెలవులలో నేను నా కుటుంబముతో కూడి ప్రయాణించు చుంటిని, మేము (ఒక) పేరు మోసిన పార్కు యొక్క మలుపునకు చేరునప్పటికి నా యువ కుమార్తెలు నలుగురు ఉత్సాహము చెందిరి. ఆ యొక్క నవ్వులతో కూడిన మరియు సంతోషము ఆకస్మత్తుగా ఆగెను. ఏమైనప్పటికిని మా యొక్క అద్దెకు తీసుకొనబడిన వేగముతో కూడిన స్టేషను వ్యాగను వెలుపలికి వచ్చు రాంప్‌కు గుద్దుకొని వేగము నిరోధించబడెను. కారును తిరిగి పనిచేయునట్లు చేయుటకు నేను దిగుటకు ప్రయత్నించినపుడు ఆ యొక్క ట్రాఫిక్ ఎక్కువగా నుండు సమయములో అనేక కార్ల వేగముతో వెళ్ళినవి. తుదకు మేము ఏమి చేయలేమని నిర్దారణకు వచ్చినపుడు, బందీగా ఉన్న కారులో నుండి మేము బయటకు వచ్చి ఒక మాట ప్రార్థన చేయుటకు రోడ్డు దిగి అందరమూ గుమి కూడితిమి.

"మా ప్రార్థనల నుండి మేము పైకి చూడగా ఒక అందమైన నవ్వుచున్న ఆజానుబాహుడైన ఒక మనుష్యుని చూచితిమి, అతడు తన కారును ట్రాఫిక్ రద్దీగా నున్న రోడ్ల నుండి మరల్చి మా ప్రక్కన రోడ్డుపై ఆపెను. మిగిలిన ఉదయ కాలము అంతయూ మరియు

మధ్యాహ్నము ఈ మనుష్యులు మా అవసరము ల విషయమై చాలా దయగల మరియు సహాయకరమైన మార్గములలో జాగ్రత్త వహించిరి. మమ్మును మరియు మా వస్తువులను పార్కుకు తీసుకొని వెళ్లిరి. నిలిచిపోయిన కారును తరలించుటకు చెడిపోయిన వాహనములను తరలించు ఒక ట్రక్కు కనుగొనుటకు నాకు వారు సహాయము చేసిరి. అద్దెకు ఇచ్చు ఏజెన్సీ వద్దకు ప్రత్యమ్నాయ వాహనము తెచ్చుకొనుటకు నన్ను రవాణా చేసిరి. వారు నా కుటుంబము కొరకు ఆహార పదార్థములను కొనిరి మరియు అనేక గంటల తరువాత నేను తిరిగి వచ్చు వరకు వారి యెడల శ్రద్ధ వహించిరి.

"వారికి మేము కృతజ్ఞతలు చెప్పి వీడ్కోలు చెప్పుచుండగా ఈ మనుష్యులు నిజముగా మా ప్రార్థనలకు జవాబుగా నుండిరి అని మేము భావించితిమి, అని మేము వారికి చెప్పితిమి. "నేను ప్రతి ఉదయమూ, నా మంచి ప్రభువా, ఈ దినమున ఎవరైనా సహాయము యొక్క అవసరములో ఉన్న యెడల నన్ను వారి యొద్దకు నడిపించుము అని నేను చెప్పుదును, అని ఆ తండ్రి చెప్పెను" (1991 అక్టోబరు కాన్ఫరెన్సు రిపోర్టులో 54...55 పేజీలు లేదా 1991 నవంబరు ఎన్‌సైన్ 39 పేజీ)

వారి వ్యక్తిగత కుటుంబ ప్రార్థనలతో వారు పొందిన అనుభవములను పంచుకొనుటకు పిల్లలను ఆహ్వానించుము

**లేఖన వృత్తాంతము**

సరియైన సమయములందు పటములను ఉపయోగించుచూ 3నీఫై 18:15...25; 19; 20:1 నుండి నీఫై జనాంగములకు యేసుక్రీస్తు యొక్క బోధనల వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలలో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టి ని పొందుటకు సహాయపడును.

- యేసు మనము నిరంతరమూ ప్రార్థించవలెనని ఎందుకు కోరును? (3నీఫై 18:15, 18)
- మనము ఎవరికి ప్రార్థించుదుము? ఎవరి నామములో మనము ప్రార్థించుదుము? (3నీఫై 18:19; 19:6...8)
- మనకు మేలైన దాని కొరకు విశ్వాసముతో మనము ప్రార్థించినపుడు మనకు ఏమి వాగ్దానము చేయబడినది? (3నీఫై 18:20) మనకు ఏది మేలైనదో పరలోకపు తండ్రి ఎల్లప్పుడూ ఎరుగునని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము. ఇది కొన్ని సార్లు మనము కోరిన వాటి నుండి భిన్నముగా నుండును.
- కుటుంబ ప్రార్థన ఎందుకు ముఖ్యము? (3నీఫై 18:21), క్రమముగా కుటుంబ ప్రార్థన కలిగియుండుటకు మీ కుటుంబమునకు నీవు ఏ విధముగా సహాయము చేయగలవు?
- సంఘము యొక్క సభ్యులు కాని వారి కొరకు మనము ఏమి చేయవలెనని యేసుక్రీస్తు చెప్పెను? (3నీఫై 18:22...23)

- “అది లోకమునకు వెలుగు చూపునట్లు మీ వెలుగును ఎత్తిపట్టుకొనుడి” అనగా అర్థము ఏమి? (3నీఫై 18:24) ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుటకు మనము ఇతరులకు ఏ విధముగా సహాయము చేయగలము?
- కూడుకొనిన నీఫైయులకు యేసుక్రీస్తు యొక్క పండ్రెండు మంది అపోస్తులులు ఏమి బోధించిరి? (3నీఫై 19:6) నీవు ఎప్పుడు మోకరించి ప్రార్థన చేయుదువు? మోకరించుట మన పరలోకపు తండ్రికి ఏ విధముగా గౌరవమును చూపును? మన తరగతి గదులలోను ప్రార్థించునప్పుడూ మన వినయమును చూపగల కొన్ని ఇతర మార్గములు ఏవి?
- శిష్యులు ప్రార్థించు చుండగా దేనిని వారు ఎక్కువగా కోరుకొనిరి? (3నీఫై 19ం 9) ఈ వరము వారికి ఏ విధముగా ఇవ్వబడినది? (3నీఫై 19:13...14)
- పరలోకపు తండ్రికి అతడు ప్రార్థించినపుడు యేసు ఏమని చెప్పెను? (3నీఫై 19:20, 28) మన ప్రార్థనలలో కృతజ్ఞతను వ్యక్తపరచుట ఎందుకు అంతటి ముఖ్యమైన భాగము అని నీవనుకొనుచున్నావు? నీవు కృతజ్ఞత కలిగియుండిన కొన్ని విషయములు ఏవి?
- మనము ఏ విధముగా ఎడతెగక ప్రారింధించగలము? (3నీఫై 20:1) మన హృదయములలో ఎల్లప్పుడూ ఎందుకు మనము ప్రార్థించవలెను? (3నీఫై 18 15, 18) శోధనలను తప్పించుటకు ప్రార్థన మనకు ఏ విధముగా సహాయము చేయగలదు?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠ్యం సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను కాగితముపై వ్రాయుము, మరియు వ్యక్తిగతముగా లేక చిన్న సమూహములుగా పిల్లలకు వాటిని ఇవ్వుము. ప్రార్థన ద్వారా మనకు వచ్చు దీవెనలను గూర్చి యేసుక్రీస్తు బోధించిన విషయములను గూర్చి వెదుకుచూ పిల్లలు లేఖనములను చదువునట్లు చేయుము. వారు ఏమి నేర్చుకొనిరో తరగతికి పిల్లలు సమర్పించనీయుడి.

   3నీఫై 18:15, 18 (మనము శోధనలను తప్పించుకొనగలము)
   3నీఫై 18:20 (మన నీతి యుక్తమైన కోరికలు తీర్చబడును)
   3నీఫై 18:24 (మనము ఇతరులకు ఉదాహరణగా నుందుము)
   3నీఫై 19:30 మరియు 27ం 30 (పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు మనయందు ఆనందించును)

   సంఘము యొక్క వారపత్రికల నుండి లేదా కాన్ఫరెన్సు సందేశముల నుండి ప్రార్థించుటను గూర్చి కథలను కనుగొని వాటిని పిల్లలతో పంచుకొనుము

   సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ నుండి ఈ దిగువ వ్యాఖ్యానమును చదువుము మరియు చర్చించుము

   “మనకు మన ప్రార్థనలలో మనము అర్థించు వాటిలో అదనపు దీవెనల కొరకు అడుగు స్వభావము ఎక్కువగా కలదు, కానీ కొన్ని సార్లు మన ప్రార్థనలలో ఎక్కువ వాటిని మన కృతజ్ఞతను వ్యక్తపరచుటకూ మరియు అప్పటికే పొందియున్న దీవెనల కొరకు

వందనాలు చెల్లించుటకు సమర్పించవలెనని నేను భావించుదును" (దేవుడు, కుటుంబము, దేశము, పేజీ 199)

వారు వేటి కొరకు కృతజ్ఞత కలిగియుండిరో వాటిని ఒక్క నిమిషములో ఎన్ని ఎక్కువ చెప్పగలరో అన్నింటినీ చెప్పమని పిల్లలను ఆహ్వానించుడి. వారి జవాబులను బోర్డుపై సంక్షిప్తము చేయుము.

ఆల్మా 13:28 లోని "కానీ మీరు సహించకలిగిన దాని కంటే అధికముగా మీరు శోధింపబడకుండునట్లు, దేవుని యెదుట మిమ్మును మీరు తగ్గించుకొని మరియు ఆయన పరిశుద్ధ నామమున ప్రార్థన చేసి మరియు కనిపెట్టి మరియు నిరంతరము ప్రార్థించుదురని మరియు ఆ విధముగా పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడవలెను" భాగమును చర్చించి పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుడి.

ఒక ప్రార్థనలోని ప్రాథమిక భాగములను చర్చించుము
మన పరలోకపు తండ్రిని సంబోధించుము
....కొరకు ఆయనకు కృతజ్ఞత చెల్లించుము
......కొరకు ఆయనను అడుగుము
యేసుక్రీస్తు నామము నందు ముగించుడి, ఆమెన్

బోర్డుపై "........కొరకు నేను మీకు కృతజ్ఞతలు చెల్లించు చున్నాను" అని వ్రాయుము, దేని కొరకు వారు పరలోకపు తండ్రికి కృతజ్ఞతలు చెల్లించు చున్నారో చెప్పుటకు పిల్లలను ఆహ్వానించుము మరియు వారి వ్యాఖ్యలను బోర్డుపై సంక్షిప్తపరచుము...... కొరకు నేను మిమ్మును అడుగుచున్నాను" అను దానికి కూడా అదే విధముగా చేయుము.

---

## ముగింపు

**సాక్ష్యము** అనుదిన ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను గూర్చి మరియు యేసు బోధించిన విధముగా మనము ప్రార్థించినట్లయిన సాతాను యొక్క ప్రభావముల నుండి మనము కాపాడబడుదుము అని సాక్ష్యమీయుము.

**సూచించబడిన గృహ పఠనము** 3నీఫై 18:18...25 మరియు ఆల్మా 13:28...29 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా అధ్యయనము చేయమని పిల్లలకు సూచించుము.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
# 38

# నీఫైయుల మధ్య సమాధానము

**ఉద్దేశ్యము** యేసుక్రీస్తు యొక్క సువార్తను జీవించుట ద్వారా వచ్చు సంతోషము మరియు సమాధానమును వెదకుటకు ప్రతి బిడ్డనూ ప్రోత్సహించుట

**సిద్దపాటు**

3నీఫై 28:1...16, 23...40 మరియు 4నీఫై ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధింపగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:ప్రతి బిడ్డ కొరకూ ఒక మోర్మన్ గ్రంథము

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

రక్షకుడు వారి కుటుంబముతో వారము పాటు జీవించిన ఎట్లు ఉండునో ఊహించుకొనమని పిల్లలను అడుగుము. ఆ వారము పాటు వారి గృహములో ఉండుట ఏ విధముగా నుండునని వారు భావించు చున్నారో అడుగుము. 4నీఫై 1:15...16 ను ఒక బిడ్డను చదువనీయుము. యేసుక్రీస్తు యొక్క దర్శనము తరువాత అమెరికాలోని ప్రజలు ఒకరితో నొకరు ఏ విధముగా ఆదరించుకొనిరో ఈ వచనములు వివరించమని వివరించుము. ఈ పరిస్థితులలో నివసించుట ఏ విధముగా నుండునో చర్చించుటకు పిల్లలకు సహాయము చేయుము.

- ప్రతి ఒక్కరూ ఆజ్ఞలకు విధేయులైన యెడల మన జీవితములు ఏ విధముగా భిన్నముగా నుండును? (మనకు తాళములు, తాళపు చెవులు, పోలీసు అధికారుల మొదలగు వాటి యొక్క అవసరము కలుగదు) సంతోషమునకు అతి ముఖ్యమైన మూలములలో ఒకటి మనము ఇతరులను ఏ విధముగా ఆదిరంచెదము అనునది. యేసుక్రీస్తు యొక్క బోధలను జీవించుట ద్వారా మనము మన కుటుంబములను మరియు స్నేహితులను మరింత దయతో మరియు తక్కువ స్వార్థముతో ఆదరించెదము మరియు మనము గొప్ప సమాధానమును మరియు సంతోషమును పొందుదుము.

**లేఖన వృత్తాంతము**

3నీఫై 28:1...16, 23...40 మరియు 4నీఫై నుండి నీఫైయులైన శిష్యుల యొక్క వృత్తాంతమును మరియు ఆజ్ఞలు పాటించుట యందు నీఫైయులు కనుగొనిన సమాధానము మరియు సంతోషము గూర్చి పిల్లలకు బోధించుము. (లేఖన

వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచుచుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- యేసుక్రీస్తు యొక్క శిష్యులు ఆయన నుండి ఏమి కోరిరి? (3నీఫై 28:2, 4...7) అంతము వరకూ భూమి పైన నిలచియుండుటకు ముగ్గురు శిష్యులు ఎందుకు అనుమతింపబడిరి? (3నీఫై 28:6,9) వారు ఇది చేయుటకు సాధ్యమగునట్లు చేయుటకు వారి శరీరములలో ఎటువంటి మార్పులు చేయబడినవి? (3నీఫై 28:38...39)
- వారు ప్రజలకు బోధించినపుడు ఈ ముగ్గురు శిష్యులు ఏ విధముగా కాపాడబడిరి? (3నీఫై 28:18...22) ఈ ముగ్గురు శిష్యులను గూర్చి మోర్మన్ ఏమి లిఖించెను? (3నీఫై 28:24...26) యేసుక్రీస్తుకు తరువాత 350 సంవత్సరములప్పుడు మోర్మన్ జీవించెనని సూచించుము)
- రక్షకుడు వారిని విడిచిన తరువాత శిష్యులు ఏమి చేసిరి? (3నీఫై 28:18). శిష్యుల మాటలను వినినప్పుడు ప్రజలు ఏమి చేసిరి? (4నీఫై 1:1...2) ప్రజలలో ఎంతమంది మార్పు చెందిరి? ప్రజలు ఇక ఎంత మాత్రమూ నీఫైయులు మరియు లేమనీయులుగా విడిగొట్టబడిలేరు మరియు ఐక్యమైయుండిరి అని సూచించుము.
- కలహము మరియు వివాదము అనగా అర్థము ఏమి? (4నీఫై 1:2 పోట్లాడుట మరియు వాదించుట) మీరు కలహించుకొనకుండా ఉండినపుడు మీరు మరియు మీ కుటుంబము ఏ విధముగా ఆశీర్వదింపబడిరి? (నీవు ఏ విధముగా సమాధానకర్తగా నుండగలవు? మరియు మీ కుటంబము కలహములను నిరోధించుటకు సహాయము చేయగలవు?
- ప్రజలు “అన్ని వస్తువులనూ వారి మధ్య ఉమ్మడిగా కలిగియుండిరి” అనగా అర్థము ఏమి? (4నీఫై 1:3) ఈ విధముగా జీవించుటను గూర్చి నీవు దేనిని ఇష్టపడెదవు? అది కష్టతరముగా నుండవచ్చునని నీవు ఎందుకు భావించు చున్నావు?
- యేసుక్రీస్తు యొక్క శిష్యులు ఏ అద్భుతములను చేసిరి? (4నీఫై 1:5)
- ప్రజలు ఏ విధముగా ఆశీర్వదించబడిరి? (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము)
- ఆ దేశములో కలహము ఎందుకు లేకుండెను? (4నీఫై 1:15) మన హృదయములలో దేవుని యొక్క ప్రేమను కలిగియుండుట అనగా నేమి? నీ జీవితములో ఎప్పుడు నీవు దేవుని యొక్క ప్రేమను అనుభూతి చెందితివి? ఈ ప్రేమను ఇతరులతో ఏ విధముగా మనము పంచుకోగలము?
- ఈ సంతోషకరమైన సమాజములో మార్పునకు ఏమి కారణమాయెను? (4నీఫై 1:23...29). శిష్యులను ప్రజలు ఏ విధముగా ఆదరించిరి? (4నీఫై 1:30...34) గర్వము అనగా నేమి? మన జీవితములలో గర్వమును మనము ఏ విధముగా జయించగలము?

- ఆ ప్రజలు చేసిన విధముగా “చిత్తాను సారముగా క్రీస్తు యొక్క సువార్తకు ఎదురు తిరుగుట” అనగా నేమి? (4నీఫై 1:38)
- క్రీస్తు యొక్క దర్శనమునకు మూడువందల సంవత్సరముల తరువాత ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? (4నీఫై 1:45...46)

---

### వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము సందర్భముగా ఏ సమయంలోనైనా లేదా పునర్విమర్శనము లేక సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

4నీఫై 1:2...3, 5, 15...17 నుండి ఈ వాక్యభాగముల యొక్క పదములు వ్రాయబడిన చీటీల ను తయారు చేయుము

“ప్రతి మనుష్యుడూ ఒకనితో నొకడు న్యాయముగా వ్యవహరించవలెను” “వారు అన్ని వస్తువులను వారి మధ్య ఉమ్మడిగా కలిగియుండిరి”
“అన్ని రకముల అద్భుత కార్యములు వారు చేసిరి”
“దేశమందు ఎట్టి వివాదము లేకుండెను”
“దేవుని యొక్క ప్రేమ...జనుల యొక్క హృదయములలో నివసించెను”
“ఎట్టి అసూయలు లేవు”
“ఎట్టి జగడములు (అల్లర్లు)...లేకుండెను”
“దొంగలైనటువంటి వారు ఎవ్వరూ లేరు”
“హంతకులైన వారెవరూ లేరు ”
“వారు ఒక్కటిగా, క్రీస్తు యొక్క బిడ్డలుగా నుండిరి”

పదములు వ్రాయబడిన చీటీలను ఒక పాత్రలో వేయుము. ప్రతి బిడ్డనూ ఒక దానిని బయటకు తీసి చూపించనీయుము. 4వ నీఫై నుండి ఈ వాక్యభాగములు, ప్రజలు సంతోషము మరియు సమాధానము నందు ఎందుకు జీవించు చుండిరో వివరించును.

2. సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క ఈ క్రింది వ్యాఖ్యానమును చదువుము మరియు చర్చించుము

“సి & ని లు నందు ప్రభువు మనలను హెచ్చరించియున్నాడు “గర్వము విషయమై జాగ్రత్త వహించుడి, లేనిచో మీరు పూర్వకాలపు నీఫైయుల వలె అగుదురు’ (సి & ని 38:39, ఏప్రిల్ 1989 కాన్ఫరెన్సు రిపోర్టులో 3వ పేజీ; లేదా ఎన్‌సైన్: మే 1989, 4వ పేజీ) ఈ క్రింది వాటిని చేయుట ద్వారా మనము గర్వమును అధికమించి, మన జీవితములలో వినయము, దీనత్వము మరియు అణుకువ గల వారిగా నుండగలము

పరలోకపు తండ్రిని ప్రేమించి ఆయనను మన జీవితములలో మొదట ఉంచుట
ఇతరులు మనలను గూర్చి ఏమనుకొనుచున్నారో అని చింతించకుండా కేవలము పరలోకపు తండ్రి మన గురించి ఏమనుకొనుచు
న్నారో అని చింతించుట
చాడీలు చెప్పకుండుట లేదా విమర్శించకుండా ఉండుట
అసూయపడకుండుట లేదా మన స్థితికి మించి జీవించకుండుట
వాదించకుండుట లేదా మన కుటుంబములలో కలహించకుండుట

ఇతరులకు వారిని గూర్చి వారు మంచిగా భావించుటకు సహాయము చేయుట
మన నాయకుల నుండి సలహాలను అంగీకరించుట
మనలను బాధించిన వారిని క్షమించుట
నిస్వార్థపరులుగా నుండుట
ఇతరులకు సేవ చేయుట

ఈ వ్యాఖ్యానములు పదములు వ్రాయబడిన చీటీలుగా తయారు చేయబడి ఒక సంచిలో వేయబడవచ్చును. పిల్లలు ఒకొక్కరు ఒక చీటీని తీసి ఆ సిద్ధాంతము ఏ విధముగా మన కుటుంబములలో గర్వమును అధికమించుటకు మనకు సహాయము చేయునో చర్చించవచ్చును.

3. 4నీఫై 1:15...16 ను చదివి మరియు చర్చించి మొత్తము లేక ఒక భాగము ను చదివి పిల్లలు కంఠస్తము చేయుటకు సహాయము చేయుము.
4. నిజ జీవితములో కలహము ఉండునటువంటి పరిస్థితులు పిల్లలచే పాత్రాభినయము చేయించుము "కలహము లేకుండిన" నీఫైయులు సమాజములో వారు నివసించు చుండిన యెడల పరిస్థితి ఏ విధముగా నుండి యుండెడిదో పాత్రాభినయము చేయించుడి. (సలహలు; ఇద్దరు బిడ్డలు వరుసలో మొదటగా నుండుటకు కోరుకొరుట, ఇద్దరు సహోదలీలు ఒకే బొమ్మతో ఆడుకొనగోరుట మరియు మొదలగునవి)
5. ఎల్డర్ మార్విన్ జె. ఆష్టన్ యొక్క ఈ దిగువ వ్యాఖ్యానమును చదివి చర్చించుము

   "ఎవరైనా క్రీస్తుకు పరివర్తన చెందియుండిరేమోనని నీవు ఎట్లు చెప్పగలవు?...మనము ఆత్మీయముగా అభివృద్ధి చెందుచున్నామనుటకు మరియు క్రీస్తు యొద్దకు వచ్చుచున్నామనుటకు ఒక తేటయైన సూచన ఏమనగా మనము ఇతరులతో వ్యవహరించు విధానము (కాన్ఫరెన్సు రిపోర్టు ఏప్రిల్ 1992, 25వ పేజీ, లేదా ఎన్‌సైన్ మే 1992, 20వ పేజీ)
6. పదమూడవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయుటకు పిల్లలకు సహాయము చేయుడి. యేసుక్రీస్తు వారిని దర్శించిన తరువాత నీఫైయులు జీవించిన విధానములను అది ఏ విధముగా వర్తించునో మరియు మనము ఇప్పుడు ఏ విధముగా జీవించగలమో చర్చించుడి.
7. సి & ని 14:23ను చదువుము మరియు చర్చించుము

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | రక్షకుడు మనకు బోధించిన విధముగా వినయముగా మనము జీవించినట్లయిన మనము సమాధానము మరియు సంతోషమును అనుభవించగలము అని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | 4నీఫై 1:1...18 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునరివమర్శనముగా చదువుటకు పిల్లలకు సూచించుము |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

పాఠవ 39

# నీఫైయుల యొక్క నాశనమునకు మోర్మన్ సాక్ష్యమిచ్చును

**ఉద్దేశ్యము**

మన చుట్టూ ఉన్న దుష్ట ప్రభావములకు అతీతముగా యేసుక్రీస్తు యొక్క బోధలకు యథార్థముగా నిలచుటకు ప్రతి బిడ్డ యొక్క కోరికనూ బలపరచుట.

**సిద్దపాటు**

1. మోర్మన్ 1...6ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరే విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట viis పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   - ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   - ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమములో వివరించబడిన విధముగా మోర్మన్ యొక్క ఆరు వ్రాయబడిన వివరణలు
   - పటము4...1, మోర్మన్ పలకలను సంక్షిప్తపరచుట, (సువార్త చిత పటముల సముదాయము, 306, 62520) మరియు 4...51 ఒకప్పటి గొప్ప దేశమునకు మోర్మన్ వీడ్కోలు పలుకుట (సువార్త చిత్ర పటముల సముదాయము 319, 62043)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

బోర్డుపై మోర్మన్ అని వ్రాయుము

- ఈ పదము వినినపుడు నీవు దేనిని గూర్చి ఆలోచించుదువు?

వారు దేనిని గూర్చి ఆలోచించుదురో పిల్లలు చర్చించిన తరువాత ఈ రోజు వారు మోర్మన్ ప్రవక్తను గూర్చి నేర్చుకొనబోవుచున్నారని వివరించుము. యువకునిగా మోర్మన్ యొక్క ఈ క్రింది వివరణలను తరగతి కొరకు చదువుట కొరకు ఆరుగురు పిల్లలకు ఇవ్వుము.

> నేను క్రీ.శ 321 యొద్ద జన్మించియున్నాను
>
> నేను పదిసంవత్సరముల వాడనైనప్పుడు, ప్రవక్తయైన అమ్మరోన్, నేను ఇరువది నాలుగు సంవత్సరముల వాడనైనప్పుడు నాకు నీఫై యొక్క పెద్దపలకలు ఇవ్వబడునని చెప్పెను (మోర్మన్ 1:2...4)

నేను పదకొండు సంవత్సరముల వాడనైనపుడు, నేను నా తండ్రితో కలిసి అనేక ప్రజలు ఉన్న పెద్ద పట్టణమైన జారహెమ్లకు వెడలితిని. అదే సంవత్సరమున యుద్ధములు మొదలాయెను. (మోర్మన్ 1:6...8)

నేను పదిహేను సంవత్సరముల వయస్సు వాడనైనప్పుడు, నేను యేసుక్రీస్తు చేత దర్శింపబడి, ఆయన ప్రేమను మరియు మంచితనమును అనుభూతి చెందితిని (మోర్మన్ 1:15)

నేను పదహారు సంవత్సరములు వయస్సు కలిగిన వాడనైనప్పుడు, నీఫైయుల సైన్యమంతటినీ నడిపించుటకు నియమింపబడితిని (మోర్మన్ 2:1...2)

నా ప్రజల యొక్క దుష్టత్వము కారణము చేత నేను ఆజ్ఞలను పాటించుట యందు మరియు పరలోకపు తండ్రి యందు నమ్మికయుంచుట యందు బలముగా నుండవలసియుండెను.

మనము మోర్మన్ యొక్క జీవితమును చదివినపుడు మన చుట్టూ ఉన్న దుష్ట ప్రభావములకు అతీతముగా నీతియుక్తమైన జీవితము జీవించుట ఏ విధముగా సాధ్యమో మనము చూడగలము అని పిల్లలకు వివరించుము.

లేఖన వృత్తాంతము

మోర్మన్ 1...6 నుండి మోర్మన్, నీఫై యొక్క పెద్ద పలకలను సంక్షిప్తపరచుట మరియు నీఫైయుల యొక్క నాశనము యొక్క వృత్తాంతమును బోధించుము. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుడి. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖన రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- లిఖితమును భద్రపరచుటకు మోర్మన్ ఎందుకు మరియు ఎలా ఎంచుకొనబడెను? (మోర్మన్ 1:2..4) మోర్మన్‌కు ఇవ్వబడిన అదే బాధ్యత అంత చిన్న తనములోనే నీకు ఇయ్యబడినట్లయిన నీవు ఎట్లు భావించెదవని నీవనుకొనుచున్నావు? అటువంటి పవిత్ర బాధ్యత కొరకు నీవు ఎట్లు సిద్దపడియుండెడి వాడవు?
- ఈ సమయములో నీఫైయులు మరియు లేమనీయుల మధ్య ఏమి జరుగుచుండెను? (మోర్మన్ 1:13) , వారి దుష్టత్వము కారణముగా ఏ ఆత్మీయ దీవెనలను నీఫైయులు వదులుకొనియున్నారు? (మోర్మన్ 1:13...14) మనము పరిశుద్ధాత్మను మనతో కలిగియుండునట్లు జీవించుట ఎందుకు ముఖ్యము?
- నీఫైయులకు సువార్త బోధించుటకు మోర్మన్ ఎందుకు అనుమతింపబడలేదు? (మోర్మన్ 1:16...17). ఒక దుష్ట ప్రపంచములో జీవించుట ఏ విధములుగా కష్టతరము?
- నీఫైయులు పశ్చాత్తాపపడుట ప్రారంభించుటకు ఏమి కారణమాయెను? (మోర్మన్ 2:10...11), హీలమన్ 13:18) లోని సమూయేలు యొక్క ప్రవచనమును మీరు పిల్లలకు గుర్తు చేయవచ్చును) జనుల యొక్క పశ్చాత్తాపము విషయమై మోర్మన్

యొక్క సంతోషము త్వరలోనే బాధగా ఎందుకు మారెను? (మోర్మన్ 2:12...15) మనము ఏ విధముగా మనః పూర్వకముగా పశ్చాత్తాపపడగలము?

- యుద్ధములు జరుగుచున్నప్పుడు నీఫై యొక్క పెద్ద పలకలతో మోర్మన్ ఏమి చేసెను? (మోర్మన్ 2:16...18). మోర్మన్ నీఫై యొక్క పెద్దపలకలను సంగ్రహించి మరియు సంక్షిప్తపరచిన ప్రవక్త కావున మోర్మన్ యొక్క గ్రంథమునకు మోర్మన్ పేరు పెట్టబడినది అని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము. మోర్మన్, నీఫై యొక్క పెద్దపలకలను సంక్షేపము చేయుచున్న పటమును చూపించుము. మోర్మన్ చే చేయబడిన ఈ సంక్షేపమును ఆయన కుమారుడైన మొరోనై చేత చేర్చబడిన విషయములును, మరియు నీఫై యొక్క చిన్న పలకలునూ కుమోరా కొండ వద్ద మొరోనై నుండి జోసఫ్ స్మిత్ పొందిన బంగారుపలకలు
- నీఫైయులు వారు విజయవంతము కాగలుగునంతగా ఎందుకు యుద్ధములో విజయవంతము కాలేదు? (మోర్మన్ 2:26...27) మన జీవితములలో "ప్రభువు యొక్క శక్తి "ని కలిగియుండుటకు మనము ఏమి చేయగలము?
- నీఫైయులకు పశ్చాత్తాపమును గూర్చి మోర్మన్ బోధించినపుడు ఏమి జరిగెను? (మోర్మన్ 3:2...3) అనేక మంది ప్రజలు ఎందుకు పరలోకపు తండ్రికి మరియు ఆయన అపోస్తులులకు ఎందుకు చెవియొగ్గరు?
- ప్రజల యొక్క దుష్టత్వము కారణముగా మోర్మన్ చివరకు ఏమి చేసెను? (మోర్మన్ 3:11) వారిని గూర్చి అతడు ఎంతగా శ్రద్ధ వహించునో చూపుటకు అతడేమి చేసెను? (మోర్మన్ 3:12) పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలను పాటించని ప్రజల కొరకు మనము ఎందుకు ప్రార్థించవలెను?
- నీఫైయుల యొక్క నాశనమును గూర్చి ఏ ప్రవక్తలు ప్రవచించిరి? (మోర్మన్ 1:19, 2:10) ఈ ప్రవచనముల యొక్క నెరవేర్పులో వారి దుష్టత్వము కారణముగా జనులు భరించిన కొన్ని శ్రమలు ఏవి? (మోర్మన్ 2:8, 20; 4:11, 21; 5:16, 18; 6:7...9) ఇటువంటి శ్రమలు నీ స్నేహితులకు మరియు పొరుగు వారికి జరుగుచున్నట్లయిన నీవు వారి కొరకు ఏమి చేయగోరుదువు? ఇతరులు పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలను పాటించుటకు సహాయము చేయుటకు మనము ఏమి చేయగలము? (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 2 చూడుము)
- ఈ యుద్ధములలో ఎంతమంది ప్రజలు చంపబడిరి? (మోర్మన్ 6:10...15 వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 3 చూడుము) ఆయన ప్రజల నాశనమును గూర్చి మోర్మన్ ఎట్లు భావించెను? (మోర్మన్ 6:16...22)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేదా పునర్విమర్శనము, సంక్షేపము లేక సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కు వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. లిఖితములను భద్రపరచుటలో మోర్మన్ యొక్క ఉద్దేశ్యమును చర్చించుము (మోర్మన్ 3:20...22; 5:14...15) చదువుటకు మరియు జవాబులను కనుగొనుటకు ప్రతి బిడ్డకూ కనీసము ఒక వచనమును ఇవ్వుము.

2. ప్రతి బిడ్డనూ ఒక ఆజ్ఞను చెప్పమని మరియు జారహెమ్ల లో లేక వారి నగరములో ప్రతి ఒక్కరూ కేవలమూ ఆ ఒక్క ఆజ్ఞను పాటించినట్లయిన ఏమి భిన్నముగా ఉండియుండెడిదో చెప్పమని అడుగుము

3. నాశనము చేయబడిన ప్రజల యొక్క గొప్ప సంఖ్యలను చర్చించుము. 230, 000 మందిలో ఇరువది నాలుగు మంది తప్ప అందరూ చంపబడిన పట్టణముతో దీనిని పోల్చుము.

4. అతనికి ఇవ్వబడిన బాధ్యత పట్ల యధార్థముగా నుండుటకు మోర్మన్‌కు గల ధైర్యము మరియు గొన్న విశ్వాసము కారణముగా మన జీవితములలో మనము కలిగియున్న దీవెనలను పిల్లలతో పునర్విమర్శనము చేయుము. క్రింది వాటిని కలుపుడి.
   దుష్టత్వము చేత చుట్టబడినప్పుడు ఏ విధముగా విశ్వాసముగా నిలువవలెనో మనకు చూపుట ద్వారా అతడు ఒక ఉదాహరణనుంచెను.
   అతని ప్రజల యొక్క చరిత్రను అతడు లిఖించెను.
   నీఫైయుల యొక్క చరిత్రను అతడు సంక్షేపించెను
   మనకు జ్ఞానము గల సలహాను మరియు సిద్ధాతములను ఇచ్చు ఉత్తరములను అతడు తన కుమారుడు మొరొనైకు వ్రాసెను.

   - ఈ పవిత్ర లిఖితముల పట్ల మనము మన కృతజ్ఞతను ఏ విధముగా చూపగలము?

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చి మరియు అది మన చుట్టూ ఉన్న దుష్ట ప్రభావములకు అతీతంగా మనకు యేసుక్రీస్తు నందు యధార్థముగా నుండుటకు ఏ విధముగా సహాయము చేయగలదో సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | మోర్మన్ 1:1…7, 13…19 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

పాఠవ
# 40

# జెరెడీయులు వాగ్దాన దేశమునకు నడిపించబడిరి

---

**ఉద్దేశ్యము** వారి జీవితములు అంతయూ పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును వెదకుటకు పిల్లలను ప్రోత్సహించుట

---

**సిద్దపాటు**

1. ఈథర్ 1:1....4, 33...43, 2, 3, 6:1...13 మరియు ఆదికాండము 11:1...9 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి లేఖన వృత్తాంతమును పిల్లలకు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

2. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.

3. "నిలబడుము, చుట్టూ తిరుగుము, నిశ్శబ్దముగా కూర్చునుము, అనువాక్య భాగమును ఒక కాగితముపై వ్రాయుము. ఈ క్రింది ఇతర భాషలను ఉపయోగించి

   German: Sten anf, dren dich um, and sitx still

   Italian: Alzati,girati,siediti, e stai tranquillo

   Danish: rejs dig op, vend dig omkring, st dig stille

   swedish: stalla, upp, vand dig omtring, satt dig stilla ned.

   French: live toi, tourne-tai, et assides-tai tranguilellement

   Portugese: Lavante-se, vire-se, e sente-se silencio samente

   Spanish: ponte de pie, data uma veulta, y sientate en silencio

4. అవసరమగు సామాగ్రి:

   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము

   ఒక బైబిలు

   పటములు 4...44, ప్రపంచ పటము 4...52, జెరెడ్ యొక్క సహోదరుడు ప్రభువు యొక్క వేలిని చూచును (సువార్త చిత్ర పటముల సముదాయము 315, 62478) 4...53,జెరెడీయుల యొక్క పడవలు మరియు 4...9, క్రీస్తు అయిన యేసు, సువార్త చిత్ర పటముల సముదాయము 240, 62572)

---

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

నిలబడుము, చుట్టూ తిరుగుము, నిశ్శబ్దముగా కూర్చుండుము అను వాక్యభాగము వేరు వేరు భాషలలో వ్రాయబడియున్న కాగితమును ఒకొక్కరికి ఒక దానిని అందించుడి. వారి కాగితములపై వ్రాయబడి యున్న సూచనలను అనుసరించమని తరగతి సభ్యులను అడుగుము.

- మీరు అందరూ సూచనలను ఎందుకు అనుసరించలేకున్నారు?

ఆదికాండము 11:1....9 నుండి బాబెలు గోపురము యొక్క కథను సంక్షిప్తముగా చెప్పుము

- నీ చుట్టూ ఉన్న ప్రజలను నీవు అర్థము చేసుకొనలేకున్నచో అది ఎట్లుండును? బాబెలు గోపురము సమయము నందు నివసించిన ఒక కుటుంబమును గూర్చి పిల్లలు నేడు నేర్చుకొందురని వివరించుము.

లేఖన వృత్తాంతము

సరియైన సమయములందు పటములను ఉపయోగించుచూ ఈథర్ 1...3 మరియు 6:1...13 నుండి జెరెడీయుల వాగ్దాన ప్రదేశమునకు నడిపింపబడుట యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన విధానముల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)

చర్చ మరియు అన్వయము కొరకు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు వారి జీవితములలో ఆ సూత్రములను అన్వయము చేసుకొనుటకు పిల్లలకు ఉత్తమముగా సహాయము చేయునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో కలిసి తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- జెరెడీయులు ఎవరు? (ఈథర్ 1:33) వారి భాషలను ప్రభువు ఎందుకు తారుమారు (మార్పు లేక తికమక) చేయలేదు?(ఈథర్ 1:34...37)
- జెరెడ్ యొక్క సహోదరుడు పరలోకపు తండ్రిని ఏమి అడిగెను?
- వారి ప్రయాణము కొరకు జెరెడీయులు ఎటువంటి సిద్దపాటులు చేసిరి? (ఈథర్ 1:41; 2:2...3; 6:4)
- డెసరెట్ అనగా అర్థము ఏమి? (ఈథర్ 2:3)
- సముద్రమునకు వారి ప్రయాణములో జెరెడీయులను పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు ఏ విధముగా నడిపించిరి? (ఈథర్ 2:4...6) మన జీవితములలో మనము దైవిక నడిపింపును ఏ విధముగా పొందగలము? ప్రార్థనలకు జవాబులు, పరిశుద్ధాత్మ ద్వారా, ప్రవక్తల ద్వారా మరియు ఇతర నాయకుల ద్వారా, లేఖనముల ద్వారా)
- ఎంపిక చేయబడిన ప్రదేశమునకు జెరెడీయులు ఎందుకు నడిపించబడకుండిరి? (ఈథర్ 1:42...43)
- జెరెడ్ యొక్క సహోదరునితో ప్రభువు ఎందుకు సంతోషముగా లేకుండెను? (ఈథర్ 2:14) ప్రభువు అతనిని మందలించిన తరువాత జెరెడ్ యొక్క సహోదరుడు ఏమి చేసెను? (ఈథర్ 2:15) మందలించుట అనగా నీవు ఒక దానిని తప్పుగా చేయుచున్నావు కావున నీవు చేయుటకు ఏది సరియైనదో తెలుసుకొనునట్లుగా చెప్పబడుట.
- పడవలు దాదాపుగా ముగించబడిన తరువాత, ఏ రెండు సమస్యలను అధికమించుటకు జెరెడ్ యొక్క సహోదరునికి సహాయము అవసరమాయెను? (ఈథర్ 2:19). పడవలలో వెలుతురు వచ్చునట్లు చేయు సమస్యను పరిష్కరించుటకు అతనికి నడిపింపు నిచ్చుటకు ముందు జెరెడ్ యొక్క సహోదరుడు ఏమి చేయవలెనని

ప్రభువు ఆశించెను? (ఈథర్ 2:23, 25; 3:1) మన యొక్క స్వంత సమస్యలను పరిష్కరించుకొనుట  ను గూర్చి జెరెడ్ యొక్క సహోదరుని అనుభవము నుండి మనము ఏమి నేర్చుకొనగలము?

- యేసుక్రీస్తు నందు అతని యొక్క గొప్ప విశ్వాసము కారణముగా పడవలలో వెలుతురు, సమకూర్చుటకు జెరెడ్ యొక్క సహోదరుడు ఏమి చేసెను? (ఈథర్ 3:1, 4...5) యేసుక్రీస్తు అతనికి ఏ విధముగా సహాయము చేసెను? (ఈథర& 3:5) యేసుక్రీస్తు నందు మన విశ్వాసమును ఏ విధముగా మనము అభ్యాసము చేయగలము?
- రాళ్లు వెలిగించబడినప్పుడు జెరెడ్ యొక్క సహోదరుడు ఏమి చూచెను? (ఈథర్ 3:6...8) జెరెడ్ యొక్క సహోదరుడు ఎందుకు యేసుక్రీస్తును చూడకలిగెను? (ఈథర్ 3:9...15). యేసుక్రీస్తు యొక్క శరీరమును గూర్చి జెరెడ్ యొక్క సహోదరుడు ఏమి నేర్చుకొనెను? (ఈథర్ 3:6, 15...17) ఆయన భూమి మీదకు వచ్చినప్పుడు యేసు పొందిన భౌతిక శరీరమును చాలా వరకు పోలియున్న యేసుక్రీస్తు యొక్క ఆత్మ శరీరమును జెరెడ్ యొక్క సహోదరుడు చూచి యుండెనని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.
- వారు సముద్రమును దాటినప్పుడు జెరెడీయులు ఎటువంటి సమస్యలను ఎదుర్కొనిరి? ప్రభువు వారికి ఏ విధముగా సహాయము చేసెను? జెరెడీయులు ఏమి చేసిరి? (ఈథర్ 6:5...9)
- వాగ్దాన ప్రదేశము యొక్క తీరము వద్ద చేరుకొనిన వెంటనే జెరెడీయులు ఏమి చేసిరి?(ఈథర్ 6:12...13) నీవు ఏ దీవెనల కొరకు కృతజ్ఞత కలిగియున్నావు? మన దీవెనల కొరకు మనము కృతజ్ఞతను కలిగియున్నాము అని పరలోకపు తండ్రికి మనము ఎట్లు చూపగలము?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సామక కార్యక్రమములలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

పటము, దిక్సూచి, టార్చిలెట్ మరియు మొదలైన వస్తువులు లేక వస్తువుల బొమ్మలను అనేకము చూపుము. ఒకొక్క వస్తువు మనలను నడిపించుటకు ఏ విధముగా సహాయము చేయునో పిల్లలను చర్చించనీయుడి. యేసుక్రీస్తు యొక్క పటమును చూపించి మన జీవితములలో మనము ఆత్మీయ నడిపింపును ఏ విధముగా పొందుదుమో చర్చించుము.

2. నాల్గవ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శించి మరియు చర్చించుము. యేసుక్రీస్తు యొక్క పటమును ప్రదర్శించుము, మరియు ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసము సువార్తలో మొదటి సూత్రము అని వారు ఎందుకు అనుకొను చున్నారో పిల్లలను ప్రశ్నించుము. మనము పశ్చాత్తాప పడి, బాప్తీస్మము ఇవ్వబడి, పరిశుద్ధాత్మ వరమును పొందుటకు ముందు మనము విశ్వాసమును ఎందుకు తప్పక కలిగియుండవలెను? యేసుక్రీస్తు నందు విశ్వాసము మన క్రియలను మరియు ప్రవర్తనను ఏ విధముగా

మేలైనవిగా చేయునో పిల్లలను కొన్ని ఉదాహరణలను ఇవ్వనీయుము. ఆయన యందు విశ్వాసమును అభివృద్ధి చేసుకొనినప్పుడు మన స్వంత మగు గొప్ప శక్తిని గూర్చి నొక్కి చెప్పుము.

3. బోర్డు గానీ లేక ఒక పోస్టరును గానీ ఉపయోగించి 3 అడ్డము 3 నిలువుగల 9 గళ్ళ చదరమును తయారు చేయుము. తరగతిని రెండు గుంపులుగా విభజించుము. ఒకరికి ను మరియు ఇంకొకరికి ను ఉపయోగించుము. నీవు అడిగిన ప్రశ్నకు వారు జవాబు ఇవ్వకలిగినచో ఒక జట్టు ను లేక ను ఎక్కడ పెట్టవలెనో ఎంపిక చేసుకొనగలరు. మూడు లు గానీ లేదా లు గానీ ఒక వరుసలో పెట్టుట లక్ష్యము. ఏదైనా ఒక ప్రశ్నను తప్పినపుడు, ఎదుటి జట్టు అదే ప్రశ్నకు జవాబు ఇచ్చు అవకాశమును పొందును. (నిర్దేశముల కొరకు 18వ పాఠము చూడుము) ఈ క్రింది ప్రశ్నలు జెరెడీయులను గూర్చి వీలైన సమీక్షా ప్రశ్నలు (ఇతరములను నీవు చేర్చవలెను)

   ఒకొక్క పడవలో ఎన్ని రాళ్ళు ఉంచబడెను? (రెండు)

   జెరెడ్, అతని సహోదరుడు, మరియు అతని కుటుంబములు మరియు స్నేహితులు సముద్రమును దాటుటకు ఎంతకాలము తీసుకొనెను? (దాదాపు ఒక సంవత్సరము)

   దుష్టులైన ప్రజలు కట్టుచున్న ఎత్తైన గోపురము యొక్క పేరు ఏమిటి? (బాబెలు గోపురము)

   జెరెడ్ యొక్క సహోదరుడు పదహారు చిన్న రాళ్ళను ఎందుకు సిద్దము చేసెను. (వారి ప్రయాణము కొరకు వెలుగు యొక్క మూలముగా చేయుటకు)

   ఒకొక్క రాయి వెలుగునట్లుగా యేసుక్రీస్తు ఏ విధముగా చేసెను? (ఆయన యొక్క శక్తితో వ్రేలితో వాటిని తాకుట ద్వారా)

---

## ముగింపు

సాక్ష్యము — వారి జీవితములలో ఆత్మను కలిగియుండుటకు యోగ్యముగా జీవించినట్లయిన ప్రతి ఒక్కరూ పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును పొందగలరని పిల్లలకు సాక్ష్యమీయుము.

సూచించబడిన గృహ పఠనము — ఈథర్ 3:6…16 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువమని పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
41

# జెరెడీయులు ప్రవక్తలను తిరస్కరించుట

**ఉద్దేశ్యము** వారి వ్యక్తిగత జీవితములలో ప్రవక్తలను విని మరియు విధేయులగుట ద్వారా దుష్టత్వము జయించుటకు కోరుకొనుటకు ప్రతి బిడ్డకూ సహాయము చేయుట

**సిద్ధపాటు**

1. ఈథర్ 2:10...12; 11:1...5; 12:1...5; 13:13...22; 14:1....2, 21; 15:1...6, 18....34;మరియు ఓంనై 1:20....21 ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతము ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచు కొనుట" vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ గ్రంథము
   పటము 4...54, ఈథర్ జెరెడీయుల యొక్క చరిత్రను లిఖించెను.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ఈ క్రింది వాటిని పోలిన ప్రశ్నలను అడుగుము

- పూర్తిగా ఊదబడిన బుడగలోనికి ఒక సూదిని గ్రుచ్చినట్లయిన ఏమగును?
- మీ కుటుంబము మీ గృహము లోని ఒక మొక్కకు నీటిని పోయుటను నిలిపివేయుటకు నిశ్చయించుకొనిన ఏమి జరుగును?
- నీవు రాత్రిలో ఆలస్యమగు వరకు మెలకువగా నుండి సరిపడునంతగా నిద్రించకుండుటకూ ఎంచుకొనినట్లయిన ఏమి జరుగును?

వారి ఎంపికలు అన్నింటికీ ప్రతి ఫలములు ఉండునని పిల్లలకు వివరించుము. మనము చేసిన ఎంపికకు ఫలితముగా ఏమి జరుగునో అది ప్రతి ఫలము. పరలోకపు తండ్రి మనలను మంచి ఎంపికలు చేయవలెనని కోరును కావున లేఖనములు మరియు ప్రవక్తలు మనకు ప్రతి ఫలములను గూర్చి బోధించుదురు. ఈ పాఠము జెరెడీయులు మరియు ప్రవక్తయైన ఈథర్‌లను గూర్చినది. వారు పశ్చాత్తాపపడుటకు ఎంచుకొనక పోయినట్లయిన ప్రతి ఫలము ఏమగుననగా, ప్రజలు అందరూ నాశనము చేయబడుదురు అని ఈథర్ జెరెడీయులకు చెప్పెను.

లేఖన వృత్తాంతము

సిద్దపాటు విభాగములో జాబితా చేయబడిన లేఖనముల నుండి జెరెడీయుల నాశనము యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు

సూచింపబడిన మార్గముల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) ప్రవక్తలు ప్రజలకు యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగియుండమని మరియు పశ్చాత్తాపపడమని బోధించిరి, కానీ ప్రజలు ప్రవక్తలను తిరస్కరించిరి మరియు చంపివేసిరి కావున క్రమ క్రమముగా మొత్తము జెరెడీయుల నాగరికత నాశనము చేయబడెను అని చెప్పుము. సరియైన సమయముల యందు పటములు ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు ఉత్తమముగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము పిల్లలతో తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర దృష్టిని పొందుటకు సహాయపడును

- కర్తృత్వము అనగా అర్థము ఏమి? (ఎంపిక చేసుకొనుటకు గల సామర్థ్యము) పరలోకపు తండ్రి మనకు కర్తృత్వమును ఎందుకు ఇచ్చును? మనము ఎంపికలు చేసినపుడు మనము ఎదుగుదుము మరియు నేర్చుకొందుము అని అర్థము చేసుకొనుటకు పిల్లలకు సహాయము చేయుము. మనలను పనులు చేయుటకు బలవంతము చేయుట మనము నేర్చుకొని ఆయన వలె తయారగుటకు మనకు సహాయము చేయదని పరలోకపు తండ్రి ఎరుగును.
- వారి నాశనమును గూర్చి ప్రవచించిన ప్రవక్తలకు జెరెడీయులు ఏమి చేసిరి? (ఈథర్ 11:1...5) వారి నాశనమును నిరోధించుటకు జెరెడీయులు ఏమి చేయకలిగియుండెడి వారు? మనము ఎల్లప్పుడూ పశ్చాత్తాపపడుటకు ఎంచుకొని పాపము నందు కొనసాగుట యొక్క ప్రతి ఫలమును నిరోధించవచ్చును.
- కొరియాంటమర్ ఎవరు? (ఈథర్ 12:1) ఈథర్ ఎవరు? (ఈథర్ 12:2) ఈథర్ జెరెడీయులకు ఏమి చెప్పెను? (ఈథర్ 12:3...4)
- ఈథర్ యొక్క బోధలకు ప్రజలు ఏ విధముగా స్పందించిరి? (ఈథర్ 13:13) ఈథర్ ఎక్కడ దాగుకొనెను? (ఈథర్ 13:14) అతడు గుహలో నుండగా అతడు ఏమి చేసెను? కొందరు ప్రజలు ప్రవక్తలకు చెవిమొగ్గుటకు ఎందుకు తిరస్కరించుదురని నీవనుకొనుచున్నావు?
- కోరియాంటమర్ ఏమి చెప్పవలెనని యేసుక్రీస్తు ఈథర్‌ను నిర్దేశించెను? (ఈథర్ 13:20...21) ఈథర్‌కు కోరియాంటమర్ మరియు జెరెడీయులు ఏ విధముగా స్పందించిరి? (ఈథర్ 13:22)
- ప్రజల యొక్క దుష్టత్వము కారణముగా దేశముపై ఎటువంటి శాపము వచ్చెను? (ఈథర్ 14:1...2, 21; 15:2) ఈ సమస్యలతో జీవించుట ఎట్లుండునని నీవనుకొనుచున్నాను?
- మన కర్తృత్వము సరియైన ఎంపికలు చేయుటకు ఉపయోగించుట యొక్క ప్రతి ఫలములు ఏమిటి? సరియైన ఎంపికలు మరియు ప్రతి ఫలముల యొక్క కొన్ని ఉదాహరణలు ఇవ్వమని పిల్లలను అడుగుము. మనము తప్పడు ఎంపికలను చేసినప్పడుప్రతి ఫలములు ఏమై యుండెను? తప్పడు ఎంపికలు మరియు ప్రతిఫలములు యొక్క ఉదాహరణలు ఇయ్యుము.

- ప్రతి పక్ష సైనిక నాయకుడైన షిజ్‌కు ఉత్తరములో కోరియాంటమర్ ఏమి వ్రాసెను? (ఈథర్ 15:4) షిజ్ ఏమి సమాధానము ఇచ్చెను? (ఈథర్ 15:5) కోరియాంటమర్ మరియు అతని ప్రజలు షిజ్ యొక్క ప్రజలకు ఏ విధముగా స్పందించిరి? (ఈథర్ 15:6)
- ప్రజలు పోట్లాడుకొనుట ఎందుకు కొనసాగించిరి? (ఈథర్ 15:18...11) జెరెడీయులు ప్రవక్తయైన ఈథర్‌కు విధేయులై యుండిన యెడల ఏమి జరిగి యుండెడిది?
- జెరెడీయుల చివరి ఇద్దరు యుద్ద వీరులు ఎవరు? (ఈథర్ 15:15:29) ఎవరు బ్రతికిరి? (ఈథర్ 15:30...32) కోరియాంటమర్ ఎవరు కనుగొనిరి? (ఓంన్లై 1:20...21) జెరెడీయులను గూర్చి అతడు వ్రాసిన లిఖితములను ప్రవక్తయైన ఈథర్ ఏమి చేసెను? (ఈథర్ 15:33) ఈథర్ యొక్క చివరి సాక్ష్యము ఏమిటి? (ఈథర్ 15:34) మన జీవితముల యొక్క అతిముఖ్యమైన లక్ష్యము ఏమైయుండవలెను?
- నీవు ఈథరువై యుండి, వారి అవిధేయత కారణముగా ప్రజలు నాశనమగుటను చూచియున్నట్లయిన నీవు ఏ విధముగా భావించి యుండెడి వాడవని నీవనుకొనుచున్నావు?
- ఈ గొప్ప వినాశనమును నిరోధించుటకు జెరెడీయులు ఏమి చేయకలిగియుండెడి వారు? నివసించియున్న ప్రవక్తలను అనుసరించుటకు ఎంచుకొనుట మనకు నేడు ఏ విధముగా సహాయపడగలదు? నేడు నివసించియున్న ప్రవక్తల యొక్క కొన్ని బోధలుఏమై యున్నవి? వారి యొక్క సలహాలను మనము పాటించినట్లయిన మనకు ఏ దీవెనలు వచ్చును?

ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 3ను మీరు ఉపయోగించవచ్చును.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము,సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. మీ తరగతిలోని పిల్లలకు అన్వయము కాగల సమావేశపు సందేశములను మొదటి అధ్యక్షత్వము మరియు పన్నెండు మంది అపోస్తులుల కోరము యొక్క ఇటీవలి కాన్ఫరెన్సు సందేశములను పంచుము. వారు నివసించి యున్న ప్రవక్త యొక్క బోధలను ఏ విధముగా అనుసరించగలరో పిల్లలను అడుగుడి మరియు వారి యొక్క సలహాలను బోర్డుపై జాబితా చేయుడి. రాబోవు వారము నందు వారు ప్రవక్తలను అనుసరించగల ఒక మార్గమును పిల్లలను ఎంచుకొననీయుడి.
2. తరగతికి మునుపు విధేయత అను పదము నందలి అక్షరములను విడి కాగితములపై వ్రాయుడి మరియు వాటిని తరగతిలో వివిధ ప్రదేశము లందు దాచి పెట్టుడి. చుట్టు ప్రక్కల మీరు కొన్ని కాగితములను దాచి పెట్టిరి అని పిల్లలకు వివరించుడి. ప్రతి ఒక్క అక్షరమును కనుగొనుటకు ప్రత్యేక నిర్దేశకములను ఇయ్యుడి. అన్ని అక్షరములు కనుగొనబడిన తరువాత విధేయత అను పదమును ఏర్పరుచుటకు వాటిని నేలపై లేక బోర్డుపై పెట్టుడి. అన్ని అక్షరములను వారు ఏ విధముగా కనుగొనకలిగిరో


వివరించుడి. విధేయత కలిగియుండుటకు మనము ఎంచుకొనవలెనని మన పరలోకపు తండ్రి కోరుచున్నాడని పిల్లలకు బోధించుము. మనము ఇక్కడ భూమిపై నుండుటకు ముఖ్య కారణములలో ఒకటి, విధేయత కలిగియుండుటను నేర్చుకొనుట మనము మన కర్తృత్వము ఉపయోగించి సంఘము యొక్క నాయకులకు విధేయులమగుటకు నేర్చుకొనవలెనని పరలోకపు తండ్రి కోరుచున్నాడు. సంతోషముగా నుండుటకు వారు చేయకలిగిన అతి ముఖ్యమైన పని ఏమిటని వారు అనుకొనుచున్నారో పిల్లలను అడుగుము. విధేయత అను పదమును ఏర్పరచు అక్షరములను గూర్చి మరలా చెప్పుము. మనలను ఏమి చేయవలెనని ఆయన కోరుచున్నాడో తన సంఘ నాయకుల ద్వారా మరియు లేఖనములలో పరలోకపు తండ్రి మనకు చెప్పును అని సూచించుము. విధేయులమై యుండుటకు మరియు ఆయన చెప్పిన దానిని చేయుటకు కర్తృత్వము మనము ఉపయోగించినపుడు మనము సంతోషమును కనుగొనుటకు ఆయన మనకు సహాయము చేయును.

3. ఈ క్రింది పదముల చీటీలను తయారు చేయుము

   నీతియుక్తత
   ఆశీర్వాదములు
   అభివృద్ధి
   గర్వము
   దుష్టత్వము
   నాశనము లేదా శ్రమలు
   వినయము
   పశ్చాత్తాపము

చరిత్ర నందు ప్రజలు నీతి మంతులుగా నున్నప్పుడు, పరలోకపు తండ్రి వారిని అభివృద్ధిలో దీవించెను, దురదృష్టవ శాత్తు ఈ అభివృద్ధి మనలను గర్వము మరియు దుష్టత్వమునకు మరియు కొన్ని సార్లు పూర్తి నాశనమునకు నడిపించగలదు అని వివరించుము

జెరెడీయులకు ఇదియే జరిగియుండెనని వివరించుము మొదటలో వారు నీతిమంతులైన ప్రజలై మరియు దీవించి అభివృద్ధి చేఃయబడిరి. (చాక్ బోర్డుపై పెద్ద వృత్తమును గీయుము, మరియు వృత్తముపై సరియైన స్థలములో "గర్వము ""దుష్టత్వము" "శ్రమ" "నాశనము" అను పదముల చీటీలను పిల్లలను పెట్టనీయుము (ఈ క్రింది వివరణలను చూడుము) అప్పుడు జెరెడీయులు గర్విష్టులై మరియు ప్రవక్తలను తిరస్కరించిరి. వారు పూర్తిగా నాశనము చేయబడునంత దుష్టులుగా ప్రజలు తయారైరి. ("గర్వము" "దుష్టత్వము" "శ్రమలు" "నాశనము" అను పదముల చీటీలను వృత్తములో సరియైన స్థలములలో పిల్లలను పెట్టనీయుము) జెరెడీయులు గనుక వారిని వారు అణుకువ గల వారిగా చేసుకొని మరియు వారు నాశనము చేయబడక మునుపు పశ్చాత్తాపపడియున్నట్లయిన వారు నీతియుక్తమైన జీవితము యొక్క దీవెనలను అనుభవించుటకు తిరిగి చేరుకొనకలిగియుండెడి వారు ("వినయము" మరియు "పశ్చాత్తాపము" అనుపదముల చీటీలను వృత్తములోని సరియైన ప్రదేశము లందు పిల్లలను పెట్టనీయుము. ఈ చక్రము తరుచుగా మన వ్యక్తిగత జీవితముల లోను మరియు అదే విధముగా దేశముల యొక్క చరిత్రలో నూ జరుగునని పిల్లలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుము.




4. చరిత్ర యొక్క చక్రము యొక్క స్వంత ప్రతిని ఇంటికి తీసుకొని వెళ్లి వారి కుటుంబములతో పంచుటకు పిల్లలను తయారు చేయనీయుము. పిల్లలు ప్రవక్తలకు చెవి యొగ్గుట, తల్లిదండ్రులకు విధేయులగుట, అనుదినమూ ప్రార్థించుట, కృతజ్ఞతను వ్యక్తపరచుట, ఇతరులకు సేవ చేయుట మొదలగు వాటిని చేర్చుకొనుచూ వారి చక్రములను మరింత వ్యక్తిగతమైన వాటిగా తయారు చేసుకొనవచ్చును.

---

## ముగింపు

సాక్ష్యము

పరలోకపు తండ్రి యొక్క ప్రవక్తలకు మనము చెవియొగ్గుటకు మరియు అనుసరించుటకు ఎంచుకొనినట్లయిన మనము దీవింపబడుదుము మరియు దుష్టత్వమును జయింపగలము అని సాక్ష్యము ఇయ్యుము.

సూచించబడిన గృహ పఠనము

ఈథర్ 13:13...22 మరియు 15:33...34 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువుటకు పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# మొరోనై మరియు ఆయన వ్రాతలు

పాఠము
# 42

**ఉద్దేశ్యము**

క్రీస్తు యొక్క పరిపూర్ణమైన ప్రేమ అయిన దాతృత్వము తో వారు దీవించబడునట్లు చెడుకు బదులుగా మంచిని ఎన్నుకొనుటకు కోరుకొనునట్లు పిల్లలకు సహాయము చేయుట.

**సిద్దపాటు**

1. మోర్మన్ 8:2...6 మరియు మొరోనై 1, 7...8 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. (“మీ పాఠములను సిద్దపరుచుకొనుట ”vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరువేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   పటము 4...51 ఒకప్పటి గొప్ప దేశమునకు మోర్మన్ వీడ్కోలు చెప్పును (సువార్త చిత్ర పటముల సముదాయము 319; 62043)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఒకప్పటి గొప్ప దేశమునకు మోర్మన్ వీడ్కోలు పలుకును అను పటమును చూపుము మరియు పటములో ఉన్న మనుష్యులు ఎవరో పిల్లలను అడుగుము.

పవిత్ర లిఖితములలో భాగమును, మోర్మన్ వాటిని లేమనీయుల నుండి రక్షించుటకు మరియు మొరోనై వృత్తాంతమును సంపూర్ణము గావించుటకు ఆయన కుమారుడైన మొరోనైకు ఇచ్చెను. మోర్మన్ 8:2....5 లోని మొరోనై యొక్క మాటలను పిల్లలచే చదివించుము.

మోర్మన్ 6 లోని నీఫైయుల చివరి యుద్ధము యొక్క సంవత్సరమును కనుగొనుట ద్వారా ఎంతకాలము మొరోనై ఒంటరిగా నుండెనో సుమారు అంచనా వేయుటకు పిల్లలకు సహాయము చేయుము. మొరోనై 10వ అధ్యాయము యొక్క సంక్షేపమునకు దిగువ ఇవ్వబడిన సంవత్సరము నుండి ఆ తేదీని తీసివేయమని పిల్లలకు చెప్పుము. (421 - 385= 36 సంవత్సరములు)

వారు ఎంతకాలము ఒంటరి వారుగా నుండిరో పిల్లలను అడుగుము. ముప్పది ఆరు సంవత్సరములు ఒంటరిగా నుండుట ఎట్లు ఉండునో ఊహించుకొనుటకు పిల్లలకు సహాయము చేయుము.

మనము యేసుక్రీస్తు వలె అగుటకు సహాయము చేయుటకు మరియు అవి భవిష్యత్ తరములకు మోర్మన్ యొక్క గ్రంథముగా వచ్చునట్లు బంగారు పలకలను సంపూర్ణము చేయుటకు మొరోనై అనేక కష్టముల గుండా జీవించెను అని వివరించుము.

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమముగా వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము ను కూడా మీరు ఉపయోగించవచ్చును.

**లేఖన వృత్తాంతము**

మోర్మన్ 8:2…6 మరియు మొరోనై 1, 7…8 లో చెప్పబడిన విధముగా మొరోనై అరణ్యములో ఒంటరిగా నివసించుట యొక్క మరియు పలకలపై అతని తండ్రి యొక్క మాటలను వ్రాయుట యొక్క వృత్తాంతమును పిల్లలకు బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన విధానముల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము)

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచుకొనుచుండగా దిగువ ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు వారికి ఉత్తమముగా సహాయపడునని మీరు భావించే ప్రశ్నలను ఉపయోగించుము. పిలలతో తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- నీఫైయుల యొక్క లిఖితములను సంపూర్ణము చేయుటకు అదనముగా మొరోనై మరియొక నాగరికత యొక్క ఒక సంక్షిప్త చరిత్రను కూడా వ్రాసెను. ఆ ప్రజలు ఎవరు? (మొరోనై 1:1)
- యేసుక్రీస్తును గూర్చి మొరోనై ఏ విధముగా భావించెను? (మొరోనై 1:2…3) (యేసుక్రీస్తును గూర్చి మీ యొక్క సాక్ష్యమును మీరు చెప్పగోరవచ్చును) యేసుక్రీస్తు యొక్క సాక్ష్యమును కలిగియుండుట ఏ విధముగా మనకు సరియైన దానిని ఎంపిక చేసుకొనుటకు సహాయము చేయును?
- మంచిని చేయుటను గూర్చి మొరోనై ఏమి వ్రాసెను? (మొరోనై 7:6…8) సరియైన స్వభావముతో దయ కలిగిన కార్యములు చేయుట ఎందుకు ముఖ్యము? యేసుక్రీస్తు యొక్క సంఘ సభ్యులుగా మనము ఇచ్చుటకు ఆజ్ఞాపించబడిన కొన్ని బహుమానములు ఏవి? (సేవ, ప్రేమ, విధేయత, దశమ భాగము, ఉపవాస అర్పణలు)
- మనము ఏ విధముగా ప్రార్థించవలెనను దాని గురించి మొరోనై ఏమి వ్రాసెను? (మొరోనై 7:9) మన ప్రార్థనలు మరింత మనః పూర్వకమైనవిగా చేయుటకు మనము ఏమి చేయగలము?
- మంచి మరియు చెడుల మధ్య తీర్పు చేయుటకు మన అందరికీ ఏ ఆత్మ ఇవ్వబడినది? (మొరోనై 7:15…18) క్రీస్తు యొక్క వెలుగు తరచుగా మనిషి యొక్క అంతరాత్మగా పిలువబడుచున్నది అని వివరించుడి. మనము బాప్తీస్మము పొందినపుడు ఏ అదనపు సహాయమును మన పరలోకపు తండ్రి పంపును? (పరిశుద్ధాత్మ యొక్క వరము) నిర్ణయములు చేయుటకు ఈ జ్ఞానమును మనము ఏ విధముగా ఉపయోగించగలము? (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 2 చూడుము)

- దాతృత్వమును గూర్చి మోర్మన్ ఏమి వ్రాసెను? (మొరోనై 7:45, 47) వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు 3 మరియు 4 చూడుము) దాతృత్వము ను కలిగి యుండుట మనకు ఎందుకు ముఖ్యము? (మొరోనై 10:21)
- క్రీస్తు యొక్క పరిపూర్ణమైన ప్రేమ (దాతృత్వము) ను పొందుటకు మనము ఏమి చేయగలము? (మొరోనై 7:48) క్రీస్తు యొక్క పరిపూర్ణమైన ప్రేమను మనము కలిగిఉన్నట్లయిన మనము ఏమి వాగ్దానము చేయబడితిమి?
- చిన్న పిల్లకు బాప్తీస్మమిచ్చుటను గూర్చి మొరోనై ఏమి వ్రాసెను? (మొరోనై 8:8...10) ఉత్తర వాదియై యుండుట అనగా అర్థము ఏమిటి? (మంచి చెడులను గుర్తించకలుగుట మరియు మన ఎంపికలకు బాధ్యత కలిగియుండుట) ఏ వయస్సులో మన చర్యలకు మనము ఉత్తరవాదులగుదుము? (ఎనిమిది సంవత్సరములు నిండినప్పుడు; సి & ని 68:25, 27 చూడుము)
- వారి జీవితములలో దాతృత్వము యొక్క నియమమును అన్వయము చేసుకొని యుండినట్లయిన నీఫైయుల మరియు జెరెడీయుల చరిత్రలు ఏ విధముగా భిన్నముగా నుండి యుండెడివని నీవనుకొనుచున్నావు?

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలు గా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ ప్రోత్సాహక కార్యక్రమము కొరకు మీకు ఒక తగరపు ముక్క మరియు ఒక మేకు అవసరమగును (తగరపు భాగము కొరకు ఒక పెద్ద క్యాన్ యొక్క మూత ఉపయోగించబడవచ్చును. సూదిగా నున్న అంచులన్నింటినీ టేపుతో మూసివేయుము) పిల్లలు వంతుల వారిగా ఒకరి తరువాత ఒకరు మేకును తీసుకొని తగరపు లోహ భాగముపై ఈ క్రింది పదములలోని ఒకటి లేక రెండు అక్షరములను గీకి వేయనీయుము;ఇప్పుడు నేను మొరోనై...లోహపు పలకలపై దేవుని యొక్క మాటలను లోహపు ముక్క లేక టిన్ మీద మోర్మన్ యొక్క గ్రంథము యొక్క లిఖితమును భద్రపరచిన వారి యెడల మీ కృతజ్ఞతను వ్యక్తము చేయుము.

   మీ తరగతికి అన్వయమగు ఈ క్రింది ఎంపికలు లేక వాటిని పోలిన వాటి యొక్క ఉదాహరణలు ఉపయోగించుము. మొరోనై 7:16 ను వారికి చెడు నుండి మంచిని ఎంచుకొనుటకు వారికి సహాయము చేయుటకు పిల్లలను ఉపయోగించనీయుము.

   మీ స్నేహితులతో కలిసి నీవు బంతితో ఆడుచున్నప్పుడు సరిగా ఆడని ఒక బిడ్డ నీ జట్టులో చేరగోరుచున్నాడు. ఆ వ్యక్తి నీ జట్టులో ఆడిన యెడల నీవు ఆటను ఓడిపోదువు అని నీ స్నేహితులు నీకు చెప్పుదురు. ఆ బిడ్డను ఆడకుండుటకు చెప్పుటకు నీవు పరిగణన లోనికి తీసుకొందువు.“ ఈఎంపిక నన్ను మంచిని చేయుటకు మరియు యేసుక్రీస్తు నందు నమ్మిక యుంచుటకు ఆహ్వానించు చున్నదా” అని మిమ్మును మీరు ప్రశ్నించుకొనుము.

   కేవలము కొన్ని సెకెండ్లు ఉండు అశ్లీలమైన దృశ్యము గల ఒక చిత్రమును మీరు చూచు చున్నారు మిమ్మును మీరు ప్రశ్నించుకొనుము “ఈ చిత్రమును చూచుట

నన్ను మంచి చేయుటకు మరియు యేసుక్రీస్తు నందు నమ్మిక యుంచుటకు ఆహ్వానించు చున్నదా?

నీవు ఒక దుకాణములో నున్నప్పుడు నీవు కొనుచున్న వస్తువునకు గుమస్తా సరియైన మొత్తమును ఖరీదుకట్టకుండా ఒక పొరపాటును చేసెను. ఆ వస్తువు, నీవు చెల్లించమని అడుగబడిన దాని కంటే ఎక్కువ ఖరీదు చేయునని నీవు ఎరుగుదువు, కానీ గుమస్తా ఆ తప్పు చేసియుండెను. మిమ్మును మీరు ప్రశ్నించుకొనుము "తప్పుడు ఖరీదును చెల్లించుట నన్ను మంచిని చేయుటకు మరియు యేసుక్రీస్తు నందు నమ్మిక యుంచుటకు ఆహ్వానించు చున్నదా?"

మోర్మన్ యొక్క గ్రంథమును అనుదినమూ చదువమని మీ బిషప్పు నిన్ను అడిగెను. కొన్ని సార్లు లేఖనముల పదములు అర్థము చేసుకొనుట నీకు కష్టము, మిమ్మును మీరు ప్రశ్నించుకొనుము "అనుదినమూ లేఖనములు చదువుట మంచి చేయుటకు నాకు సహాయము చేసి మరియు యేసు క్రీస్తు నందు నమ్మిక యంచుటకు నన్ను ప్రోత్సహించునా?"

3. మొరోనై 7:45 దాతృత్వము యొక్క లక్షణములు కనుగొనవచ్చును అని పిల్లలు అర్థము చేసుకొనగల మాటలను ఉపయోగించి వివరించుము. మీ వివరణతో మొరోనై యొక్క వర్ణనలను పిల్లలు పోల్చునట్లు చేయవచ్చును.

దీర్ఘశాంతము: ఓర్పును కలిగియుండుట
దయ: క్రూరత్వము లేక నిర్దయగా లేకుండుట, ప్రేమ కలిగి యుండుట
మత్సరపడదు: అసూయ చెందదు
ఉప్పొంగదు: వినయము గలగి, గర్వము లేకుండుట
స్వలాభము నాపేక్షించదు: నిస్వార్థపరమైనది
సులభముగా కోపమునకు రేపపడదు: కోపమునకు నెమ్మదిగా నుండును, క్షమించుటకు త్వరితముగా నుండును
ఎట్టి చెడునూ ఆలోచించదు: నమ్మిక యుంచునట్టి, మంచి కొరకు వెదకును
సత్యము నందు ఆనందించును: నిజాయితి కలిగియుండును
అన్ని సంగతులను భరించును: విధేయత కలిగినది
అన్ని సంగతులను విశ్వాసించును: విశ్వాసము కలిగినది
అన్ని సంగతులనూ నిరీక్షించును: మంచిని ఆశించునది, నమ్మకము కలిగినది అన్ని సంగతులను సహించును: ఓర్పు కల్గినది, పట్టు విడువనిది

4. మొరోనై క్రీస్తు యొక్క పరిపూర్ణమైన ప్రేమని కలిగియుండెను. మొరోనై యొక్క దాతృత్వమునకు ఈ క్రింది కొన్ని ఉదాహరణలను కనుగొనుటకు పిల్లలకు సహాయము చేయుము, లేదా మొరోనై యొక్క కథను పిల్లలకు చెప్పుచుండగా ఈ క్రింది ఉదాహరణలు కొన్నింటిని ఉపయోగించుము.

దీర్ఘశాంతము: మొరోనై లిఖితములు భద్రపరచుచూ ఓర్పుగా 36 సంవత్సరములు ఒంటరిగా బ్రదికెను.

దయ: మొరోనై మన కొరకు ప్రార్థించెను మరియు అతని సహోదరులను అతడు ప్రేమించెను (ఈథర్ 12:36, 38)

మత్సర పడదు: మొరోనై మన దినమును చూచెను మరియు మత్సరము లేదా గర్వము కలిగియుండకుండుటకు సలహా నిచ్చెను. (మోర్మన్ 8:35...37)

ఉప్పొంగకుండుట: వ్రాయుట అతని బలహీనత మూలముగా మొరోనై అణకువ కలిగియుండెను. (ఈథర్ 12:23...25)

స్వలాభమును ఆపేక్షించదు: మొరోనై నిస్వార్ధముగా మనము యేసుక్రీస్తును గూర్చిన జ్ఞానమును కలిగియుండునట్లు పనిచేసెను మరియు ప్రార్థించెను. (మోర్మన్ 9:36, ఈథర్ 12:41)

సులభముగా కోపమునకు రేపబడదు: మొరోనై అతని శత్రువులను క్షమించెను మరియు వారికి విలువ కలిగియుండునని ఆయన ఆశించిన విషయములను వ్రాయుటకు కష్టపడి పనిచేసెను (మొరోనై 1:4)

ఎట్టి చెడునూ ఆలోచించదు: మొరోనై మనలను మంచిని పట్టుకొనమని మరియు చెడును వదిలివేయమని హెచ్చరించెను (మొరోనై 10:30)

సత్యము నందు ఆనందించును: మొరోనై నిజాయితీ పరుడై ఉండెను (మొరోనై 10:27)

అన్ని సంగతులనూ భరించును: మొరోనై క్రీస్తును తిరస్కరించడు కావున ఆయన భద్రత కొరకు ఒంటరిగా తిరుగవలసి వచ్చెను. (మొరోనై 1:2...3)

అన్ని సంగతులను విశ్వసించును: మనలను క్రీస్తు నందు విశ్వాసము నుంచుటకై మొరోనై ప్రోత్సహించెను (మోర్మన్ 9:21) అతడు క్రీస్తును ముఖా ముఖిగా చూడకలిగియుండెను ఆయన విశ్వాసము అంత గొప్పది. (ఈథర్ 12:39) త

అన్ని సంగతులనూ నిరీక్షించును: మొరోనై నిరీక్షణ యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనెను (ఈథర్ 12:32)

అన్ని సంగతులనూ సహించును: మొరోనై అంతము వరకు విశ్వాసముగా నుండెను (మొరోనై 10:34)

5. మొరోనై మొదటి గా పరిచర్య కొరకు పిలువబడినప్పుడు మొరోనై అతని తండ్రి వద్ద నుండి ఒక ఉత్తరము అందుకొనెను. ఉత్తరములో భాగముగా మోర్మన్ తన ప్రేమను, అభినందన మరియు విచారము ను తెలియచేసెను. (మొరోనై 8:2...3చూడుము) మీ తరగతి పిల్లలలో ప్రతి ఒక్కరి తల్లిదండ్రులలో ఒక్కరు లేదా పెద్దవారైన బంధువు, లేదా స్నేహితునిచే పిల్లలకు ప్రేమ మరియు అభినందనతో కూడిన ఉత్తరములు వ్రాయించుము. మోర్మన్ తన కుమారుడైన మొరోనై పట్ల కలిగియుండిన ప్రేమను గూర్చి వివరించుచున్నప్పుడు ఈ ఉత్తరములను పిల్లలకు ఇయ్యుము. మొరోనై ఈ ఉత్తరమునకు విలువనిచ్చెను; అతడు తన శత్రువుల నుండి పారిపోవుచుండగా ఈ ఉత్తరమును తీసుకొని వెళ్ళెను. వారి తల్లిదండ్రులను మరియు ప్రభువును సంతోషింపచేయునట్లు మంచిని చేయుటకు కొనసాగించుటకు జ్ఞాపికలుగా ఆ ఉత్తరములను దాచుకొనమని పిల్లలకు సూచించుము.

6. పదమూడవ విశ్వాస ప్రమాణమును పునర్విమర్శనము చేయుము.

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మొరోనై పట్ల మీ కృతజ్ఞతను వ్యక్తము చేసి ఆయన లిఖితముల యొక్క సత్యమును గూర్చి సాక్ష్యము ఇయ్యుము. కొంచెము కొంచెముగా మన మందరమూ క్రీస్తు వలె కాగలము అని సాక్ష్యమీయుము. |
| సూచించబడిన గృహ పఠనము | మొరోనై 1; 7:5....19, 43...48 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదువమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

# మొరోనై యేసుక్రీస్తు నందు విశ్వాసమును బోధించును

పాఠవ
43

**ఉద్దేశ్యము** యేసుక్రీస్తు నపందు విశ్వాసమును అభ్యాసము చేయుటకు ప్రతి బిడ్డనూ ప్రోత్సహించును.

**సిద్ధపాటు**

1. ఈథర్ 12:6...41 ను మరియు మొరోనై 7:21....28; 33...34 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించుగోరుచున్నారో నిర్ణయించుకొనుము. (మీ పాఠములను సిద్ధపరుచుకొనుట”vi పేజీ మరియు “లేఖనముల నుండి బోధించుట ”vii పేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొను నట్లు చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము కొరకు ఈ దిగువనున్న పదముల చీటీలను (ఈథర్ 12:6) తయారు చేయుము.
   విశ్వాసముండెను
   నిరీక్షింపబడిన
   మరియు
   చూడలేని
   సంగతులు
   ఉన్నవని
4. అవసర మగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   పటము 4.....a, క్రీస్తు అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

తరగతికి మునుపు బోర్డుపై లేదా గోడపై విశ్వాసము అను పదముల చీటీ మరియు యేసు క్రీస్తు యొక్క పటమును అమర్చుము, మిగిలిన అయిదు పదముల చీటీ లను, విశ్వాసము యొక్క నిర్వచనము కొరకు ఎక్కువ మంది పిల్లల యొక్క కుర్చీల క్రింద పెట్టుడి.

పిల్లలను పదముల చీటీలను వెదకమని చెప్పి, వాటిని తరగతి ముందుకు తీసుకొని వచ్చి వాటిని క్రమములో అమర్చనీయుడి.

సంపూర్ణము చేయబడిన లేఖనమును చదివి మరియు చర్చించుడి (ఈథర్ 12:6)

- మీరు చూసియుండనటువంటి వేటిని మీరు చూడగోరుచున్నారు? అవి ఉనికిని కలిగియున్నవని మీరు ఎలా ఎరుగుదురు?
- మన స్వంత కళ్ళతో యేసుక్రీస్తును చూసియుండకపోయినప్పటికీ ఆయన సజీవుడై యున్నాడని మనము ఎలా ఎరుగుదుము?
- యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగియుండుట అనగా అర్థము ఏమి? (ఆయనకు విధేయత కలిగి ఆయన వలె తయారగుటకు తగినంత బలము కల్గిన నమ్మకమును యేసుక్రీస్తు నందు కలిగియుండుట)
- నీవు ఆయన యందు నమ్మకమును కలిగియుండిన యెడల యేసు క్రీస్తు నీకు సహాయము చేయకల్గిన కొన్ని మార్గములు ఏవి? (ఓదార్పును, నిర్దేశకత్వమును, సమాధానమును, బలమును, స్వస్థతను ఆయన నీకు ఇవ్వగలరు)

  యేసుక్రీస్తు యందు వారి విశ్వాసము కారణముగా గొప్ప దీవెనలను పొందిన మరియు అద్భుత కార్యములు చేసిన అనేక మందిని గూర్చి మోర్మన్ యొక్క గ్రంథము బోధించును అని వివరించుడి

లేఖన వృత్తాంతము

మొరోనై 7:21...28, 33...34 మరియు ఈథర్ 12:6....41 నుండి విశ్వాసముపై మోర్మన్ యొక్క మరియు మొరోనై యొక్క బోధలను గూర్చి పిల్లలకు బోధించుడి. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన మార్గముల కొరకు “లేఖనముల నుండి బోధించుట ”vii పేజీ చూడుడి) వారి విశ్వాసము కారణముగా ఆశీర్వదింపబడిన అనేక జనులను గూర్చి మోర్మన్ మరియు మొరోనై వ్రాసియుండిరి అని వివరించుడి (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 2ను చూడుము)

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- మనము ఆయన యందు విశ్వాసము కలిగియుండిన యెడల మనము ఏమి పొందుదుమని యేసుక్రీస్తు చెప్పెను? (మొరోనై 7:33) (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము చూడుము)
- సువార్త యొక్క ఒక సాక్ష్యమును లేక దృష్టాంతము ఏ విధముగా పొందగలమో అను దానిని గూర్చి మొరోనై ఏమి బోధించెను (ఈథర్ 12:6) మీ విశ్వాసము యొక్క పరీక్షను పొందుట అనగా అర్థము ఏమి? (ఏదో ఒక విధముగా మీ విశ్వాసము పరీక్షింపబడుట)
- ప్రతి ఒక్కరు బలహీనతలు కలిగియుండిరి అని వివరించుము. యేసుక్రీస్తు యందు విశ్వాసము కలిగియుండుట మన బలహీనతలను జయించుటకు మనకు ఏ విధముగా సహాయము చేయును (ఈథర్ 12:27)
- యేసుక్రీస్తు నందు విశ్వాసము ఏ పనులు చేయుటకు మనకు సహాయపడును? (ప్రార్థించుట, ప్రార్థనలకు సమాధానము గైకొనుట, పశ్చాత్తాపము, బాప్తీస్మము

పొందుట, పరిశుద్ధాత్మ యొక్క ప్రేరేపణలను అనుసరించుట, ఇతరలుకు పరిచర్య చేయుట, శోధనలను ఎదుర్కొనుట, దశమ భాగమును చెల్లించుట, సవాళ్ళను ఎదుర్కొనుట, నన్ను క్షమించుము అని చెప్పుట, సంఘమునకు హాజరగుట, బుద్ధి వాక్యమునకు విధేయత చూపుట మరియు మొదలగునవి)

- విశ్వాసము కలిగిన జనులకు పరలోకపు తండ్రి ప్రార్థనను గూర్చి ఏమి వాగ్దానము నిచ్చెను? (మొరోనై 7:26) మీ ప్రార్థనలు ఏ విధముగా జవాబివ్వబడినవి?

యేసు క్రీస్తును గూర్చి వారి భావములు వ్యక్తము చేయుటకు, పిల్లలకు సహాయము చేయుము. ఈ భావములు వారికి ఆయన యందు విశ్వాసము ఉన్నదని చూపును అని వివరించుము.

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములోని ఒకటి లేదా ఎక్కువ వాటిని పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది వారి పేర్లను ఒకొక్కటి విడి కాగితములపై వ్రాసి ఒక పాత్రలో వేయుము. ఒక కాగితమును ఎంచుకొనుటకు పిల్లలను ఒకొక్కరిని వచ్చి సరియైన పటమును ఉపయోగించి, కాగితముపై పేరు వ్రాయబడియున్న వారు యేసుక్రీస్తు నందు వారి విశ్వాసము కారణముగా ఏ విధముగా శక్తితో ఆశీర్వదింపబడిరో ఆ కథను ఒక సారి సంక్షిప్తముగా చెప్పనీయుము.

   ఆల్మా మరియు అమ్యులెక్ చెరసాల కదిలిపోవునట్లు చేసిరి.(ఆల్మా 14:26...28) పటము 4...29 చూపుము. ఆల్మా మరియు అమ్యులెక్ కూలిపోయిన చెరసాల నుండి బయటకు నడిచి వచ్చుట.

   నీఫై మరియు లీహైలు ఖైదు చేయబడిరి మరియు అగ్ని చేత చుట్టబడిరి (హీలమన్ 5:44....52) పటము 4- 41, చెరసాలలో నీఫై మరియు లీహై చూపుము.

   అమ్మోన్ రాజైన లమోనై యొక్క గొర్రెల మందలను కాపాడును (ఆల్మా 17:29; 18:3; 26:12) పటము 4- 30, అమ్మోన్ రాజైన లమోనై యొక్క మందలను కాపాడుట (సువార్త చిత్ర పటముల సముదాయము 313; 62535)

   జెరెడ్ యొక్క సహోదరుడు యేసుక్రీస్తు యొక్క ఆత్మ శరీరమును చూచెను మరియు ఒక కొండను కదిలించెను (ఈథర్ 3; 12:30) పటము 4...52, జెరెడ్ యొక్క సహోదరుడు, ప్రభువు యొక్క వ్రేలిని చూచును (సువార్త చిత్ర పటముల సముదాయము 318; 62478)

   2000 మంది యుద్ధ వీరుల జీవితములు యుద్ధములో కాపాడబడెను. (ఆల్మా 56:44....56) పటము 4...40, రెండు వేల యౌవన యుద్ధ వీరులు (సువార్త చిత్ర పటముల సముదాయము 313; 62050) చూపుడి

   నీఫై కంచు పలకలను పొందెను (1నీఫై 4:1...31) పటము 4...8, నీఫై కంచు పలకలతో లీహై వద్దకు తిరిగి వచ్చుట చూపుము.

లీహై మరియు అతని కుటుంబము లియహోనా చే వాగ్దాన దేశమునకు నడిపించబడిరి (1నీఫై 16:28…29; 18:23) పటము 4…20 లీహై మరియు ఆయన జనులు వాగ్దాన దేశమును చేరుట (సువార్త చిత్ర పటముల సముదాయము 304; 62045)

యేసుక్రీస్తు గొప్ప శక్తితో ఆయన శిష్యులకు దర్శన మిచ్చెను (ఈథర్ 12:31) పటము 4…45, యేసు పశ్చిమ అర్ధగోళము నందు బోధించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 316; 62380) ను చూపించుము

యేసుక్రీస్తు నందు ఆయన సాక్ష్యము కొరకు అబినడై మరణించుటకు సమ్మతికలిగియుండెను (మోషైయ 17:7…20) పటము 4…22 రాజైన నోవాహ్ ముందు అబినడై (సువార్త చిత్ర పటముల సముదాయము 308; 62042) చూపుము

పిల్లలతో “నేను ఎవరిని?” అను ఆటను ఆడుము. ఈ క్రింది కిటుకులను వారికి ఇయ్యుము మరియు మీరు ఏ వ్యక్తిని గూర్చి మాట్లాడుచున్నారో వారిని ఊహించనీయుము

యేసుక్రీస్తు నందు నా విశ్వాసమును ఉపయోగించి దినమంతయూ మరియు రాత్రంతయూ నేను ప్రార్థించితిని (ఈనస్)

విశ్వాసము కారణముగా, నా కుమారునికి మరియు మోషైయ యొక్క నలుగురు కుమారులకు, వారిని పశ్చాత్తాపమునకు పిలుచుటకు దేవదూత కన్పించెను (ఆల్మా)

యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగియుండుటకు నా ప్రజలను ప్రోత్సహించుట మరియు వారి యొక్క మరియు వారి కుటుంబముల యొక్క స్వేచ్ఛ కొరకు పోరాడుటకు నేను ఒక ప్రత్యేక ధ్వజమును ఉపయోగించితిని (కెప్టెన్ మొరోనై)

నా విశ్వాసము కారణముగా, నా కుటుంబమును తీసుకొని లీహై మరియు అతని కుటుంబముతో అరణ్యములోనికి వెళ్ళుటకు ఎంచుకొని యున్నాను (ఇష్మాయెల్)

కంచు పలకలను తెచ్చుటకు యెరుషలేముకు తిరిగి వెళ్ళుటకు నేను విశ్వాసము కలిగియుంటిని (నీఫై)

యేసుక్రీస్తు నందు నా విశ్వాసము ఆయన వ్రేలిని మరియు ఆయన మొత్తము దేహమును చూచుటకు అనుమతించెను (జెరెడ్ యొక్క సహోదరుడు)

మా తల్లుల చేత బోధించబడిన యేసుక్రీస్తు నందు మా విశ్వాసము యుద్ధములో మా ప్రాణములను కాపాడెను (2000 మంది యౌవ్వన యుద్ధ వీరులు)

యేసుక్రీస్తు నందు నా విశ్వాసము మరియు ఆయన సువార్తను బోధించుటకు నా కోరిక రాజైన లమోనై యొక్క గొర్రెలను దోచుకొనుటకు ప్రయత్నించిన దోపిడీ దారుల గుంపుతో పోరాడుటకు సహాయము చేసెను (అమ్మోన్)

మా విశ్వాసము చెరసాల పడిపోవునట్లు చేసెను (ఆల్మా మరియు అమ్యులేక్)

ఖైదు చేయబడియుండగా మా విశ్వాసము కారణముగా మేము అగ్ని చుట్టబడితిమి? (నీఫై మరియు లీహై)

యేసుక్రీస్తు నందు మా విశ్వాసము కారణముగా మేము మరణమును రుచి చూడము (ముగ్గురు నీఫైయులు)

యేసుక్రీస్తు నందు మా విశ్వాసము ప్రకారము లియహోనా చే మేము వాగ్దాన దేశమునకు నడిపించబడితిమి (లీహై మరియు అతని కుటుంబము)

3. యేసు క్రీస్తు నందు మా విశ్వాసమును బలపరుచుకొనుటకు సహాయము చేయుటకు ఈ క్రింది కార్యములు ఏ విధముగా సహాయము చేయునో చర్చించుము

   లేఖనములను అధ్యయనము చేయుట: యేసుక్రీస్తును గూర్చి మరియు ఆయన చేసిన దానిని గూర్చి నీవు నేర్చుకొనుచుండగా ఆయన యందు నీవు గొప్ప ప్రేమను మరియు విశ్వాసమును అభివృద్ధి చేసుకొందువు.

   ప్రార్థించుట: యేసుక్రీస్తు నందు మన విశ్వాసమును బలపరుచుటకు సహాయము కొరకు మనము పరలోకపు తండ్రిని అడుగవచ్చును.

   యేసుక్రీస్తు యొక్క బోధలకు విధేయులగుట: ఆయన ఆజ్ఞలకు విధేయత, సంతోషమును, సమాధానమును తెచ్చును.

4. యేసుక్రీస్తు నందు విశ్వాసము, సువార్త యొక్క మొదటి సూత్రముగా నొక్కి చెప్పుచూ నాల్గవ విశ్వాస ప్రమాణమును చర్చించి కంఠస్తము చేయుము

5. తెలుసుకొనుట మరియు నమ్మిక యంచుట ద్వారా విశ్వాసము వచ్చును అని వివరించుము. యేసుక్రీస్తు నందు విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు ఆయనను తప్పక తెలుసుకొనవలెను. యేసుక్రీస్తును గూర్చి వారికి తెలిసిన విషయములను మరియు వాటిలో ఒకొక్కటి తెలుసుకొనుట ఆయన యందు విశ్వాసమును కలిగియుండుటకు సహాయము చేయునో పిల్లలను మీకు చెప్పనీయుము వాటిని చాక్ బోర్డుపై వ్రాయుము. కొన్ని సాధ్యమగు సమాధానములు ఆయన దేవుని యొక్క కుమారుడు, ఆయన సజీవుడు, ఆయన మనలను ప్రేమించు చున్నాడు, ఆయన మన కొరకు మరణించి యున్నాడు, ఆయన మన రక్షకుడు, ఆయన క్షమించు వాడై యున్నాడు, ఆయనకు భూసంబంధమైన వస్తువులపై శక్తి యున్నది, మనకు ఏది మేలైనదో ఆయన ఎరిగియున్నాడు. ఆయన సమక్షమునకు మనము తిరిగి వెళ్లుటకు మనకు సహాయము చేయగోరుచున్నాడు, ఆయన మరియు పరలోకపు తండ్రి, జోసఫ్ స్మిత్‌కు దర్శనమిచ్చి యున్నాడు.

6. "ప్రభువు యొక్క ఆజ్ఞలకు విధేయులమగుట ద్వారా మనము మన విశ్వాసమును నిర్మించుకొందము" అను పదముల చీటీని తయారు చేసి బోర్డుపై లేక గోడపై పెట్టుము

   వారు ఆజ్ఞలకు విధేయత చూపిన సమయములను గూర్చి చెప్పమని పిల్లలను ఆహ్వానించుము.అటువంటి ఎంపికలు యేసుక్రీస్తు నందు విశ్వాసమును చూపునని అర్థము చేసుకొనుటకు వారికి సహాయము చేయుము. ఖాళీ కాగితముల భాగములను బోర్డుపై లేదా గోడపై ఒక దానిపై ఒకటి గోడను కట్టుచున్నట్లుగా పెట్టుము (లేక వాటిని బోర్డుపై గీయుడి) ఒకొక్క భాగమును యేసుక్రీస్తు నందు వారి విశ్వాసమును నిర్మించునటువంటిది ఏదైనా వారు చేయుదానితో పిల్లలను నింపనీయుడి. ప్రార్థించుట, లేఖనములు చదువుట, దశమ భాగము చెల్లించుట, నీతి యుక్త మైన ఎంపికలకు ఒక ఉదాహరణగా నుండుట, వారి తల్లిదండ్రులకు విధేయత చూపుట, సంస్కారమును తీసుకొనుట, పరలోకపు తండ్రి యొక్క ఆజ్ఞలకు విధేయులగుట మొదలైనటువంటివి.

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | యేసుక్రీస్తు యొక్క యధార్థతను గూర్చి మరియు ఆయన యందు విశ్వాసము ద్వారా ఆయన వలె అగుటకు మనము శక్తిని పొందెదమని సాక్ష్యమీయుము. మనము అధ్యయనము చేసి, ప్రార్థన చేసి మరియు ఆయన ఆజ్ఞలకు విధేయుల మగుట ద్వారా మన విశ్వాసము బలపరచబడునని సాక్ష్యమునీయుడి. |
| సూచించబడిన గృహ పఠనము | ఈథర్ 12:6...22, 41 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము<br>ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

# మొరోనై మరియు మోర్మన్ యొక్క గ్రంథము వాగ్దానము

పాఠవ
44

**ఉద్దేశ్యము**

మోర్మన్ యొక్క గ్రంథము యొక్క వ్యక్తిగత సాక్ష్యమును పొంది మరియు దానిని అధ్యయనము చేసి దాని బోధలను జీవితాంతము జీవించుటకు పిల్లలను ప్రోత్సహించుట

**సిద్దపాటు**

1. మొరోనై 10 మరియు జోసఫ్ స్మిత్ చరిత్ర 10:30...35, 59...60 ను ప్రార్థనా పూర్వకముగా చదువుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుము. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట "vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట "vii పేజీ చూడుము)
2. అదనపు పఠనము: మోర్మన్ 8:1....4, 16 మరియు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క పీఠిక.గమనిక: పీఠిక బంగారు పలకలలోని చివరి పేజీ యొక్క అనువాదము (సంఘము యొక్క చరిత్ర 1:71 చూడుడి)
3. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము
4. సాక్ష్యము అను పదము యొక్క పదముల చీటీని తయారు చేయుడి
5. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   పటము 4....2, మొరోనై పలకలను కుమోరా కొండ వద్ద దాచి పెట్టును. (సువార్త చిత్ర పటముల సముదాయము 320; 62462) 4....55, జోసఫ్‌స్మిత్ అతని పడక గదిలో మొరోనై కనిపించును (సువార్త చిత్ర పటముల సముదాయము 404; 62492) 4...3, జోసఫ్ స్మిత్ బంగారు పలకలను గైకొనుట (సువార్త చిత్ర పటముల సముదాయము 406, 62012) మరియు 4....56 దేవాలయముపై మొరొనై దేవదూత.

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

మొరోనై పలకలను కుమోరా కొండ వద్ద దాచి పెట్టు పటమును ప్రదర్శించుడి. ఈ పటము భూమిపై అతని జీవితము యొక్క అంతము వద్ద అతనిని చిత్రించు చున్న దని చెప్పుడి. వారి తరగతి యొక్క మోర్మన్ యొక్క గ్రంథము యొక్క అధ్యయనము కూడా ముగింపునకు వచ్చుచున్నదని పిల్లలకు చెప్పుడి.

మొరోనై యొక్క జీవితమును గూర్చి ఈ క్రింది సంగతులను పునర్విమర్శనము చేయుడి.

మొరోనై పవిత్ర లిఖితములను సంపూర్ణము చేసెను. అతని తండ్రి మోర్మన్ చంపబడియుండెను. అతని బంధువులు మరణించిరి. అతడు స్నేహితులను కలిగి లేడు. యుద్ధము యొక్క బాణములు, కత్తులు మరియు డాళ్ళు యుద్ధ భూమి లోనే వదిలివేయబడినవి. ప్రతి చోటా నాశనము ఉండెను. సంవత్సరముల తరబడి మొరోనై ఒంటరిగా జీవించు చుండెను. లేమనీయులనుండి దాగుకొనుచూ లిఖితములను భద్రపరుచు చుండెను. అతడు ఇరువది నాలుగు బంగారు పలకలను (సంక్షిప్తము)చేసెను. (ఈథర్ యొక్క గ్రంథము) అతని తండ్రి అతనికి ఇచ్చిన పలకలపై అతని స్వంత లిఖితములను ముగించెను.

పటమును గూర్చి చెప్పుచూ, మొరోనై బంగారు పలకలను కుమోరా కొండ యందు రాతి పెట్టెలో పెట్టబోవుచుండెను అని వివరించుము. మోర్మన్ యొక్క గ్రంథమును చదువు వారికి అందరికీ మొరోనై ఒక ప్రత్యేక వాగ్దానమును చేసెను. ఈ వాగ్దానము, మొరోనై బంగారు పలకలపై వ్రాసిన చివరి విషయములలో ఒకటి.ఈ వాగ్దానము మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చిన సాక్ష్యమును పొందుటను గూర్చినది.

"సాక్ష్యము" అను పదముల చీటీని ప్రదర్శించుము. ఈ పాఠము సమయములో మోర్మన్ యొక్క గ్రంథము యొక్క సాక్ష్యము పొందుటకు తీసుకొనవలసిన మెట్లను కనుగొనగలరని పిల్లలకు వివరించుడి. (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 1 చూడుడి) మొరోనై మనకు ఇచ్చిన వాగ్దానమును గూర్చి కూడా వారు నేర్చుకొందురు.

**లేఖన వృత్తాంతము**

పవిత్ర లిఖితములను సంపూర్ణము చేయుటకు అతని తండ్రి యొక్క ఆజ్ఞను మొరోనై నెరవేర్చుట విశ్వాసము గల వారికి అతని వాగ్దానము మరియు అతని వీడ్కోలును గూర్చి మొరోనై 10లో కనుగొనబడునని గ్రంథములను భూమిలో దాచి పెట్టుట 1400 సంవత్సరముల తరువాత జోసఫ్ స్మిత్‌కు అతని దర్శనముల వృత్తాంతములు జోసఫ్ స్మిత్ చరిత్ర 1:30....35; 59....60 లో కనుగొనబడునని బోధించుడి. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచించబడిన పద్ధతుల కొరకు "లేఖనముల నుండి బోధించుట" vii పేజీ చూడుము) సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్ధపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుడి. పిల్లలు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. పిల్లలతో తరగతిలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనములలో అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- మనము ఏమి జ్ఞాపకము ముంచుకొనవలెనని మొరోనై కోరుచున్నాడు? (మొరోనై 10:3)
- మోర్మన్ యొక్క గ్రంథము సత్యమైనదని కనుగొనుటకు మనము ఏమి చేయవలెనని మొరోనై చెప్పెను? (మొరోనై 10:4)
- మోర్మన్ యొక్క గ్రంథము సత్యమని తెలుసుకొనుటకు మనకు ఎవరు సహాయము చేయుదురు? (మొరోనై 10:5)
- మనకు మొరోనై యొక్క వాగ్దానము ఏమిటి? (వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 4ను చూడుడి)

- మోర్మన్ యొక్క గ్రంథము సత్యమని అతడు మనకు సాక్ష్యము నిచ్చు చున్నప్పుడు పరిశుద్ధాత్మ యొక్క శక్తిని మనము ఏ విధముగా గుర్తించగలము? (ప్రభువు చాలా తరచుగా మన భావముల ద్వారా మనలను ప్రేరేపించును అని వివరించుడి ఏదైనా సరియైనది మరియు మంచిదైనట్లయిన పరిశుద్ధాత్మ మనకు సమాధానముతో కూడిన భావములను ఇచ్చును అది మనలో అర్థత గల భావము అయి ఉండవచ్చును.)
- మోర్మన్ యొక్క గ్రంథము అధ్యయనము చేయుట నుండి ఏ ముఖ్యమైన విషయమును నీవు నేర్చుకొనగలవు? (యేసే క్రీస్తు అని) . (మోర్మన్ యొక్క గ్రంథము యొక్క పీఠికను చూడుము)
- మోర్మన్ యొక్క గ్రంథము యొక్క రాకడను గూర్చి మొరోనై ఏమి చెప్పెను? (మోర్మన్ 8:16). ఏ శక్తి చేత మోర్మన్ యొక్క గ్రంథము ముందుకు వచ్చును?
- బంగారు పలకలను ఎవరు గైకొని మోర్మన్ యొక్క గ్రంథముగా అనువాదము చేసిరి?
- ఇప్పుడు మోర్మన్ యొక్క గ్రంథము యొక్క ప్రవక్తలు మరియు ప్రవక్త అయిన జోసఫ్ స్మిత్ ల పని సంపూర్ణ మైనది, మోర్మన్ యొక్క గ్రంథమునకు మనము ఏ బాధ్యతను కలిగియున్నాము? (దానిని అధ్యయనము చేయుటకు, దానిని గూర్చి సాక్ష్యమునుపొందుటకు, దాని బోధలను జీవించుటకు, మన సాక్ష్యము ఇతరులతో పంచుటకు)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేదా పునర్విమర్శనము, సంక్షేపము లేక సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. ఈ క్రింది పదముల చీటీలను తయారు చేయుము “చదువుట” “గుర్తుంచుకొనుట” “తలపోయుట” “ప్రార్థించుట” పదముల చీటీలను త్రిప్పివంతులు తీసుకొని సాక్ష్యమును పొందుటకు మొరోనై మనకు ఇచ్చిన మెట్లను పునర్విమర్శనము చేయుటకు పిల్లలను అనుమతించుటకు వారి స్వంత సాక్ష్యమును పొందుటకు పిల్లలు ఈ మెట్లను ఏ విధముగా ఉపయోగించగలరో చర్చించుడి.

   మోర్మన్ యొక్క గ్రంథము గూర్చి సాక్ష్యమును పొందుట

   చదువుట (మోర్మన్ యొక్క గ్రంథము యొక్క సాక్ష్యమును పొందుటకు మొదటి మెట్టు దానిని చదువుట మరియు ధ్యానించుట అని వివరించుము)

   గుర్తుంచుకొనుట (యేసుక్రీస్తు ఎంత దయకల్గిన వారో మరియు కృపామయుడో మనము గుర్తుంచుకొనవలెను మరియు ఆయన యెడల కృతజ్ఞతతో మన హృదయములను నింపవలెను. అని మొరోనై చెప్పెను. ఈ ప్రేమ మరియు కృతజ్ఞత బయల్పాటు యొక్క ఆత్మ కొరకు మనలను సిద్దపరుచును)

   తలపోయుట (యేసుక్రీస్తును గూర్చి మనము నేర్చుకొనిన విషయములు మరియు మోర్మన్ యొక్క గ్రంథము లోని ఆయన బోధనలను మనము తప్పక మన హృదయములలో మరియు మనస్సులలో ఆలోచించవలెను లేదా ధ్యానించవలెను)

ప్రార్థించుట (మోర్మన్ యొక్క గ్రంథము సత్యమేమో అని యేసుక్రీస్తు యొక్క నామములో నిత్యమైన తండ్రియగు దేవుని అడుగుచూ యధార్థతతో మనము ప్రార్థించవలెను)

2. సంఘము యొక్క పదమూడవ అధ్యక్షుడైన అధ్యక్షుడైన ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ నుండి ఈ క్రింది వ్యాఖ్యానమును పిల్లలతో పంచుడి.

   "మోర్మన్ యొక్క గ్రంథమును పఠించుటకు కడవరి దిన పరిశుద్ధులు ఒక జీవిత కాలపు సాధనగా తప్పకా ఎందుకు చేయవలెనో అను దానికి మూడు గొప్ప కారణములు గలవు.

   "మొదటిది ఏమనగా, మన మతమునకు మోర్మన్ యొక్క గ్రంథము ప్రధానమైన రాయి. ప్రధాన రాయి అనగా ఒక కమాను ఆకారములో నున్న రాయి. అది మిగిలిన అన్ని రాళ్లను కమాను ఆకారములో పట్టుకొనును. తొలగించబడిన యెడల కమాను నేలకూలును.

   "మూడు మార్గములలో మోర్మన్ యొక్క గ్రంథము మన మతమునకు ప్రధాన రాయిగా నున్నది. అది క్రీస్తు యొక్క మన సాక్ష్యములో ప్రధాన రాయి. అది మన సిద్ధాంతమునకు ప్రధాన రాయి. అది సాక్ష్యము యొక్క ప్రధాన రాయి.

   "రెండవ గొప్ప కారణము.....అది మన దినము కొరకు వ్రాయబడియున్నది....

   "మూడవ కారణము..... దేవునికి దగ్గర అగుటకు మనకు అది సహాయము చేయును....

   "ఆ పుస్తకము యొక్క గంభీరమైన పఠనమును నీవు ప్రారంభించిన క్షణమునే మీ జీవితములలోనికి ప్రారంభించు ఒక శక్తి ఆ పుస్తకములో గలదు. శోధనను నిరోధించుటకు ఎక్కువ శక్తిని నీవు కనుగొందువు. మోసమును తప్పించుకొనుటకు నీవు శక్తిని కనుగొందువు. ఇరుకైన మరియు సంకుచితమైన మార్గములో నిలుచుటకు నీవు శక్తిని కనుగొందువు (అక్టోబరు 1986 కాన్ఫరెన్సు రిపోర్టులో 4...6 పేజీలు; లేదా 1986 నవంబరు ఎన్‌సైన్ 5...7 పేజీలు)

3. దేవాలయముపై దేవదూత మొరోనై పటమును చూపించుడి. ప్రకటన 14:6 మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 133:36 లందు ఒక దేవదూత (మొరోనై) "నిత్యమైన సువార్తను" భూమికి తిరిగి తెచ్చెనని మనము నేర్చుకొందుము అని వివరించుడి. మన దేవాలయములలో కొన్నింటి పైన మొరోనై యొక్క బంగారు విగ్రహము కొరకు వెదకమని పిల్లలను ఆహ్వానించుడి మరియు యేసుక్రీస్తు నందు తన సాక్ష్యములో ఎప్పుడూ విఫలము కాని మొరోనై గుర్తు చేసుకొనమని పిల్లలను ఆహ్వానించుడి; "మరియు మొరోనై అను నేను క్రీస్తును తిరస్కరించును" (మొరోనై 1:3)

4. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క వాగ్దానము అంతటినీ లేక భాగమునూ చదివి మరియు కంఠస్తము చేయుటకు పిల్లలను ఆహ్వానించుడి (మొరోనై 10:4...5) లేదా ఎనిమిదవ విశ్వాస ప్రమాణము

5. మనము మోర్మన్ యొక్క గ్రంథమును గూర్చి సాక్ష్యమును పొందినప్పుడు...క్రింది వాటిని గూర్చి కూడా సాక్ష్యము పొందుదుము అని వివరించుడి.

యేసేక్రీస్తు అని
జోసఫ్ స్మిత్ దేవుని యొక్క ప్రవక్త అని
యేసుక్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్దుల సంఘము దేవుని యొక్క నిజమైన సంఘము అని

మోర్మన్ యొక్క గ్రంథము నుండి వారి అభిమాన వృత్తాంతములను పంచుటకు పిల్లలను ఆహ్వానించుడి (ఈ వృత్తాంతములను పాత్రాభినయము చేయగోరవచ్చును) ఒకొక్క వృత్తాంతము నుండి వారు ఏ ముఖ్య పాఠములను నేర్చుకొనిరో వారిని అడుగుము.

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | మొరోనై 10:3...5 లోని మొరోనై యొక్క సాక్ష్యము యొక్క సత్యత్వమును గూర్చి మరియు మోర్మన్ యొక్క గ్రంథము నిజమైనదని మీ తరగతిలోని ప్రతి బిడ్డా అతని లేక ఆమె యొక్క స్వంత సాక్ష్యమును కలిగియుండగలరని సాక్ష్యమీయుడి.<br><br>మోర్మన్ యొక్క గ్రంథము గూర్చి సాక్ష్యమును చెప్పమని పిల్లలను ఆహ్వానించుడి |
| సూచించబడిన గృహ పఠనము | మొరోనై 10:1...5 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుడి<br><br>ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుడి |

పాఠవ

# 45

# యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమునకు మోర్మన్ యొక్క గ్రంథము ఒక సాక్షి (ఈస్టర్)

**ఉద్దేశ్యము**

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమునకు మోర్మన్ యొక్క గ్రంథము మరియొక లేఖన పరమైన సాక్షి అని పిల్లలకు బోధించుట .

**సిద్దపాటు**

1. ఆల్మా 11:40...45; 40; మరియు 3నీఫై 11:1....17 ప్రార్థనా పూర్వకముగా చదువుడి. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును మీరు ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట "vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట "vii పేజీ చూడుడి)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు వారికి ఉత్తమముగా సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుడి .
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   ఒక బైబిలు
   ఒక చేతి తొడుగు లేక స్టాకింగ్స్
   పటములు 4...49, పునరుత్థానుడైన యేసుక్రీస్తు (సువార్త చిత్ర పటముల సముదాయము 239; 62187) మరియు 4...45, పశ్చిమ అర్థ గోళము లో యేసు బోధించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 316; 62380)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుడి

**ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము**

(చేతి తొడుగు లేదా స్టాకింగ్స్ కానీ లభ్యముగా లేనట్లయిన ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమముగా వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమమును ఉపయోగించవచ్చును.)

మీ చేతిని పైకెత్తి పట్టుకొనుడి అది మీ శరీరము లోపల ఉన్న ఆత్మకు ప్రాతినిధ్యం వహించు చున్నదని వివరించుము. చెయ్యి కదలగలదు ,చేతి తొడుగు (స్టాకింగ్స్) ను పైకెత్తి పట్టుకొనుము. అది భౌతిక శరీరమునకు ప్రాతినిధ్యము వహించును అని వివరించుడి. మనము జన్మించినపుడు ఆత్మ మరియు శరీరము తాత్కాలికముగా జతచేయబడును మరియు ఆత్మ శరీరమునకు జీవమును ఇచ్చును, శరీరము దానంతట

అది కదలలేదు . చేతి తొడుగు చేతిపై తొడగబడినప్పుడు కదలగలగినట్లుగానే, ఆత్మ ప్రవేశించినపుడు శరీరము జీవము గలదై కదలగలదు (చేతి తొడుగు చేతిపై ధరించుడి) మనమందరమూ ఒక శరీరము మరియు ఒక ఆత్మ కలిగియున్నాము. మనము మరణించినపుడు ఆత్మ శరీరము నుండి విడిపోవునని వివరించుము. చేతి తొడుగు నుండి తొలగించి వేయుము. ఒక శరీరము ఆత్మ లేకుండా కదలగలుగునా? మనము మరణించిన తరువాత ఆత్మ ఇంకనూ జీవము కలిగియుండునా మరియు అది కదలకలుగునా? చేతిని మరియు చేతి వ్రేళ్లను కదిలించుడి) పునరుత్థానము సమయము నందు ఆత్మ మరియు శరీరము తిరిగి ఏకము చేయబడును (చేతి తొడుగును మీ చేతికి ధరించుడి) భూమిపైన నివసించిన వారు అందరూ మరణము తరువాత పునురుత్థానము చెందుదురు. మన కొరకు పునరుత్థానమును సాధ్యము చేయకలిగిన వారు యేసుక్రీస్తు ఒక్కడే (ఏప్రిల్ 1973 కాన్ఫరెన్సు రిపోర్టు లోని బాయిడ్ కె. పాకర్ 79...80 పేజీలు నుండి తీసుకోబడినది లేదా ఎన్ సైన్, మే 1973, 51...53 పేజీలు)

ఒక సాక్షిగా నుండుట అనగా అర్థము ఏమి? (ఒక సాక్షి అనగా యథార్థములకు ఆధారము లేదా సాక్ష్యమును ఇచ్చు వస్తువు లేదా వ్యక్తి. బైబిలు లోని నూతన నిబంధన యేసుక్రీస్తు పునరుత్థానము చెందెనని మరియు ప్రజలు అందరికీ పునురుత్థానమును తెచ్చెనని ఒక లిఖిత పూర్వక సాక్షి, పునరుత్థానమునకు రెండవ లిఖిత పూర్వక సాక్షి ఏ పుస్తకము?

**లేఖన వృత్తాంతము**

ఆల్మా 11:40...45; 40 మరియు 3నీఫై 11:1....17 నుండి పునురుత్థానము గూర్చి మోర్మన్ యొక్క గ్రంథము యొక్క వృత్తాంతములను బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట ”vii పేజీ చూడుడి) యేసుక్రీస్తు యొక్క పునురుత్థానమునకు మోర్మన్ యొక్క గ్రంథము ఒక లిఖిత పూర్వకమైన సాక్షి అని నొక్కి చెప్పుడి. సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుడి .

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా ఉపయోగపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము. తరగతిలో పిల్లలలో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- యేసుక్రీస్తు ఏ విధముగా మరణించెను? (లూకా 23:33; 2నీఫై 10:3) మన కొరకు ఆయన యొక్క గొప్ప ప్రేమ కారణముగా, యేసుక్రీస్తు మర్త్యత్వమునకు పూర్వము రక్షకునిగా నుండుటకు స్వచ్ఛందముగా ముందుకు వచ్చెను. పరలోకపు తండ్రి యొక్కప్రణాళిక ప్రకారము మన కొరకు పనిచేయుటకు ఆయన మరణించవలసి యున్నది అని ఆయన ఎరుగును.
- ఆయన మరణించిన తరువాత మూడవ దినమున యేసుక్రీస్తుకు ఏమి జరిగెను? (1కొరింథీయులకు 15:4; మోషైయ 3:10) ఆ మూడు దినములకూ ఆయన ఆత్మ ఎక్కడ ఉండెను? (1పేతురు 3:18....19; సి & ని 138:11...12, 18) మనము మరణించినతరువాత మన ఆత్మలు ఎక్కడికి వెళ్లును? (ఆల్మా 40:12)
- పునురుత్థానము అనగా అర్థము ఏమి? (ఆల్మా 11:43; 40:18) ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమమును సమీక్షించుము మరియు పునురుత్థానము అనగా ఆత్మ

శరీరముతో తిరిగి ఏకమైనప్పుడు మరలా ఎప్పటికీ శరీరమును వీడక యుండుట అని వివరించుము .

- యేసుక్రీస్తు పునరుత్థానము చెందెనని యెరుషలేము లోని ప్రజలు ఎలా ఎరుగుదురు? (1కొరింథీయులకు 15:5…7), అమెరికాలో నివసించిన నీఫైయులు యేసుక్రీస్తు పునరుత్థానము చెందెనని ఎలా ఎరుగుదురు? (3నీఫై 11:8….10) నీఫైయులు మొదట యేసుక్రీస్తును చూచినప్పుడు, ఆయన ఏమిటని వారు ఆలోచించిరి? (3నీఫై 11:8), యేసు ఆయన హస్తము మరియు పాదములోని మేకుల గుర్తులను నీఫైయులు ముట్టవలెనని ఎందుకు కోరెను? (3నీఫై 11:14…15) పునరుత్థానము చెందిన యేసుక్రీస్తును చూచిన వారి మధ్య నీవు ఉండినట్లయిన నీవు ఎటువంటి అనుభూతి చెందియుండెడి వాడవు?
- యేసుక్రీస్తు పునరుత్థానము చెందెనని నీవు ఎలా తెలుసుకొనగలవు? (సాక్ష్యమును వెదకుట మరియు పొందుట ద్వారా)
- ఆయన నీఫైయులను దర్శించినపుడు రక్షకుని పునరుత్థానము చెందిన శరీరము ఎట్లుండెను? (3నీఫై 11:15)
- ఇంకా ఎవరు పునరుత్థానము చెందుదురు? (1కొరింథీయులకు 15:20…21; ఆల్మా 40:4). మనము పునరుత్థానము చెందినపుడు మన శరీరములు ఎట్లుండును? (ఆల్మా 11:43….45; 40:23). ఏ రకమైన అశక్తతలు లేదా బలహీనతలుమనము కలిగియున్నట్లయిన అవి కేవలము ఈ భూలోక జీవితమునకు మాత్రమే ఉండును అని మీరు ప్రస్తావించవచ్చును. పునరుత్థానములో మనము సంపూర్ణముగా మరియు పరిపూర్ణులుగా చేయబడుదుము .
- మోర్మన్ యొక్క గ్రంథము ఏ విధముగా యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమునకు లేఖిన పూర్వకమైన సాక్ష్యముగా నున్నది? మనము బైబిలు మరియు మోర్మన్ యొక్క గ్రంథము రెంటినీ కలిగియుండవలెనని పరలోకపు తండ్రి ఎందుకు కోరుచున్నాడు? (2నీఫై 29:8)
- అపోస్తలులు మరియు నీఫైయుల వలె మనలో చాలా మంది పునరుత్థానుడైన క్రీస్తును చూచియుండలేదు కావున మనము ఏ విధముగా పునరుత్థానము యొక్క జ్ఞానమును పొందగలము? (లేఖనములు మరియు పరిశుద్ధాత్మ నుండి (మొరోనై 10:4…5చూడుడి)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్బముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము, లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేదా ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

ఆయన పునరుత్థానుడయ్యెను మరియు నేడు ఇంకనూ సజీవుడై యుండెను. మనలో ప్రతి ఒక్కరూ తెలుసుకొనవలెను అని యేసుక్రీస్తు కోరుచున్నాడు అని వివరించుడి. యేసు దీనిని మనము తెలుసుకొనవలెనని కోరుచున్నాడని వారు ఎందుకు అనుకొనుచున్నారో పిల్లలను అడుగుడి. వారి జవాబులు ఈ క్రింది వాటిని పోలియుండవచ్చును.

మనము మరణానంతరము జీవించుట కొనసాగించెదము అని మరియు ఒక దినమున మన శరీరములు మన ఆత్మలతో తిరిగి ఏకమగును అని తెలుసుకొనుట యొక్క సమాధానమును మనకు ఇచ్చుటకు .

మనము నిజముగా సంతోషముగా నుండి మరియు మరుసటి జీవితములో పరలోకపు తండ్రితో జీవించునట్లు మనలను ఆజ్ఞలకు విధేయులమగుటకు ప్రోత్సహించుట

ఎవరైనా మనము ప్రేమించు వారు మరణించునపుడు అతడు లేక ఆమె మరలా ఒక దినమున జీవించును అను జ్ఞానముతో మనలను ఓదార్చుటకు

2. ఇటీవలి వార్తా కథనమును లేక వార్తా శీర్షికను గుర్తుకు తీసుకువచ్చు ఒక పదమును చాక్‌బోర్డుపై వ్రాయుడి. ఆ కథలో మీ శ్రద్ధను వివరించుడి. ప్రపంచంలో ప్రకటించబడిన వార్తలలోకెల్లా గొప్ప వార్త ఏది అని వారు అనుకొనుచున్నారో పిల్లలను అడుగుడి. పిల్లల యొక్క ప్రతి స్పందనలను బోర్డుపై వ్రాయుడి. ఈ సంఘటనలు ఎప్పుడూ జరిగి యుండకపోయినట్లైన ఏమి బిన్నముగా నుండియుండెడిదో చర్చించుడి. యేసుక్రీస్తు పునరుత్థానము చెందియుండెను అనునది చెప్పబడిన వార్తలలో కెల్లా ఎందుకు అతి గొప్పది? పునరుత్థానము జరిగియుండక పోయినట్లైన ఏమి జరిగియుండెడిది? 2నీఫై 9:19...22 ను చదివి మరియు చర్చించుడి.

---

## ముగింపు

**సాక్ష్యము**

మోర్మన్ యొక్క గ్రంథము యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమునకు లేఖన పరమైన సాక్షి అని సాక్ష్యమీయుము. మన కొరకు రక్షకుని ప్రేమ కారణముగా ఆయన చిత్త పూర్వకముగా శ్రమలు పొందియుండెను మరియు మనలో ప్రతి ఒక్కరి కొరకు మరణించెను. జనులు అందరికీ తిరిగి జీవించుటను, ఆయన యొక్క పునరుత్థానము సాధ్యమగునట్లు చేసెను.

**సూచించబడిన గృహ పఠనము**

3నీఫై 11:8...17 ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

పాఠవ
46

# మోర్మన్ యొక్క గ్రంథము: యేసుక్రీస్తు (క్రిస్ట్‌మస్) యొక్క మరియొక నిబంధన

**ఉద్దేశ్యము** మోర్మన్ యొక్క గ్రంథము యేసుక్రీస్తును గూర్చిన రెండవ సాక్ష్యము అని పిల్లలకు బోధించుట.

**సిద్ధపాటు**

1. 1నీఫై 10:4; 11:13, 15, 18; 2నీఫై 25:19; 29:8; మోషైయ 3:5; ఆల్మా 7:10; హీలమన్ 14:2...5; మోషైయ 7:14; మత్తయి 1:21; 2:1...2, 9...10; 20:19; లూకా 1:35; 2:8; 10...12 మరియు యోహాను 3:16 ను ప్రార్థనా పూర్వకముగా పునర్విమర్శనము చేయుము. అప్పుడు పాఠమును అధ్యయనము చేసి పిల్లలకు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్ధపరుచుకొనుట "vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట" viiపేజీ చూడుము)
2. పిల్లలను పాల్గొన చేయు మరియు వారికి పాఠము యొక్క ఉద్దేశ్యమును ఉత్తమముగా నెరవేర్చుటకు సహాయము చేయు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   ఒక బైబిలు
   ఆసక్తిని రాబట్టు పోత్సాహక కార్యక్రమము సమయములో ధరించుటకు శాలువాలు
   పటములు 4...9, క్రీస్తు అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572) 4...10 యేసు యొక్క జననము (సువార్త చిత్ర పటముల సముదాయము 200; 62116); 4...21 రాజైన బెంజిమెన్ తన ప్రజల నుద్దేశించి మాట్లాడుట (సువార్త చిత్ర పటముల సముదాయము 307; 62298); 4...42గోడపై లేమనీయుడైన సమూయేలు (సువార్త చిత్ర పటముల సముదాయము 314; 62370) 4...44 ప్రపంచ పటము; మరియు 4...45; పశ్చిమ అర్ధగోళములో యేసు బోధించుట (సువార్త చిత్ర పటముల సముదాయము 316:62380)

**సూచించబడిన పాఠ్యాంశాభి వృద్ధి** ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము యేసు యొక్క జననము యొక్క పటమును చూపించుము. క్రొత్త నిబంధన యెరుషలేములో యేసు యొక్క జననమును లిఖించు చున్నదని వివరించుము. మోర్మన్ యొక్క గ్రంథము యేసు క్రీస్తు యొక్క రెండవ లిఖిత పూర్వక సాక్షి మరియు ఆయన జన్మించినపుడు అమెరికాలో ఏమి జరిగెనో చెప్పును.

నలుగురు పిల్లలను లీహై (600 బి. సి) ,రాజైన బెంజిమెన్ (124 బి. సి) , ఆల్మా (83బి. సి) మరియు లేమనీయుడైన సమూయేలు (6 బి. సి) ల భాగములను తీసుకొననీయుము యేసుక్రీస్తు యొక్క జననమును గూర్చి ఒకొక్క ప్రవక్త యొక్క ప్రవచన మును ఈ క్రింది రెఫరెన్సుల నుండి చదువనీయుము. లీహై,1నీఫై 10:4; రాజైన బెంజిమెన్, మోషైయ 3: 5; ఆల్మా, ఆల్మా 7: 10; మరియు లేమానీయుడైన సమూయేలు, హీలమన్ 14: 2.

ఒకొక్క ప్రవక్త గుర్తించబడగా, మరియొక బిడ్డ లేఖనమును చదువు చుండగా, ఒక బిడ్డను ప్రవక్త యొక్క పటమును పట్టు కొన నీయుము.

- యేసుక్రీస్తు యొక్క జననమునకు బెత్లెహేములో ఏ సూచనలు ఇవ్వబడెను? (లూకా 2:6....14; మత్తయి 2:1...2) బెత్లెహేములోనూ మరియు అమెరికాలోనూ ఏ సూచన కనబడినది? (3నీఫై 1:21) అమెరికాలో ఇవ్వబడిన ఇతర సూచనలు ఏవి? (3నీఫై 1:15...19)

**లేఖన వృత్తాంతము**

సరియైన సమయముల యందు పటములను ఉపయోగించుచూ మోర్మన్ యొక్క గ్రంథము మరియు బైబిలు లోనూ యేసుక్రీస్తు యొక్క జననము మరియు మిషనుల యొక్క వృత్తాంతములను బోధించుము. (లేఖన వృత్తాంతమును బోధించుటకు సూచింపబడిన పద్దతుల కొరకు “లేఖనముల నుండి బోధించుట” vii పేజీ చూడుము) బైబిలు యెరుషలేములోను మరియు చుట్టు ప్రక్కల వ్రాయబడినదని మరియు మోర్మన్ యొక్క గ్రంథము యెరుషలేము నుండి వేల మైళ్ళ దూరములో అమెరికాలో వ్రాయబడినదని నొక్కి చెప్పుము.

బైబిలు మరియు మోర్మన్ యొక్క గ్రంథములు అనేక మంది వేర్వేరు ప్రవక్తలచే వ్రాయబడినవి అని వివరించుడి. భాగములు చదువబడి చెప్పబడుచుండగా అవి బైబిలులో లిఖించబడియున్న పరిశుద్ధ దేశములోని ప్రవక్తలచే వ్రాయబడినవా లేక అమెరికా నుండి మోర్మన్ యొక్క గ్రంథపు ప్రవక్తల చేత వ్రాయబడినవో పిల్లలకు చెప్పుము.

**చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు**

మీరు పాఠమును సిద్దపరుచు చుండగా ఈ క్రింది లేఖనపు రెఫరెన్సులను మరియు ప్రశ్నలను అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనములను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుము.పిల్లలతో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు అంతర్ దృష్టిని పొందుటకు సహాయపడును.

- రక్షకుని జననమునకు ఆరువందల సంవత్సరముల పూర్వము దేవుని యొక్క కుమారుని నామము ఏమై యుండునని నీఫై చెప్పెను (2నీఫై 25:19) రక్షకుని తల్లిని గూర్చి నీఫై మరియు యెషయా ఏమి బోధించిరి? (1నీఫై 11:13, 18; యెషయా 7:14) దేవుని యొక్క కుమారుని తల్లి నామము ఏమై యుండునని ఆల్మా ప్రవచించెను? (ఆల్మా 7:10)
- యేసు యొక్క తండ్రి ఎవరు? (లూకా 1:35 పరలోకపు తండ్రి) యోసేపు ఎవరు? (యోసేపు మరియ యొక్క భర్త. యేసుక్రీస్తు యొక్క ఆత్మ మరియు శరీరము రెంటికీ పరలోకపు తండ్రే తండ్రి అయినప్పటికిని యోసేపు ఒక తండ్రి ఒక కుమారుని పెంచునట్లుగానే యేసును పెంచెను మరియు జాగ్రత్త వహించెను అని వివరించుము) యేసు యొక్క జననమునకు కొద్దిగా ముందు బిడ్డకు ఏ పేరు పెట్టమని దేవదూత యోసేపుకు చెప్పెను? (మత్తయి 1:21)

- యేసు యొక్క జననము గురించి లేమనీయుడైన సమూయేలు ఎటువంటి సూచనలను ఇచ్చెను? (హీలమన్ 14:2...5) యెరుషలేములో ఏ సూచనలు ఇవ్వబడెను? (లూకా 2:8, 10...12; మత్తయి 2:1...2, 9...10)
- యేసుక్రీస్తు యొక్క జననము మరియు మిషనులకు రెండు లేఖిన పూర్వకమైన సాక్ష్యములను మనము కలిగియుండుట ఎందుకు ముఖ్యము?(2నీఫై 24:8)
- పరలోకపు తండ్రి ఆయన కుమారుడైన యేసుక్రీస్తును భూమికి ఎందుకు పంపెను? (2నీఫై 9:21...22; 3నీఫై 27:13...14; యోహాను 3:16)
- యేసుక్రీస్తు కొరకు మన కృతజ్ఞతను మనము ఏ విధముగా చూపవలెనని పరలోకపు తండ్రి కోరుచున్నాడు?(ఆల్మా 7:23...24)

---

## వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములు

పాఠము సందర్భముగా ఏ సమయములోనైనా లేక పునర్విమర్శనము, సంక్షేపము లేదా సవాలుగా ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములోని ఒకటి లేక ఎక్కువ వాటిని మీరు ఉపయోగించవచ్చును.

1. క్రిస్టమస్‌కు ఎవరికైనా వ్యక్తిగత సేవ యొక్క బహుమానము ను ఇచ్చుటకు ఎంచుకొనుట ద్వారా యేసుక్రీస్తు యొక్క ఉదాహరణను పిల్లలు అనుసరించనీయుము. వారి యొక్క బహుమానమును గూర్చి మరియు సేవను ఏ విధముగా ఇచ్చుటకు ప్రణాళిక చేయుచున్నారో వ్రాయుటకు ప్రతి బిడ్డకూ ఒక పెన్సిలు మరియు కాగితము ఇయ్యుము.
2. యేసుక్రీస్తు యొక్క జననమును గూర్చి వారికి గుర్తు చేయు కుటుంబ సాంప్రదాయమును పంచుటకు పిల్లలను అడుగుము. ఆ సాంప్రదాయములో కుటుంబము పాల్గొనుటను చిన్న వారైన పిల్లలు గీయుటకు ఇష్టపడవచ్చును.
3. పటము 4... ను ప్రదర్శించుము అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240:62572). సంవత్సరమంతయూ యేసుక్రీస్తును గుర్తుంచుకొనుటకు అతనికి లేదా ఆమెకు సహాయము చేయు ఒక క్రిస్మస్ అనుభవమును ప్రతి బిడ్డనూ చెప్పనీయుము.
4. ఈ క్రింది వాటి వంటివి బైబిలు లోని రక్షకుని యొక్క బోధలను మోర్మన్ యొక్క గ్రంధములో ఉన్న వాటితో పోల్చుము. మత్తయి 5:16 మరియు 3నీఫై 12:16; మత్తయి 7:12 మరియు 3నీఫై 14:12 మరియు మత్తయి 5:44 మరియు 3నీఫై 12:44
5. పాఠము యొక్క అంతములో జతచేయబడిన క్యాలెండర్‌ను ఈ క్రింది వాటిలో ఒకటి లేక రెండు మార్గములలో ఉపయోగించవచ్చును.

   రంగులు వేయుటకు మరియు వారి కుటుంబమునకు బహుమతిగా తీసుకు వెళ్ళుటకు ప్రతి బిడ్డ కొరకూ క్యాలెండరు యొక్క ఒక ప్రతిని తయారు చేయుము. యేసుక్రీస్తును అనుసరించుటకు జ్ఞాపకము చేయు దానిగా ఈ క్యాలెండర్ సంవత్సరమంతయూ ఉపయోగించబడవచ్చును.

   పిల్లలకు ఉపాయములను చదువుము మరియు వారు చేయగోరు కొన్నింటిని వారిని ఎంచుకొననీయుము

క్యాలండర్ యొక్క ప్రతిని చేసి ప్రతి భాగమును కత్తిరించుము. గుర్తులుగా వారు ఇంటికి తీసుకు వెళ్లగోరు ఉపాయములను పిల్లలు ఎంచుకొనవచ్చును.

క్యాలెండరును ఒక నమూనాగా ఉపయోగించి పిల్లలను తమ స్వంత క్యాలెండర్‌ను తయారు చేయమనుము.

తరగతి గదిలో ప్రదర్శన కొరకు క్యాలెండర్‌ను ఒక పోస్టరుపై గీయుడి

---

## ముగింపు

సాక్ష్యము

యేసుక్రీస్తు దేవుని కుమారుడనియు సాక్ష్యము ఇయ్యుము. యేసుక్రీస్తు యొక్క జీవితము మరియు మిషనుల యొక్క సాక్షులు గా బైబిలు మరియు మోర్మన్ యొక్క గ్రంథములను సాక్షులుగా కలిగియున్నందుకు కృతజ్ఞతను వ్యక్తపరుచుము.



















రక్షకుని గూర్చి మరియు ఆయన వారికి ఎంత అర్థవంతమైన వారో అను దానిని గూర్చి వారి భావములు వ్యక్తము చేయుటకు పిల్లలకు ఒక అవకాశము ఇయ్యుడి. క్రిస్మస్ సమయములో యేసుక్రీస్తును గూర్చి మరియు ఆయన మన కొరకు చేసినదంతయూ ఆలోచించుటకు సమయము తీసుకొనమని పిల్లలను సవాలు చేయుము.

సూచించబడిన గృహ పఠనము

1నీఫై 11:12...24 మరియు 2నీఫై 29:8 గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుడి.

ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

# ప్రేమ పూర్వకమైన పరిచర్యను ఇచ్చుట

| ఆదివారము | సోమ వారము | మంగళ వారము | బుధ వారము | గురు వారము | శుక్ర వారము | శని వారము |
|---|---|---|---|---|---|---|
|  | కుటుంబ సాయంకాలపు కూడిక కొరకు కొందరు స్నేహితులను ఆహ్వానించుము  |  అస్వస్థులను దర్శించుము | నిజముగా ఎవరినైనా వినుడి  |  ఎవరినైనా క్షమించుము | మనః పూర్వకమైన అభినందనలు ఇవ్వుము  |  ఎవరికైనా ఫోను చేసి ఆనందించుము |
|  ఒక మిషనరీకి వ్రాయుము | గిన్నెలు స్వచ్ఛందంగా శుభ్రం చేయుము  |  బిషపిక్కుకు ఒక విందు తయారు చేయుము | మీ నవ్వును పంచుము  |  ఎవరికైనా ఒక ఉత్తరమును పంపుము | ఎవరి గూర్చి అయినా మంచి ఆలోచనలను ఆలోచించుము  |  అనారోగ్యముతో నున్న వారికి ఒక ఆహారమును తీసుకు వెళ్లుము |
|  సంఘమునకు ఎవరినైనా వాహనంపై తీసుకు వెళ్లుము | ఒక తలాంతును పంచుకొనుము  |  2వండి 1 పంచుము | ఎవరినైనా ఆలింగనము చేసుకొనుము  |  ఒక చిన్న పిల్ల వాని కొరకు చదువుము | ఎవరి భావములనైనా అర్థము చేసుకొనుటకు ప్రయత్నించుము  |  ఒక కొత్త స్నేహితుని చేసుకొనుము |
| ఎవరికైనా సంఘమునకు ఆహ్వానింపబడినట్లు భావించునట్లు చేయుము  |  కుటుంబ సాయంకాలపు కూడిక కొరకు ఒక విందును పంచుము . | ఒక స్నేహితునికి అతని లేక ఆమె గూర్చి నీవు ఏమి ఇష్టపడుదువో చెప్పుము  | ఎవరికైనా ఒక సహాయము చేయుము  |  ఎవరికైనా నీవు జాగ్రత్త వహించెదవని చూపుము | ఆగ్రహించిన ఒక ముఖమును చూచి నవ్వుము  | పెద్ద వాడైన ఒక పొరుగు వానిని దర్శించుము  |
| పనిలో నున్న ఒక తల్లికి సంఘము వద్ద పిల్లలతో సహాయము చేయుము  |  నేను నిన్ను ప్రేమించు చున్నాను అని చెప్పుము | అడుగబడకుండానే  మీ గదిని శుభ్రము చేయుము | | | | |

# యాజకత్వము మన జీవితములను ఆశీర్వదించగలదు (యాజకత్వపు సిద్దపాటు మార్గము)

పాఠవ
47

**ఉద్దేశ్యము**

11సంవత్సరములు నిండిన పిల్లలకు యాజకత్వము యొక్క దీవెనలు మరియు బాధ్యతలు అర్థము చేసుకొనుటకు సహాయము చేయుటకు ఈ పాఠము వ్రాయబడినది. మీ తరగతిలో మొదటి బిడ్డ 12 సంవత్సరములకు తిరుగక మునుపు ఇది బోధింపబడవలెను.

**సిద్దపాటు**

1. ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యమును మోర్మన్ యొక్క గ్రంథపు పరిచయములో కానీ లేక జోసఫ్ స్మిత్ చరిత్ర 1:29...54, 59, 66...72; సి & ని 13; సెక్షను యొక్క శీర్షికతో కూడి, సి & ని 121:34...36ను ప్రార్థనా పూర్వకముగా చదువుము.
2. పాఠమును అధ్యయనము చేయుము మరియు పిల్లలకు మీరు లేఖన వృత్తాంతమును ఏ విధముగా బోధించగోరుచున్నారో నిర్ణయించుకొనుడి. ("మీ పాఠములను సిద్దపరుచుకొనుట "vi పేజీ మరియు "లేఖనముల నుండి బోధించుట "vii పేజీ చూడుడి) పాఠము యొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు పిల్లలకు ఉత్తమముగా సహాయము చేయునని మీరు భావించు చర్చా ప్రశ్నలను మరియు వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమములను ఎంచుకొనుము.
3. అవసరమగు సామాగ్రి:
   ప్రతి బిడ్డ కొరకూ ఒక మోర్మన్ యొక్క గ్రంథము
   ఒక సిద్ధాంతము మరియు నిబంధనలు
   వెలుతురు కలుగచేయు మూలము అగు ఒక ప్లాష్ లైట్, ఒక లైటు బల్బు లేదా ఒక లాంతరు వంటివి.
   పటము 4...9 క్రీస్తు అయిన యేసు (సువార్త చిత్ర పటముల సముదాయము 240; 62572) యాజకత్వమునకు నియమింపబడుట (62341) మరియు బాప్తీస్మమిచ్చు యోహాను అహరోను యాజకత్వమును ఇచ్చుట (సువార్త చిత్ర పటముల సముదాయము 407; 62013)

**సూచించబడిన పాఠ్యాంశాభివృద్ధి**

ఆసక్తిని రాబట్టు ప్రోత్సాహక కార్యక్రమము

ప్రారంభపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము

వెలుతురును ప్రసరించు ఒక వస్తువును ప్రదర్శించుము

- ఈ వస్తువునకు వెలుగును కలుగచేయుటకు ఏది అవసరము? మీరు ఒక ప్లాష్ లైటును కలిగియున్న యెడల దానికి వెలుగును ఉత్పత్తి చేయు ఒక లైట్ బల్బు మరియు ఒక స్విచ్ మరియు బ్యాటరీలు అవసరమని చూపుము. ఒక లైట్‌కు ఒక

మంచి ఫిలమెంట్ అవసరము మరియు శక్తి యొక్క మూలమునకు అది సరిగా ఒక సాకెట్ లోనికి స్క్రూతో అమర్చబడియుండవలెను. విద్యుత్తును ప్రవహించుటకు అనుమతించుటకు స్విచ్ త్రిప్పబడి యుండవలెను.

మీ తరగతిలోని అబ్బాయిలను నిలబడమని అడుగుము. ఈ అబ్బాయిలు యాజకత్వమును గైకొనుటకు సామర్థ్యమును కలిగియున్నారు. అది దేవుని నామములో పనిచేయుటకు శక్తి మరియు అధికారము కావున అది విద్యుత్ శక్తి కంటే గొప్ప శక్తి. ఈ శక్తి ద్వారా పరలోకపు తండ్రి యొక్క బిడ్డలు బాప్తీస్మమివ్వబడవచ్చును మరియు ఇతరములైన సంఘము యొక్క విధులను గైకొనవచ్చును. కానీ ఈ శక్తిని పొందుటకు మరియు దేవుడు కోరిన విధముగా ఉపయోగించుటకు ఒక బాలుడు యోగ్యుడై మరియు సరియైన విధముగా సిద్దపడి యుండవలెను.

లేఖన వృత్తాంతము

సరియైన సమయములందు పటములను ఉపయోగించుచూ జోసఫ్ స్మిత్ బంగారు పలకలను పొందుట మరియు అహరోను యాజకత్వమునకు నియమింపబడుట యొక్క వృత్తాంతమును ప్రవక్తయైన జోసఫ్ స్మిత్ యొక్క సాక్ష్యము నుండి లేదా జోసఫ్ స్మిత్ చరిత్ర 1:29...54, 59, 66...72 నుండి బోధించుము. జోసఫ్ బంగారు పలకలను పొందుటకు దారితీసిన సంఘటనలను మీరు సంక్షిప్తముగా సమీక్షించవలసిన అవసరముండవచ్చును.

చర్చ మరియు అన్వయపు ప్రశ్నలు

క్రింది ప్రశ్నలను మరియు లేఖనపు రెఫరెన్సులను మీరు పాఠమును సిద్దపరుచు చుండగా అధ్యయనము చేయుము. పిల్లలకు లేఖనమునలను అర్థము చేసుకొనుటకు మరియు ఆ సూత్రములను వారి జీవితములలో అన్వయము చేసుకొనుటకు బాగుగా సహాయపడునని మీరు భావించు ప్రశ్నలను ఉపయోగించుడి. తరగతిలో పిల్లలతో రెఫరెన్సులు చదువుట వారికి లేఖనముల యందు వ్యక్తిగత పరిజ్ఞానమును పొందుటకు సహాయపడును.

- జోసఫ్‌స్మిత్ బంగారు పలకలను అనువాదము చేసి, యాజకత్వమును పొంది మరియు సంఘమును నిర్వహించుటను మొదటి దర్శనము తరువాత వెంటనే ఎందుకు చేయలేక పోయెను? (అతడు స్థిరముగా లేకుండెను; అతడు జ్ఞానమును మరియు తెలివి యందు వృద్ధి చెందవలసి యుండెను)
- ప్రభువు జోసఫ్‌స్మిత్‌ను చేయుటకు అడిగిన మొదటి పని ఏమిటి? (మనము మోర్మన్ యొక్క గ్రంథమును కలిగియుండు లాగున బంగారు పలకలను తర్జుమా చేయుట)
- మొరోనై దేవదూత అతనికి మొదటి సారిగా దర్శన మిచ్చినపుడు ఆ రాత్రి జోసఫ్ ఏమి చేయుచుండెను? (జోసఫ్ స్మిత చరిత్ర 1:29...30). జోసఫ్ మొదటి సారిగా బంగారు పలకలను చూచుటకు ముందు జోసఫ్‌స్మిత్‌కు మొరోనై ఎన్ని సార్లు ప్రత్యక్షమాయెను? (జోసఫ్‌స్మిత్ చరిత్ర 1:30; 44...49; నాలుగుసార్లు) . మొరోనై తన మొదటి సందేశమును ఎందుకు మరో మూడు సార్లు మరలా చెప్పెను?
- అతడు బంగారు పలకలను అనువాదము చేయకలుగుటకు ముందు జోసఫ్ ఏ ఇతర నిర్దేశములు పొందెను? (జోసఫ్...స్మిత్ చరిత్ర 1:53...54) ఈ మార్గదర్శకము ఏ విధముగా జోసఫ్ స్మిత్‌కు అతడు చేయబోవు ఇతర గొప్ప కార్యముల కొరకు సిద్దపడుటకు సహాయపడెను? మన భవిష్యత్తు కొరకు మీరు ఏమి చేయుచున్నారు?

- 12సంవత్సరముల వయస్సులో కడవరి దినముల పరిశుద్ధుల యువకులు ఏ ప్రత్యేక బాధ్యతను తమ పైకి తీసుకొందురు?(వారు అహరోను యాజకత్వము పొందుదురు మరియు పరిచారకులుగా నియమింపబడుదురు)
- జోసఫ్ స్మిత్ ఏ విధముగా అహరోను యాజకత్వమును పొందెను? (జోసఫస్మిత్...చరిత్ర 1:68...70). ఈ దినమున ఒక యువకుడు ఏ విధముగా అహరోను యాజకత్వము పొందును? యోగ్యత కొరకు అతడు మౌఖిక సంభాషణ చేయబడి మరియు హస్త నిక్షేపణ ద్వారా అతనిని నియమించుటకు అధికారము గల ఒక వ్యక్తి చేత నియమింపబడును)
- యాజకత్వమును గైకొనుటకు బాలురు ఏ విధముగా తమను తాము సిద్దపరుచుకొనవలెను? యాజకత్వము యొక్క దీవెనలు పొందుటకు బాలికలు తమను తాము ఏ విధముగా సిద్దపరుచుకొనవలెను? (బాలురు మరియు బాలికలు ఒకే విధముగా సిద్దపడుదురు వారు ప్రార్థన చేయుదురు. విశ్వాసము కలిగి, తల్లిదండ్రుల నుండి మరియు బోధకుల నుండి సువార్తను నేర్చుకొందురు, యోగ్యత కలిగి జీవించుట, ఆజ్ఞలకు విధేయులగుట, ఇతరులకు పరిచర్య చేయుట, ఒకరికొకరు గౌరవించుకొనుట, మరియు నిజాయితీ కలిగియుందురు) వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 4 చూడుము)
- సంఘములో పరిచారకులు ఏ బాధ్యత కలిగియున్నారు? (సి & ని 20:59) ఈ బాధ్యతలను వారు ఏ విధముగా నిర్వర్తించుదురు? (సంస్కారమును పంచుట, ఉపవాస అర్పణలు సేకరించుట, బిషప్పుకు సంస్కారపు సమావేశము నందు వార్తాహరులుగా పనిచేయుట, మంచి ఉదాహరణను ఉంచుట)
- సంస్కారమును పంచిన మొదటి వ్యక్తి ఎవరు? (యేసుక్రీస్తు) సంస్కారము ఎందుకు ఎంతో పవిత్రమైనది? (అది యేసుక్రీస్తు మనలో ప్రతి ఒక్కరి కొరకు చేసిన త్యాగమునకు ప్రాతినిధ్యం వహించు ఒక విధి)

  ఎల్డర్ జెఫ్రీ అర్. హోలాండ్ నుండి ఈ క్రింది దృష్టాంతమును చదువుము లేక తరగతిలోని ఒక సభ్యునిచే చదివించుడి. “రక్షకుని త్యాగము యొక్క ఈ చిహ్నములను యోగ్యులుగా మరియు వినయముగా సిద్దపరచి, మరియు ఆశీర్వదించి మరియు పంచుటకు అహరోను యాజకత్వము యొక్క యువకులైన మిమ్ములను మేము అడుగుచున్నాము. విశేషమైన చిన్న వయస్సులో ఎంతటి అసాధారణమైన అవకాశము మరియు పవిత్ర బాధ్యత? పరలోకము మీకు ఇవ్వకల్గిన ఏ ఉన్నత అభినందననూ నేను ఆలోచించలేకున్నాను. మేము మిమ్ములను ప్రేమించు చున్నాము. మీ పూర్వ శ్రేష్టతకు జీవించుము, మరియు సంస్కారము ప్రభువు యొక్కరాత్రి భోజన సంస్కారము నందు మీరు పాల్గొనినప్పుడు శ్రేష్టముగా కనిపించుము (అక్టోబరు 1995 కాన్ఫరెన్సు రిపోర్టులో 89 పేజీ నవంబరు 1995 ఎన్‌సైన్ 68పేజీలో)

- యాజకత్వమును మనము అందరమూ ఏ విధముగా గౌరవించి మరియు నిలువగలము? (యాజకత్వ నాయకుల నుండి పిలుపులను అంగీకరించుట; ఇతరులకు సేవ చేయుట; సంఘ నాయకులను గూర్చి గౌరవ పూర్వకముగా మాట్లాడుట, తండ్రుల కొరకు, సోదరుల, కుటుంబ సభ్యుల కొరకు, మరియు యాజకత్వము కలిగియున్న ఇతరుల కొరకు ప్రార్థించుట. వృద్ధిని కలుగచేయు ప్రోత్సాహక కార్యక్రమము 3 చూడుము. మీరు ఈ పనులను చేయుట ఏ విధముగా మీ

తండ్రికి లేదా సహోదరునికి అతని యాజకత్వమును గౌరవించుటకు సహాయము చేయును? యాజకత్వమును లేక యాజకత్వము యొక్క దీవెనలను పొందుటకు సిద్దపడుటకు వారు నీకు ఏ విధముగా సహాయము చేయగలరు?

---

## వృద్ధిని కలుగచేయు

**ప్రోత్సాహక కార్యక్రమము**

ఈ క్రింది ప్రోత్సాహక కార్యక్రమములలో ఒకటి లేక ఎక్కువ వాటిని పాఠము సందర్బముగా ఏ సమయములోనైనా లేక సంక్షేపము, పునర్విమర్శనము లేదా సవాలుగా ఉపయోగించవచ్చును.

యాజకత్వము ద్వారా వచ్చు ఈ క్రింది ఆశీర్వాదములను విడి కాగితములపై లేదా కార్డులపై వ్రాయుము.

ఒక పేరును మరియు ఆశీర్వాదమును పొందుట
బాప్తీస్మము ఇవ్వబడుట
పరిశుద్ధాత్మ వరమును పొందుట
అస్వస్థులుగా ఉన్నప్పుడు ఒక దీవెనను పొందుట
సంస్కారము నందు పాలుపంచుకొనుట
మిషను పరిచర్య చేయుట
దేవాలయములో వివాహము చేయబడుట

తరగతిని గుంపులుగా విభజించుము. ప్రతి గుంపునకు ఒక కార్డును ఇయ్యుము, వారి కార్డుపై వ్రాయబడిన దీవెనకు సంబంధించిన వ్యక్తిగత లేక కుటుంబము యొక్క సముచితమైన అనుభవమును పంచుటకు ప్రతి ఒక్క గ్రూపు లోని పిల్లలను ఆహ్వానించుము.

చాలా అంధకారముగా నున్న ప్రదేశములో వారు ఉన్నప్పటి ఒక సమయమును గూర్చి ఆలోచించమని పిల్లలను అడుగుడి. అప్పుడు లోతుగా నున్న చీకటి గుహ లోనికి వెళ్లిన కొందరు టూరిస్టుల సమూహము యొక్క కథను వారికి చెప్పుము. ఒక సారి గుహ లోపల మార్గదర్శకుడు లైట్లను ఆర్పివేసెను, కొద్ది క్షణములు ఆగెను. అప్పుడు ప్రతి వ్యక్తినీ బయటకు దారివైపు చూపమని అడిగెను. మరలా లైట్లు తిరిగి వెలిగినప్పుడు జనులు అన్ని వేర్వేరు దిక్కులలో చూపించు చుండిరి.

ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ నుండి ఈ క్రింది దృష్టాంతమును పంచుకొనుము. యాజకత్వము యొక్క శక్తి భూమిపై లేకుండిన యెడల అదుపు లేకుండా విరోధి తిరుగాడుటకు పరిపాలన చేయుటకు స్వతంత్రత కలిగియుండును. మనలను నడిపించుటకు విజ్ఞానవంతులను చేయుటకు పరిశుద్ధాత్మ వరము ఉండబోదు. ప్రభువు యొక్క నామములో మాట్లాడుటకు ప్రవక్తలు ఉండరు. మనము పవిత్రమైన, నిత్యమైన నిబంధనలను చేయుటకు దేవాలయములు ఉండవు. దీవించుటకు లేదా బాప్తీస్మ మిచ్చుటకు, అధికారము స్వస్థపరచుటకు, లేదా ఓదార్చుటకు.....వెలుగు ఉండదు, నిరీక్షణ ఉండదు......కేవలము అంధకారము (అక్టోబరు 1995 కాన్ఫరెన్సు రిపోర్టులో 40వ పేజీ లేదా ఎన్‌సైన్, నవంబరు 1995, 32వ పేజీ)

అతని యాజకత్వపు పిలుపులో వారి తండ్రికి మద్దత్తు నిచ్చుటకు ఒక కుటుంబము ఏమి చేసినదో దానిని గూర్చి ఈ క్రింది కథను చెప్పుడి లేదా చదువుడి.

ఎల్డరు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ యొక్క ఆరుగురు పిల్లలతో (చాలా సంవత్సరములకు మునుపు జనరల్ కాన్ఫరెన్సు వద్ద) నేను కూర్చుని యున్నాను. వారిలో ఒకరు నా కాలేజి గది సహచరుడై యుండెను. అధ్యక్షుడు మెఖే నిలబడి తరువాతి సందేశకుని యొక్క పేరును ప్రకటించినపుడు నా ఆసక్తి పెరిగెను. నేను ఇప్పటికి ఇంకా కలవని ఎల్డర్ బెన్సన్ మైక్రో ఫోను వైపు నడుచు చుండగా నేను గౌరవ పూర్వకముగా గమనించితిరి. ఆయన ఒక భారీ మనిషి. ఆరు అడుగుల పైగా పొడవు. ఆయన ఒక మాస్టర్స్ డిగ్రీ కలిగిన మనిషి, సంయుక్త రాష్ట్రాల వ్యవసాయక శాఖ యొక్క కార్యదర్శిగా మరియు ప్రభువు యొక్క ప్రత్యేక సాక్షిగా అంతర్జాతీయముగా తెల్సిన వ్యక్తి ప్రపంచమందంతటా ప్రేక్షకుల నుద్దేశించిన వారిగా కలవరము లేకుండా నిశ్చయముగా కనబడెను. హఠత్తుగా ఒక చేయి నా చేయిని తాకినది. ఒక చిన్న బాలిక నా వైపు వంగి తొందరగా నాన్న కొరకు ప్రార్థించు అని రహస్యముగా చెప్పెను.

కొంచెం ఆశ్చర్య పడి ఈ సందేశము వరుసలో అందరికీ చేర్చబడుచున్నది నేను దానిని అందించవలసియున్నది. ఎల్డర్ బెన్సన్ కొరకు ప్రార్థించు అని నేను చెప్పవలెనా? నీ తండ్రిని గూర్చి నీవు ఒక ప్రార్థన చేయవలసి యున్నది అని చెప్పవలెనా. వెంటనే పనిచేయవలసిన అవసరము ను గ్రహించిన వాడనై నేను వంగి సాధారణముగా నాన్న కొరకు ప్రార్థించు అని రహస్యముగా చెప్పితిని.

ఆ రహస్య సమాచారము వరుసలో ముందుకు అప్పటికే తలవంచి కూర్చొనిన సహోదరి బెన్సన్ వరకు వెళ్లుటను నేను గమనించితిని.

ఆ దినము నుండీ అనేక మార్లు నేను ఆ సందేశమును గుర్తు చేసుకొనియున్నాను. గృహము యొక్క గోత్ర జనకుడైన నాన్న కొరకు ప్రార్థించు. అతడు జిల్లా అధ్యక్షునిగా లేక గృహ బోధకునిగా పరిచర్య చేయుచుండగా అతని కొరకు ప్రార్థన చేయుము. అతడు ఒక పౌర సమూహమునకు నిర్వాహక కార్యదర్శి అయినప్పుడు, ఆయన వ్యాపారము వర్ధిల్లినప్పుడు, లేదా ఆయన జీతములో కోత వచ్చినప్పుడు అతని కొరకు ప్రార్థించుము. కుటుంబ సాయంకాలపు కూడికలో అతడు సలహానిచ్చు చుండగా ఆయన కొరకు ప్రార్థించుము. జెరోల్డు మిషను మీద వెళ్లు లాగున మరియు డయాన కాలేజికి వెళ్లు లాగున, ఎక్కువ గంటలు పనిచేయు నాన్న కొరకు ప్రార్థించుము అతడు సంస్కారపు కూడికలో మాట్లాడుచుండగా లేదా అమ్మకు ఆమెకు తిరిగి స్వస్థత కలుగుటకు దీవెన నిచ్చు చుండగా అతని కొరకు ప్రార్థించుము. సాయంకాలము నందు అతడు అలిసిపోయి లేక నిరాశ చెంది గృహమునకు వచ్చినపుడు అతని కొరకు ప్రార్థించుము అతడు చేయునదంతటిలో చిన్న వాటిలో మరియు గొప్ప వాటిలో నాన్న కొరకు ప్రార్థించుము.

సంవత్సరములు గడవగా, జనరల్ కాన్ఫరెన్సు వచ్చినవి మరియు వెళ్లినవి. ప్రతి సారి అధ్యక్షుడు బెన్సన్ మాట్లాడుటకు నిలుచుండినపుడు, నేను ఆలోచించితిని, ఖండము అంతయూ చెదరిన ఆయన పిల్లలు వారి తండ్రి కొరకు ఇప్పుడు ప్రార్థనలో ఏకమై ఉన్నారు.

చాలా సంవత్సరముల క్రితము వరుసలో పంపబడిన ఆ చిన్న సందేశము ఒక కుటుంబము పంచుకొనదగిన అతి ముఖ్య సందేశము అని నేను నమ్మకమునకు వచ్చితిని. ప్రపంచములో ఏదో ఒక చోట అతని కుమారుడు లేక కుమార్తె నాన్న కొరకు ప్రార్థించుము అని మెల్లగా చెప్పుచున్నట్లయిన ఏ మనుష్యుడైనా అతని జీవితములో అనుదిన సవాళ్లను ఎదుర్కొనుటకు ఎంతటి అసాధారణ శక్తి మరియు విశ్వాసము

కలిగియుండగలడు. (ఎలాయిన్ మెఖే “నాన్న కొరకు ప్రార్థించు” న్యూయెరా, జూన్ 1975, 33పేజి)

4. మనము సువార్తను జీవించినపుడు మనము బాధ్యతలను అంగీకరించుటకు సంసిద్ధులుగా నుండి యాజకత్వము యొక్క దీవెనలను అనుభవించెదము(వెనుక అట్ట) ప్రతి దాని తరువాత ఆగి ఆ ప్రమాణమును తాము ఎంత యోగ్యముగా అనుసరించు చున్నారో పిల్లలను ఆలోచించుకొననీయుడి. మీరు జాబితాను చదువుట ముగించినపుడు దృశ్య వివరణలు లేదా ముఖ్య పదములు ఉపయోగించి మీరు సమీక్షించగోరవచ్చు.

    నా సువార్త ప్రమాణములు

    1. నేను నా బాప్తీస్మపు నిబంధనలను గుర్తుంచుకొని పరిశుద్ధాత్మకు చెవియొగ్గుదును
    2. నాతో మరియు ఇతరులతో, పరలోకపు తండ్రితో నేను నిజాయితీగా నుందును
    3. నేను మంచి స్నేహితులను వెదుకుదును మరియు ఇతరులతో దయతో వ్యవహరింతును

       పరలోకపు తండ్రికి మరియు నాకు గౌరవము చూపుటకు నమ్రతగా దుస్తులు ధరించెదను.
    5. పరలోకపు తండ్రికి ఇష్టపూర్వకమైన వాటిని నేను చూచెదను మరియు చదివెదను
    6. పరలోకపు తండ్రికి సంతోషమును ఇచ్చు సంగీతము మాత్రమే విందును
    7. పరలోకపు తండ్రి మరియు యేసుక్రీస్తు యొక్క నామమును గౌరవముతో ఉపయోగించెదను. నేను ఒట్టు పెట్టుకొనను మరియు చెడు పదములు వాడను
    8. నా మనస్సును మరియు శరీరమును పవిత్రముగా మరియు శుద్ధముగా ఉంచుకొందును
    9. హానికరమైన వాటిని నేను తీసుకొనను
    10. పరలోకపు తండ్రికి చేరువగా నున్నట్లు భావించుటకు సహాయము చేయు పనులను మాత్రమే సబ్బాతు దినమున చేయుదును
    11. నేను మంచిని ఎంచుకొందును, నేను ఒక పొరపాటు చేసినపుడు నేను పశ్చాత్తాపపడగలనని నాకు తెలుసు
    12. దేవాలయమునకు వెళ్లుటకు మరియు మిషను పరిచర్య చేయుటకు యోగ్యునిగా నుండుటకు నేను ఇప్పుడు జీవించెదను
    13. నా కొరకు పరలోకపు తండ్రి యొక్క ప్రణాళికను నేను అనుసరింతును.

5. సంఘము యొక్క పదిహేనవ అధ్యక్షుడైన అధ్యక్షుడు గార్డన్ బి. హింక్లీ నుండి ఈ క్రింది సూక్తిని పంచుడి: ఈ సంఘము దాని యొక్క అధ్యక్షునికి చెందదు. దాని యొక్క అధిపతి ప్రభువైన యేసుక్రీస్తు ఎవరి నామమును మనము ధరించియున్నామో (బాప్తీస్మపు సమయములో) మనమందరమూ కలిసి ఈ గొప్ప కార్యములో నున్నాము. ఆయన పనిలోను మరియు ఆయన మహిమ లోను మన తండ్రికి సహాయము చేయుటకు మనము ఇక్కడ ఉన్నాము. “మనుష్యుని యొక్క అమర్త్యత్వము మరియు నిత్య జీవమును దరికి తీసుకు వచ్చుట” (మోషే 1:39) నీ

బాధ్యత యొక్క విస్తీర్ణములో నీ బాధ్యత ఎంత గంభీరమైనదో నా విస్తీర్ణములో, నా బాధ్యతయూ అంతే. ఈ సంఘ ములో ఏ పిలుపూ చిన్నది లేక చిన్న ఫలితము కలిగినది కాదు. మన బాధ్యతల యొక్క నిర్వర్తింపులో మనలో ప్రతి ఒక్కరమూ ఇతరుల జీవితములను ముట్టుదుము. (కాన్ఫరెన్సు రిపోర్టులో ఏప్రిల్ 1995, 94వ పేజి లేదా మే 1995 ఎన్‌సైన్ 71వ పేజీ)

---

## ముగింపు

| | |
|---|---|
| సాక్ష్యము | యాజకత్వము పునరుద్దరించబడినది అనియూ మరియూ అది దేవుని యొక్క నామములో పనిచేయుటకు అధికారము అనియు మీరు సాక్ష్యము నియ్యగోరవచ్చును. బాలురును అహరోను యాజకత్వ అధికారమును కలిగియుండుటకు ఇప్పుడు యోగ్యులుగా జీవించుటకు ప్రోత్సహించుము మరియు అందరు తరగతి సభ్యులను యాజకత్వము యొక్క దీవెనలను పొందుటకు యోగ్యులుగా జీవించుటకు ప్రోత్సహించుము. యాజకత్వ నాయకులను గౌరవించి మరియు బలపరచుటకు పిల్లలను ప్రోత్సహించుడి. |
| సూచింపబడిన కుటుంబ పెంపుదల | ఒక కథ, ప్రశ్న లేదా ప్రోత్సాహక కార్యక్రమము వంటి వాటిని పాఠములో ఒక ప్రత్యేక భాగమును వారి కుటుంబములలో లేదా సూచించబడిన గృహపఠనమును వారి కుటుంబముతో చదువుట, పంచుటకు పిల్లలను ప్రోత్సహించుము. |
| సూచించబడిన గృహ పఠనము | సిద్దాంతము మరియు నిబంధనలు 121:34...36ను గృహము వద్ద ఈ పాఠము యొక్క పునర్విమర్శనముగా చదవమని పిల్లలకు సూచించుము. |
| | ముగింపు ప్రార్థన చేయుటకు ఒక బిడ్డను ఆహ్వానించుము |

THE CHURCH OF
JESUS CHRIST
OF LATTER-DAY SAINTS

TELUGU
4 02345 94421 4
34594 421